ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

★★★★★


**సోమవారము, 11 సెప్టెంబర్, 2000**

**వాల్యూం -VII సంబరు -6**

**శకసంవత్సరము - 1922, భాద్రం - 20**

MUNDAY, THE 11th SEPTEMBER, 2000

VOL- VII, NO. - 6

20 - BHADRA, 1922 - S.E.


#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

**హైదరాబాదు - 500 004.**

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( మూడవ సమావేశము : ఇరవై నాల్గవ రోజు )**

సోమవారము, 11 సెప్టెంబర్, 2000

**సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూపసమాధానములు

3. ముఖ్యమంత్రి స్టేట్మెంటు

అనంతపురం జిల్లాలో బడ్ నైక్రోసిస్ వైరస్ సోకి నష్టమవుతున్న వేరుశనగపంటను కాపాడేందుకు ప్రభుత్వ తీసుకొంటున్న చర్యల గురించి

4. జీరో అవర్

5. ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక సమర్పణ

6. అర్జీల సమర్పణ

7. 2000-2001 సం నకు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు)

(గ్రాంట్ల కొరకు అభ్యర్థన)

8. 3o4వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

విద్యుచ్ఛక్తి రంగానికి సంబంధించి రాష్ట్రంపై ప్రపంచ బ్యాంకు విధించిన షరతుల పరిణామాల గురించి

9. చట్టబద్ధ తీర్మానము

2000, భారత విద్యుచ్ఛక్తి (ఆంధ్రప్రదేశ్ సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

10. ప్రభుత్వ బిల్లులు

    1. 2000, విద్యుచ్ఛక్తి (ఆంంధప్రదేశ్ సవరణ) బిల్లు

    (ఎల్.ఎ. బిల్లు 32/2000)

    2. 2000, పురపాలక చట్టాల (ముడవ సవరణ) బిల్లు

    (ఎల్.ఎ. బిల్లు 33/2000)

    (ఆమోదించబడినవి)

## సభాకార్యక్రమము

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకసిర):- అధ్యక్షా, డి.ఎస్.సి పేపర్స్ రూ. 50 వేలకు రూ. 60 వేలకు అమ్ముకున్నారు.

SRI K.R.SURESH REDDY(Balakonda): Madam, leakage of question papers continues in the State.

**// interruptions //**

The question papers are being leaked out insptite of bringing the same to the notice of the august House.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి ః- అనంతపురంలోను, తిరుపతిలోనూ అమ్మారు. సాక్ష్యాధారాలతో వచ్చాను. నా దగ్గర సాక్ష్యాధారాలు వున్నాయి.

MADAM SPEAKER: The notice for adjournment motion given by Dr.Y.S.Rajasekhar Reddy and others in regard to the leakage of question papers pertaining to DSC-2000 examinations in the State has been disallosed.

The second notice for adjournment motion given by Sri N.Narsimhaiah and others in regard to the leakage of question papers pertaining to DSC-2000 examinations in the State has been disallowed.

శ్రీ ఎ. వివేకానందరెడ్డి (నెల్లూరు)ః- ఇది చాలా ముఖ్యమైన విషయం. పేదలు డబ్బులు పెట్టలేని వారు , కష్టపడి చదువుకున్న వారు పరీక్షలు రాసినా వారికి ఉద్యోగాలు రావడంలేదు. 23వ తేదీన ఈ పేపర్లు అమ్మారు. ప్రతిభకు పట్టంకట్టాలి. కానీ ఇక్కడ అమ్ముకుంటున్నారు.

MADAM SPEAKER: It has been disallowed, please come in another form

SRI N.RAGHUVEERA REDDY: Please allow us to mention the names.

SRI K.R.SURESH REDDY: It is an important issue, madam.

MADAM SPEAKER: Every thing is important. I have disallowed the notices for adjournment motion. You come in another form. Please resume your seats.

SRI K.R.SURESH REDDY: Please state the reasons for rejecting our notice for adjournment motion.

**// interruptions //**

We will try to convince you, madam.

MADAM SPEAKER: Please come in another form then I will allow it.

**// interruptions //**

I don't allow any body. Question No.354. Minister for Law and Courts.

SRI N.RAGHUVEERA REDDy: Definitely, we will convince the chair.

**// interruptions //**

ఉ.840

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు ప్లీజ్ లిజన్, ఎడ్జెర్నమోషన్ పైన ఇంకో ఫార్మ్‌లో వచ్చినట్లయితే ఐ విల్ ఎలౌ. మీరు సబ్జెక్టు మీద వెళ్ల వద్దు.

డా.వై .ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, సబ్జెక్టు ఏమో సీరియస్, రేపు ఫలితాలు వస్తే తరువాత దీని గురించి మాట్లాడినా ప్రయేజనం ఉండకపోవచ్చు. ఎగ్జామినేషన్ పేపరు లీక్ అయితే తప్పు అది బయటకు వచ్చే దానికి అవకాశం ఉంటుంది. మామూలుగా ఎగ్జామినేషన్ పేపర్ ఎక్కడ అచ్చు వేయిస్తారో, ఆ క్వొశ్చన్ పేపర్ అక్కడ నుంచే వెనుకకు తీసుకోవలసి ఉంటుంది.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు మీరు సబ్జెక్టులోకి వెళితే ఎట్లాగండీ?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఫలితాలు వస్తే ప్రయోజనం ఏమి ఉండదు. మంత్రిగారిని జిరో అవర్లో సమాధానం ఇవ్వమనండి. దాని మీద ఏమైనా ఉంటే కనుక మాట్లాడతారు. దీని లోపల మంత్రిగారి చాంబర్సులో వివరాలు అన్నీ ఇస్తాము మాకు అభ్యంతరం లేదు. జిరో అవర్లో మంత్రిగారిని సమాధానం ఇవ్వమని చెప్పండి.

శ్రీ వై.రామకృష్ణుడు:అధ్యక్షా,రూలు 63కి ఎక్స్‌ట్రార్డనరీ ప్రొవిజన్, పవర్ , వరదల మీ ద ఇచ్చారంటే అర్థం చేసుకోవచ్చు. రోజుకు ఒకటో, రెండో అడ్జెర్నమెంటు మోషన్సు ఇచ్చి 15 నిముషాలు కాలక్షేపం చేయడం మంచి పద్ధతి కాదు. ఒకవేళ గౌరవ సభ్యులు అనుకుంటే జిరో అవర్‌లో రైజ్ చేయవచ్చు. వేరు,వేరు అవకాశాలు ఉన్నాయి, రూల్సు ఉన్నాయి. ఒక అడ్జెర్నమెంటు మోషన్‌పెట్టి టైము ఇవ్వండి అని అడగడం , దానివల్ల 15 నిముషాలు టైము వేస్టు చేయడం మంచి పద్ధతి కాదు. రాజశేఖరరెడ్డిగారు వాళ్ల మెంబర్సుకు జిరో అవర్లో రైజ్ చేయమని సలహా ఇవ్వలసింది. ప్రొసీజర్ ప్రకారం ప్రభుత్వం రియాక్టు అవుతుంది. డిఎస్‌సి పరీక్ష అయిపోయి 15 రోజులు అయినది. ఇప్పుడు అడ్జెర్నమెంటు మోషన్ అంటే ప్రజలు అర్థం చేసుకుంటారు.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, మన దగ్గర ఆర్డనరీ పోలీస్,స్పెషల్ పోలీస్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు, సెంట్రల్ రిజర్వు పోలీస్,బి .ఎస్.ఎఫ్ ., మిలటరీ ఉంటుంది. క్రింద జరిగేటటువంటి ప్రతి దానికి మిలటరీ తీసుకొచ్చి ఇక్కడ ఆపరేషన్ చేయమనం . అడ్జెర్నమెంటు మోషన్ కూడా అట్‌మోస్టు ఇంపార్టెన్సు దాంట్లో తీసుకుంటాము. నార్మస్ ప్రకారం సబ్జెక్ట్సు మనం తీసుకొని వస్తాము. దీనిని చిన్న దానికి పెద్ద దానికి తీసుకొని వస్తే దానియొక్క వాల్యు పోతుంది అనేది నా అభిప్రాయం .

(అంతరాయం)

దానియొక్క బాధ్యత ఇప్పుడు మీరు తీసుకోవాలి, మీరు డైరక్టు చేయవచ్చు మీరు కాంగ్రెస్ సభ్యులకు జిరో అవర్లో ఇవ్వండి, మీ చాంబర్లోకి తీసుకోండి. ఆ రకంగా మీరు తీసుకోవాలి కాని ప్రతి దానికి ఎలౌ చేసి డిస్‌కషన్ పెట్టడంవల్ల టైము అంతా వృధా అయిపోతోంది.

మేడమ్ స్పీకర్: మీరు ఎవరు సహకరించ వద్దు స్పీకర్ మాత్రం డైరక్షన్ ఇస్తూనే ఉండాలి. I have already disallowed your notice for adjournment motion. Please come in another form.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మీరు డైరక్షన్ ఇవ్వండి సరిపోతుంది.

(అంతరాయం)

శ్రీ ఎ. వివేకానందరెడ్డి: అధ్యక్షా, టైము అంతా వేస్టు అంటే ఎట్లా? రేపు రిజల్ట్సు వస్తున్నాయి.

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారికి డైరక్షన్ ఇవ్వండి.

MADAM SPEAKER: Already, I have disallowed it. Please take your seats.

(అంతరాయం)

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా,పబ్లిక్ ఇష్యూ తీసుకురావడానికి చాలా రూల్సు ఉన్నాయి. రూల్సు క్రింద వస్తే ప్రభుత్వం సమాధానం చెబుతుంది.

(అంతరాయం)

SRI N.RAGHUVEERA REDDY: Adjournment Motion is also in of the rules.

SRI K.R.SURESH REDDY: Today, it came to our notice, that is why we want to bring the same to your notice.

SRI N.RAGHUVEERA REDDY: Madam, please direct the Minister to atleast hold a meeting in his chamber so that I will give the relevant information and let him come back to the House.

**// INTERRUPTIONS //**

ఉ.8.50

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా,ఇది మా ఇంటి విషయమా? ఇది మా స్వంత విషయమా? రేపు రిజల్ట్సు వచ్చాక డిస్కస్ చేస్తారా?

డా. పి.శంకర్ రావు(షాద్‌నగర్)ః రేపు రిజల్ట్సు వచ్చాక డిస్కస్ చేస్తారా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః ఎవరు పేపర్లు అమ్మారో, ఎవరు పేపర్లు కొన్నారో ఆధారాలున్నాయి. మంత్రిగారు చెప్పలేని పరిస్థితిలో ఉంటే చెప్పండి.

మేడమ్ స్పీకర్ః యు విల్ కమ్ ఇన్ అనదర్ ఫామ్. మీరు డిసైడ్ చేసుకొని చెప్పండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః రిజల్ట్సు వచ్చాక, అంతా అయిపోయాక మాట్లాడదాము అంటారు. ఇంత కంటే అధ్వాన్నమైన విషయం ఏమి ఉంటుంది?

Dr. Y.S. RAJASEKHARA REDDY: As far as Minister is concerned, he is ready. నేను రిప్లై అడగడం లేదు. నెక్స్ట్ 2,3 గంటలలో అయినా చెప్పండి. ఏమంత ఇబ్బంది? మంత్రిగారు రెడీగా ఉన్నప్పుడు, ప్లీజ్ డైరెక్ట్ ది మినిస్టర్. We will give all necessary evidence we have.

మేడమ్ స్పీకర్: మీరు పంపించండి. ఐ విల్ ఆస్క్ హిమ్ టు టేక్ నెస్సెసరీ యాక్షన్. మీరు ఇన్ఫర్మేషన్ పంపించండి.

శ్రీ ఎ.వివేకానంద రెడ్డి: చాలా సున్నితమైన విషయము.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : రూల్ 70 చూడండి. It says, 'The Speaker may allot half an hour on three sittings in a week namely Monday, Wednesday and Friday for raising discussion on a matter of sufficient public importance which has been the subject of a recent question, oral or written and the answer to which needs elucidation on a matter of fact. ఈ రోజు మన్‌డే అధ్యక్షా. తప్పనిసరిగా ఏదో ఒక విధంగా చేయండి. మా దగ్గర ఇన్ఫర్మేషన్ ఉంది. దానిని పాస్ ఆన్ చేస్తాము.దానికి సంబంధించిన ఎవిడెన్సు, పేర్లు కూడా మొత్తం వ్రాశాము.

మేడమ్ స్పీకర్: పంపించండి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: మీటింగ్ పెట్టమనైనా చెప్పండి. ఇది అన్యాయం . ప్లీజ్ ఆస్క్ హిమ్ టు టేక్ నెస్సిసరీ యాక్షన్.
మేడమ్ స్పీకర్: మీటింగ్‌కు పిలిచినా యాక్షన్ తీసుకోవలసిందే.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: మా దగ్గర ఉన్న వాస్తవాలు చెప్పడానికి చాంబర్‌లోకి కూడాపిలవము. అంటే ఎలా?

శ్రీ వై.రామకృష్ణుడు: హౌస్ ప్రొసీడింగ్సు చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. రిప్లై చెప్పమంటారు. వాట్ ఈజ్ ఇట్? ఐ డునాట్ వాంట్ టు క్రిటిసైజ్ అండర్ ఎనీ రూల్. మనం అర్థం చేసుకోవాలి. నిన్న రెండున్నర గంటలు ఒక ఇష్యూ మీద చెప్పారు. క్వశ్చన్ అవర్ బిగిన్ అయి అర్థగంట అయింది. పంపించండి. దానిలో సబ్‌స్టాన్స్ ఉంటే యాక్షన్ తీసుకుంటారు.

మేడమ్ స్పీకర్: మీరు పంపడానికి ప్రిపేర్ అయ్యారా, లేదా? మీరు పంపించండి. తరువాత అర్థగంట డిస్కషన్‌కు అలౌ చేస్తాను. మీరు పంపించండి. మీరు పంపించండి. ఐ విల్ ఆస్క్ హిమ్ టు టేక్ యాక్షన్.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: అక్రమమైన చర్యలు చేస్తుంది.

(అంతరాయం)

SRI Y. RAMAKRISHUNUDU: He is attributing motives to the Chair. The words used by him ...

MADAM SPAKER: It is not good on his part.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: ఈ రోజు అక్రమాలను అరికట్టాలి. ఇట్ ఈజ్ యువర్ డ్యూటి. ఇంత ఎవిడెన్సుంటే కూడా ఒక మీటింగ్ పెట్టమని చెప్పలేరు, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్‌ని మాట్లాడమంటారు. మినిస్టర్‌గారిని రియాక్ట్ అవ్వమని చెప్పండి. విద్యను కూడా అమ్ముకుంటారా?

(అంతరాయం)

శ్రీ పి.శంకర్ రావు: ప్రజల ప్రాబ్లమ్స్ మీ దృష్టికి తెస్తే ఎగతాళి చేయడం బాగలేదు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః మంత్రిగారు హౌస్ అయ్యే లోపల స్టేట్‌మెంట్ ఇస్తారా? ఏమి డెసెషన్ తీసుకుంటారు? ఏమి యాక్షన్ తీసుకుంటారో చెప్పండి. మీ దగ్గర మాటలు నేర్చుకోవలసిన అవసరం లేదు. నేను ఇన్ఫర్మేషన్ పాసాన్ చేస్తాను. సాయంకాలం లోపల చెప్పండి. ఎవిడిన్సులు కూడా ఇస్తున్నాము.

SRI Y. RAMAKRISHNUDU: I request the Hon'ble Leader of the Opposition to co-operate with the Chair. Let us conduct the Question Hour because half an hour is already over. ఏదైనా ఇన్ఫర్మేషన్ ఉంటే పంపించండి. సబ్‌స్టాన్స్ ఉంటే యాక్షన్ తీసుకుంటాము. ఏమైనా ఉంటే మీకు తెలియపరుస్తాము. ఏదైనా ఉంటే వి విల్ ఎంక్వైర్ ఇన్ టు ఇట్.

Dr. Y.S.RAJASEKHARA REDDY: My only contention is that the Government should not be rigid for sensitive issues. మేము ఇన్‌ఫర్మేషన్ పంపిస్తున్నాము. Before sitting is over, it should be completed today. దీనికి సంబందించిన స్టేట్‌మెంట్ ఏదైనా హౌస్‌లో ఇవ్వండి. దీనికి సంబంధించిన ఫర్‌దర్ ఇన్ఫర్మేషన్ కావాలంటే కన్‌సర్న్డ్ మెంబర్‌తో మాట్లాడండి. మీరు ఎందుకంత రిజిడ్‌గా చేయాలి? యాభైవేల ఉద్యోగాలకు సంబంధించిన సమస్య. కొన్ని లక్షలమంది నిరుద్యోగులకు సంబంధించింది.

SRI Y. RAMAKRISHNUDU: There is no rigidity exhibited on the part of the Government because there is some procedure which we have to follow. గౌరవ సభ్యులు పంపించండి. సబ్‌స్టెన్షియల్ ఇన్ఫర్మేషన్ ఉంటే వి విల్ టేక్ నెస్సెసరీ యాక్షన్. మెంబర్ కావాలంటే, వచ్చి మినిస్టరుగారితో మాట్లాడండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః ఇంత ఇర్రెస్పాన్సిబుల్ అయితే, ఎలా? ఇది స్వంత విషయమా? కావాలంటే ఏమిటి? మర్యాద కూడా లేదు.

శ్రీ వై.రామకృష్ణుడుః జీరో అవర్ అయిన తరువాత మెంబర్‌తో మినిస్టరుగారు మాట్లాడుతారు.

శ్రీ డి.నాగేందర్ః ఇదే మాట ముందు చెబితే బాగుండేది కదా.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ నెం .354

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః ఎవరు టైమ్ వేస్ట్ చేశారు?

SRI Y. RAMAKRISHNUDU: I request the Hon'ble Member Sri Raghuveera Reddy to send information through the Chair to the Hon'ble Minister మీ దగ్గర ఇన్ఫర్మేషన్ ఉందన్నారు కదా. స్పీకర్ ద్వారా పంపాలి, పంపించండి. వి విల్ లుక్ ఇన్ టు ఇట్.

మేడమ్ స్పీకర్ః పంపించండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః నాకు మైకు వద్దు, నేనే చెబుతాను.

శ్రీ ఎ.వివేకానంద రెడ్డిః అతనిని చెప్పనివ్వండమ్మా.

ఉ.9.00

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి:- ఎవరు అమ్మారు, ఎవరు కొన్నారు మొదలైన వివరాలు నాదగ్గర వున్నాయి. వాటి గురించి మాట్లాడడానికి నాకు అవకాశం ఇవ్వండి, మైకు అవసరం లేదు, మైకు లేకుండానే మాట్లాడుతాను .

మేడమ్ స్పీకర్:- మీరు ఆ ఇన్ఫర్మేషన్‌ను పంపించండి.

(శ్రీ ఎన్.రఘువీరారెడ్డి తన దగ్గర వున్న ఇన్ఫర్మేషన్‌ను గౌరవ సభాపతికి అందజేసారు)

శ్రీ వై .రామకృష్ణుడు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇన్ఫర్మేషన్ పంపిస్తామన్నారు, పంపించారు . అయితే జనరల్‌గా ప్రొసిజర్ ప్రకారం ఇన్ఫర్మేషన్ పంపించినపుడు ఎవరైనా బయటి వాళ్లు ఇచ్చినపుడు దాన్ని వారి పిటిషన్‌గానే పరిగణించబడుతుంది. కాని ఈ హౌస్‌లో మెంబర్స్ ఇస్తారు కాబట్టి మెంబర్ లెటర్ కావాలి. మెంబర్ లెటర్ యాడ్ చేసి పంపించవలసిన అవసరం వుంది . ఈ అప్లికేషన్‌లో వున్న ఇన్ఫర్మేషన్ చూశాము, ఈ అప్లికేషన్ కింద ఎవరి పేరూ లేదు, ఏదో ఒకరి పేరు వున్నట్లుంది కాని దాన్ని కూడా కొట్టేశారు, ఎవరి పేరు ఇక్కడ లేదు. కావున దీనికి మెంబర్ లెటర్ పెట్టి పంపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి:- అధ్యక్షా, దీనిమీద ఇంత తొందరగా స్పందించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### రాష్ట్రంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొరత వల్ల అపరిష్కృతంగా ఉన్న కేసులు

క్వశ్చన్ నెం 151(354)

✓ సర్వశ్రీ చల్లా రామకృష్ణారెడ్డి(కోయిలకుంట్ల): గౌరవ నీయులైన న్యాయ, కోర్టుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తక్కువగా వున్నందువల్లనూ, ఎస్కార్టు సిబ్బంది కొరత మూలంగాను వివిధ కోర్టులలో సుమారు 1,92,000 కేసులు పెండింగులో వున్న విషయం నిజమేనా?

బి) ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే, 2004 నాటికి పెండింగు కేసుల సంఖ్య మూడు లక్షలకు పెరిగి పోగలవనే విషయం కూడా నిజమేనా?

సి) జైళ్లలో నేరస్తులుగా నిర్ణయించిన వ్యక్తుల కంటే విచారణలో వున్న వ్యక్తుల సంఖ్య ఎక్కువగా వున్న విషయం వాస్తవమేనా?

డి) అయితే, ఈ పెండింగు కేసులను శీఘ్రంగా పరిష్కరించడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**న్యాయ, కోర్టుల శాఖ మంత్రి( శ్రీ పి.చంద్రశేఖర్):**

ఎ)  మహాశయా, వివిధ కారణాల వల్ల వివిధ కోర్టులలో సుమారు 2,95,780 క్రిమినల్ కేసులు పెండింగులో వున్నాయి. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తక్కువగా ఉన్నందువల్ల, ఎస్కార్టు సిబ్బంది కొరత మూలంగా అవి పెండింగులో లేవు.

బి)  మహాశయా, 2004 నాటికి పెండింగు కేసుల సంఖ్యను ముందుగా ఊహించలేము.

సి)  అవునండీ, 12,519 ఖైదీలలో 8,800 మంది విచారణలో ఉన్న ఖైదీలు, దోషులుగా నిర్ణయించిన వారు 3,909 మంది, మిగతా 44 మంది డిటెన్యూలు, సివిల్ ఖైదీలు .

డి)  పోలీసు అదనపు డైరెక్టర్ జనరల్(శాంతి, భద్రతలు) , కారాగారాలు, సంస్కరణ సర్వీసుల ఇన్‌స్పెక్టర్ జనరల్, కారాగార శాఖ అదనపు ఇన్‌స్పెక్టరు జనరలు, పోలీసు డెప్యూటీ కమిషనర్ (కేంద్ర సాయుధ రిజర్వు), కమాండెంట్, ప్రత్యేక సాయుధ రిజర్వ్‌లతో 16.10.99 తేదీ గల హోం(కారాగారాలు) శాఖ , ఎంఎస్ నెం .317 జీఓ లో ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేసింది . ఆసంఘం విచారణలో వ్ను ఖైదీలను సత్వరంగా, తక్షణమే కోర్టులలో హాజరు పరిచే విషయంలో నియకాలిక సమీక్ష, పర్యవేక్షణ జరపడంతోపాటు ఏర్పాట్లను సూచిస్తుంది . ఎలక్ట్రానిక్ వీడియో లింకేజి సౌకర్యం ద్వారా కూడా విచారణలో వున్న ఖైదీలను కోర్టులలో హాజరు పంచేందుకు వీలుగా 1973, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌లోని 107 వ విభాగాన్ని సవరించేందుకు రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అనుమతిని కూడా కోరింది . జిల్లా సెషన్స్ జడ్జీలు అధిపతులుగా గల జిల్లా స్థాయి సమీక్షా సంఘాలు కూడా విచారణలో వున్న ఖైదీల కేసుల పురోగతిని నియతికాలికంగా సమీక్షిసున్నాయి. విచారణలో వున్న ఖైదీలతో ప్రమేయం వున్న పెండింగు కేసులను శీఘ్రంగా పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది .

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి:- అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయంలో మీరు నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని స్పష్టంగా హామీ ఇస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా వున్న జైళ్లలో విచారణలో వున్నటువంటి లక్షలాది ఖైదీల జీవన సమస్యకు సంబంధించిన విషయం .ఒక్కొక్క ఐటెమ్ గురించి న్యాయ శాఖ మంత్రిగారిని స్పష్టంగా అడుగుతున్నాను.

కోర్టుల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కొరత, అదేవిధంగా ఎస్కార్టు కొరత వున్నందు వల్ల చాలా కేసులు పెండింగులో వున్నాయంటే, మంత్రిగారు సమాధానం చెబుతూ దాని వల్ల కాదని అన్నారు. అయితే ఆయన ఒకటి అంగీకరించారు. ఇప్పటికి 1.92 లక్షల విచారణలో వున్న ఖైదీలున్నారు, 2004 నాటికి మూడు లక్షలు అవుతారంటే, ఇప్పటికే మూడు లక్షలు అయ్యారని సమాధానం చెబుతూ ఆయన అన్నారు. చాలా మంది, దానికి ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. ఒక్కొక్క పబ్లిక్ ప్రాసిక్యూటర్ రెండు, మూడు కోర్టులకు వెళుతున్నాడు . ఉదాహరణకు మా ఏరియాలోని బనగానిపల్లి, కోయిలకుంట్ల, ఆళ్లగడ్డ లో వీళ్లు సకాలంలో కోర్టులకు వెళ్లలేకపోవడం వల్ల విచారణ జరుగుతున్నటువంటి కేసులు పోస్ట్‌పోన్ అవుతున్నాయి, రాష్ట్రవ్యాప్తంగా కొన్ని లక్షల కేసులు అన్ని రకాల కోర్టుల్లో జెఎఫ్‌సిఎం, సబార్డినేట్ కోర్టులు, సెషన్స్ కోర్టులలో పోస్ట్‌పోన్ అవుతున్నాయి. ఇది వాస్తవమా, కాదా? కావున మీరు ఒక్కొక్క కోర్టుకు ఒక్కొక్క పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తారా?

అదేవిధంగా ఇపుడున్నటువంటి పరిస్థితుల్లో కోర్టులు అయిదు రోజులు మాత్రమే పని చేస్తాయి, ఆరవ రోజు శనివారం నాడు జుడీషియల్ మేటర్స్ టేకప్ చేయరు, అడ్మినిస్ట్రేటివ్ మేటర్స్ మాత్రమే చూస్తారు. ఈ ఐదు రోజుల్లో రెండు రోజులు మాత్రమే పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు సంబంధించిన రోజులుంటాయి, కావున ఐదు రోజులను కూడా పబ్లిక్ ప్రాసిక్యూటర్ల రోజులుగా పరిగణిస్తారా? ప్రతి కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను వేయాలని న్యాయశాఖా మంత్రిని కోరుతున్నాను.

అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వున్నటువంటి కోర్టుల్లో కేటగిరీవైజ్‌గా జెఎఫ్‌సిఎం, సబార్డినేట్ కోర్టులు, సెషన్స్ కోర్టుల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పోస్టులు ఎన్ని ఖాళీలున్నాయి? మంత్రిగారు మాట్లాడుతూ, ఇప్పటికే మూడు లక్షల కేసులు పెండింగులో వున్నాయన్నారు కాబట్టి, వీటి సత్వర పరిష్కారం కోసం ఏమైనా అదనంగా కోర్టులను ఏర్పాటు చేయబోతున్నారా?దయచేసి సమాధానం చెప్పాలి. ఇది చాలా పెద్ద సమస్య . విచారణలో వున్న ఖైదీలకు(అండర్ ట్రైయల్స్) సంబంధించి సుప్రీంకోర్టు ఒక రూలింగ్ ఇచ్చింది . Speedy trial is the fundamental right of the under-trial prisoners అని ఒక రూలింగ్ ఇచ్చింది . అలాగే ఈ సంవత్సరం జూలై 18 వ తారీఖున మన రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిబర్‌హాన్, జస్టిస్ వి.వి.ఎస్ .రావు గారి డివిజన్ బెంచ్ కూడా ఈ అండర్ ట్రైయల్స్‌కు సంబంధించి ఒక రూలింగ్ ఇచ్చింది . ఇది ఒకే ఒక వ్యాఖ్యం వుంది, చదివి వినిపిస్తాను. Denial of right to speedy trial and lengthy un-convicted detenues violates fundamental rights and human rights of the under-trial prisoners ఈవిధంగా డివిజన్ బెంచ్ రూలింగ్ ఇస్తూ, అదే రోజు మన రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఒక డైరెక్షన్ ఇవ్వడం జరిగింది . అది కూడా ఒకే వ్యాఖ్యంలో వుంది, చదువుతాను. The Government is directed to constitute a high level committee to monitor the cases of under-trial prisoners regularly and take necessary steps for production of under-trials in the concerned criminal courts అని డైరెక్షన్ రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది . డివిజన్ బెంచ్ డైరెక్షన్ ప్రకారం మీరు ఏదైనా హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేశారా? అండర్ ట్రైయల్స్‌కు సంబంధించి వారి నైతిక హక్కును కాపాడడం కోసం ఎస్కార్టును ఉపయోగించి, వారిని కోర్టులకు తీసుకెళ్లి కేసుల పరిష్కారం కోసం మీరు హై లెవెల్ కమిటీని ఏర్పాటు చేశారా? దయచేసి మంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి .చంద్రశేఖర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, ప్రతి కోర్టుకు ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను వేయాలని అడిగారు. రాష్ట్ర వ్యాప్తంగా వుండే పి .పి .ల సంఖ్యను చూస్తే అడిషనల్ పి.పి.పోస్టులు 391 వున్నాయి, అదేవిధంగా అన్ని కోర్టుల్లో 288 మంది పి.పి. లు పని చేస్తున్నారు.103 పోస్టులు ఖాళీగా వున్నాయి, ఇందులో 64 ఎపిపి పోస్టులున్నాయి, 10మాత్రం సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పోస్టులున్నాయి. వాటిని భర్తీ చేయడానికి రిక్రూట్‌మెంట్ బోర్డుకు వ్రాయడం జరిగింది, వీలైనత త్వరగా వాళ్లు రిక్రూట్‌మెంట్ స్టార్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా వారంలో ఐదురోజులు పి.పి.లు పని చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అడిగారు. కొన్ని చోట్ల పి.పి.లు రెండు కోర్టుల్లో ఇన్‌ఛార్జులుగా వుండడం వల్ల వారంలో రెండు రోజులు అక్కడ, రెండు రోజులు ఇక్కడ పని చేయడం జరుగుతోంది . ఖాళీగా వున్న పి.పి.పోస్టులను భర్తీ చేసిన తర్వాత ఈ సమస్య వుండదు. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో వుంది.
ఉ.9.10

పి.పి.ల ఖాళీల సంఖ్యగురించి చెప్పారు. 103 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. జిల్లా కోర్ట్స్‌కు సంబంధించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులు 3 ఖాళీగా ఉన్నాయి. గ్రేడ్-2 అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ 26, మునిసిఫ్ కోర్ట్స్‌లో ఎ.పి.పి.ఓ.ల పోస్టులు 10, జె.ఎఫ్.సి.ఎమ్.లో ఎ.పి.పి.ఓ.ల పోస్టులు 64 ఖాళీగా ఉన్నాయి. ఇవన్నీ ఫిలప్ చేయటం జరుగుతుంది. అండర్ ట్రయల్స్ విషయానికొస్తే సెక్షన్ 160 అండర్ సి.ఆర్.పి.సి. క్రింద అండర్ ట్రయల్స్‌ను ఎస్కార్ట్ లేదనే నెపంతో కోర్టులకు హాజరుపరచటంలేదని వీడియో ద్వారా అక్కడే అటెండెన్స్ మార్క్‌చేయటానికి ప్రయత్నంచేస్తున్నాము. దీనిపై కేంద్రప్రభుత్వానికి వ్రాయటం జరిగింది. వారు ఒప్పుకున్న తరువాత ఈవిధంగా చేస్తామని తెలియచేస్తున్నాను. హై లెవెల్ కమిటి గురించి అడిగారు. దీనిని ఆల్‌రెడీ కాన్‌స్టిట్యూట్ చేశాము. దీనికి సి.ఎస్. కన్వీనర్‌గా ఉంటారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ పోలీస్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, డెప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు కమాండెంట్ ఆఫ్ స్పెషల్ ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్‌లు మెంబర్స్‌గా ఉంటారు. ఈవిధంగా హై లెవల్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశాము. వీరు స్టేట్ లెవెల్లో 15

రోజులకు ఒకసారి కూర్చుని చూస్తారు. జిల్లా స్థాయిలో కూడా జిల్లా జడ్జి ఆధ్వర్యంలో ఒక కమిటి ఉంటుంది. వారు కూడా మానిటర్ చేస్తారు. ఆవిధంగా మానిటర్ చేస్తూ ఎంతవరకు వీలైతే అంతవరకు చేస్తారు. సామాన్యంగా అండర్ ట్రయల్స్ జైళ్లలో ఉండటానికి రెండు రకాలుగా ఆస్కారం ఉంటుంది. ఒకటి, వారికి బెయిల్ రాకపోవటంవలన; రెండవది, వారు డెకాయిట్స్‌వంటి వివిధ రకాల నేరాలలో హేబిట్యువల్ అయినందువల్ల అనివార్య పరిస్థితుల్లో వారికి బెయిల్ గ్రాంట్ చేయకుండా ఆవిధంగా పెడతారు. అది కూడా 12,000 మంది మాత్రమే ఆవిధంగా ఉన్నారు. ఏది ఏమైనా 161 సి.ఆర్.పి.సి.లో క్లియర్‌గా ఉంది. 90 రోజులకు మించి ఎవరినీ జైళులో ఉంచటానికి వీలులేదు. వారు బెయిల్ అప్లై చేసుకుంటే ఇవ్వటానికి అవకాశం ఉంది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: హై లెవెల్ కమిటి కాన్‌స్టిట్యూట్ చేశామని చెప్పారు, మంచిది, సంతోషం. పి.పి.లను ప్రతి కోర్టుకు అపాయింట్ చేస్తారా, లేదా అనే విషయం చెప్పాలి.

శ్రీ పి. చంద్రశేఖర్: చెప్పాను, రిక్రూట్‌మెంట్ బోర్డ్‌కు వ్రాయటం జరిగింది. వివిధ కోర్టుల్లో 103 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మునిసిఫ్ కోర్టులో 74 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి త్వరలోనే ఫిలప్ చేస్తాము.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అదేవిధంగా జైళ్లలో ఉండే అండర్ ట్రయల్స్ ఖైదీలను పోలీస్ వ్యాన్స్ లేవని, ఎస్కార్ట్ సిబ్బంది లేదని కోర్టుల్లో హాజరుపరచకుండా పోస్ట్‌పోన్ చేస్తున్నారు. దీనిపై ఏమైనా ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ పి. చంద్రశేఖర్: ఎస్కార్ట్ లేకపోయినప్పటికీ అటెండెన్స్ మార్క్ చేయటానికి 167 సి.ఆర్.పి.సి.లో సవరణ ప్రవేశపెట్టాము.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం): మినిష్టర్‌గారు ఆన్సర్‌లో చెప్పారు, there are about 295780 criminal cases pending in different courts for various reasons and their pendency is not due to the shortage of Public Proscutors and lack of escort staff alone. అంటే దీన్నిబట్టి ఇంకా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావాలని మనకు అర్థమవుతుంది. వారు అదే సందర్భంలో మాట్లాడుతూ number of pending cases in the year 2004 cannot anticipated. కాని ఇప్పటికే అవి మూడు లక్షలు దాటిపోతున్నాయి. అదేవిధంగా ఎలక్ట్రిసిటీ దొంగతనం విచారించటానికి స్పెషల్ కోర్ట్స్, ట్రిబ్యునల్స్ కావాలి. అందుకు ఒక జిల్లా జడ్జి కూడా కావాలని అనుకుంటున్నాము. లోక్ అదాలత్ పెట్టుకుని చాలా మంచి రిజల్ట్స్ సాధించాము. మీరు కూడా అడ్వకేట్ కాబట్టి, మీకన్నీ తెలుసు కాబట్టి జిల్లా జడ్జి స్థాయిలో ఎలక్ట్రిసిటీ తెఫ్ట్‌కు ఒక కోర్టు, మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి ఆలోచించి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎ. వేమ: ఇప్పుడు ఉన్నటువంటి ఎ.పి.పి.లకు ప్రమోషన్స్ ఇచ్చే ఉద్దేశ్యం ఏమైనా ప్రభుత్వానికి ఉందా? ఆరకరంగా ప్రమోషన్స్ పొందేవారు ఎంతమంది? ఎ.జి.పి. పోస్టులు ఖాళీగా ఉన్నందువల్ల వివిధ కోర్టులలో కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. దాని విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది? కొంతమంది ప్రిజనర్స్‌కు కోర్టుకు హాజరుపరచాలంటే ప్రభుత్వానికి కష్టంగా ఉంది. ఒక అప్పీలు సంబంధించి ఎక్కువ కేసులు ఉన్నప్పుడు ప్రత్యేకంగా కోర్టు జైళ్లో నిర్వహించి ట్రయల్ చేసే అంశం ఏమైనా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదా?

శ్రీ ఎన్. నరసింహయ్య(నక్రెకల్): కేసులు పెండింగ్‌లో ఉండటానికి మరొక కారణం ఏమంటే న్యాయస్థానాల్లో ఇష్యూ చేసిన సమన్స్ విట్‌నెస్‌కు తామీలు చేయకుండా డిలే చేస్తున్నారు. ఎస్.పి.లకు లెటర్స్ వ్రాసినప్పటికీ కూడా వాటిపై రెస్పాండ్ కావటంలేదు. ఇది వాస్తవమా, కాదా?

శ్రీ కె. దయాకరరెడ్డి(అమరచింత): పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించటానికి ప్రయత్నం చేస్తున్నారా? మునిసిఫ్ కోర్టుల్లో చాలా కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. కాబట్టి మునిసిఫ్ కోర్టులను పెంచే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? మునిసిఫ్ కోర్టుల్లో, డిస్ట్రిక్ట్ సెషన్ కోర్టుల్లో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

శ్రీ పి. చంద్రశేఖర్: సూర్యనారాయణగారు స్పెషల్ కోర్టులగురించి అడిగారు. ప్రత్యేకమైన నేరాలను విచారించటానికి స్పెషల్ కోర్టులు నెలకొల్పుతాము. రెగ్యులర్‌గా జరిగే కేసులు ఉంటాయి. మునిసిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుల్లో వీటిని సపరేట్‌గా రిజిస్టర్ చేయటానికి అవకాశం లేదు. ప్రత్యేకమైన నేరాలేమైనా జరిగితే వాటికొరకు స్పెషల్ కోర్ట్స్ వేస్తాము. ఎక్సైజ్ నేరాలకు మరియు ఎస్.టి.లకు సపరేట్ కోర్టులు పెట్టుకున్నాము. స్పెషల్ కోర్టులలో ఆవిధంగా ఉద్దేశించబడినవే చేయగలం, అన్నీ చేయటానికి లేదు. ప్రమోషన్స్ విషయంగురించి సభ్యులు అడిగారు. ఎ.పి.పి.ల 10 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అవి కూడా సీనియారిటీ ఆధారంగా ఫిలప్ చేయమని ఆదేశాలు ఇస్తాము. డి.పి.సి. కాన్స్టిట్యూట్ చేస్తున్నాము. దాని ప్రకారం ఇస్తారు. నరసింహయ్యగారు మాట్లాడుతూ ఎమ్.డబ్ల్యు.లు ఎగ్జిక్యూట్ చేసేవారు లేకపోవటంవల్ల కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయని అన్నారు. ఎమ్.డబ్ల్యు.లు, సమన్లు, విట్‌నెస్‌లు సక్రమంగా జరగనందువల్ల కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. అది కూడా చేయటం జరుగుతుంది. దానిపై సత్వర చర్యలు తీసుకోమని కన్‌సర్న్‌డ్ వారికి చెబుతాము. దయాకరరెడ్డిగారు మాట్లాడుతూ లోక్‌అదాలత్‌ల ద్వారా చేయమని చెప్పారు. ఇరుపార్టీలవారు ఒప్పుకుంటే లోక్‌అదాలత్ ద్వారా చేయటం జరుగుతుంది. వారు అదనపు కోర్టులగురించి కూడా అడిగారు. అదనపు మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులు 70 ప్రపోజల్‌లో ఉన్నాయి, పరిశీలిస్తున్నాము. అన్నీ చూసుకుని ఖచ్చితంగా ఎన్ని వీలైతే అన్ని మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులు ఏర్పాటుచేస్తాము.

## రాష్ట్రంలో చిన్నతరహా ఓడరేవుల ఆధునికీకరణ

ప్రశ్న నెం.152 (658)

సర్వశ్రీ జి. బాబూరావు,(చీపురుపల్లి), కె. అచ్చన్నాయుడు,(హరిశ్చంద్రాపురం), కె. కోటేశ్వరరావు,(మధిర) కె. హరిబాబు,(విశాఖపట్నం), యన్. ఇంద్రసేనారెడ్డి: గౌరవనీయులైన రోడ్లు, భవనాలశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

(ఎ) గన్నవరం, కృష్ణపట్నం, మచిలీపట్నం చిన్నతరహా ఓడరేవులను ఆధునీకరించేందుకు ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

(బి) విశాఖపట్నం ఓడరేవు మాదిరిగా రాష్ట్రంలోని మరే ఇతర ఓడరేవును అభివృద్ధిపరచని విషయం నిజమేనా?

(సి) అయితే, రాష్ట్రంలోని మత్స్యకారులు, యాంత్రిక పడవల ఆపరేటర్ల ప్రయోజనాలను పరిరక్షించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

**రోడ్లు, భవనాలు, ఓడరేవులశాఖా మంత్రి (శ్రీ కె. విజయరామారావు):**

(ఎ) అవునండీ.

(బి) లేదండీ. కాకినాడ ఓడరేవును డీప్‌వాటర్ ఓడరేవుగా అభివృద్ధిపర్చడం జరిగింది. అది 1996, నవంబర్‌నుండి పనిచేస్తున్నది.

(సి) అవునండీ, తగిన చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ జి. బాబూరావు: అధ్యక్షా, మీకు ఒక రిక్వెస్ట్. అప్పుడే సమయం 9.20 నిమిషాలవుతుంది. 10 నిమిషాల్లో సింగిల్ సప్లమెంటరీ సమయం వస్తుంది. తమ హక్కులు కోల్పోతున్నామని సంతకాలు పెట్టిన సభ్యులందరూ బాధపడుతున్నారు. ఏ రోజైనా 30 నిమిషాలకు తక్కువకాకుండా బిజినెస్ జరగనీయటంలేదు. దయచేసి మీరు ఆలోచించి సభ రెగ్యులర్ బిజినెస్ మొదలుపెట్టిన గంటసేపటి తరువాత సింగిల్ సప్లమెంటరీస్ తీసుకుంటే మంచిది. అందుకోసం అరగంట స్పేర్‌చేయమని, ఆవిధంగా మిమ్మల్ని రిక్వెస్ట్ చేయమని గౌరవసభ్యులు నాకు చెబుతున్నారు.

మేడమ్ స్పీకర్: బి.ఎ.సి.లో మాట్లాడుకుందాం.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: బాగా చెప్పారు మేడమ్.

శ్రీ జి. బాబూరావు: బాగానే చెబుతారు. ఆమె చెప్పిందైనా గౌరవించండి. గన్నవరం, కృష్ణపట్నం, మచిలీపట్నం పోర్ట్‌లను ఆధునీకరించేందుకు ఎప్పటివరకు టైమ్ పడుతుంది? మూడు పోర్ట్‌లు కలిపి ఒకేసారి మోడ్రనైజేషన్ చేస్తారా, లేక ఫేజ్‌వైజ్ చేస్తారా? కృష్ణపట్నం పోర్ట్ ప్రపంచంలోఉన్న మంచి పోర్ట్‌లలో ఒకటని చెబుతున్నారు. ఇది వాస్తవమేనా? వాస్తవమైతే దీనకి ప్రత్యేకంగా ఒక ప్యాకేజ్ అనౌన్స్‌చేసి అభివృద్ధి చేస్తారా? విశాఖపట్నం ఓడరేవు ఒకదాంట్లోనే ఫిషింగ్ హార్బర్ ఉంది. చేపలు, రొయ్యలు పట్టుకునే మెకనైజ్డ్ బోట్స్ వారందరూ ఎక్కడనుండి బయలుదేరినా విశాఖపట్నం రావలసి ఉంది. కాబట్టి వారి కొరకు త్వరితగతిలో ఫిషింగ్ హార్బర్‌కు బెర్త్స్ ఉండేట్లు ఏర్పాటుచేస్తారా?

ఉ.9 .20

మెకనైజ్డ్ బోట్స్ ఆపరేటర్స్ అందరు కూడా చాలా నడుపుతున్నారు . విశాఖపట్నం నుంచి బయలుదేరి మళ్లి విశాఖపట్నానికి రావడానికి వారికి చాలా ఖర్చు అవుతున్నది . అందుకని తగిన ఏర్పాట్లు చేస్తారా? ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ కె . విజయరామారావు :– అధ్యక్షా, కృష్ణపట్నం పోర్టు గ్రీన్ ఫీల్డు పోర్టు – ఆధునీకికరణకు ఇప్పటికే ఒక కంపెనికి అప్పగించడం జరిగింది . అక్కడ కొన్ని కారణాల వల్ల జాప్యం జరుగుతా వుంది . కాని, వారు ఆపోర్టును డెవలప్‌చేయడానికి ఒక నిర్దుష్టమైన స్టాఫ్ ప్రభుత్వం దగ్గర వుంటారో ఇది త్వరలోనే ఇంప్లిమెంటు చేస్తామని వారు చెప్పారు . మెకనైజ్డ్ పోర్ట్సు రెండు కూడా ఇప్పటికే కాకినాడ లో ఆదునీకీకరించడం జరిగింది . తరువాత అవి మొట్టమొదటి సంవత్సరం వాటిని ప్రైవేటైజేషన్ చేసిన తరువాత మంచి ఇన్‌కం రావడం జరిగింది . 11 కోట్ల రూపాయలు మనకు వారు చెల్లించరు . ఫిషింగు హార్బర్స్ గురించి అడిగారు . విశాఖపట్నం ఒకటే కాదు, మెకనైజ్డ్ బోట్సు ఎక్కడికి వెళ్లినా విశాఖపట్నం రావాలని అంటున్నరు ఇప్పుడు మనకు కాకినాడలో ఫిషింగు హార్బర్ వుంది . అక్కడ 420 మెకనైజ్డ్ బోట్సు వర్కింగు కండిషన్స్‌లో ఉన్నాయి . నిజాం పట్నంల కూడా ఫిషింగు హార్బర్ వుంది . అక్కడ కూడా 200 మెకనైజ్డ్ బోట్సుకు ఏకామడేషన్ వుంది . ఇవి కాకుండా, ఇప్పుడు మచిలిపట్నంలో ఒక కొత్త

ఫిషింగు హార్బర్ నిర్మాణం జరుగుతున్ని. ఇది అక్టోబరు 2001కు పూర్తి అవుతుంది. మనం విజన్ 2020 లో అన్న ప్రాకరం కళింగపట్నం, భీమునిపట్నం, నర్సాపూర్‌లో ఫిషింగు హార్బర్స్ ఏర్పాటు చేసే పథకం వుంది. ఇదేకాకుండా, భావనపాడులో ఫిషింగు హార్బర్ వుండేది. ఇప్పుడు అక్కడ ఇసుక మేట వేసింది. కొన్ని రోజులుగా పనిచేయడం లేదు. దీనిని సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చి స్టేషన్ – పూనె వారికి రిసెర్చిచేయడానికి, స్టడి చేయడానికి, మళ్లీ ఫంక్షన్‌చేయడానికి రిపోర్టు అడిగాము. త్వరలోనే వారు రిపోర్టు ఇస్తారు. వెంటనే అది కూడా మళ్లీ వర్కింగు కండిషన్‌లో వచ్చేటట్లుగా ఏర్పాటు చేస్తాము.

శ్రీ కె. అచ్చన్నాయుడు :- గౌరవ మంత్రిగారు శ్రీకాకుళం జిల్లా, భావనపాడు ఫిషింగు హార్బర్ గురించి చెప్పడం జరిగింది. అధ్యక్షా, భావనపాడు ఫిషింగు హార్బర్ మళ్లీ ఒరిస్సాలో పారాదీప్ వమధ్యలో అక్కడ హార్బర్ లేవు. దీని గురించి ఎన్నోసార్లు అసెంబ్లిలో చర్చించడం జరిగింది. కాని ఇంతవరకు దానిపై ఎటువంటి చర్య తీసుకోలేదు. గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు స్పందించి 2 కోట్లు కేటాయించి ఒక డ్రెడ్జింగు మెషిన్ కూడా పంపించి కార్యక్రమాలు కొంతవరకు చేశారు. అప్పటి కి కూడా అక్కడ కొన్ని సాంకేతిక లోపాల వల్ల తీసిన ఇసుకమేట మళ్లీ రావడం జరిగింది. మీద్వారా గౌరవమంత్రిగారికి ఒక ప్రశ్న అడుగుతున్నను. దనిపై ఏవిధమైన కార్యక్రమాలు చేయడానికి మంత్రివర్యులు తీసుకున్నారో చెప్పలి. జిల్లాలో ఏకైక పెద్ద ఫిషింగు హార్బర్ భావనపాడు కు బడ్జెట్ లేదు. డబ్బులు కేటాయించి ఎన్ని సంవత్సరాలలో హార్బరును సంపూర్ణంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏఏ కార్యక్రమాలు తీసుకుంటుందో గౌరవమంత్రిగారిని అడుగుచున్నాను.

శ్రీ కె. విజయరామారావు :- గౌరవసభ్యులు అచ్చన్నాయుడుగారు భావనపాడు గురించి చెప్పారు. భావనపాడులో ఇసుకమేట మూలంగా అంతరాయం కలిగినమట వాస్తవమే. అయితే, ఎంట్రన్సు ఛనెల్ ఇసుకమేట వల్ల లోతు తక్కువ అయి ఈ ప్రాబ్లమ్ వచ్చింది. ప్లానుప్రకారం సరిపోతుంది అనుకున్నారు. అక్కడ డ్రెడ్జర్, కూడా వుంచడం జరిగింది. అది స్వాలో వాటర్ కాబట్టి, డ్రెడ్జర్ పనిచేయకపోవడం, ఇసుకమే ఇంకా ఎక్కువ కావడం, తరువాత డ్రెడ్జర్ కెపాసిటి తగ్గం జరిగింది. దాని వల్ల ఇసుకమే ట పూర్తిగా తీసివేయడం పూర్తికాలేదు. అందుకు సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చి స్టేషన్ – పూనె, వారికి పంపడం జరిగింది. వారు స్టడి చేస్తున్నారు. It is a green field port. So as to modernise this port, it wasw handed over to one private company. Due to not grounding of power projects, there is delay in its process of modernisation. దానిని సాల్వుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా త్వరలోనే పూర్తిచేసి మళ్లి భావనపాడు ఫిషింగు హార్బర్‌ను మళ్లీ పనిచేయించడానికి there is a special proposal with the Government and it will be implemented very soon.
ఒకటి, రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుంది. 640 లక్షలు తో యీ పనిని చేపట్టడం జరుగుతుంది. శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు అఅడిగారు – కాకినాడ, కృష్ణపట్నం ఓడరేవు లను ప్రైవేటైజేషన్ చేశాము. కాకినాడ మంచి వర్కింగు కండిషన్‌లో వుంది. కృష్ణపట్నం గురించి చెప్పాను. రాయలసీమలో పవర్ ప్రాజెక్టు రానందువల్ల అక్కడ ఆలస్యం అయింది. It is meant for ship breaking. ఇక్కడ కూడా ఎన్విరాన్‌మెంటు క్లియరెన్సు ఇవ్వనందున అది కొంచెం ఆలస్యం అయింది. క్లియరెన్సు రాగానే పని ప్రారంభం అవుతుంది. రోడ్డు కూడా డెవలప్ చేశారు. ఎన్విరాన్‌మెంటు క్లియరెన్సు రాగానే అక్కడ కూడా పని ప్రారంభించడం జరుగుతుంది

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫీజిబిలిటి తీసుకొని వాటిని ఆలోచన చేస్తారా? మిగతా ప్లేసెస్‌లో కూడా ఆలోచన చేస్తారా?

శ్రీ కె. విజయరామారావు :- తప్పకుండా.

## వృత్తి పన్ను, పట్టణ ప్రాంత మౌలిక సేవల ఛార్జీల పెంపుదల

ప్రశ్న- నెం . 153(558)
సర్వశ్రీ ఎన్. నరసింహయ్య, ఎస్. రాజయ్య గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ) రాష్ట్రప్రభుత్వ మంత్రిమండలి ఉప–సంఘం , వృత్తిపన్నును, పట్టణ మౌలిక సేవల ఛార్జిలను పెంచడం కోసం సిఫారసు చేసిన మాట నిజమేనా?

బి) అయితే, ఆ వివరాలు ఏమిటి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ ఎన్.ఎండి. ఫరూక్) :-

ఎ) – బి) కి సమాధానం – ఒకటవ ఆర్థిక సంఘం తన నివేదికను 1997 నవంబరులో రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది . వసూలు చేసిన వృత్తిపన్నులు 90 శాతానికి బదులుగా 95 శాతాన్ని స్థానిక సంస్థలకు బదిలేచేయనగునని ఆ నివేదికలో సిఫారసు చేసింది . రాష్ట్ర ఆర్థిక సంఘం సూచించిన 5 శాతం పెంపుదలను మంత్రి మండలి ఉప – సంఘం వాయిదా వేసింది . పట్టణ మౌలిక సేవలు కోసం ఎటువంటి ఛార్జీల హెచ్చింపుకు రాష్ట్ర ఆర్థిక సంఘంగాని, మంత్రిమండలిగాని సిఫారసు చేయలేదు .

ఉ.9.30

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్,నేను మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడిగాను. వృత్తి పన్ను, పట్టణ మౌలిక సేవల ఛార్జిలను పెంచడానికి సిఫార్సు చేసిన మాట నిజమా, కాదా? వారి సమాధానానికి నా ప్రశ్నకూ టోటల్‌గా రిలెవెన్స్ లేదు. 50 శాతం పెంచాలని రాష్ట్ర క్యాబినెట్ సిఫార్సు చేసిన మాట వాస్తవం కాదా? పట్టణ అవసరాలకు సంబంధించి నీరు డ్రయినేజీ, తదితర వాటికి25 శాతం పెంచాలని చెప్పింది, నిజమా,కాదా? ప్రతి సంవత్సరం 10 శాతం పెంచాలని, ఆ రకంగా అమలు చెయ్యకపోతే, అట్టి మునిసిపాలిటీలకు గ్రాంటు ఇవ్వకుండా నిలుపుతామని చెప్పింది వాస్తవం కాదా?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః జవాబులోనే క్లియర్‌గా చెప్పాము. అటువంటి సిఫార్సులు మంత్రిమండలి చెయ్యలేదు. వసూలు చేసిన వృత్తి పన్నులో 90 శాతానికి బదులుగా 95 శాతాన్ని ఇవ్వాలని రికమెండ్ చేశారు. ఆ రకంగా లోకల్ బాడీస్‌కు ఇవ్వాలని నిర్ణయించారు.

శ్రీ నోముల నర్సింహయ్యః 25 శాతం పట్టణ అవసరాలకు సంబంధించి పెంచే ఆలోచన ఉందా, లేదా?

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ః ప్రశ్న నాది కాదు అసలు ఇది కమర్షియల్ ట్యాక్స్‌కు సంబంధించినది.

## విజయనగరం జిల్లాలో పంచాయితీరాజ్ రోడ్లను ఆర్. అండ్ బి. కి

## బదలాయించుట

ప్రశ్న నెం .154 (6)

శ్రీ వాసిరెడ్డి వరదరామారావు,(తెర్లాం), శ్రీ పెద్దింటి జగన్‌మోహన్ రావు, (బొబ్బిలి): గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా?

ఎ) విజయనగరం జిల్లాలో, పంచాయతీరాజ్ శాఖ నుండి రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేసిన సంఖ్య ఎంత? అందు నిమిత్తం మంజూరయిన మొత్తం ఎంత?

బి) తెర్లాం, బొబ్బిలి అసెంబ్లీ నియోజక వర్గలలో చేపట్టిన రోడ్డు పనుల సంఖ్య ఎంత? వాటిపై ఖర్చు చేసిన మొత్తం ఎంత?

సి) 1999-2000 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ రోడ్ల అభివృద్ధి కార్యక్రమం క్రింద చేపట్టడానికి ప్రతిపాదించిన రోడ్డు పనుల సంఖ్య ఎంత?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రిః (శ్రీ కె. విజయరామా రావు)**

ఎ) విజయనగరం జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ నుండి రోడ్లు, భవనాల శాఖ నియంత్రణకు బదిలీ చేసిన రోడ్ల సంఖ్య 83. నిర్వహణ గ్రాంటు క్రింద రు. 152.54 లక్షలను మంజూరు చేయడం జరిగింది. ఇందులో నుండి రు. 148.04 లక్షలను ఖర్చు చెయ్యడమయింది.

బి) తెర్లాం అసెంబ్లీ నియోజక వర్గంలోః- మంజూరయిన మొత్తం రు. 9. 43 లక్షలకు 4 రోడ్డు పనులను చేపట్టడం జరిగింది. రు. 8.81 లక్షలను ఖర్చు చెయ్యడమయినది.

బొబ్బిలి అసెంబ్లీ నియోజక వర్గంలోః- మంజూరయిన మొత్తం రు. 21.67 లక్షలకు 7 రోడ్డు పనులను చేపట్టడం జరిగింది. రు. 19.37 లక్షలను ఖర్చు చెయ్యడమయింది.

సి) విజయనగరం జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ 1999-2000 సంవత్సరంలో నాబార్డు కార్యక్రమం క్రింద నాలుగు రోడ్డు పనులు, ఒక వంతెన పనిని చేపట్టింది.

శ్రీ పి. జగన్మోహన రావుః ఇది రెండు నియోజక వర్గాలకు సంబంధించిన ప్రశ్న. ఇందులో ఒక సభ్యుడు ఇప్పుడు సభలో లేరు. మీరు కూడా వెళ్లి వారిని పరామర్శించి వచ్చారు. రెండిటికీ సంబంధించి అడగాలి.రోడ్ల సంఖ్య 83 అన్నారు. మెయిన్‌టెనెన్స్ గ్రాంటు క్రింద రు. 152.54 లక్షలు ఇచ్చారు. అందులో రు. 148. 04 లక్షలు ఖర్చు చేశారని చెప్పారు. సంఖ్య చూస్తే చాలా పెద్ద సంఖ్య. ఇచ్చిన గ్రాంటు తక్కువ. అందు వల్ల తెర్లాంలో రామభద్రపురం నుంచి రాజాం , ఉద్ధవోలు గ్రామాలకు గత 6 సంవత్సరాలలో బస్సు తిరిగేది. పంచాయతీరాజ్ క్రింద ఉండేటప్పుడు మెయిన్‌టెనెన్స్ బాగా జరిగేది. అప్పుడు బస్సు తిరిగేది. బదలాయించిన తరువాత బస్సు కానీ లారీ కానీ జీపు కానీ తిరిగే పరిస్థితి లేదు. దాని విషయంలో ఏం చర్య తీసుకుంటారో

తెలియచెయ్యాలి. రామభద్రపురం-గజపతినగరం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి వయా పికారుగంజి రోడ్డు – బాడంగి రోడ్డు రెండూ ప్రధానమైనవి. ఇవి రెండూ లింకేజ్‌గా ఉండి, సుమారు 10 కి. మి దూరం తగ్గించేట్లుగా చేస్తుంది. దీనికి మెయిన్‌టెనెన్స్ గ్రాంటు లేదు. మోటారబుల్ కాదు. రామభద్రపురం-రాజాం రోడ్డు నుంచి 2 కి.మి. రోడ్డు వేశారు డబ్బు ఇచ్చారు. ఆర్ అండ్ బి టేకప్ చేసింది. వర్షాలు పడి, పాడయింది. చర్య తీసుకుంటారా? పంచాయతీరాజ్ రోడ్లు చాలా వరకూ బాగా లేవు.బస్సులు తిరిగేవి ఆగిపోయాయి. బొబ్బిలి-రాజేరు రోడ్డు, కొనుమూరు-నందబులగ రోడ్డు పూర్తిగా పాడయింది. బస్సులు తిరగడం లేదు. తెర్లాం పరిస్థితి కూడా ఇంతే. బొబ్బిలి-బలిజిపేట వయా కలువరాలు రోడ్డు నుంచి సుభద్ర వరకు పంచాయతీరాజ్ రోడ్డును ఆర్ అండ్ బికి బదలాయించారు. బస్సులు తిరగని పరిస్థితి. బొబ్బిలి-పిపిపి వయా మరిపివలస నుండి బూర్జ వరకూ గత రోడ్డు ను ఆర్ అండ్ బికి ఇచ్చారు. మంత్రిగారు స్వయంగా చూశారు. వారికి ధన్యవాదాలు. ఆ రోడ్డు పరిస్థితి అప్పటి కంటే ఇప్పుడు మరీ పాడయింది. పంచాయతీరాజ్ రోడ్లు మా వద్ద కూడా బొబ్బిలి-పిపిపి – కాశయ్యపేట నుంచి నార్సింహుని పేట వరకూ ఆర్ అండ్ బికి వచ్చింది పూర్తిగా పాడయింది. బస్సులు తిరగక ప్రయాణీకులు ఇబ్బంది పడుతన్నారు. లారీలు తిరగకపోతే పండిన పంటకు ధర రాదు. డబ్బు కేటాయించామన్నారు. కానీ ఈ రోడ్లకు కేటాయించలేదా, కేటాయించకపోతే, డబ్బు కేటాయించి, వాటిని మోటారబుల్‌గా చేస్తారా?

శ్రీ కె. విజయరామారావుః ఏ రోడ్స్ అయితే చెప్పానో వాటికి లాస్ట్ టైం డబ్బు ప్రొవైడ్ చేశామని అంత వరకే చెప్పాను. అన్ని రోడ్స్‌కు ఇచ్చామని చెప్పలేదు. బొబ్బిలి నియోజక వర్గంలో వారు చెప్పిన రోడ్స్ నిర్వహణ వల్ల లాభం ఉందని చెప్పారు. ఈ రోడ్స్ అన్నీ కూడా ఈ సారి వర్షాల వల్ల దెబ్బతిన్నాయి. కొంత ఆర్ అండ్ బికి ట్రాన్స్‌ఫర్ అయిన తరువాత సుమారు 19000 కిలోమీటర్ల రోడ్డు వచ్చింది. 40 వేల కి.మిలకు పైగా రోడ్డు ఉంటే, 19 వేలకు పైగా ఆర్ అండ్ బికి అప్పగించారు. కొన్ని మట్టి రోడ్స్ ఉన్నాయి. కొన్ని బి.టి రోడ్లు ఉన్నాయి. గౌ. సభ్యులు అడిగిన రోడ్ల విషయంలో తప్పకుండా వెంటనే రిపైర్ చేయించి, కావలసిన మెయిన్‌టెనెన్స్ కూడా చెయ్యడం జరుగుతుంది. బస్ రూట్స్ ఎక్కడున్నాయో, అక్కడ బస్సులు నడపలేకపోతున్నారు. దానిపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని ఏర్పాటు చేస్తాము. ప్రతి రోజు మానిటర్ చేస్తున్నాము. ఈ మూడు రోడ్ల మీద కూడా బస్సులు తిరిగేట్లు ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది.

శ్రీ పి. జగన్‌మోహన రావుః మంత్రిగారికి, నేను నిర్వహణ లోపం అని చెప్పలేదు. గ్రాంటు ఇస్తే చాలు. నిర్వహణ బాగానే ఉంటుంది. ఒక వంతెన ఉంది. వారూ, నేనూ కూడా చూశాము. వంతెన పడిపోయే స్థితిలో ఉంది. గ్రాంటు ఇస్తారా? వారు చూశారు, ధన్యవాదాలు చెప్పాను.సపోర్ట్ ఇచ్చి దానిని నిలబెట్టారు. కాజ్‌వే క్రిందనయినా గ్రాంటు ఇచ్చి వెంటనే చేపడితే బాగుంటుంది.

ఉ.9.40

శ్రీ కె. విజయరామారావుః కాజ్‌వేస్‌కు వంతెనలకు ప్రాధాన్యత ఇస్తున్నాము. నేను చూసిన వంతెనలను బాగు చేయడానికి తప్పకుం డా ప్రయత్నం చేస్తాను.

## కాళాశాలలలో ఆవశ్యకమైన మౌలిక సదుపాయములు లేకుండుట

ప్రశ్న నెం.155 (755)

సర్వశ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు,(ఎల్లవరం) , శ్రీమతి పి. వరలక్ష్మి,( విశాఖపట్నం), సర్వశ్రీ గద్దె బాబూరావు,

ఎన్. ఆంజనేయులు,(ఎల్లారెడ్డి), డి.ఉమామహేశ్వర రావు.(నందిగామ): గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) కళాశాల యాజమాన్యాలు పెయింట్ చేసిన రోజీ పిక్చర్‌కు ఆకర్షితులై ఇబ్బందులకు గురైన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి అందిన ఫిర్యాదుల ఆధారంగా, జంటనగరాలలోని వివిధ కళాశాలలలో, ఉన్నత విద్య కొంకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిలు (ఎ.పి.ఎస్.సి.హెచ్.ఇ) డిప్యూట్ చేసిన ప్రత్యేక బృందం ఆకస్మిక తనిఖీలను నిర్వహించిన విషయం నిజమేనా?

(బి) ఈ కళాశాలల్లోని సుమారు 50 శాతం కళాశాలల్లో ఆ కోర్సులకు తగిన సిబ్బంది లేనట్లు, కావలసిన కంప్యూటర్లు లేనట్లు ఆకస్మిక తనిఖీల సమయంలో కనుగొనడం జరిగిందనే విషయం కూడా వాస్తవమేనా?

(సి) అయితే అన్ని కళాశాలల్లో కంప్యూటర్లు మున్నగునటువంటి అవసరమైన మౌలిక సదుపాయాలు లేనందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు )**

(ఎ) విద్యా సంబంధ విషయం ప్రశస్తమైనదిగా ఉండేటట్లు చూడడానికి, మామూలుగా చేసే విద్యావిషయక ఆడిటు తనిఖీలలో భాగంగా, బి.సి.ఎ కోర్సులను అందిస్తున్న జంటనగరాలలోని యాభై ఐదు కళాశాలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రత్యేక బృందాలను డెప్యూట్ చేసి, రెండు దశలలో ఆకస్మిక సందర్శనలను నిర్వహించింది.

(బి) కొన్ని కాళాశాలల్లో మాత్రమే నిర్దిష్ట సంఖ్యలో ఫ్యాకల్టీలు, ప్రమాణాల ప్రకారం కంప్యూటర్ సిస్టమ్స్ లభ్యంగా లేవు.

(సి) లోపాలు ఉన్నట్లు కనుగొన్న కళాశాలలకు ఒక నెల లోపల లోపాలను సరిదిద్దుకోవాలని, ఉనట్లయితే, ఆమోదాన్ని రెన్యువలు చేయడం జరుగదని నోటీసులను జారీ చేయడం జరిగింది. ఆ ప్రకారంగా, వారు మలు నివేదికను సమర్పించారు. వీటిని రెన్యువలు తనిఖీ సమయంలో సపిచూసి, సరిగ్గా వున్నాయని కనుగొనడం జరిగింది.

శ్రీమతి పి. వరలక్ష్మి:- అధ్యక్షా, విశాఖపట్నం నగరంలో కేవలం రెండు జూనియర్ కళాశాలలు, రెండు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. దానిలో పి.ఎస్. కృష్ణా జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీలలో సరయిన ల్యాబ్స్ లేవు. అలాగే విశాఖపట్నం వుమన్స్ కాలేజీకి బిల్డింగ్స్ లేవు. ఉన్నది ఒకే ఒక డిగ్రీ కాలేజీ. ఆ కాలేజీకి కూడా బిల్డింగ్స్, ల్యాబ్స్ లేవు. ల్యాబరేటరీస్ లేనందున ప్రైవేటు కాలేజెస్‌కు పంపిస్తున్నారు అక్కడ స్టూడెంట్స్‌ను. ఈ ఆర్థిక సంవత్సరంలో మీరు విశాఖ వుమన్స్ జూనియర్అండ్ డిగ్రీ కాలేజీలకు బిల్డింగ్స్, ల్యాబ్స్ కట్టించే ప్రయత్నం చేస్తారా?

MADAM SPEAKER: This is pertaining to twin cities.

SMT.P.VARALAXMI: It is the minimum necessity to have the basic infrastructure in any college. I would like to know through you Madam Speaker as to whether there is any proposal for construction of new buildings for the Junior College for Women and Degree College for Women in Visakhapatnam.

శ్రీ కరణం రామచంద్ర రావు:- అధ్యక్షా, ఈనాటి ప్రశ్న బి.సి.ఎ కోర్సులకు సంబంధించి ఉంది. అయినప్పటికీ గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాలను నోట్ చేసుకుని వాటికి కావలసిన వసతులను ఏర్పాటు చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాను.

శ్రీమతి పి. వరలక్ష్మి:- కృష్ణా జూనియర్ అండ్ డిగ్రీ కాలేజిలకు ల్యాబరేటరీస్ ప్రొవైడ్ చేయమని కోరుతున్నారు. విశాఖ జూనియర్ వుమన్స్ కాలేజీకి నాన్ టీచింగ్ స్టాఫ్ లేరు. వీరిని ఫిలప్ చేయడానికి ప్రతిపాదన ఉందా?

శ్రీ కరణం రామచంద్ర రావు:- అన్ని కాళాశాలలకు స్టాఫ్‌ను 15 రోజులలో మొత్తం ఏర్పాటు చేస్తున్నాము. ఇకపోతే ల్యాబరేటరీస్ ప్రయారిటీస్ ఈ సారి అవకాశం కల్పిస్తాము. బిల్డింగ్స్ వీలయినంత త్వరలో ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తాము.

MADAM SPEAKER: Question No.156 (733) is postponed at the request of the Member.

## అనంతపురం జిల్లాలో పబ్లిక్ మరుగుదొడ్ల నిర్మాణం

ప్రశ్న నెం . 157(617)

శ్రీ వై.జి. శివరామిరెడ్డి(ఉరవకొండ): గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) అనంతపురం జిల్లాలోని పెక్కు గ్రామాలలో ప్రజా మరుగుదొడ్లు లేని విషయం నిజమేనా?

(బి) ప్రజా మరుగుదొడ్లు లేని కారణంగా ఈ గ్రామాలలోని మహిళలు ఎక్కువ అసౌకర్యానికి గురవుతున్న విషయం కూడా నిజమేనా?

(సి) అయితే, ప్రజా మరుగుదొడ్లను, ముఖ్యంగా మహిళల కోసం నిర్మించేందుకు ఏవైనా పథకాలను రూపొందించారా?

**ముఖ్యమంత్రి గారి తరఫున గనులు, భూగర్భ శాఖా మంత్రి (శ్రీ పి. శ్రీనివాస రెడ్డి)**

(ఎ) అనంతపురం జిల్లాలోని మొత్తం 3170 గ్రామాలలో నుండి 2007 గ్రామాలలో ప్రజా మరుగుదొడ్లు లేవు.

(బి) లేదండి. గ్రామీణ ప్రాంతాలలోని మహిళల గౌరవాన్ని కాపాడేందుకు వారికి మరుగు ఉండేలా చూసేందుకు అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు 51634 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించడమయింది. వీటికి అదనంగా, ప్రత్యేకంగా మహిళల కోసం 1401 ప్రజా మరుగుదొడ్లను నిర్మించడమయినది.

(సి) పునర్ వ్యవస్థీకరించిన కేంద్ర గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రకారం, 10 శాతం నిధులను మహిళా గృహ సముదాయాలను చేపట్టేందుకు గ్రామాల ఎంపికను జిల్లా కలెక్టరు ఖరారు చేస్తారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి(తాడిపత్రి):- నేను ప్రశ్న అడగడానికి ముందు వారు సి ప్రశ్నకు ఇచ్చిన ఆన్సర్‌ని కొంత ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. మాకు అర్థం కాలేదు. అది ఎక్స్‌ప్లెయిన్ చేసిన తరువాత ఐ విల్ ఆస్క్ మై క్వశ్చన్.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి:- రీస్ట్రక్చరల్ సెంట్రల్ శానిటేషన్ ప్రోగ్రాం క్రింద అందులో ఎలకేషన్ బేస్డ్ ప్రోగ్రాం లో భాగంగా ఇండివిడ్యుయల్ లావెటరీస్ పోను అందులో 10 శాతం మహిళలకు కామన్ లావెటరీస్ నిర్మించడానికి 10 శాతం కేటాయించడం జరిగింది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- మేము అడిగేది కూడా అదే. అనంతపురం జిల్లాలో చాలా చోట్ల ఈ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. మీరు ఇండివిడ్యుయల్ లావెటరీసే ఇస్తున్నారు కానీ అనంతపురం జిల్లాలో మోర్‌దేన్ 60 పర్సెంట్ దారిద్ర్య రేఖకు దిగువ వున్న వారికి ఇండివిడ్యుయల్ లావెటరీస్ కట్టుకోవడానికి సెంట్ పర్సెంట్ సబ్సిడీ ఇచ్చినా వీలు లేని పరిస్థితులలో ఉంది. వాటర్ కావలసినంత ప్రొవైడ్ చేయలేని పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి వాటిని పూర్తిగా వినియోగించుకో లేక పోతున్నారు. మేము పర్యటించిన ప్రతి చోట ప్రతి గ్రామంలోకూడా సామూహికంగా కావాలని అడుగుతుంటే దానికి కలక్టరు గారు ఏమి చెబుతున్నారంటే దానిని శుభ్రపరచుకోవడం చాలా కష్టమైన పని కాబట్టి డిస్కరేజ్ చేస్తున్నారు. వుయ్ కెనాట్ డూ ఇట్. వుయార్ హెల్ప్‌లెస్ అని కలక్టరు గారు చెబుతున్నారు. వారు చెప్పిన మాట వాస్తవం. అక్కడ ఉన్న గ్రామాలలో ఉన్న పందులు, పశువులు శుభ్ర పరుస్తున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి కోసం అయినా వారిని ఎంకరేజ్ చేయాలని కాకపోయినా, అవసర నిమిత్తం చాలా దుర్భర పరిస్థితిలో ఉంది కనుక వెంటనే అనంతపురం జిల్లాలో ఏవైనా గ్రామాలలో వారు అడిగితే చేసే దానికి మరింత నిధులు ఇచ్చి నో అని చెప్పకుండా చేయవలసిన కార్యక్రమం కాబట్టి మంత్రి గారు ఆ ప్రకారంగా ఆదేశాలు ఇస్తారా?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి:- దివాకర రెడ్డి గారు ఒక విషయం చెప్పారు. సామూహిక మరుగుదొడ్ల విషయంలో ప్రభుత్వం ఏమైనా నిర్ణయం తీసుకుంటుందా అని. ఈ రీస్ట్రక్చరల్ సెంట్రర్ రూరల్ శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగానే1999-2000 ఎలకేషన్ బేస్డ్ ప్రోగ్రామ్‌లో అనంతపురం జిల్లాలో రు. 26.48 లక్షలు కేటాయించడం జరిగితే అందులో 10 శాతం సామూహిక మరుగుదొడ్లు కేటాయించారు. అదే విధంగా 2000-2001 కి అనంతపురం జిల్లాకు రు.19.82 లక్షలు కేటాయించారు. అందులో 10 శాతం సామూహిక మరుగుదొడ్లకు కేటాయించారు. ఈ సామూహిక మరుగుదొడ్లు ఎందుకు డిస్కరేజ్ చేస్తున్నారంటే ఎక్కడైతే గ్రామ పంచాయతీ కానీ ఎన్‌జీఓలు కానీ నిర్మించిన దానిని మెయిన్‌టెయిన్ చేయడానికి ముందుకు వచ్చిన చోట మాత్రం 10 శాతం యూనిట్స్ తీసుకోవడం జరుగుతుంది. దివాకర రెడ్డి గారికి తెలుసు. ఇదివరకు అనంతపురం జిల్లాలో దాదాపు 3170 గ్రామాలు ఉంటే 63 మండలాల్లో 1477 ఇదివరకే సామూహిక మరుగుదొడ్లు ఉంటే మెయిన్‌టెయిన్ చేయవలసిన దానిలో ఇబ్బందులు ఎదుర్కోవడం వల్ల 1477 లో 1401 కేవలం మహిళలకు నిర్మించారు. 76 మాత్రమే మెన్‌కి నిర్మించారు. 1477 కి నిర్వహణా కార్యక్రమంలో ఇబ్బందులు ఉండడం వల్ల గవర్నమెంటాఫ్ ఇండియా కూడా ఈ ప్రోగ్రాం క్రింద డిస్కరేజ్ చేసి వ్యక్తిగత మరుగుదొడ్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగానే అనంతపురం జిల్లాకు వ్యక్తిగత మరుగుదొడ్లకు నేను చెప్పిన సమాధానంలో 5100 ఉన్నప్పటికీ 1851 కి అప్టు డేట్‌గా 53,341 ఖర్చు పెట్టి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించడం జరిగింది. ఈ సంవత్సరం 2000-2001 సంవత్సరంలో కూడా వ్యక్తిగత మరుగుదొడ్లకు హడ్కో ప్రాజెక్టు క్రింద 9496 ఈ ఎలకేషన్ బేస్డ్ ప్రోగ్రాం క్రింద 3380 మొత్తం రెండూ కలిపి 2000-2001 సంవత్సరానికి అనంతపురం జిల్లాకు 12,276 వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మించడం జరిగింది అని కూడా తెలియజేస్తున్నాను.
ఉ.9.50

శ్రీ జె.సి దివాకర్‌రెడ్డి: వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఎంత ప్రోత్సాహం ఇచ్చినా, సెంట్ పర్సెంట్ సబ్సిడీ ఇచ్చినా గాని గ్రామాల్లోని పేద ప్రజలు నిర్మించుకోలేని పరిస్థితి ఉంది. వాటికి చాల నీళ్లు అవసరం అవుతాయి. కాబట్టి వాటర్ స్టోర్ చేసే దానికి అవకాశం ఉండాలి. ఆ పరిస్థితిలో ప్రస్తుతం గ్రామాలు లేవు. ఇప్పుడు మీరు అనంతపురం జిల్లాకు సంబంధించి ఏవో ఫిగర్స్ చెప్పారు. ఈవేళ గ్రామాల్లో నూటికి 95 గ్రామాల్లో సామూహిక మరుగుదొడ్లే కావాలంటున్నారు. వీరంతా కూడ ఏ రోజుకారోజు కూలీ చేసుకొని నాలుగైదు రూపాయాలు సంపాదించుకొని పొట్ట పోసుకొనే వారే. అనంతపురం జిల్లాలో ఏ గ్రామానికి

ఎం .ఎల్.ఏ వెళ్లినా సామూహిక మరుగుదొడ్లే కావాలంటున్నారు. వాటికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అనంతపురం జిల్లాకు సంబంధించి మీరు 10 శాతం అన్నారు. పోయిన సంవత్సరం 2 లక్షలు, ఈ సంవత్సరం లక్షా, 90 వేల రూ .లు ఇచ్చామన్నారు . కాని ఒక్కొక్క వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించాలంటే, 10 వేల రూ .లు అవుతుంది. అంత మొత్తం కట్టడానికి ఎవరయినా గ్రామాల్లో ముందుకు వస్తారా? ఇది ఒక్క రాయలసీమలోనే కాదు, చాల చోట్ల ఉంది అనుకొంటున్నాను. ఎవరయినా ముందుకు వచ్చి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ముందుకు వస్తే దాన్ని మేము కాదనడం లేదు . అయితే సెంట్ పర్సెంట్ సబ్సిడీ ఇచ్చినా కూడా నిర్మించుకోలేని పరిస్థితి ఉంది. మీ ఇంజనీర్లు చెపుతున్నట్లుగా లక్షా, రెండు లక్షల రూ .లు అవసరం లేదు. కేవలం 10 వేల రూ .లు అయితే సరిపోతుంది. దయచేసి మీరేదో చెపుతున్నట్లుగా బ్యాన్ అని కాకుండా, ఎక్కడ అవసరమయితే అక్కడ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించే దాని కన్నా, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇతోధికంగా సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు దివాకర్‌రెడ్డిగారు సామూహిక మరుగుదొడ్ల గురించే వారు ప్రస్తావిస్తున్నారు. గతంలో వ్యక్తిగత మరుగుదొడ్ల కన్నా, సామూహిక మరుగుదొడ్లకే ప్రాధాన్యం ఇచ్చేవాళ్లం . అయితే గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం వ్యక్తిగత మరుగుదొడ్లకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది. వారికి తెలుసు అనంతపురం జిల్లాలో 63 మండలాల్లో 1477 సామూహిక మరుగుదొడ్లు ఉంటే,అందులో 1401 మరుగుదొడ్లను మహిళలకే కేటాయించడం అయింది. అయితే వాటి నిర్వహణలో అనేక లోపాలు , వాటిని ఉపయోగించడంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొనిసామూహిక మరుగుదొడ్ల కార్యక్రమాన్ని కాస్త డిస్‌కరేజ్ చేసి, వ్యక్తిగత మరుగుదొడ్లు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగింది. ఈ స్కీమ్ క్రింద ఒక్కొక్క యూనిట్ కాస్ట్ 2500 రూ .లు కాగా, అందులో సబ్సిడీ 2000 వేల రూ. లు, బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ 500 రూ .లు దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పెద్దఎత్తున కొనసాగిస్తున్నాం .ఎక్కడయితే గ్రామ పంచాయితీలు గాని, ఎన్ .జి.ఓ.లు గాని ముందుకు వస్తే, వీటిని నిర్మించిన తరువాత మేయిన్‌టెనెన్స్ చేస్తామంటే,అటువంటి చోట్ల ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

§ MADAM SPEAKER: Question No.158 (99) is postponed at the request of the Minister.

SRI K.R.SURESH REDDY: What? At the request of the Minister?

MADAM SPEAKER: He is in CARE Hospital for treatment.

## మోటారు వాహనాలపై ఒకే విధమైన పన్ను

ప్రశ్న నెం .159(731)

డా. కె..లక్ష్మణ్: గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కంటే ప్రయివేట్ ఆపరేటర్లు తక్కువ మోటారు వాహనాల పన్నును చెల్లిస్తున్న విషయం నిజమేనా?
(బి) అయితే, రాష్ట్రంలోని మోటారు వాహనాలకు ఒకే మాదిరిగా పన్ను విధించక పోవడానికి గల కారణాలేమిటి?

రవాణా శాఖ మంత్రి(శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి):--

(ఎ) లేదండీ. 7-11-1996 తేదీ గల రవాణా, రోడ్లు, భవనాల శాఖ (రవాణా.2) శాఖ ఎం .ఎస్.నం 220 జి.ఓ .లో ప్రభుత్వం జారీ చేసిన పన్ను ప్రకటన ప్రకారంగా ప్రయివేట్ ఆపరేటర్లు పన్ను చెల్లిస్తున్నారు. సీట్ల సామర్థ్యం, సర్వీసుల స్వభావం, ఒక రోజు ప్రయాణించే మైలేజీని బట్టి పన్ను రేటు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సీట్ల సామర్థ్యం, సర్వీసుల స్వభావం, రోజు వారీగా ప్రయాణించే మైలేజీతో సంబంధం లేకుండా మొత్తం ట్రాఫిక్ ఆదాయంలో 15 శాతాన్ని పన్నుగా చెల్లిస్తున్నది. ప్రైవేట్ ఆపరేటర్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలకు సంబంధించి, వేరు వేరు కార్యవిధానాల క్రింద మోటారు వాహనాల పన్నును విధిస్తున్నందున, వాటిని పోల్చడానికి వీలు లేదు.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె.లక్ష్మణ్: అధ్యక్షా, ఇది చాల ప్రాముఖ్యం గల్గిన అంశం . ఎందుకంటే ఈ రాష్ట్రంలో దాదాపు 1 లక్షా 30 వేల మంది పైగా ఉద్యోగస్తులు ఆర్.టి.సి.లో పనిచేస్తున్నారు. ఈనాడు వారి ఉనికికే ప్రమాదం ఏర్పడబోతున్నది . మంత్రిగారు చాల సునాయసంగా జవాబిచ్చారు. వారు దానిని నిరూపించుకోవలసిన అవసరం ఉంది. 1995--96 లో ఆక్యుపెన్సీ రేటు 74 శాతం ఉంటే, అప్పుడు 45 కోట్ల రూ .ల లాభంతో సంస్థ నడిచింది. 2000 సంవత్సరంలో జూన్ వరకు వచ్చేసరికి ఆక్యుపెన్సీ రేటు 62 శాతం గా ఉండి, 22 కోట్ల రూ .లతో నష్టాల్లో ఉండి, క్రమేణ నష్టాల ఊబిలోకి నెట్టబడుతున్నది. దానికి ప్రధాన కారణం ఆర్.టిసి సంస్థ ప్రభుత్వానికి చెల్లించవలసిన మోటారు వెహికల్ ట్యాక్సను 15 శాతానికి పెంచడమే. దేశంలో ఏ రాష్ట్రంలో కూడ ఇంత పెద్ద మొత్తంలో ఆర్.టి సి మోటార్ వెహికల్స్ ట్యాక్స్ కట్టడం లేదు . కర్ణాటకలో 6 శాతం, తమిళనాడులో 7 శాతం, యు.పి.లో 10 శాతం, మిగతా అన్ని రాష్ట్రాల్లో కేవలం మూడు, నాలుగు, అయిదు శాతం మాత్రమే కడుతున్నారు. కాని మన రాష్ట్రానికి వచ్చేసరికి అది 15 శాతం . అది ఎంతవరకు సమంజసం? గతంలో ఈ ఎం .వి ట్యాక్స్ 13 శాతం ఉండి, సీటుకు ఇంత చొప్పున క్వార్టర్లీ ట్యాక్స్ సంస్థ కట్టేది. దానికి స్వస్తి పలికి ఈ విధంగా దాదాపు 30 శాతం అధికంగా ట్యాక్స్ సంస్థ చెల్లిస్తున్నది. ప్రయివేట్ ఆపరేటర్స్ మాత్రం సీటుకు ఇంత చొప్పున రేటుతో నిమిత్తం లేకుడా ట్యాక్స్ కలెక్టు చేస్తున్నారు. ఈ రోజు ప్రయివేట్ ఆపరేటర్స్ ద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తున్నది? ఈనాడు సంస్థ ప్రభుత్వానికి దాదాపు 360 కోట్ల రూ .లను ఆదాయం సమకూరుస్తున్నది. అంటే దాదాపు కిలో మీటర్‌కు 45 పైసలు చొప్పున ఆర్.టి.సి ఎం వి.ట్యాక్స్ చెల్లిస్తుంటే, ప్రయివేట్ ఆపరేటర్స్ మాత్రం కి .మీకు 8 పైసలు చొప్పున చెల్లిస్తున్న మాట వాస్తవమేనా? కాకపోయినట్లయితే మంత్రిగారు స్పష్టంగా సమధానం చెప్పాలి. అదే విధంగా రాష్ట్ర రవాణ శాఖకు ఆర్.టి.సి.ద్వారా 45 శాతం ఆదాయం వస్తుంటే, మిగతా డిపార్టుమెంట్ల ద్వారా 55 శాతం వస్తున్న మాట వాస్తవమేనా?

ఉ. 10.00

మూడవది, మహారాష్ట్రలో ఆర్.టి.సి. నష్టాల్లో నడుస్తున్న కారణంగా, ఎం .వి.ట్యాక్సను పదిహేడున్నర శాతం నుండి పన్నెండు శాతానికి తగ్గించిన మాట వాస్తవమేనా? అయితే మన ప్రభుత్వం తగ్గించకపోవడానికి కారణం ఏమిటి?

నాలుగవది, సంస్థను నష్టాల్లోనుండి బయటకు తీసుకనిరావడానికి గాను బస్సుల మరియు ఉద్యోగస్తుల విషయంలో రేషియో విధించింది . గతంలో 7:2 రేషియో ఉంటే, దానిని 6:2కు తగ్గించారు . అయితే దానిని కేవలం ఒక్క ఉద్యోగస్తులకే పరిమితం చేసి, ఆఫీసర్స్ విషయంలో మేయిన్‌టేయిన్ చేయడం లేదు. ఆఫీసర్స్‌కు అటువంటి రేషియో ఇంప్లిమెంట్ చేస్తారా?

చివరగా, ఈ కారణాలన్నింటి వల్ల ఆర్.టి.సి.ని ప్రయివేట్‌పరం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైన ఉందా?

శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, నేను గత అసెంబ్లీ సమావేశాల్లోనూ, మొన్న 304 క్రిందనూ చెప్పడం జరిగింది ఈ ఆర్.టి.సి. సంస్థను ప్రయివేట్ పరం చేయం . మీరు ప్రతిసారి అడుగుతున్నారు. 1 లక్షా 321 వేల మంది ఎంప్లాయిస్ ఉన్నారు . 19 వేల బస్సులు తిరుగుతున్నాయి. కాబట్టి సంస్థను ప్రయివేట్‌పరం చేసే పరిస్థితి రాదు. రాబోదు అని మరొక్కసారి గౌరవసభ్యులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

లక్ష్మణ్‌గారు అనేక విషయాలు చెప్పారు. అయితే వాటికి ఈ ప్రశ్నకు సంబంధం లేదు. మోటారు ట్యాక్స్ విషయంలో ఆర్.టి.సి.పన్ను విధానం, ప్రయివేట్ ఆపరేటర్ల చెల్లించే విధానం వేరు. ఆర్.టి.సి. పన్ను విధానంలో మొత్తం ఆదాయంలో పన్ను విధిస్తాం, ప్రయివేట్ ఆపరేటర్స్ అయితే, సీటుకు, కిలో మీటరుకు ఇంత అని చెప్పి క్వార్టర్లీ ట్యాక్స్ కలెక్టు చేస్తాం. 1995 లో చట్టానికి అమెండ్‌మెంట్ తెచ్చుకొని, 2 వేల పైగా బస్సులుండే ఆర్గనైజేషన్ ఉంటే దాని నుండి 15 శాతం ఎం .వి. ట్యాక్స్ కట్టించుకొనే పద్ధతిని అవలంభిస్తున్నాం .అయితే ప్రయివేట్ ఆపరేటర్ల దగ్గర ఒకటో, రెండో బస్సులుంటాయి కాబట్టి, వారి దగ్గర అకౌంటిబిలిటీ ఉంటుంది. కాబట్టి అక్కడ సీటు మీద ట్యాక్స్ వేయడం జరుగుతున్నది. రాబోయే రోజుల్లో ఆర్.టి.సి. నష్టాలబారిలో పడకుండా ఉండేందుకు గాను ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం 720 కోట్ల రూ .ల లోటు ఉన్నప్పటికీ సంస్థ సామర్థ్యాన్ని పెంచేందుకు గాను నిర్విరామంగా అందరం పనిచేస్తున్నాం .

శ్రీ కె.లక్ష్మణ్: రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్.టి.సి. ఎక్కువ ఆదాయం సమకూరుస్తున్నదా, లేక ప్రయివేట్ ఆపరేటర్ల ద్వారా ఎక్కువ ఆదాయం వస్తున్నదా? రెండు వేల కంటె ఎక్కువ బస్సులు ఉన్నట్లయితే, స్థూల ఆదాయం మీద ట్యాక్స్ కలెక్టు చేస్తున్నాం అంటున్నారు . అంటే ప్రయివేట్ ఆపరేటర్ల దగ్గర 2 వేల బస్సులు లేవనుకొంటున్నారా?

శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి: ప్రయివేట్ ఆపరేటర్ల విషయంలో కూడ కమీషనర్ ఒ క ప్రపోజల్ పెట్టారు శ్లాబ్ రేటు పెంచమని . ప్రస్తుతం అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది . తప్పకుండా దాని గురించి కూడ ఆలోచిస్తాం .

## అన్ని మండల కేంద్రాలలోను రైతు బజార్లను ప్రారంభించుట

ప్రశ్న నెంబరు 160( 877)

శ్రీమతి జి.. ఉమ: గౌరవనీయులైన మార్కెటింగు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) రాష్ట్రంలో ఎన్ని రైతు బజార్లను ఆరంభించారు?
( బి) అన్ని మండల కేంద్రాలలోనూ రైతు బజార్లను ఆరంభించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?
(సి) అయినట్లయితే, వాటిని ఎప్పుడు ఆరంభిస్తారు?

మార్కెటింగ్ శాఖ మంత్రి(శ్రీ బి.వీరారెడ్డి):--

(ఎ) రాష్ట్రంలో 95 రైతుబజార్లను ఆరంభించడమయినది.

(బి) (సి) రైతు బజార్లను, అన్ని మునిసిపలు కార్పొరేషన్లలోను, 58 మునిసిపల్ పట్టణాలలోనూ, కొన్ని మండల కేంద్రాలలోనూ ఆరంభించడమయినది . రైతులు, వినియోగదారుల డిమాండు ప్రాతిపదకమీద, స్వయంభరణశక్తిని బట్టి రైతు బజార్లను ప్రారంభించడమవుతుంది.

డా.జి.ఉమ:-- అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రభుత్వం ప్రారంభించినటువంటి రైతుబజార్లు అటు రైతుకు, ఇటు వినియోగదారుడికి ఉపయోగపడే విధంగా ఉన్నాయి. అయితే దళారీల నుండి అమాయక రైతులు కొన్ని చోట్ల మోసపోతున్నట్లుగా తెలుస్తున్నది. అటువంటి సంఘటనలు ఏమైన ప్రభుత్వదృష్టికి వచ్చాయా? వచ్చినట్లయితే అటువంటి సమస్యలను తొలగించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది? అలాగే, కొన్ని ప్రాంతాల్లో రైతులు కూరగాయల్ని పండించుకోలేకపోతున్నారు. మా తెనాలి చుట్టుప్రక్కల టమాట, మిర్చి తదితర కూరగాయలు పండించలేని పరిస్థితులున్నాయి. అటువంటి రైతులు కూరగాయల్ని మార్కెట్ యార్ ల నుండి కాని, లేదా ఇతర చోట్ల నుండి కాని తెచ్చుకోవడానికి ఏదైన అవకాశం కల్పిస్తారా? అలాగే ఈ రైతు బజార్లకు సంబంధించినటువంటి రాష్ట్ర స్థాయిలో గాని, జిల్లా స్థాయిలో గాని తాలుకా స్థాయిలో గాని మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అటువంటి ప్రతిపాదన ఏదైన ప్రభుత్వం వద్ద ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి.వీరారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పిన ప్రతిపాదన గురించి ఆలోచిస్తాం . అటుగ రైతులకు గిట్టుబాటు ధర ఇటు వినియోగదార్లకు సరసమైన రేట్లతో కూరగాయలు లభించాలని చెప్పి రైతుబజార్లు ఓపెన్ చేయడం జరిగింది . అదే విధంగా ఖచ్చితమైన తూకం ఉండే విధంగా దళారీల బెడద తొలిగించి, రైతులకు ఉపయోగపడే విధంగా రైతుబజార్లను ప్రారంభించడం జరిగింది.

డా.జి.ఉమ: అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు . ఇతర మండల కేంద్రాల్లో కూడ,అట్లాగే పాత తాలూకా కేంద్రాల్లో గాని ఇంకా కొత్త రైతు బజార్లు ప్రారంభించే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఏదైన ఉందా?

శ్రీ బి.వీరారెడ్డి: అధ్యక్షా, కొత్తగా రైతుబజార్లు ప్రారంభించాలంటే అందుకు కొన్ని నియమాలున్నాయి. ఒకటి, రైతు బజారు ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని బట్టి డిమాండ్--సర్వే ద్వారా జిల్లాకలెక్టర్లు గుర్తించాలి . రెండవది, రైతులకు, వినియోగదార్లకు అనువుగా ఉండి, ఒక ఎకరం ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండాలి . మూడవది, దగ్గర గ్రామాల నుండి కనీసం 100 నుండి 250 మంది వరకు రైతులు కూరగాయలు పండించి, రైతు బజార్ల వద్దకు వచ్చి అమ్ముకొనేందుకు సిద్ధంగా ఉండాలి. పైన పేర్కొన్న మార్గదర్శక సూత్రాలను అనుసరించి, జిల్లా కలెక్టర్ల ద్వారా వచ్చే అన్ని ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించి, రెతుబజార్లను ప్రారంభించడం జరుగుతుంది. జిల్లాకలెక్టర్ల నుండి కొత్తగా ప్రతిపాదనలు ఏవైన వస్తే, వాటిని పరిశీలించి, వెంటనే ప్రభుతం ఆమోదిస్తుంది.

మేడమ్ స్పీకర్: నౌ జీరో అవర్ ...

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: జీరో అవర్‌కు వెళ్లే ముందు నాదొక చిన్న సజేషన్. పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్ వేసుకొందామని మనం అనుకొన్నాం . అవి రావడం లేదు.

మేడమ్ స్పీకర్: ఇప్పటికే చాల అజెండా ఉంది. ఈ రోజు 74 కూడ ఉంది. 13వ తేదీ నుండి ఒకటి, రెండు పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్ తీసుకొందాం .

# ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు

## అనంతపురం జిల్లాలో బడ్ నైక్రోసిస్ వైరస్ సోకి నష్టమవుతున్న వేరుశనగపంటను కాపాడేందుకు ప్రభుత్వ తీసుకొంటున్న చర్యల గురించి

శ్రీ ఎన్..చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నిన్న, మొన్న, అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లాలోని కొంత భాగంలో బడ్ నైక్రోసిస్ వ్యాధి వల్ల వేరుశనగపంట దెబ్బతిన్న పరిస్థితి గురించి చెప్పడం జరిగింది. దానికిగాను కొన్ని చర్యలను తీసుకున్నాం . ఇప్పటివరకు 3 లక్షల 40 వేల లీటర్ల మోనోక్రోటాఫాస్ మందును అక్కడకు పంపిచడం జరిగింది . అంతేకాకుండా మరో 2 లక్షల లీటర్ల మందును రెడీ చేశాం . దానిని కూడ డిస్పాచ్ చేస్తున్నాం . అంతేకాకుండా 200 స్ప్రేయర్లను డిస్పాచ్ చేశాం . ఇంకా 150 రెడీగా ఉంచాం . 450 స్ప్రేయర్స్‌ను మొబిలైజ్ చేస్తున్నాం .ఈ వ్యాది నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి రెతులను ఎడ్యుకేట్ చేసేందుకు గాను 7 ఆడియో, విజ్యువల్ వ్యాన్స్ మొబిలైజ్ చేసి పంపిస్తున్నాం . డా.డి.వి.ఆర్.రెడ్డి అనే ఇక్రిసాట్‌కు చెందిన ఇంటర్నేషనల్ సైంటిస్టును అక్కడకు పంపించాం . అదే మాదిరిగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ వి.సి.ని, అదే విధంగా పోస్టు గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్‌ను అందరినీ ప్రతి గ్రామం వెళ్లి ఆపరేషన్ స్టార్ట్ చేయమన్నాం . అదే మాదిరిగా అసిసెంట్ డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కాని, అగ్రికల్చరల్ ఆఫీసర్స్‌ను కాని నేబరింగ్ డిస్ట్రిక్ట్స్ నుండి మొబిలైజ్ చేసి వారందరినీ మండల హెడ్‌క్వార్టర్స్‌లో పెట్టి, వారి ద్వారా కూడ ఆపరేట్ చేస్తున్నాం .నిన్న ఇంటర్‌నెట్ ద్వారా కూడ కొంత ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని చూశాను. ఈ వైరస్ వ్యాధి చాల స్పీడ్‌గా స్ప్రెడ్ అయ్యే అవకాశం ఉంటుంది. మలేరియా వ్యాధి ఏ విధంగా అయితే స్పీడ్‌గా స్ప్రెడ్ అవుతుందో, అంతకంటే వేగంగా ఈ వ్యాధి సోకుతున్నది. ఎక్కడయితే ఈ వ్యాధి స్ప్రెడ్ అయిందో అక్కడే కాకుండా, దాని చుట్టుప్రక్కల కూడ నివారణ చర్యలు తీసుకోవలసి ఉంటుంది. లేకపోతే వేరే ప్రాంతాలకు కూడ విపరీతంగా స్ప్రెడ్ అవుతుంది. కాబట్టి చాల పెద్ద మొత్తం లో పెస్టిసైడ్స్ కొట్టవలసిన అవసరం ఉంది. ఇక్కడ ఒక కంట్రోలు రూమ్ పెట్టాం, జిల్లాల్లో కూడ కంట్రోలు రూమ్ పెట్టాం ..యూనివర్సిటికీ చెందిన ఆఫీసర్స్‌ను, ఇతర అధికారులను మండల హెడ్ క్వార్టర్స్‌ల్లో ఉంచి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోనేటట్లు చర్యలు తీసుకొంటున్నామని మీకు తెలియచేసుకొంటున్నాను.

ఉ.10.10

అదే మాదిరిగా గౌరవ సభ్యులు అడిగింది, స్ప్రేయర్సు అన్నీ ట్రాక్టర్సుకి పెట్టి కొడితే బాగుంటుందని అన్నారు. కాని ఇందులో రెండు అభిప్రాయాలున్నాయి. అక్కడ ఉండే రైతులు దీనిని అపోజ్ చేస్తున్నారు. ట్రాక్టరు పెట్టి తొక్కితే పంట పాడైపోతుందని అంటున్నారు. స్ప్రేయర్సు ఇస్తే మేమే కొట్టుకుంటామని అంటున్నారు. అయితే టెస్టు చేయడానికి 10 ట్రాక్టర్లతో స్ప్రేయర్సును పంపిస్తున్నాను. సక్సెస్ అయితే ఇంకా పంపిస్తాము. స్ప్రేయర్సు, మందులు, సైంటిస్టులు, స్టూడెంట్సు అందరినీ పంపించి 'వార్‌ఫుటింగ్' గా సైక్లోను వచ్చినపుడు చేస్తున్నట్లు ఉధృతంగా చేయాల్సిన అవసరం ఉంది. అనంతపురం జిల్లాకు పోదామనుకుంటున్నాను. అగ్రికల్చర్ మినిస్టరు, అవసరమైతే అగ్రికల్చర్ సెక్రటరీ కూడా అక్కడ స్టేషను చేస్తారు. 3 – 4 రోజులు మొత్తం స్ప్రే చేశాక కంట్రోల్ చేసి తిరిగి వస్తానని తెలియజేసుకుంటున్నాను. మీ అనుమతి కోసం అడుగుతున్నాను. ఫాస్టుగా యాక్టు చేయకపోతే ప్రమాదం వచ్చే పరిస్థితి వస్తుంది. పంటలు బాగా పండి, కనీసం 20 రోజులుంటే పూర్తిగా పంట చేతికి వచ్చే సమయంలో ఈ విధంగా వైరస్ రావడం బాధాకరం. అనంతపురం జిల్లాలో నాలుగైదు సంవత్సరాలలో రెండు మూడు సంవత్సరాలు కరువుతో బాధ పడే పరిస్థితుల్లో, ఈసారి సకాలంలో వర్షాలు పడటం, మనం కూడా ఆర్థిక సహాయం చేయడం, సీడ్ అన్ని రాష్ట్రాల నుంచి తెప్పించి మంచి సీడ్ ఇవ్వడం జరిగింది. మంచి పంట చేతికి వచ్చే సమయంలో ఈ విధంగా వ్యాధి రావడం బాధాకరం . ఈ విషయంలో గంటలలో యాక్టు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం మొత్తం అప్రమత్తం చేసి, సి.ఎస్.ను కోఆర్డినేట్ చేయమన్నాం. కమీషనర్ అజయకల్లం గారిని కోఆర్డినేట్ చేయమన్నాం . ప్రిన్సిపల్ సెక్రటరీ గారు అనంతపురంలో ఉండి, కంప్లీట్ చేశాక వారొస్తారు. ఈ ఇన్‌ఫర్మేషను మీ ద్వారా ప్రజలకు, ముఖ్యంగా శాసనసభ్యులకు తెలియజేయడం, పబ్లిసిటీ కూడా చాలా ఉధృతం చేయాల్సిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషను తెచ్చుకుని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు. మనం మందులు ఎన్నయినా పంపిస్తాము, స్ప్రేయర్సు పంపిస్తాము. ఎంత తక్కువ సమయంలో స్ప్రేయింగ్ చేయగలుగుతామో అంత త్వరగా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– మేడమ్ స్పీకర్, అనంతపురం జిల్లా మరియు కర్నూలు జిల్లాలలో వేరుసెనగ పైరుకు ఈ వ్యాధి మహమ్మారిలా వ్యాప్తిస్తూ వుంటే, దీనిని ' ఎయిడ్స్' వచ్చిందని కూడా రైతులు అంటున్నారు. ముఖ్యమంత్రి గారు తమ దృష్టికి రాగానే దీని విషయంలో వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నందుకు అనంతపురం జిల్లా తరపున, కర్నూలు రైతాంగం తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ 3 లక్షల లీటర్ల మందు పంపుతున్నామన్నారు. కాని 6 లక్షల లీటర్ల అవసరం ఉందక్కడ. మొత్తం మెషినరీని అప్రమత్తం చేశారు. ముఖ్యమంత్రి గారు మొన్న స్పష్టంగా చెప్పారు, నాలుగైదు రోజులలో స్ప్రే చేయకపోతే, తర్వాత చేసి కూడా ప్రయోజనం లేదని. అది వాస్తవం. ముఖ్యమంత్రి గారికి మనవి చేసేదేమిటంటే, 400 స్ప్రేయర్సు పెట్టినా, ఒక్కొక్క ఎకరానికి కొడితే, 4 వేల ఎకరాలకు వస్తుంది. మరి 20 లక్షల ఎకరాలున్నాయి. కాబట్టి స్ప్రేయర్సు తక్కువ అవుతాయి. సరిపోవు. నేను కోరేది, మన రాష్ట్రంలో స్ప్రేయర్సు దొరకకపోతే ప్రక్కనున్న కర్ణాటక నుంచి గాని, తమిళనాడు నుంచి గాని తెప్పించి, తమ శక్తియుక్తులన్నీ ఒడ్డి చర్యలు తీసుకోవాలి. కనీసం రోజుకు 5 లక్షల ఎకరాలకు స్ప్రే చేయగలిగితేనే నాలుగైదు రోజులలో అవుతుంది. అంత ఎక్విప్‌మెంటు ఇప్పుడు లేదు. కాబట్టి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. మరోసారి రైతుల తరపున, మా తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా.జి. చిన్నారెడ్డి(వనపర్తి) :–అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను కోరేది, కర్నూలు ఏరియాలో గ్రౌండ్‌నట్ ఏరియా చాలా తక్కువ ఉంది. లక్షా 90 వేల ఎకరాలుంటుందని సమాచారం . కాని కర్నూలు జిల్లాలో ఉన్న ట్రాక్టరు మౌంటెడ్ స్ప్రేయర్సును, ఆ జిల్లాలోనే ఉపయోగిస్తున్నారు. కాని అనంతపురం జిల్లాలో ట్రాక్టర్‌మౌంటెడ్ స్ప్రేయర్సు లేవు. కడప జిల్లాలో

ఉన్నాయంటున్నారు. కాని కడపనుంచి అక్కడకు పంపడానికి వారు సిద్ధంగా లేరని తెలుస్తోంది. పవరు స్ప్రేయర్సుతో చిన్న, సన్నకారు రైతుల పొలాలకు తప్ప, వందల ఎకరాలుండే రైతుల పొలాలకు పవర్ స్ప్రే చేయాలంటే సాధ్యం కాదు. కాబట్టి దయచేసి, కర్నూలులో చేసినట్లు అనంతపురం జిల్లాలో కూడా ట్రాక్టరు మౌంటెడ్ స్ప్రే చేయడానికి, చుట్టుప్రక్కల రాష్ట్రాల నుంచి వాటిని తెప్పించి చేస్తే గాని ఈ డిసీజ్ కంట్రోల్ చేయలేము. నిజానికి ఈ వైరస్ ద్వారా వచ్చే డిసీజ్ ఎఫెక్ట్ అయితే ఎవరూ సేవ్ చేయలేరు. ఈ వైరస్ త్రిప్స్ ద్వారా స్ప్రెడ్ అవుతోంది. దీనిని ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రే చేసి కంట్రోల్ చేయడం మంచిది. కాబట్టి ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్సును ఎంకరేజ్ చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజేరి):- అధ్యక్షా, అనంతపురంలో వచ్చిన వైరస్ వ్యాధికి ముఖ్యమంత్రి గారు స్పందించి, రైతులను ఆదుకోడానికి ప్రయత్నిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యమంత్రి గారు చెబుతూ, ఈ వ్యాధి మలేరియాలాగా వ్యాపిస్తున్నదని, వేగంగా వ్యాపిస్తున్నదని చెప్పడం జరిగింది. అనంతపురం జిల్లా చిత్తూరు జిల్లాకు చాలా దగ్గర . ఇప్పటికే చిత్తూరు జిల్లాలో పంటలకి ఎర్రగొంగళి పురుగు పట్టుకుని రైతులు బాధపడుతున్నారు. కాబట్టి, చిత్తూరు జిల్లాకు ఈ వ్యాధి వ్యాపించకుండా ఉండటానికి ముఖ్యమంత్రి గారు ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకుంటారని వారిని కోరుతున్నాను.

శ్రీ బి. పార్థసారధిరెడ్డి (పాణ్యం):- అధ్యక్షా, కర్నూలు జిల్లాలో చాలావరకు నీటిపారుదల సౌకర్యాలు తక్కువ ఉన్నందున, వేరుసెనగ పంటను వర్షాధారపంటగా వేసుకుని, చాలామంది వర్షాలపై ఆధారపడి జీవిస్తున్నారు. కేవలం రైతాంగం కోసం, రైతుల సమస్యను పరిష్కరించడం కోసం ముఖ్యమంత్రి గారు అనంతపురం వెడుతున్నారంటే అది నిజంగా గర్వించదగ్గ విషయం. ఆంధ్రరాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందున హెలికాప్టరు ద్వారా మందులు స్ప్రే చేయడం కష్టమవుతుంది కనుక సంబంధిత మంత్రి గారు వీలయినంత త్వరలో ట్రాక్టర్లద్వారా మందులు స్ప్రే చేయించి, తర్వాత సబ్సిడీ ఇచ్చి, కోఆపరేటివ్ బ్యాంక్సు ద్వారా, అగ్రికల్చర్ మార్కెట్ యార్డుల ద్వారా అప్పు ఇప్పించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. వీలయినంత త్వరలో స్ప్రేయింగ్ చేపడతారని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, పార్థసారధి రెడ్డి గారు చెప్పారు. మరి ఈ పంటల విషయంలో ఏరియల్ స్ప్రే చేయించే ఆలోచన చేస్తారా? రెండవది, ఈ అవకాశాన్ని తీసుకుని అక్కడ ఉండే దుకాణదారులు అధిక ధరలకు వీటిని అమ్మి, రైతులను ఎక్స్ప్లాయిట్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిని కంట్రోల్ చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, నేను మొన్ననే చెప్పాను. మంత్రి గారు ఈ సభకు నోట్ పెట్టినపుడు ఈ డిసీజ్ 8 లేక 10 శాతం అంటే కాదు, 40 శాతం అని చెప్పడం జరిగింది. ఈ వ్యాధి క్యాన్సర్ కంటే ఎక్కువ వేగంగా స్ప్రెడ్ అవుతోంది. దీనిని అరెస్టు చేయాలని, తగ్గించాలని సభ్యులు చెప్పారు. 300 కాదు 3 వేల స్ప్రేయర్సు ఇస్తే పని జరుగుతుందని, వాటిని ఇవ్వడానికి వీలు లేకపోతే, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేలు ఇవ్వాలని కోరాము. సెక్రటరీగారు మాట్లాడుతూ ఏరియల్ స్ప్రే చేయడానికి అవకాశం లేదని, ఏరియల్ స్ట్రిప్స్ లేవని వారు చెప్పడం జరిగింది.

ఉ . 10 .20

నేను మనవి చేసేది ఒకటే . మాకు అనంతపూర్ చుట్టప్రక్కల బళ్లారి, పుట్టపర్తి, బెంగుళూరు లలో ఎయిర్‌స్ట్రిప్స్ ఉన్నాయి కాబట్టి ప్రత్యేకంగా మీరు మాకు చేయవలసింది లేదు హెచ్ . ఏ . ఎల్ దగ్గర ఎక్విప్డ్ ఏయర్‌ప్లేన్స్ వున్నాయి . కనీసం అక్కడ జిల్లా అంతా కాకపోయినా ఎయిర్‌స్ట్రిప్స్ దగ్గరగా వున ప్రాంతంలో వున్న పైర్లను రక్షించడానికి అవకాశం ఉంది . ఈ వైరస్ నిముష నిముషానిక గంటగంటకు పెరిగిపోతున్నది .. ఇందులో ఖర్చుకు వెనుకాడవలసిన అవసరం లేదు ఇప్పటికే నూరు శాతం సబ్సిడీ ఇచ్చి పంట రక్షిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు . దాని గురించి

మరొకమారు ఎయిర్‌స్ట్రిప్స్ బళ్లారి, ఉరవకొండకు దగ్గరగా వుంది పుట్టపర్తి గోరంట్ల, కదిరి మండలాలకు దగ్గరగా వుంది బెంగుళూరు హిందూపూర్, మడకసిరకు దగ్గరగా వుంది . కొంత కష్టమయినా, నష్టమయినా, నష్టం జరిగే అవకాశం ఉంది . అయినా మీరు ప్రయత్నం చేయాలని కోరుకొంటున్నాను ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో వెంటనే స్పందించి తగుచర్య తీసుకొనందుకు మరోమారు ప్రజల తరఫున, మా జిల్లా తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .

**శ్రీ ఎస్ . నర్సింహయ్య :** అధ్యక్షా, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్స్‌తో కొంతమంది రైతులు భయపడుతున్నారు గానీ, ప్రాక్టికల్‌గా ఒకసారి అటునుండి ఇటు రావడం వలన ఒక ఎకరం స్ప్రే చెయడం జయగుతుంది బాగా ప్రెషర్‌గా స్ప్రే చేయడం వలన తక్కువ డోసులో మందు ఇచ్చినా కూడా చాలా బాగా ఉపయోగ పడుతుంది . పత్తి, వరి వంటి పైర్లతో కంపేర్ చేసినపుడు పవర్, హ్యాండ్ స్ప్రేయర్స్ కంటే కూడా ఈల్డింగ్ ఎక్కువగా ఉంది . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అక్కడవున్న మోనోక్రోటోఫాస్ వటివి క్వాలిటీ తగ్గించి నాసిరకం మందులు వాడే ప్రమాదం ఉంది . దీనిని ముందుగానే ఫోర్‌క్యాస్ట్ చేయాల్సిన అవసరం ఉందని తెలుపుతూ, ముఖ్యమంత్రిగారు రియాక్టయి, ఈ పర్యటన చేసినందుకు సంతోషం . వారికి ధన్యవాదాలు తెలియజే స్తున్నాము .

**శ్రీ ఎస్ . రఘురామి రెడ్డి :** అధ్యక్షా, ప్రభుత్వం రాయలసీమ రైతాంగాన్ని ఆదుకోడానికి అనంతపూర్, కర్నూలు జిల్లాల్లో వైరస్‌కు గురైన వేరుశనగ పంటను రక్షించడంలో తీసుకొన్న చొరవ ప్రశంసనీయం అని చెప్పక తప్పదు . ఇంతేకాక మొన్న 23,24 తేదీలలో వచ్చిన వరదల మూలంగా కెసి కెనాల్‌కు చాలా బ్రీచెస్ వచ్చినందున ఇవి చేయలేరు, ఈ నెలాఖరుకు రైతులకు నీళ్ల ఇవ్వలేరని హేళన చేసేవారికి కనువిప్పు కలిగించే విధంగా కెసి కెనాల్ పూర్తయింది . రేపు నీళ్ల వదులుతున్నారు . దాదాపు కొన్ని వేల ఎకరాల కు దీనివలన ప్రయోజనం ఉంది .. ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను .

**శ్రీ ఎస్ . చంద్రబాబు నాయుడు :** అధ్యక్షా, రఘువీరా రెడ్డిగారు చెప్పినట్లు ఇప్పుడే కమిషనర్ గారిని, సిఎను ఈ పనిమీద పెట్టడం జరుగుతుంది మన రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా, తమిళనాడు, కర్ణాటక, తో మాట్లాడి స్ప్రేయర్స్ తెప్పించవలసినదిగా మొబిలైజ్ చేయడం జరుగుతుంది . దానికి అన్నిచర్యలు తీసుకొంటాము . చిన్నారెడ్డి గారు ట్రాక్టర్ మానీటెడ్ స్ప్రేయర్స్ ఉంటే బాగుంటుంది . కడప నుండి వాటిని రైతులు ఇవ్వడానికి ఇష్టపడడంలేదని అన్నారు అవసరం అయితే నేను పర్సనల్‌గా రైతుల అభ్యంతరం ఏమిటో చూస్తాను . వాటిని మొబి లైజ్ చేయమని చెబుతాను ట్రాన్స్‌పోర్టులో నష్టం వచ్చినా పెద్ద ఇబ్బంది లేదు . చిత్తూరు బార్డరు ఏరియా గురించి చెప్పారు . మొలకల చెరువు విషయంలో కూడా అన్నిచర్యలు తీసుకొంటున్నారు . దివాకర రెడ్డిగారు స్మాల్‌ప్లేట్స్ గురించి చెప్పారు దానికి కావలసిన మందు తయారుచేయడానికి 5 రోజులు పడుతుంది . కొంతమందు తయారు చేయమన్నాను 5 రోజులు మనం వెయిట్ చేసే పరిస్థితి లేదు అది కూడా పెద్ద రేంజ్‌లో తయారు చేయమంటే ఎంతవరకు ఉపయోగపడుతుందో చూడాలి మనం కంట్రోల్ చేయలేని పరిస్థితి వస్తే కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది కాబట్టి దానిపై కూడా కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాము . ఇంద్రసేనా రెడ్డిగారు రేట్లు పెంచడానికి అవకాశం ఉందని అన్నారు మనం మల్టీ నేషనల్ పెస్టిసైడ్స్ చేసే కంపెనీలతో మాట్లాడుతున్నాము . వారు ఇస్తున్నారు కాబట్టి రేటు కంట్రోల్‌లోనే వుంటుంది మొత్తం 3 లక్షల 40 వేల లీటర్లు మొబి లైజ్ చేయాలనుకున్నాము ఇప్పటికి 2 లక్షల లీటర్లు తీసుకోవడం జరిగింది ఇది చాలకపోతే తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము ఇందులో కల్తీ వుంటుందనే అనుమానం వ్యక్తం చేశారు . కానీ ఏమాత్రం కల్తీ ఉండడానికి అవకాశం లేకుండా మన సైంటిస్టులు కంపెనీలతో నేరుగా మాట్లడుతున్నారు . ఎడ్మినిస్ట్రేషన్‌ను కూడా మొత్తం ఎలర్ట్ చేయడం జరిగింది సెక్రటరీగారు ఇతర అధికారులు కూడా అక్కడే వుండి గంట గంటలకు మానీటర్

చేస్తున్నారు రేపు అసెంబ్లీ లేకపోయినా ఎం.ఎల్.ఏలకు ఏదయినా సమాచారం ఉంటే చెప్పండి అన్నిచర్యలు తీసుకొంటాము డబ్బు సమస్య కాదు చేతికి వచ్చిన పంట కాపాడడం ప్రధానమయిన సమస్య, సుమారు 12, 13 వందల కోట్ల ఆదాయం వస్తున్న అనంతపూర్ వేరుశనగ పంటకు ఈ విధంగా రావడం జరిగింది దీనిని కాపాడడం కోసం ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ, మీ అనుమతితో అనంతపూర్ వెళ్లి వస్తానని తెలియజేస్తున్నాను .

## జీరో అవర్

శ్రీ కె . పి . కొండా రెడ్డి (మార్కాపూర్) : అధ్యక్షా, ఇది వ్యవసాయ శాఖ మంత్రిగారికి సంబంధించినది . కాకినాడలో గల గోదావరి ఫెర్టిలైజర్స్ గవర్నమెంట్ అండర్‌టేకింగ్ . ఈ సంస్థకు అనుబంధంగా 1996 లో పురుగుమందులు తయారుచేయడానకి పెస్టిసైడ్స్ ఫ్యాక్టరీ పెట్టి వున్నారు దానికి ప్రభుత్వం ద్వారా రు 50 లక్షలు ఖర్చుచేసి వున్నారు ఇది గత మూడు సంవత్సరాల నుండి ఇది పెస్టిసైడ్స్ తయారు చేయడంలేదు . ఇతేకాక వీరు టెండర్లు పిలవకుండా ప్రైవేటువ్యక్తుల ద్వారా నామినేషన్ పద్ధతిపై పెస్టిసైడ్స్ కొనుగోలు చేయుచున్నారు . ఉదాహరణకు హైటోచెమ్ ఇండియా, హైదరాబాదు వారిచే ఎస్ఎఫ్ 8 అనే పురుగుల మందును రు 290కి కిలో కొనుగోలు చేయుచుండగా, అనే మందు ఆగ్రో ఇండస్ట్రీ మహారాష్ట్ర వారు రు 258 కి కిలో సప్లయి చేయుచున్నారు ఈ కంపెనీకి మార్కెట్లో మంచిపేరు కూడా లేదు . ఇదే కాకుండా వీరు వివిధ కంపెనీల నుండి అధికధరలకు అనేకరకాల మందులు కొనుగోలు చేస్తున్నారు ఇందులో మోనోక్రొటోఫాస్, ఎండోసల్ఫాన్, పినోల్ఫాస్, క్లోరోఫైరిపాస్, ఎస్ఎఫ్ 8 , సైఫర్‌మిత్రిన్ , ఫోరోట్రాన్యూల్స్ వంటివి ఎక్కువ ధరలకు కొనుగోలు చేసి రైతులకు అన్యాయం చేస్తున్నారు ఈ పెస్టిసైడ్స్ కంపెనీపైన శాఖాపరమైన కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ ఎం . ఎ. అయ్యాజీ వేము : అధ్యక్షా, గత ఆగష్టు, సెప్టెంబరు మాసాలలో అధికవర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో చాలాచోట్ల చాలా ప్రాంతాలకు నష్టం జరిగింది . రాష్ట్రప్రభుత్వం చాలా ప్రాంతాలకు ఆర్థికపరమైన సహాయం అందించడం జరిగింది. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలో పంట నష్టపడడం, రోడ్లు చెడిపోవడం, ఆర్థికపరమైన నష్టం భారీఎత్తున జరిగింది ఈ జిల్లాలోని నదీపరివాహక ప్రాంతాలయిన సుమారు 8౦ లంకగ్రామాలు నదికోతకు గురై ఆ గ్రామాలు భవిష్యత్తులో గోదావరిలో కలిసిపోయే ప్రమాదం ఉంది . వాటి అభివృద్ధి కొరకు ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి సహాయకచర్యలు చేపట్టలేదు . ప్రక్కనే వున్న పశ్చిమ గోదావరి జిల్లాకు వచ్చిన నష్టానికి ప్రభుత్వం సహాయం అందించడం జరిగింది .

ఉ.10.30

తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి ఈ రోజు వరకు ప్రభుత్వం ఏ విధమైన సహాయం చేయలేదు. అదే విధంగా, ప్రభుత్వ పరంగా ప్రతి ఇంటికి రైస్, కిరోసిన్ ఇచ్చారు. కాని ప్రక్క జిల్లాలలో వున్న వారికి ఇంటి నష్టానికి సంబంధించి రు.500/- ప్రతి ఇంటికి ఇచ్చారు. తూర్పు గోదావరి జిల్లాలో వివక్షత చూపించారు. ఇంటి నష్టానికి ఎటువంటి పరిహారం చెల్లించలేదు. గోదావరి జిల్లాలోని నదీ పరీవాహక ప్రాంతాలలో నష్టపోయిన వారికి, ప్రత్యేకించి లంక గ్రామాల వారికి తగు సహాయం చేసి ఆదుకోవలసిందిగాను, దానికి సంబంధించి నిధులను కేటాయించాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

**డా. ఎస్.జనార్ధన రెడ్డి :** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. దీనిని రిలీఫ్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకొచ్చి చర్య తీసుకుంటాము.

**శ్రీ సున్నం రాజయ్య :** మేడమ్ స్పీకర్, ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా వున్న పబ్లిక్ సెక్టార్ కార్పొరేషన్లు, సహకార రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులు ఆర్థాకలితో అలమటిస్తున్న పరిస్థితి వుంది. 1-7-98 నుంచి నూతన వేతన స్కేళ్లను తమకు వర్తింపజేయమని రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఆ ఉద్యోగులు కోరుతున్నారు. మొన్ననే గ్యాస్ రేట్లు పెరిగాయి. నిన్న పంచదార, నేడు విద్యుత్ ధరలు పెరిగి ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పరిస్థితి వుంది. సహకార సంస్థలలో వున్న ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తున్నప్పటికీ కూడా మన హైటెక్ ప్రభుత్వం హైరాన పడుతున్న ఉద్యోగ వర్గాలను పట్టించుకోవడం లేదు. అందుచేత వారిని తక్షణమే ఈ ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం వుంది. స్కూలు ఫీజులు కట్టలేక, మందులు, బుక్స్ కొనలేక, అర్థాకలితో అలమటిస్తున్న ఉద్యోగులను ఆదుకోవలసిన అవసరం వుంది. నూతన పే స్కేల్స్‌ను కార్పొరేషన్లు మరియు సహకార సంస్థలలో పని చేసే సిబ్బందికి వర్తింపజేయవలసిన అవసరం వుంది. ఇంకా వారి డిమాండ్లు ఇలా వున్నాయి. వి.ఆర్.ఎస్. పేరున ఉద్యోగుల కుదింపును ఆపాలి. రెండవ విడత సంస్కరణలను ఆపాలి. ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలి. సామాజిక న్యాయాన్ని కాపాడాలి. బకాయి పడ్డ డి.ఎ. వాయిదాలను చెల్లించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ చిక్కాల రామచంద్ర రావు :** గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.



శ్రీ ఎస్.ఎండి. ఫరూక్ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. బాధితులను చూసాను, మళ్లీ వెళ్లి వెంటనే చూస్తాను.

శ్రీ కె.విజయరామిరెడ్డి (ఉదయగిరి) : అధ్యక్షా, నా నియోజక వర్గం, ఉదయగిరిలో రమారమి రు.5.00 లక్షలతో 132 కె.వి. సబ్‌స్టేషన్‌ను 4 సంవత్సరాల క్రితం కంప్లీట్ చేసారు. అయితే లైన్ వర్క్ మాత్రం ఇంకా చేపట్టలేదు. సంబంధిత కాంట్రాక్టర్ ఆ లైన్ మెటీరియల్ అంతా అమ్మేసుకున్నారని చెబుతున్నారు. ఆ వర్క్ గురించి నేను పదేపదే సంబంధిత మంత్రిగారికి, సి.ఇ. గారికి లెటర్స్ వ్రాసాను. అక్కడ నుంచి స్పందన లేదు. దయచేసి ఆ వర్క్‌ను త్వరగా పూర్తి చేయించాలని కోరుకుంటున్నాను. మండల కేంద్రాలైన దుత్తలూరు, మర్రిపాడు లలో 33 కె.వి. సబ్‌స్టేషన్ల గురించి ప్రపోజల్స్ పంపించడం జరిగింది. త్వరగా అవి రెండూ కూడా కంప్లీట్ చేయించమని తమద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు : అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి పి.బాపనమ్మ (ప్రత్తిపాడు): అధ్యక్షా, మాది ప్రత్తిపాడు నియోజక వర్గం . శంఖవరం నుంచి రాజులపాడుకు వెళ్లే రోడ్డు చాలా పోయింది. అక్కడ క్వారీలు, క్రషర్లు కూడా ఎక్కువగా వున్నాయి. అందువల్ల మా రోడ్డు చాలా అద్వాన్నంగా వుంది. ప్రజలు చాలా బాధ పడుతున్నారు. రోడ్డు వెడల్పు చేయవలసిందిగా కూడా రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ కె.విజయ రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. దాని మీద తగిన చర్య తీసుకుంటాను.

**MADAM SPEAKER:** The report of the Committee on Public Accoutns is deemed to have been presented.

## ప్రభుత్వలెక్కల సమితి నివేదిక సమర్పణ

**SRI P.SAMBASIVA RAJU:** Madam Speaker,

" I beg to present the First Report of the Committee on Public Accounts (2000-2001) on Regularisation of Excess Expenditure over Voted Grants and Charged Appropriation Accounts for the years 1990-91 to 1996-97. "

**MADAM SPEAKER:** Report presented.

## అర్జీలసమర్పణ

శ్రీ **సున్నం రాజయ్య** : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా పట్టు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరుతూ వారు ఇచ్చుకున్న పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

SRI N.INDRASENA REDDY: Madam Speaker, I would like to submit a petition under rule 144 of Rules of Procedure and Conduct of Business in A.P.Legislative Assembly. ఇది యాదగిరి గుట్ట దేవస్థానంలో జరుగుతున్న అవకతవకలు గురించి ఇచ్చిన పిటిషన్. గత కొద్ది రోజులుగా ఎంప్లాయీస్‌కు శాలరీస్ కూడా ఇవ్వడంలేదు. వారు అనేకసార్లు రిప్రజంట్ చేసారు. ఇంతవరకు ఏరకమైన చర్యా తీసుకోలేదు. వెంటనే వారికి శాలరీస్ ఇప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

**డా. జి.చిన్నారెడ్డి** : మేడమ్, ఇది ఆర్థికశాఖామంత్రిగారికి సంబంధించింది. రివైజ్డ్ పే స్కేల్స్ 1999లో వచ్చాయి. దాని తరువాత 1-7-98 నుంచి 31-3-1999 మధ్య కాలంలో రిటైర్ అయిన ఎంప్లాయీస్‌కు రివైజ్డ్ పెన్షనరీ బెనిఫిట్స్ ఇవ్వలేదు. వారికి ఆ బెనిఫిట్స్ ఇవ్వవలసిందిగా కోరుతూ వారు పెట్టుకున్న పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

## 2000-2001 సం .నకు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**SRI P.SRINIVAS REDDY (DEPUTISING THE CHIEF MINISTER):** Madam Speaker, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.2641,56,85,000/- under Demand No.XXXVI -- Rural Development. "

**SRI N.MD.FAROOK**: Madam Speaker, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.510,95,22,000/- under Demand No.XXI -- Urban Development. "

" That the Government be granted a sum not exceeding Rs.94,13,92,000/- under Demand No.XLIX -Compensation and Assignments to Local Bodies and Panchayatraj Institutions. "

**SRI A.PRABHAKAR REDDY:** Madam Speaker, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.398,22,26,000/- under Demand No.LI -- Housing. "

**MADAM SPEAKER:** Demands moved. Now, the cut motions numbering from 242 to 284 are deemed to have been moved.

**SRI N.INDRASENA REDDY:** Before going to the matter raised under rule 304, I want to have a clarification from the Minister for Finance. He has given certain notes.

**MADAM SPEAKER:** (addressing the Minister for Finance and Legislative Affairs) He needs small clarificatioin from you.

ఉ. 10.40

## **304**వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## విద్యుచ్ఛక్తి రంగానికి సంబంధించి రాష్ట్రంపై ప్రపంచ బ్యాంకు విధించిన షరతుల పరిణామాల గురించి

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I have given notice under rule 304 regarding the repercussions for agreeing to the world bank conditionalities as seen from the world bank documents which has been placed in this august House.

The World Bank has agreed to provide one million dollars loan to the Government of Andhra Pradesh for power restructuring project for a period of ten years covering in five phases. After going through the answer which has been submitted to this august House by the concerned minister, it says in the third line that " it is the choice of the Government of Andhra Pradesh to go ahead with these mile-stones or not. Hence, the Government will make a conscious choice ". A very strong word has been used here in the reply. " Conscious choice at each step at the appropriate time regarding each mile stone keeping the interests of the people of Andhra Pradesh paramount. Hence, this august House is assured that the Government will make all efforts to ensure that the interest of the State is fully protected while attempting to make the power sector viable for a vibrant economy and for providing better quality services to consumers. "

If this is the case that you have a choice, you are going to take a conscious choice at the appropriate time and for you the paramount importance is the people of Andhra Pradesh, when you are using such strong words such as " conscious, choice and paramount importance etc. ", this is nothing but the Government knows the fact that the people are nearly hundred percent against the recent

power tariff hike. This Government is leaving door open so that tomorrow if things go out of hand -- they are bound to go out of hand, they have a choice based on their conscious, they will go back. That is why we have been asking, we have been requesting your conscious to take a conscious decision. We have asked the Government to give paramount importance to the people of Andhra Pradesh but the Government has not listened to us. Now, we have raised the matter under rule 304. The Government has used very strong words.

The Government has received the first instalment of loan of $ 210 million under Adoptable Programme of Lending after duly bifurcating the A.P.S.E.B. into two parts viz., APGENCO and APTRANSCO on 1st February, 1999.

At page four of the project agreement and under section 205, it was stated that " The APTRANSCO and APGENCO shall with the participation of Andhra Pradesh by 30th September, 1999 submit to the bank a detailed plan agreed between its lenders and suppliers for the purpose of rescheduling APTRANSCO and APGENCO ". What is this detailed plan? The Government should have given us this detailed plan along with the documents so that we could have understood about the financial statement of APTRANSCO and APGENCO and what are their debt liabilities and the debts which are going to be provided by the financial year 2002. It is a very important document. Through you, I request the Government to furnish the detailed plan to this august House that was submitted to the World Bank before the closure of 304.

Our opposition parties demand has been consistent that this Government has succumbed to the diktats of the World Bank. This fact will be proved if you look at Section 206 (a, b and c) (1, 2 and 3) of the Project Agreement. If we go through (b) which says that " all steps, such measures as shall be necessary or required in order to enable each distribution company to obtain a licence under the Reform Act from the Regulatory Commission ". It is there that for the purpose of carrying out the respective activities under the project in a

**{Dr. R.Ravindranath Reddy in the Chair}**

manner satisfactory to the world bank. Even the Regulatory Commission has no powers, it has to go to the World Bank.

The sub section (c) (1) and (2) says that " the necessary revision to the subsidiary loan agreement to Andhra Pradesh and TRANSCO, in order to take into account such transfer should be satisfactory to the World Bank ". So even if the Government decides to give a subsidiary loan to TRANSCO at 13.5% the World Bank should satisfy about the transaction.

The sub section (3) says " entering into implementation contract with each distribution company should be satisfactory to the World Bank ".

If we go through section 209 which says that " in accordance with the indicators satisfactory to the bank ". What is this? The Government is saying that they have not succumbed to the World Bank. But even if the Government wants to give a subsidiary loan to TRANSCO, it has to be satisfactory to the bank.

In the same document at page seven of the project agreement, once again the World Bank has no confidence in the auditors of Government of Andhra Pradesh. They have no confidence with the Comptroller and Auditor General of India. It says that " such records and accounts, financial statements, balance sheets, statement of income and expenditure for each fiscal year should be audited in accordance with the principles of auditing, with the independent auditors acceptable to the bank ".

ఉ.1050

Sir, not only every page but every paragraph talks about each and every action acceptable to the Bank. It implies that you cannot lift your limb or move your little finger if it is not acceptable to the Bank and if it is not to the satisfaction of the World Bank.

In the same section 4.04 at page 8, I hope the Hon'ble Minister is noting down all these things, it is stated that A.P. Transco every year in accordance with the procedure established by the Regulatory Commission may direct submissions to the Regulatory Commission in order to enable them to earn a rate of return in order to achieve the financial targets set out in the financial structuring plan or as prescribed by the Regulatory Commission which is higher. This proves that every year, Transco has to increase tariff as per section 4.04.

Section 4. 05, as I had stated earlier very categorically during the discussion which took place on Power says, 'except as the Bank otherwise agrees….', I don't want to go into the whole thing, but I will read only the last three lines which say, 'In fiscal year 2001 a rate of return on equity of not less than 10% and in each fiscal year such rate as may be permissible under Notification issued by the Borrower.' Every year, it says 10%. If we examine the Appraisal document, it says 16%. OK. We will accept 10% for the sake of argument. What AP Genco should do? In fiscal year 2001 rate of return on equity of less than 10% and in each subsequent fiscal year after 2001, our rate of return of equity of not less than 16% of such rate. Sir, tariff hike is in-built in this Project Agreement. Every year March, there has to be an increase in the tariff. The reason is that Genco should show 10% profit and after 2001

16%. If deeply examined, the Document says that Distribution companies should also show 16% return on equity. 16x3=48%. Genco has to show 16% profit . Transco has to show 16% profit. Distribution companies have to show 16% profit. At the end of the day what will be the end product? What will be the consumers' paying? The tariff will be exhorbitant in the coming years.

Our Hon'ble Chief Minister has promised that from January, 2001 he is going to reduce the tariff. He says that the loan is taken only to balance the Budget and to manage financies of Power Sector.

CHAIRMAN: Please conclude. Your time is only ten minutes.

SRI ASADUDDIN OWAISI: How can I conclude within ten minutes? I am the first signatory. I request you to give me half-an-hour.

CHAIRMAN: The next Speaker Dr. Mysoora Reddy will cover the entire thing.

SRI ASADUDDIN OWAISI: I and Dr. Mysoora Reddy should be given at least half-an-hour each. The reason is that there are four documents.

CHAIRMAN: You have already taken 15 minutes. Within the next five minutes you conclude.

SRI ASADUDDIN OWAISI: I cannot do it because these are four documents. These are voluminous documents which are to be brought to the notice of the august House. There are some repurcussions here. This is like double taxation. Burning the candles from both the sides. Sir, we are still following the concept of 'Welfare State'. Introducing these reforms, this is the first step towards marketing revenue economy. I want to know how in Genco can you do this. When you have agreed 10%/16% return on equity and Distribution Company has to show another 12%, what will be the end product. One more point is that they have taken loan from foreign financial institutions of DFID, OCEF of Japan now GVIC. What are the conditions that you have accepted? Can you please table those conditions? Let this august House know because you have taken more than Rs.1000.00 crores from these financial institutions. What are the repercussions involved? Let us also know.

The Hon'ble Chief Minister in his statement stated that he would reduce the tariff. It is totally false. It is a mis-leading statement. Let him accept. But what is written in this Project Agreement? We can also speak more eloquently than what the Hon'ble Chief Minister speaks. His statement can be corroborated by the statement given by the World Bank Chief James Wolfenson. He categorically stated, 'Don't give subsidy on power to the poor and give them directly as in the case of rice subsidy being given.' This can also be corroborated.

Regarding Loan Agreement - Second Agreement. I want to know from the Hon'ble Minister concerned. Is this the Loan Agreement document for APL-I or for all the Agreements? If it is for APL-1 and if it is not for APL-2 which we are going for, what are the conditions for APL-2. How much you are going to get? Whether APL-2 has been sanctioned or not? Whether the Loan Agreement is only for APL-1? We don't know. What is going to happen? When it comes to APL-2, how much loan is going to be sanctioned. Let the Hon'ble Minister say about it.

I would like to read Section 2.04 of the Loan Agreement. 'The Borrower shall pay to the Bank a fee in an amount equal to one per cent of the amount of the Loan.' Not only that, Section 2.05 says, 'The Borrower shall pay to the Bank a commitment charge at the rate of three-fourths of one percent per annum on the principal amount of Loan not withdrawn from time to time." Still, the Schedule-1 shows that Rs.40.00 lakhs should be paid towards Consultants' services from the loan amount. The Schedule-4 says that even the goods which are to be brought should be according to the specific guidelines of the World Bank. What are these guidelines? Where has the interest of the State Government gone? What about our local producers? What help you are going to give them?

Now I will come to the AP Project Agreement - Third Document. In this Agreement, Article-II is very important. Section 2.01(b) says, 'Without any limitation or restriction upon any of its other obligations under this Agreement, Andhra Pradesh shall cause APTRANSCO and APGENCO to perform in accordance with the provisions of the Project Agreement all the respective obligations therein set forth, shall take or cause to be taken all action, including the provision of funds, …..' This is another binding of the World Bank on the State Government. If you go ahead, Section 2.04 is more clear.. It says, 'Andhra Pradesh shall duly perform all its obligations under the Subsidary Loan Agreement. Except as the Bank shall otherwise agree, Andhra Pradesh shall not take or concur in any action which would have the effect of assigning, amending, abrogating or waiving the subsidiary Loan Agreement or any provision thereof.' But you say that you have a choice to go back. You have agreed to Section 2.04 of Andhra Pradesh Project Agreement. It is binding on the State Government. It is a clear-cut binding on the State Government. In fact, it amounts to intervening in the Sovereignity of the State. That is what I would like to point out here.

Section 2.05 once again says, 'Andhra Pradesh shall, with the participation of APTRANSCO and APGENCO, by September, 30, 1999 submit to the Bank a detailed plan.' What is this detailed plan? When you are said to be transparent, what detailed plan you had given for the purpose of rescheduling overdue payables and other things.

Lastly I am coming to the Appraisal document.

ఉ. 11.00

CHAIRMAN: you have covered a number of points. You give chance to Dr. Mysoora Reddy to raise the remaining points.

SRI ASADUDDIN OWAISI: I have not covered everything. I am coming to the last document now Dr. Mysoora Reddy is senior to me. He will say more points.

CHAIRMAN: There are three more 304 matters.

SRI ASADUDDIN OWAISI: I am on the last document. This is very important. It is a matter of life and death. You know that also.

Page 4 of the Appraisal document - Return on Equiy. What I am going to say can be corroborated with the Chart in page 4. For Financial Year 2002 Return on Equity is stated to be 16% both APGENCO and APTRANSCO. For Financial Year 2007, the percentage remains the same. Subsidies as per cent of revenue from sale of electricity are shown at 35% for FinancialYear 1999, at 11% for Financial Year 2002 and at 0% for Financial Year 2007. Sir, subsidy is going to be zero by 2007. In the next page of the Appraisal Document ie., page no. 5, Key Performance Milestones are mentioned. One of the Milestones is, 'Tariff adjusted, at a minimum, to meet the financial targets'. This is going to happen till 2008-09 and in the 'Completion Date' it is stated that every year before March, tariff hike should take place.

At page 9 under 4.1 Reforms Program is indicated. AP TRANSCO will subsequently transfer distribution functions to a number of distribution companies expected to be established by the year 2000. The distribution companies will initialy be State-owned. They will be privatised in accordance with the implementation of the programme.

You are going to APL 3 now. At page 10. Under the sub-heading 'Privatisation of Distribution', it is stated that the distribution companies will be progressively privatised. It is further stated that two distribution companies representing one third of the distribution business will be accomplished by the end of Financial Year 2001 (an agreed milestone for APL3). Sir, the term 'an agreed milestone for APL3' is used here. I would like to now go back. You have agreed to all the milestones. You cannot go back on your word. You are leaving a window open to give which cannot be done. 'Agreed milestone' will be accomplished by the end of financial year 2001. Four Distribution companies are going to be formed. Hyderabad is in Central zone. I want to know what are the norms. What are the conditions? How you are going to give distribution companies? It is a known fact that very big industrialists are being nominated or going to be given distribution companies.

At page 11 it is mentioned, 'At present, agricultural tariff in Andhra Pradesh is below Rs. 0.50/kWh - a minimum set under the Common Minimum National Action Plan for power.' I don't know whether there are any terms on that.

I will go to APL 3 at page No.12. It says, 'At least one/two distribution companies have been converted into joint ventures with majority equity and management control transferred to the private sector.' This Government has given assurance to the poor employees that it will be a joint venture. But you are saying that the major equity will be privatised. How you are going to protect the interests of the employees. For all the milestones, the Government had agreed to. They are binding on them. That is what I bring to the notice of the agust House.

At page 15 of the Appraisal Document, 'Project Supervison' says, 'Given its complexity, the project will be supervised intensively. The supervision will be carried out by Bank staff, Bank consultants and other donors.' It means the remotre control is not in the hands of the Hon'ble Chief Minister, but in the hands of the World Bank officials sitting in Delhi and monitoring this programme.

On page 20 this report talks about suicides of farmers also. Our Hon'ble Minister from Mahabubnagar is not here, otherwise he would have to stand and correct here. You also know very well. You also come from this district. The report says, 'Spate of suicides by the farmers in early 1998 whose cotton crop failed due to unseasonal rains.' It also says, 'In January 1999, tariffs for non-agricultural customers have been revised to provide an average increase of about 10 per cent, a bold decision in a State election year in India.' Sir, even the World Bank has praised our Chief Minister for the tariff hike which took place in 1999. Now let the people decide.

At page 23 'Financial projections' it is mentioned, 'Detailed description of future financial performance of the entities and the assumptions underlying the projections is provided in the Financial Appraisal Report and a summary of financial projections is attached at Annex 5. The aggregate financial projections of the succesor entities are driven by: (I) an annual average tariff increase of 12 per cent, in the next four years (15 percent each in the years 2001 and 2002) after which marginal increases would suffice for the companies to meet their financial objectives; (ii) gradual reduction in cross subsidies, to avoid tariff stock; (iii) State Government support during the transition period (Rs.54 billion in the next four years)' . Here, the State Government is committed to provide subsidy till 2003.

Under sub-heading 'Tariff', financial projections are based upon tariff increases….

CHAIRMAN: Only two minutes remain for your allotted half-an-hour.

SRI ASADUDDIN OWAISI: At least give me five more minutes. I am now at the crux of the whole issue.

The financial projections are based upon tariff increase and other tariff hike to reduce cross-subsidisation at a pace that is politically sustainable but simultaneously restores the financial viability of the companies. Sir, in Urdu we have a saying:



Political sustainability. The World Bank is so much concerned about our Hon'ble Chief Minister. The World Bank is worried about his political future also.

In the sub-head 'Subsidies and Profitability' it is stated, during the transition period, the Government of Andhra Pradesh will have to provide cash subsidies to cover the shortfall in revenue to meet its operational costs, debt service, incremental working capital requirement and counter-part funding for the investment program.' 'The Government of Andhra Pradesh will need to provide subsidies till financial year 2003 and after which there will be sufficient internal cash generation through tariffs to achieve the desired SFR and the return on equiry.'

ఉ.11.10

Page 1 of 2 of Annexure 5 - total sales are given over here in this chart. Total sale of 28,107 millions of electricity units will take place for the financial year 2000 and till the end of financial year

2007, it is going to be 61,148. If you calculate from 28107 million units to 26148 millions units, it is going to be an increase of 104% which is very precise. Then in the next line 'revenue excluding subsidy' from the year 2000, it is going to be 63735 millions and till the end of 2007, it is going to increase 273756 millions which is going to be an increase 404%. Chairman, Sir, I have made a rough calculation that if you divide the units with the revenue sales, the average cost per unit in the year 2007 will be of Rs. 4.48 and if you total the total sales, it will be 316 millions units by the end of 2007 and if you total the revenue sales excluding subsidy, the figure will come to Rs. 123040 crores. At this present rate Rs. 1.35, if you multiply with the units of the 360 millions minus the revenue, the burden of Rs. 51167 crores is going to be imposed on the people of the Andhra Pradesh, for a simple loan of Rs. 4500 crores from the World Bank. Even if you substract Rs. 5400 crores which the government is going to give subsidy till the end of 2003, it is going to be Rs. 45767 crores. Sir, there is a saying in Urdu ***'Charane ke bunder ku barane ki rassi'.***

What fiscal prudence is it? It is not fiscal prudence, but it is fiscal imprudence. In the next chart it is about revenue subsidy. It is very clear that the state government has committed to provide subsidy of Rs. 5400 crores till 2003. In the year 2004, it says that the subsidy will be 0% in the years 2005, 2006 and 2007. It will be very interesting for all of us to see that the year 2004 will be an election year, therefore, this government is very cleverly going to provide subsidy till the year 2004. I challenge them, let them deny it? More over, there is no subsidy to the farming sector. Nothing is mentioned over here. No equity investment is there, no loan to APTRANSCO and no loan to APGENCO.

Page 3 of 7 in annexure 5 - Financial projections. Mr. Chairman, Sir, I request you to kindly go through it. The aggregate financial projections of the successor entities are driven by: (a) tariff increase which are assumed at an average increase of 15%, starting with about 10% in the financial year 1999 etc.

Para 9 - Tariff, same page: It clearly says that 'the Andhra Pradesh has indicated its desire to adjust tariffs and reduce the degree of cross subsidization, in the initial years of reform, at a pace, which is politically sustainable but simultaneously restores the financial viability of the companies.

Sir, likewise, page 4 of 7 in annexure 5 - Subsidies and Profitability - Para 11. Just I will read only one sentence from it. However the requirement of subsidy declines from a level of Rs. 21 billion in the financial year 2000 to Rs. 11 billion in the financial year 2002, Rs. 8 billion in the financial year 2003 and no subsidy is needed in the financial year 2004 which the government has agreed to and that is why they have provided subsidy Rs. 12000 crores and odd.

Again, page 5 of 7 in annexure 5, para 19 - Inadequate Tariffs: The government may not allow the companies adequate tariffs, especially agricultural tariffs, for the companies to achieve their

financial targets. But, the companies will have to increase the power tariff for the agricultural sectors, that is why the government has accepted over here.

Further, last page of the appraisal document i.e. page 2 of 3 in Annexure 20, para 5: It is important to note that the programme described is a package, which needs to be implemented with all its components fully. Ad hoc and piece - meal approach would not be adequate. This is obviously a complex and difficult reform programme. It is clear, however, that anything short of this programme would likely fail to create a financially viable power sector in Andhra Pradesh.

Also para 6 of same page: One of the most important elements of the programme is the adequate tariff adjustment. Unless the gap between the average cost of power and average tariff is closed expeditiously and cross subsidization is reduced to a minimum etc.

Mr. Chairman, Sir, just let me mention about Annexure-I - Programme Indicator - Transmission and distribution losses: Technical losses 18% in the year 1999, 17% by the end of 2002 and 15% by the end of 2007. They have given a commitment. With regard to non-technical losses 15% in the year 1999 and 10% in 2002 and 3% by the end of 2007. Technical losses 18% in the year 1999 will be brought down to 17%. Non-technical losses from 15% to 10% will be brought down. Sir, here I would like to point out that the Comptroller and Auditor General of India has given a report for the current year and in that it is mentioned that Andhra radesh from 1994-95 onwards, according to direction of Central Electricity Authority, has to bring down the technical losses to 15%. But, today, if you see the position of APSEB, it is suffering 33% losses and above.

Rgarding page 6 of the report, percentage of subsidies and revenue from sale of electricity will be 35% by the end of 2000 and 11% by the end of 2002 and 0% by 2003 etc. It is mentioned over here.

Also page 7 of the report, private sector share percentage of generation: 6% in the year 1999, 12% by the end of 2002 and 35% by the end of 2007. In this connection, I would like to know from the government, for the sake of employees of the APGENCO and APTRANSCO, are you not taking them to ride. You are going to destroy their livelyhood and their homes. private sector share of percentage of distribution will be 30% during 1999-2002 and 90% during 2002 to 2007.

Lastly, Sir, regarding private sector share, just I want to read out the power projections.

CHAIRMAN: To quote all those things here, even one hour time will not be enough. Please conclude. Only one minute.

SRI ASADUDDIN OWAISI: I am concluding, Sir. Just two minutes only. It is there in the report of the World Bank. Current status of the independent power projects in the State. These things are mentioned in the Annexure - 15. Let the Hon'ble Minister for Energy say about it. Sir, two projects which are commissioned, are established only during Congress party regime and in your regime not even a single power project is grounded. Apart from Kondapally, the Visakhapatnam Thermal Power project, PPA is signed and financial closure is expected. For Ramagundam, financial closure is expected and for Krishnapatnam 'A and B', Singareni, Hyderabad Metro CPP at Shankerpally, clearance from the central authority and the necessary PPAs have to be signed. The government has talked about HPCL Visakhapatnam Power project, Gouthami power project, Snehalatha power project, Okwal at Kakinada, Nagarjuna power project. But, so far, not even single project has come up.

CHAIRMAN: Please conclude. How long will you speak?

SRI ASADUDDIN OWAISI: I am concluding Sir. In conclusion, the APSEB is a statutory body. Every year annual financial statement will be placed on the Table of this august House. Now, the current year's report since sent to Mr. Edward Cleen of the World Bank, this august House has lost an opportunity to have that report. Still the APGENCO and APTRANSCO are the government owned companies. As in the case of M/s. Republic Forge and /s. Singareni Colleries and A.P. Financial Commission, the report of APGENCO and APTRANSCO have to be put before this House. The World Bank is over-riding the state government.

Sir, finally, I want a specific assurance from the Government as to whether, next year, there will not be any hike in electricity tariff, otherwise, let them agree to such a commitment and that subsidy will not be finished after 2003. You prove it wrong.. You are saying that you have agreed for all the mile-stones and the answer which you are giving is that you are leaving the doors open and if these mile-stones do not happen in future, we will go back. This is nothing but an abject surrender to the World Bank. Let the government place all the documents which you have entere into agreement with OICEF and DFID before the House. Otherwise, you please prove them wrong.

Atleast, now I request the government to kindly roll back the hike in power tariff. O.K., yes, there is a point in it that the financial institutions will be angry with you, if you roll back. But, for the GOD's sake, you are trying to please those people. By the end of 2007, a burden of 400% increase in power tariff will be imposed on the people of the state. It is not fiscal prudence, but, it is fiscal imprudence. I

request the government, from the bottom of my heart, kindly roll back the hike in power tariff, otherwise, atleast till the House Committee submits its report, you kindly suspend the hike.

Mr. Chairman, Sir, I thank you very much for having given me this opportunity.

ఉ.11.20

డా .ఎం .వి .మైసూరారెడ్డి:- మేడమ్ స్పీకర్, మంత్రిగారు ఇచ్చిన రిప్లై చూస్తే, there are no repercusions of the World Bank loan. Interests of the people of Andhra Pradesh is paramount, hence this august House is assured that the government will make all efforts to ensure that the interests of the state is fully protected. ఆవిధంగా పవర్ మినిస్టర్‌గారు రిప్లై ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు దత్తపుత్రుడు కాదు, తమ్ముడు కాదు మనమీద కనికరం వుండడానికి, మన రాష్ట్రాన్ని బాగు చేయడానికి . మనకు సహాయసహకారాలు అందించేందుకు వాళ్లకు ఎటువంటి అభిమానం వుండదు. ఇదంతా నేను సొంతంగా చెప్పడం లేదు. ఒక ప్రముఖ వ్యక్తి చెప్పిన విషయం ఇది. Mr. Davison Buddha, a scholar of London School of Economics, he was also the Vice Chairman of IMF and World Bank. ఈ రెండు సంస్థల్లో 22 సంవత్సరాలు పనిచేసి రాజీనామా ఇచ్చిన వ్యక్తి ఈయన పాప పంకిలమైన పనులు చేయలేక రాజీనామా చేశారు. రాజీనామా ఇస్తూ ఛైర్మన్‌కు ఓపెన్‌గా ఒక లెటర్ వ్రాశారు. ఆ లెటర్ ఎక్స్ట్రాక్ట్ ను చదివి వినిపిస్తాను. 'Enough is Enough' అనే ఒక పుస్తకం వ్రాశారు. 'To me the resignation is priceless liberation, for with it, I have taken the first big step to that place where I may hope to wash my hands of what in my mind and is the blood of millions of poor and starving people. The blood is so much, you know, it runs into rivers and it dries up. It takes all over me, some times, I feel that there is no enough soap in the whole world to cleanse me from the things that I did in your name and in the name of your predecessors and under your officials. మనమంతా తెలుగు వాళ్లం కాబట్టి దీన్ని తెలుగులోకి అనువాదం చేసి చెబుతున్నాను, ఇంగ్లీషులో వుంది కాబట్టి లెటర్‌లో వున్న విషయాలు అర్థం కాకపోవచ్చు . అందులో వున్నదేమంటే, చేసిన పాప పంకిలమైన పనులన్నింటిలో పేదల రక్తం వుంది, ప్రపంచంలోని సోప్ ఫ్యాక్టరీలలో వుండే సబ్బులన్నీ కూడా ఆ పాపాన్ని కడగ లేవు అని అర్థం. ఇటువంటి సంస్థల నుంచి మనం అప్పులు తెచ్చుకున్నాం . ప్రపంచంలో ఎక్కడా దొరకవని, తక్కువ ఇంట్రస్ట్‌కు ఇస్తున్నారని చెబుతున్నారు. మీకు ఎక్కడైనా ఇన్‌ఫ్లుయన్స్ వుంటే తీసుకరండని మాకు చెబుతున్నారు, మేము ప్రతిపక్షంలో వున్నాం, మాకెలా ఇస్తారు? ఈదేశంలో ఎన్నో సంస్థలు ఈరోజు 11శాతం ఇంట్రెస్ట్‌కే అప్పులు ఇస్తున్నాయి. ఎటువంటి కండిషన్స్ పెట్టడం లేదు, ప్రభుత్వం గ్యారంటీ ఇస్తే సరిపోతుంది . ఆవిధంచా చాల ప్రభుత్వాలు దేశంలో తీసుకున్నాయి. మన రాష్ట్ర అప్పులు 1984 నుంచి 1989 వరకు, అంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నపుడు రూ .5270 కోట్లు, 1989 నుంచి 1994 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు రాష్ట్ర అప్పులు రూ .6400 కోట్లు వుండేది . అయితే 1995 నుంచి మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలో వుంది, అప్పటినుంచి 2001 నాటికి రాష్ట్ర అప్పులు రూ .22400 కోట్లకు చేరుకుంటోంది. రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకపోయింది, వరల్డ్ బ్యాంకు కబంధ హస్తాల నుంచి బయటకు రాలేని పరిస్థితి వుంది .

అధ్యక్షా, కూరలో ఉప్పు లేకుంటే చప్పగా వుంటుంది, తగినంత వేసుకుంటే కూర రుచికరంగా వుంటుంది, రుచికరంగా వుంటుంది కాబట్టి ఎక్కువ వేసుకుంటే అది ఉప్పు కషాయంగా మారిపోతుంది . అప్పుల తీసుకరావడంలో మన రాష్ట్ర పరిస్థితి కూడా అదే విధంగా వుంది . రోజురోజుకు దయనీయనీయమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి, ఎందుకంటే ప్రపంచబ్యాంకు ఎక్కడ అప్పులు ఇచ్చినా పోలీసు కాల్పులే వున్నాయి. వాళ్ల ఫైనాన్షియల్ లెండింగ్ ఆవిధంగా వుంటుంది. Dr. Victory wrote a book in which it was mentioned 'that the years pushed the bank to shift more of its resources from the traditional project lending to structural adjustments. Structural adjustments formulated in the last year's of Mecnamera era. Structural loan adjustments were more systematically

used by the Reagon Treasury Department to blast open the Third World economies.' వాళ్ల పనంతా మన పబ్లిక్ రంగంలో వున్న సంస్థలను ప్రైవేట్ పరం చేయడం . వీళ్లు చేసే పనులు మన ఆర్థిక సంస్థలపై ఎంతో ప్రభావం చూపిస్తున్నాయి. బుద్దు గారు మరొక విషయం కూడా చెప్పారు. We did our own tainted evaluation of economics and fiscal performance. An evaluation that is subsequently accepted as a Bible truth by our Executive Board and the International Committee. We do write our own letter of intent under the name of the Minister for Finance. Here, the same thing will be performed under the name of the Chief Minister and presents the same to him for his signature. We administer the programme in the letter of intent and perform the conditions that we have established whether it is eligible on target dates to dry down the finrnancial resources that we had committed and that the supporting institutions had promised. మనం ఎంత తెచ్చుకోగలిగాము, ఎంత చేశామన్నది కాదు. వారు ఒక ప్రోగ్రాము తయారు చేసుకుని డేట్స్ ఫిక్స్ చేస్తున్నారు. అది వాస్తవమా లేదా అన్న దానిపై ఆలోచన చేయాలి.

అధ్యక్షా, నా దగ్గర ఒక డాక్యుమెంటు వుంది, ప్రభుత్వం వారు దాన్ని హౌస్‌లో పెట్టలేదు, అది వారి బీరువాలోనే ఉండిపోయింది, అయితే ఏదో ఒక విధంగా నేను దాన్ని సంపాదించగలిగాను. ఆ డాక్యుమెంట్ ఏమంటే 'India – Andhra Pradesh Agenda for Economics' ఎలక్ట్రిసిటీ రీఫార్మ్స్ కంటె ముందు కూడా మేము రాష్ట్రంలో గణనీయమైన రీఫార్మ్స్ తీసుకొచ్చామని ముఖ్యమంత్రిగారు చెప్పుకుంటున్నారు, ఇవన్నీ ఆయన సొంతంగా చేసినట్లు చెబుతున్నారు, అదేం కాదు, గత ఐదు సంవత్సరాల నుంచి రాష్ట్రాన్ని వరల్డ్ బ్యాంకు నడిపిస్తోందని చెప్పడానికి ఈ ఎజెండా ప్రత్యక్ష నిదర్శనం . దీన్ని చదవకుండా మనం పవర్ సెక్టార్ గురించి మాట్లాడలేము, కాబట్టి దీన్ని తప్పకుండా చదవాలి, డాక్యుమెంట్ ఇంగ్లీష్‌లో వుంది, తెలుగులో అయితే సులభంగా అర్థం అవుతుంది కాబట్టి పేజీ నెం .10 ను తెలుగులోకి అనువదించి చదువుతాను.
ఉ.11.30

శ్రీ పి.అశోక్ గజపతి రాజుః మీరు ఇప్పుడు ట్రాన్స్‌లేషన్ అంటే ట్రాన్స్‌మిషన్ లాస్ అవుతుంది.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః మీ ట్రాన్స్‌మిషన్ లాసెస్ లాగా ఉండవు. మీ ట్రాన్స్‌మిషన్ లాసెస్ కూడా ఉన్నాయి కదా. క్రిందవి మీదకు, మీదవి క్రిందకు. ఇష్టం వచ్చిన గణాంకాలు తయారు చేసి ఒక ప్రోగ్రామ్ తయారు చేస్తే, దానిని ఫైనాన్సుమినిస్టరుగారు సంతకం చేస్తారు. ఎకనామిక్ రిఫార్మ్స్ ప్రకారం ప్రియారిటైజ్ చేశారు. బియ్యంను 85శాతం నుంచి 30 శాతంకు కుదించారు. అందుకే యాభై శాతం ప్రైస్ ఎక్కువ వసూలు చేశారు. పెరిగిందో లేదో ఒకసారి ప్రజలు ఆలోచన చేసుకోవాలి. ఆ ప్రోగ్రామ్ ప్రకారం ఇవన్నీ జరుగుతున్నాయా, లేదా? పబ్లిక్ సెక్టార్‌లో స్టాఫ్‌ను వన్ పర్సెంట్‌కు రెండువేల నాటికి తగ్గించాలి. ఇంప్రూవింగ్ ఎక్స్‌పెండిచర్ మేనేజ్‌మెంట్. జీరో బేస్డ్ బడ్జెట్ ఇంట్రడ్యూస్ చేశారు. బడ్జెట్ సీలింగ్ ఫర్ ఈచ్ డిపార్ట్‌మెంట్ ఉండాలి. రిఫార్మింగ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఒకసారి గమనించాలి. ప్రయివేటు పరం చేయాలి. రివాల్వింగ్ ఫండ్ క్రియేట్ చేసి, వారందరికి రిటైర్‌మెంట్, రిట్రెంచ్‌మెంట్ చేసి, ఆ వర్కర్స్‌కు డబ్బులు ఇవ్వాలి. రిఫార్మింగ్ టాక్సెస్ సిస్టమ్. సేల్స్ టాక్స్‌లో టర్నోవర్ టాక్స్ అబాలిష్ చేసి వాట్ సిస్టమ్‌ను స్టేజ్ బై స్టేజ్ ఇంట్రడ్యూస్ చేయాలి. రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలి. వృత్తి పన్ను ఖచ్చితంగా వసూలు చేయాలి. ఇంప్రూవింగ్ ఎఫిషియెన్సీ ఇన్ కెనాల్ ఇరిగేషన్ సిస్టమ్. వాటర్ యూజర్స్ అసోసియేషన్సు ఏర్పాటు చేసి, వారికి ఎక్కువ నిధులు కేటాయించాలి. వారికి కేటాయించిన నిధులన్నీ పీపుల్సు రిప్రజెంటీవ్స్ అధ్వర్యంలో ఖర్చు పెట్టాలి, అన్నారు. అందులో రిప్రజెంటేటివ్స్ కాదు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే ఎక్కువ ఉన్నారు. వారే మేసివేస్తున్నారు మీకందరికీ తెలుసు. నీటితీరువా పెంచి ఖచ్చితంగా వసూలు చేయాలన్నారు. నీటితీరువా కాల్దారిలో అప్పుడు కాల్పులు జరిపింది. అది మీకు గుర్తు ఉండే ఉంటుంది. Improving Maintenance and upgradation of roads. దీనికోసం స్టేట్ రోడ్ ఫండ్ ఏర్పాటు చేసి దానికి నిధులు , మోటార్ వెహికిల్ డీజిల్, పెట్రోల్ మీద వేసిన సేల్స్ టాక్స్ ను మళ్లించాలి. పన్నులు, అప్పులు కట్టడం సరిపోతుంది. రోడ్ల రిపెయిర్స్ డబ్బుల గురించి మీకే తెలియాలి. Wielding of private sector participation in port sector.

ఛైర్మన్ః యు ఆర్ నియరింగ్ 15 మినిట్స్.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః వస్తున్నాను సర్. కరెక్ట్‌గా వస్తున్నాను. It clearly defines the project being offered to private parties and state terms and conditions established the transport governed Rules for BOT. అంటే కాకినాడ పోర్ట్ ప్రయివేటైజేషన్ చేశారు. కెసిపి సంస్థ, కెఎస్‌పి సంస్థ అనే రెండు సంస్థలు పెట్టారు. రెండూ ఒకటే. దానికి వద్దంటే, దీనికి ఇస్తామన్నారు. ఇంప్లిమెంటేషన్ ఆఫ్ యూనివర్సల్ ప్రైమరీ స్కూలింగ్. చదువులో టీచింగ్ మెటీరియల్‌ను ఇచ్చి క్వాలిటీని పెంచాలి.

శ్రీ వై.రామకృష్ణుడుః పాయింట్ ఆఫ్ ఆర్డర్.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పవలసిన పని లేదు.

శ్రీ వై.రామకృష్ణుడుః అసలు 304కు ఇంకా రాలేదు. దానికి రాకుండా 15 నిమిషాలు తీసుకున్నారు. 304 అంటే ఏదో ఒక టైమ్ ఉంటుంది. మన టైమ్‌లో ఫినిష్ చేసుకోవాలి. అసలు పాయింట్ లేకుండానే 15 నిమిషాలు తీసుకుంటే, అసలు పాయింట్‌కు వస్తే ఎంత టైమ్ తీసుకుంటారో? అనుమానంగా ఉంది.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః మనం వరల్డ్ బ్యాంకుకు తాకట్టు పెట్టాము. ఈ ప్రభుత్వం దాసోహం అన్నదా, లేదా? రిఫార్మ్స్ అన్నారు, వాటికి వచ్చినపుడు ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్ వచ్చాయి. Local Bodies participation, అంటే విద్యా వాలంటీర్లు, బంధువులు ఉన్నారని డబ్బులు తీసుకుంటున్నారు. ముప్పై శాతంకి పెంచాలన్నారు. ప్రయివేటు కాలేజీలు పెట్టారు. ఇంప్రూవింగ్ ది పబ్లిక్ హెల్త్ 15, 20 శాతం ఫీజలు సెకండరీ, టెర్షియరీ వైద్యశాలలు వసూలు చేయాలన్నారు. అలా అని ఒక జి.ఒ. కూడా ఇష్యూ చేశారు. కాని, భయపడి అలాగే ఉంచారు. బడ్జెటరీ ప్రొవిజన్ 50 శాతం పెంచమంటే బిల్డింగ్ కట్టి వదిలి పెట్టారు. రీ స్ట్రక్చరింగ్ పవర్ సెక్టార్ దీనిలోను ఇచ్చారు. Reforming of the power sector is the single most important element of structural and physical reforms in Andhra Pradesh. అంటే ఎంతో టాప్ ప్రియారిటీ ఇచ్చారు. విద్యుచ్ఛక్తి బోర్డు గురించి వారి అప్రైజల్ రిపోర్టులోనే ఉంది. వారి డాక్యుమెంటులోనే ఉంది. రిఫార్మ్స్ ఎజెండా చూడనిదే దీనికి జెనిసిస్ రాదు. వారు జనవరి 16, 1997న ఎజెండా తయారు చేశారు. మన అధికారులతో చర్చించి 95 నుంచి చేస్తే, 97లో ఎజెండా వచ్చింది. 28-6-97న చీఫ్‌సెక్రటరీ మాధవరావుగారు వరల్డ్ బ్యాంకు వారికి, మీ కండిషన్సును అంగీకరిస్తామని లెటర్ వ్రాశారు. తరువాత ముఖ్యమంత్రిగారు కూడా, అవన్నీ కూడా నేను ఒప్పుకుంటున్నానని, చేస్తానని వరల్డ్‌బ్యాంక్ ఛైర్మన్ ఉల్ఫెన్‌సన్‌గారికి మే 14, 98న లెటర్ వ్రాశారు. వ్రాసిన తరువాతనే ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్ 98లో ఒప్పుకున్నారు. దీని గురించి కొంత లోన్ రిలీజ్ చేశారు. తరువాత అసలుది ఇప్పుడు చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ స్ట్రక్చర్ జనవరి 25, 99 న అప్రైజల్ రిపోర్టు. ఇప్పుడు మనకు గ్రాంట్ అనేది ఇస్తున్నారు. సాఫ్ట్ లోన్ కింద వస్తుంది. గ్రాంట్ అనేది తాయిలం . వాళ్లు కేవలం ప్రభుత్వాన్ని చేతిలో పెట్టుకోవడానికి థర్డ్ వరల్డ్ కంట్రీస్‌ను చేతిలో పెట్టుకోవడానికి ఈ గ్రాంట్ ఇస్తున్నారు. ఈ అప్రైజల్ రిపోర్టులో చూస్తే డిఎఫ్ఐడి, సిఐడిఎ వారు ఇచ్చిన గ్రాంట్ టెక్నికల్ అసిస్టెన్సుకు పోతుంది. వారు వాడుకోవడానికి సరిపోతుంది. ఇది రెండు శాతం అన్నారు. ప్రాజెక్ట్ ప్రిపరేషన్‌కు 2మిలియన్ డాలర్స్ యు.ఎస్.కి పోతున్నాయి. రెగ్యులేటరీ అండ్ లీగల్ వర్క్‌కన్సల్టెంట్‌కు 3.5 మిలియన్ డాలర్లు. అన్ ఎలకేటెడ్‌గా 11 మిలియన్ డాలర్లు పెట్టారు. ఎనీ అన్ యాంటిసిపేటెడ్ నీడ్స్ అంటే అది ఎవరికి ఇస్తారో ఏమో దేవుడికి తెలియవలసిందే. 11 మిలియన్ డాలర్స్ అంటే ఇక్కడ ఇచ్చి,

అక్కడ పుచ్చుకోవడం .  కన్వర్షన్‌లో మొత్తం వంద కోట్లు అవుతుంది. ఇదంతా వారు ఇచ్చినట్టే ఉంది, మరల వారు వాడుకున్నట్టే ఉంది. ఇంతకుముందు మిత్రులు చెప్పినట్లుగా ఉంది. బుద్దు స్టేట్‌మెంట్‌లో కూడా చెప్పారు. ఏమి చెప్పారంటే, ఈ వరల్డ్ బ్యాంక్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సును in developing countries that are unfortunate enough to fall within our grasp, we hold simultaneously and completely in our hands the Legislative, Executive and Judiciary powers over wide ranging matters relating to national economic and financial policies. చేతిలో పెట్టుకుంటున్నాయి. ఇది వాస్తవమా కాదా?అని అడుగుతున్నాను. దేశం యొక్క న్యాయ శాసన వ్యవస్థలను చేతిలో పెట్టుకుంటున్నారు. జన్మభూమి ఉంది. జన్మభూమి కూడా ప్రపంచబ్యాంకు మేరకు జరుపుతున్నట్టు కనపడుతుంది. ఎందుకంటే ఇతర దేశాలలో కూడా ఈ ప్రోగ్రామ్ నడుస్తోంది. మలేషియా, కొరియా అన్ని చోట్ల అదే పేరుతో నడుస్తోంది. వాటర్ యూజర్స్ అసోసియేషన్, విద్యాకమిటీలు మెన్షన్ చేశారు. 73, 74 రాజ్యాంగం ప్రకారం పంచాయితీ రాజ్ సంస్థలకు వచ్చిన నిధులను, విధులను హరించివేస్తున్నాయి.

ఉ.11.40

అట్లాగే పబ్లికేషన్ ఆఫ్ వైట్‌పేపర్, స్టేట్ ఫైనాన్స్‌ల గురించి ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు ప్రకటించారు. పబ్లికేషన్ ఆఫ్ వైట్ పేపర్ ఆన్ పవర్ ఫైనాన్సెస్‌ను ప్రచురించారు. జీరో బేస్డ్ బడ్జెట్‌కు కూడా ఒప్పుకున్నారు. బడ్జెట్‌ను మన అధికారులు వారికి వెళ్లి చెప్పడం అంటే ప్రభుత్వం వారికి దాసోహం అన్నట్లు కాదా? అధికారులు బ్యాంకు వారితో చర్చలు జరుపుతున్నారు. ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్ యాక్ట్‌లో వారు చెప్పిన ప్రకారమే చేశారు. విద్యుత్ ట్యారిఫ్ విషయంలో రెగ్యులేటరీ కమిషన్ ఎంత పకడ్బందీగా చేశారంటే జ్యుడీషియరీకి పోయినా, రిట్ పిటిషన్ వేసినా, ఏ మాత్రం కామెంట్ చెయ్యలేకుండా ఉంది. న్యాయ వ్యవస్థ కూడా జొరబడలేనంతగా చేశారు. ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్ విషయంలో హితేన్‌భయ్యా కమిషన్‌ను వేశారు. వారి రిపోర్టులో చెప్పారు. సుబ్రహ్మణ్యం కమిటీ ప్రభుత్వ రంగ సంస్థల మీద, గంగోపాధ్యాయ కమిటీ ఎంప్లాయిమెంట్ రిడక్షన్ మీదా వచ్చాయి. మన ప్రభుత్వం చేసినట్లుగా చూపే ప్రయత్నం చేసి, ప్రపంచ బ్యాంకు వారే చేశారు. ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్ కండిషన్స్ పెట్టి, వివిధ దేశాలకు అప్పులు ఇచ్చి, వాటిని అవుట్ క్యాస్ట్ చేస్తాయి. The whole process of dissemining what is right for the country; to formulating that rightness into a legal document that specifies conditionality and performance criteria to administering and monitoring the programme; to determine whether or not the country is eligible to draw or alerting the international community as to whether or not we did see to create another out cast country or leprosy case. ము ద్దుగా అన్నారు. ఇది జరుగుతోందా, లేదా అనేది చెప్పండి. ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్ బిల్లు, 1998 రివైజ్డ్ బిల్లు చెయ్యాలి. Policy Statement by October, 1999. Agreement and commitment by January, 1999. అప్రైజల్ డాక్యుమెంట్‌లోనే ఉంది. ఈ బుక్‌లోనే ఉంది. అంటే ఇవన్నీ కండిషన్స్ పెట్టి రు. 80 వేల కోట్ల ఆస్థుల గల ప్రభుత్వ సంస్థను అటానమస్ బాడీని ముక్కలు ముక్కలుగా చెయ్యడం జరుగుతోంది. ట్రాన్స్‌కో, జెన్‌కో అన్నారు. తరువాత ట్రాన్స్‌కోను డిస్కాం అని మూడు ముక్కలు చేశారు. ఇది స్టాక్ మార్కెట్‌లో షేర్స్ డిస్ట్రిబ్యూషన్ చెయ్యాలి. డిస్కాంలకు డిస్ట్రిబ్యూషన్‌ను అప్పగించారు. అంతే కాదు. ఇంతకు ముందే మిత్రులు చెప్పారు. 159 మంది ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ, వరదలలో శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిసిటీ ప్రాజెక్ట్ మునిగిపోయినా, రైతులు దాని వల్ల నష్టపోయినా, 1997లో 37 శాతం అగ్రికల్చర్ ట్యారిఫ్‌ను పెంచాము అని వ్రాశారు. ప్రపంచ బ్యాంకు వారికి వ్రాశారు. 1999లో 10 శాతం నాన్ అగ్రికల్చర్ ట్యారిఫ్ పెంచామని ప్రపంచ బ్యాంకు ముందు మోకరిల్లి చెప్పారు. నేను క్రొత్తగా చెప్పడం లేదు. ఎంత దౌర్భాగ్య స్థితికి ప్రభుత్వం దిగజారింది? ప్రపంచ బ్యాంకు ముందు ఎటువంటి పనులు చేస్తోంది అనేది ఆలోచించాలి. ఇది మొదటి విడత లోన్‌కి. రెండవ విడతకు రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చెయ్యడం, అది పని చెయ్యడం మొదలు పెట్టడం, డిస్కాంలను ఏర్పాటు చెయ్యడం, 15 శాతం పెంచాలని ఉంది. 4 సంవత్సరాలు పెంచి తీరాలని అన్నారు. అప్రైజల్ డాక్యుమెంట్‌లో ఉంది. ఈ సంవత్సరం 15 శాతం ప్రపంచ బ్యాంకు వారు ఆదేశించిన ప్రకారం ట్రాన్స్‌మిషన్ లాసెస్‌కు గాను ట్యారిఫ్ ఛార్జిలను 15 శాతం పెంచారు. రెండవ విడతకు రావాలంటే 15 శాతం పెంచాలి. మళ్లీ కూడా పెంచుతూ పోవాలి. డిస్కాంలను ప్రైవటైజ్ చెయ్యాలి. ప్రయివటైజ్ అయిన

తరువాత ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క రేటును డిస్కాం పెడుతుంది. ఒక డిస్కాంలో ఒక రేటు మరొక దానిలో మరొక రేటు ఉంటుంది. ఇదంతా నేను క్రొత్తగా చెప్పేది కాదు. మాకు ఇచ్చిన వాటి నుంచే చెబుతున్నాను.

ఛైర్మన్: ఇంక ముగించండి. మీకు ఇచ్చిన టైంలో అర నిమిషం మాత్రమే ఉంది.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి: ముగిస్తాను. కనీసం ఒకటి, లేదా రెండు కంపెనీలను ప్రయివటైజ్ చేసిన తరువాతట మూడవ విడత వస్తుందట. నాలుగవ విడత 1/3వ వంతు డిస్ట్రిబ్యూషన్‌ను ప్రయివటైజ్ చేస్తేనే ఇస్తారు. దేనికి దానికి ఇస్తారు. ఏ విడతకు ఆ విడత ఇస్తారు. ముఖ్యమంత్రిగారి లెటర్‌లోనే కన్‌ఫర్మ్ అయింది. మాధవ రావుగారి లెటర్‌లో కన్‌ఫర్మ్ అవుతోంది. అన్నీ వారు చెప్పినట్లే చేస్తున్నాము. 5వ విడత రావాలంటే, మొత్తం డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ప్రయివటైజ్ చెయ్యాలి. అంటే అప్పటికి పూర్తిగా ప్రయివేటుపరం అవుతుంది. ఎ.పి.ఎస్.ఇ.బిని డిస్‌మ్యాంటిల్ చేసే వరకూ టాస్క్‌ఫోర్స్‌ను పెట్టారు. నెలనెలా, మూడు నెలలకు ఒకసారి మీటింగ్స్ పెడతారు. డోనార్స్, కన్సల్టెంట్స్ పార్టిసిపేట్ చేస్తారు. క్యాబినెట్‌కు కూడా చెబుతారు. ఒక టాస్క్‌ఫోర్స్‌ను పెట్టి ప్రత్యేకంగా రు. 80 వేల ఆస్థులు గల ఎ.పి.ఎస్.ఇ.బిని డిస్‌మ్యాంటిల్ చేసి వదిలిపెడతారు. ఇదంతా అప్రైజల్ డాక్యుమెంట్‌లోనే ఉంది. ఇంత కంటే అన్యాయం ఏమైనా ఉందా? ఎలక్ట్రిసిటీ అనేది లగ్జరీ కాదు. ఎస్సెన్షియల్ కమాడిటీ అయింది. ప్రతి ఒక్కరికీ ఉపయోగంగా ఉంది. గుడిసెలో కూడా పేదవారు కరెంటు వాడుతున్నారు. అందరూ వాడుతున్నారు. ఇటువంటి దానిని ప్రయివేటు పరం చేసి లాభాలు ఆర్జించుకోమని, ప్రయివేటుదారులకు పెట్టుబడులు పెంపొందించుకోడానికి గాను టాస్క్‌ఫోర్స్‌ను పెట్టినట్లు ఉంది.. ఇవన్నీ చేస్తేనే లోన్ వాయిదాలను ఇస్తారు. అంటే పిలకను వారికి ఇచ్చారు. ముందుకు పోలేరు, వెనక్కి రాలేరు. తప్పనిసరిగా ముందుకే పోవాలి. మునిగిపోవలసిందే.అభిమన్యుడి పాత్ర మాది కాదు, వారిదే. బయటకు రాలేరు. ఈ స్టేట్‌మెంట్‌లో ఇచ్చారు. లెటర్‌లో వ్రాస్తున్నారు. " We have our actual cherish what we call the fun of World Bank Board of Governors' meeting. We have now the same reforms package to the Ministers of Finance of the Third World and they hope they go home satisfied. Having connived in all tricky and participated in our programme, yes, yes..... we moved them around the chess board like robots. " తోలుబొమ్మలను చేసి ఆడిస్తున్నారు. ఆర్థిక మంత్రులను పిలవడం, చిలక పలుకులు చెప్పించి ఆడిస్తున్నారు. కరెంటు అనేది నోరూరించే విధంగా ప్రింట్ మీడియాలో, ఎలక్ట్రానిక్ మీడియాలో చూపిస్తున్నారు. ఇది వాస్తవం కాదా? ఎన్ని బుక్స్ ప్రచురించారు? చాలా బాగుంటుంది, సరసమైన ధరకు ఇస్తాము కరెంటు అని చెప్పారు. మంచి క్వాలిటీ కరెంటును ఇస్తామని అంటున్నారు. ఈ మధ్యన 'ఈటీవీ'లో ఒక అడ్వర్టయిజ్‌మెంట్ వస్తోంది. అందరూ చూస్తూనే ఉంటారు. దాని విషయం సరే. ఈ మధ్యన ఎవరో అన్నారు. 8 వేల కోట్ల జనాభా కావాలంటే ఈ రాష్ట్రం అభివృద్ధి కావాలన్నట్లు చెప్పారు. ఆ అడ్వర్టయిజ్‌మెంట్ చూసే ఉంటారు.
అంతా బ్రహ్మాండంగా ఉంది, ప్రపంచ బ్యాంకు వారు చెప్పిన విధంగా ఈ పని చేశారా, లేదా? ఇవన్నీ అప్రైజల్ డాక్యుమెంట్‌లో ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు ఎంత దూరం పోయారంటే వారు కూడా 'డయల్ యువర్ సి.ఎం ' కార్యక్రమంలో ముఖాముఖిలో కూడా చెప్పించారు. చాలా మంచి కార్యక్రమం అని అన్నారు. ప్రజలు చాలా మంది అనుకుంటారు. ' మా ముఖ్యమంత్రిగారితో మాట్లాడాము' అనుకుంటారు. అది బ్యాంకు వారు చెప్పిందే. ఇది ప్రపంచ బ్యాంకు అప్రైజల్ డాక్యుమెంట్‌లో ఉంది. ముఖ్యమంత్రిగారు పబ్లిక్ మీటింగ్స్ పెట్టి చాలా బాగా చెప్పారు. రేట్లు బాగా తగ్గుతాయని చెప్పారని వ్రాశారు. మంత్రులు కూడా పబ్లిక్ మీటింగ్స్ పెట్టి నట్లు వ్రాశారు. విద్యుచ్ఛక్తి ఉద్యోగులు సమ్మె చేస్తే, సామదాన భేద దండోపాయాలతో వారిని అణచివేశారు. దీనిలోనే ఉన్నాయి. నేను తెలుగులో మార్చి చెబుతున్నాను. పోలీసును, మిలటరీని పెట్టామని, కర్కశంగా అణచి వేశామని వ్రాశారు. అంటే ప్రపంచ బ్యాంకు చెప్పినట్లు చేశారనేగా? ఏ కార్యక్రమం చేసినా – ఉదాహరణకు వాటర్ యూజర్స్ కమిటీలు కానీ, విద్యా వాలంటీర్స్ విషయంలో కానీ చంద్రబాబు నాయుడుగారు మీడియాను, ఛానల్స్‌ను ప్రతి దాన్ని వాడుకుంటూ, ప్రతి ఒక్కటీ డైరీ వ్రాసినట్లుగా వ్రాసుకున్నారు. అడ్వర్టయిజ్‌మెంట్స్ కానీ ప్రతి ఒక్కటీ కూడా ఇదే రకంగా చేశారు. ఇవన్నీ చెప్పినట్లు చేశామని అనడానికి ఉంది.

ఉ. 11.50

ఇంకేమీ కెలకడానికి వేరే శాఖలు మిగిల లేదు. విద్యుచ్ఛక్తి , ఇర్రిగేషన్, స్కూల్స్, హెల్ అన్నిటినీ కెలికి పెట్టారు. ప్రభుత్వంలో ఎన్ని సెక్టార్స్ ఉన్నాయో అన్నిటినీ కెలికి పెట్టారు. నీటి తీరువా పెరిగింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. సేల్స్‌ట్యాక్స్ పెరిగింది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగాయి. బియ్యం ధర పెరిగింది. కారణం సబ్సిడీలు తగ్గడం . విద్యుత్ ఛార్జీలయితే ప్రజల నడ్డి విరిగేలా పెరిగాయి. పేదల బ్రతుకులు భారమయినాయి. ఇవన్నీ ప్రపంచ బ్యాంకు దుష్ఫలితాలు కావా? అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టడం కాదా? ఇప్పుడయినా దీని నుంచి బయట పడాలంటే ప్రభుత్వం మేల్కొనాలి. లేకపోతే పేద ప్రజలు మరింత పేదరికంలోకి పోయి, మరిన్ని ఉద్యమాలు వచ్చి ఈ ప్రభుత్వాన్ని ముంచివేయడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు కండిషన్స్ ఏ మాత్రం అంగీకార యోగ్యం కాదు. వారు ఇచ్చే గ్రాంటుకు సంబంధించి చాలా చోట్ల చెప్పారు. వారి షరతులు చూడండి. ఎక్కడెక్కడ సామగ్రి కొనాలి, ట్రాన్స్‌మిషన్ లైన్స్ వెయ్యాలి, ఎవరెవరికి కన్సల్టెన్సీ ఇవ్వాలి, ఎంత డబ్బు ఇవ్వాలి అనేవన్నీ ఈ అగ్రిమెంటులో ఉన్నాయి. టైం లేదు కనుక ఆ వివరాలలోకి పోవడం లేదు. కొన్ని ఒవైసీగారు చెబుతారు. మా డిమాండ్ ఏమంటే ఈ కండిషన్స్‌ను తగ్గించుకుని, అప్పును తగ్గిస్తారా? షరతులు లేకుండా ఛార్జీలు తగ్గించి, ప్రపంచ బ్యాంకు షరతుల ప్రకారం 15 శాతం పెంచిన ఛార్జీలను రోల్ బ్యాక్ చెయ్యండి. చెయ్యకపోతే రాష్ట్రం శిథిలావస్థలోకి పోతుంది. విద్యుచ్ఛక్తి అన్ని శాఖలకూ సంబంధించినది. కేవలం ఇవే పెరగవు. హోటల్స్‌లో రేట్లు పెరుగుతాయి, మంగలి షాపులో పెరుగుతాయి, సినిమా ఛార్జీలు పెరుగుతాయి, బియ్యం, ఇతర సరుకుల ధరలు పెరుగుతాయి. సామాన్యుడి మీద అన్ని ధరల ప్రభావం పడుతుంది. విద్యుత్ ఛార్జీలు పెరగడం వల్ల ఇతర సరుకుల ధరలన్నీ కూడా పెరిగి, సామాన్యుడికి భారం పెరుగుతుంది. అన్నిటి మీదా ఆ ప్రభావం పడుతుంది. కనుక పెంచిన విద్యుత్ ఛార్జీలను రోల్ బ్యాక్ చెయ్యాలి, అప్పు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాను.

డా. ఎస్. చంద్రమోహన్ రెడ్డి(సర్వేపల్లి): అధ్యక్షా, ఈ రోజు ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకున్న రుణం మీద కాంగ్రెస్, వామపక్షాల వారు రాద్ధాంతం చేస్తున్నారు. దాదాపు 20 రోజుల నుంచీ వాల్యుబుల్ టైం, ఈ శాసన సభ టైం వృధా అయింది. ప్రపంచ బ్యాంకు లోన్ తీసుకున్నారని, ట్యారిఫ్ హైక్ అనీ రాద్ధాంతాలు చెయ్యడం దురదృష్టకరం . 5 సంవత్సరాల క్రితం మన రాష్ట్రంలో పవర్ పరిస్థితి చూస్తే ఎంతో అధ్వాన్నంగా ఉంది. లో వోల్టేజి సమస్య ఉంది. కనీసం ఏడెనిమిది గంటలు కూడా వ్యవసాయానికి కరెంటు ఇవ్వలేని పరిస్థితి ఉంది. దీని మీద 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగారు ఎక్సర్‌సైజ్ చేసి, అనేక చర్యలు తీసుకుని, రిఫార్మ్స్ వైపు ఒప్పుకోకపోతే భవిష్యత్తు లేదని ముందుకు పోతున్నాము. అయితే దానికి కూడా వారు వక్రభాష్యం చెబుతున్నారు. భారతదేశంలోని 16 రాష్ట్రాలలో రిఫార్మ్స్‌కు పోయారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్స్‌ను ఏర్పాటు చేస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం దీని వల్ల నష్టం అని చెప్పే పరిస్థితికి కొన్ని పార్టీలు వచ్చాయి. దురదృష్టకరం . ఈ రోజు ప్రపంచ బ్యాంకును ఒక భూతం మాదిరిగా చూపిస్తూ, శత్రు దేశం అయినట్లు, ఏదో పాకిస్తాన్ వద్ద అప్పు తీసుకున్నట్లు క్రియేట్ చేయడం దురదృష్టకరం . ఎంతో మంది ఈ దేశంలో నిరక్షరాస్యులు ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తప్పు చేస్తోందని, కేవలం రాజకీయలబ్ధి కోసం ఇటువంటి ప్రచారాలు చేయ్యడం అదీ సీనియర్ సభ్యులు ఇటువంటి భాష్యం చెప్పడం సక్రమమైన విషయమా? మన పరిస్థితి చూస్తే, ఎలక్ట్రిసిటీ విషయంలో మనకు కావలసింది ఏమిటి, చెయ్యవలసింది ఏమిటి అనేది ప్రభుత్వానికి యాక్షన్ ప్లాన్ ఉంది. రెవెన్యూ రిక్వైర్‌మెంట్స్ మనకు రు. 8700 కోట్లు. ట్రాన్స్‌కోకు ప్రజలకు అవసరమైన విద్యుచ్ఛక్తిని సరఫరా చెయ్యడానికి రు. 8,700 కోట్లు అవసరం అని ఇచ్చారు. క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ రిక్వైర్‌మెంట్ 2000-2001 నాటికి తీసుకుంటే రు. 1750 కోట్లు కావాలన్నారు. దీనిలో అనేక విధాలుగా ప్రపంచ బ్యాంకు, ఇతర ఏజెన్సీల నుంచి కూడా డబ్బు తీసుకుంటున్నాము. ఈ రోజు ఎ.పి.ఎల్.ఐ నుంచి ఈ సంవత్సరం రు. 545 కోటు అప్పు తెచ్చాము. ప్రపంచ బ్యాంకు నుండి మనం తీసుకున్నది 1/3వ వంతు మాత్రమే. మనకు కావలసిన రు. 1750 కోట్లలో తీసుకున్నది 1/3 వ వంతే. మిగతా 2 1/3 వ వంతు డి.ఎఫ్.ఐ.డి.పి.ఎఫ్.సి. ఐ.డి.బి.ఐ ల నుంచి తీసుకున్నాము. వరల్డ్ బ్యాంక్ కండిషన్స్ కంటే మన దేశంలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కండిషన్స్ ఇంకా ఘోరంగా ఉన్నాయి. ఆర్.ఇ.సి కండిషన్స్ ఇంకా ఘోరంగా ఉన్నాయి. ఇంట్రెస్ట్ విషయంలో పి.ఎఫ్.సి 15 శాతం వడ్డీ రేటు ఉంది.

మారిటోరియం లేదు.30 శాతం గ్రాంటు. ఆర్.ఇ.సి 14 శాతం వడ్డీ, 30 శాతం గ్రాంటు, మారిటోరియం లేదు. ఐ. డి.బి.ఐ 14 శాతం వడ్డీ, ఐ.సిఐ.సి.ఐ 13.5 శాతం వడ్డీ, బాండ్స్ కు 13.25 శాతం, ఒ.ఇ.సి.ఎఫ్‌కు 16 శాతం, డి.ఎఫ్.ఐ.డి 13.55 శాతం ఉంది. ప్రపంచ బ్యాంకు కండిషన్స్ తీసుకుంటే 30 శాతం గ్రాంటు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మనకు ఇస్తుంది.

మ.12.00

వంద రూపాయలకు 70 రూపాయలు తిరిగి కడుతున్నాము. ఈ 70 రూపాయల మీద 12.5 శాతం మనం గవర్నమంటాఫ్ ఇండియాకు చెల్లిస్తున్నాము. మనం ట్రాన్స్‌కోకు 12.75 శాతం వడ్డీ కలిపి చేస్తున్నాము. ఒకసారి ఆలోచన చేస్తే ఈ 30 శాతం గ్రాంట్ అయినందువల్ల 70 రుపాయలు తిరిగి చెల్లిస్తున్నాము. 100 రూపాయలకు 12.5 శాతం రేటు వేసుకుంటే 70 రూపాయలకు 8.75 శాతం మాత్రమే వడ్డీ అవుతుంది అన్న విషయం గమనించవలసిన అవసరం ఉంది. దీనిని ఘోరాతి ఘోరంగా ప్రపంచ బ్యాంకుకు ఈ రాష్ట్రాన్ని తనఖా పెడుతున్నారు, తాకట్టు పెడుతున్నారు అని ప్రచారం చేస్తే ఇంత కంటే ఘోర విషయం లేదు. మనం చెల్లించేది రు.70 లు. రు.100 లకు రు.70 లు 1000 కోట్ల మిలియన్ డాలర్లకు దాదాపు 700 మిలియన్ డాలర్లు మాత్రమే తిరిగి చెల్లించబోతున్నాము. దానికి దాదాపు 8.75 శాతం ఇంటరెస్టు యావరేజ్ గా కాలిక్యులేట్ అవుతున్నది. దీని కంటే ఎక్కువగా మన భారత దేశంలో ఉండే పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆర్ఇసి లకు ఎక్కువ వడ్డీలు కడుతున్నాము. గ్రాంట్ లేదు. మారిటోరియమ్ లేదు. దీని కంటే ఎక్కువ వడ్డీ కడుతున్నాము. దీనిని ఘోరంగా చిత్రీకరించి చెప్పడం దురదృష్టకరమని మనవి చేస్తున్నాను. వరల్డ్ బ్యాంక్ అంటే మరి కేవలం ఒక్క దేశానికి సంబంధించే కాదు. మన దేశం కూడా దానిలో ఒక భాగమే. ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ అనే ఉద్దేశ్యంతో ఈ బ్యాంకును ప్రపంచ దేశాలు అన్నీ కలిపి ఏర్పాటు చేసిన బ్యాంకు. దీనిలో అప్పు తెచ్చుకుంటే దానిని కూడా పెద్ద తప్పుగా చిత్రీకరించడం ఘోరమైన విషయంగా మాట్లాడారు. లెండింగ్ ఏజెన్సీ నుంచి – వారు అప్పు ఇచ్చేవారు. ఏమంటారంటే – ★★* షాపు నుంచి లేకపోతే వడ్డీకి ఇచ్చే వారు అనండీ ఎవరైనా సరే వారు వడ్డీకి ఇచ్చినప్పుడు బారోయర్స్ కెపాసిటీ చూస్తారు. హెల్త్ ఆఫ్ ది బారోయర్స్ చూస్తారు. వారు తిరిగి కట్టగలరా, లేదా చుస్తారు. వారి కెపాసిటీ చూస్తారు. వారు పెట్టిన కండిషన్స్ ఒప్పుకుంటారో, లేదో చూస్తారు. ఈ రోజు మీరు కూడా ఆలోచిస్తే అసలు నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ అన్న సంస్థ మన భారత దేశానికి చెందిన సంస్థ.

ఒకనాడు ఎన్.టి. రామారావు గారు 5.50 శతం ఇంటరెస్టు రిబేట్ అనౌన్స్ చేశారు. సకాలంలో ఎవరైతే సహకార రుణాలు చెల్లిస్తారో వారికి 5.50 శతం ప్రభుత్వం సబ్సిడి ప్రకటిస్తున్నది అని చెప్పారు. ఆనాడు నాబార్డ్ చెప్పింది. కృశ్చనే లేదు. అన్ని చోట్లా భారత దేశం అంతా ఇంటరెస్టు శాతం ఒకే రకంగా ఉండాలి. ఆంధ్ర రాష్ట్రంలో మీరు రిబేటు ఇవ్వడానికి లేదు అన్నారు. కాదు, మేము అనౌన్స్ చేశాము కాబట్టి దీనిని రీ కన్సిడర్ చేయాలని ప్రభుత్వం మళ్లీ వారిని కన్విన్స్ చేస్తే అప్పుడు నాబార్డ్ ఒక కండిషన్ పెట్టింది. అదేమంటే మీరు ఫార్మర్స్ దగ్గర నుంచీ యూనిఫార్మ్‌గా ఇంటరెస్టు కలక్టు చేసి ఇవ్వండి ఆ తరువాత కావాలంటే చెక్‌ల రూపంలో మీరు ఏదైతే రిబేటు ఇస్తున్నారో డబ్బు డైరెక్టు గా కాకుండా చెక్ రూపంలో ఇస్తే మాకు అభ్యంతరం లేదు అన్నారు. అటువంటి రైతుల కోసం ఉన్న నాబార్డ్ భారత దేశంలో ఒక సంస్థ మీరు సబ్సిడీ ఇచ్చే దానికి లేదు అని ఒకనాడు కండిషన్ పెట్టింది అని ఈసభ దృష్టికి తీసుకు వస్తున్నాను. అటువంటప్పుడు వరల్డ్ బ్యాంక్ తాను అప్పు ఇచేటప్పుడు కొన్ని కండిషన్స్ పెట్టడం నార్మల్ కోర్స్. ఆనాడు 1999-2000 సంవత్సరంలో 6.5 శాతం ట్యారిఫ్ హైక్ చేయమని చెప్పింది. అయినా మనము హైక్ చేయలేదు. కన్సిడర్ చేయలేదు. ఏ పరిస్థితిలో not less than 13.75 percent interest transco నుంచి

* Expungedasoredered by the Chair

కలక్టు చేయాలని కండిషన్ పెట్టింది. అయినా ఈ రోజు 12.75 శాతం మాత్రమే ట్యారిఫ్ కలక్టు చేస్తున్నాము. సబ్సిడీలో ఇవ్వవద్దు అన్నారు. ఈ రోజు రు.1626 ప్లస్ 738 రు.2364 కోట్లు ఒకే ఒక సంవత్సరంలో భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఎలక్ట్రిసిటీ ట్యారిఫ్ పేదల కోసం ట్రాన్స్‌కోకు చెల్లించని రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడా లేవు. ఇది కాకుండా నాన్ ప్లాన్‌లో రు.700 కోట్ల చిల్లర కట్టాము. మొత్తం ప్లాన్, నాన్ ప్లాన్ సబ్సిడి మొత్తం కలిపి విద్యుచ్ఛక్తి సరఫరా కోసం ఈ రాష్ట్రంలో పరిస్థితులు మెరుగుపరచడానికి రు.3300 కోట్ల చి ల్లర కట్టిన రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ అని తెలిసి కూడా ఈ విధంగా మాట్లాడడం దురదృష్టకరం అని మనవి చేస్తున్నాను. దీనికి కూడా వారు కండిషన్స్ పెట్టారు. మనం అప్పు తీసుకున్నాము. తిరిగి చెల్లించడంలో అన్నీ పర్‌ఫెక్ట్‌గా చేస్తాము. వారు చెప్పిన కండి షన్స్ అన్నీ ఫుల్‌ఫిల్ చేయడం లేదు అన్న విషయం అర్థం చేసుకోవాలి. వారు చెప్పిన కండిషన్స్ తు.చ తప్పకుండా ఇంప్లిమెంటు చేస్తున్న పరిస్థితులు ఇక్కడ లేవని చెప్పి గమనించ వలసిన అవసరం ఉంది అని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ఈ రోజు రు.2300 కోట్ల చిల్లం కానీ, 3300 కోట్ల చిల్లం కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పరిస్థితి ఆర్థికంగా బాగా ఉండి, కన్స్యూమర్ మీద భారం పడకూడదు అనే ద్దేశ్యంతో ఈ రోజు ట్రాన్స్‌కోకు ఇన్ని వేల కోట్ల రూపాయలు ఇస్తున్నాము. అయితే దీనిని పూర్తి రాజకీయం చేస్తున్నారు. రాంగ్ మెసేజ్ ప్రజలకు పోవాలి అనే ఉద్దేశ్యంతో ఇవన్నీ కూడా చేస్తున్నారని మనవి చేస్తున్నాను. మైసూరా రెడ్డి గారు చెబుతూ వరల్డ్ బ్యాంక్ కండిషన్స్‌లో నీటి సంఘాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటికి నిధులు కూడా ఎక్కువ ఇవ్వాలని ఒక కండిషన్ ఉంది అన్నారు. దానిలో తప్పు ఏమిటీ అని అడుగుతున్నాను. ఈ రోజు వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీస్ ఏర్పాటు చేశారు. డబ్ల్యు.ఎ.ఎస్ ఈ రెండూ కలసి పంచాయతీ వ్యవస్థకు అడ్డు వస్తున్నాయి అని మాట్లాడారు. ఇదే కాంగ్రెస్ శాసన సభ్యులు నవీటి సంఘాలు బాగా పని చేస్తున్నాయి, వాటికి నిధులు ఎక్కువ ఇవ్వాలి అని అనేక మంది ఇండివిడ్యువల్ స్టేట్‌మెంట్స్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఈ రోజు వీరు నీటి సంఘాలు పంచాయతీలకు అడ్డు అని చెబుతున్నారు. రైతులకు సంబంధించిన పనులు రైతులు చేసుకునే దానికి లేదు అని చెప్పే పరిస్థితి ఈ సభలో వచ్చింది. మీరు నీటి సంఘాలు, విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీలు వద్దు అని చెబుతున్నారా అని నేను అడుగుతున్నాను. వరల్డ్ బ్యాంకు డబ్బు వద్దు అంటున్నారా? అసలు వరల్డ్ బ్యాంక్ డబ్బు ఇవ్వడం అంటేనే ఈ రాష్ట్రానికి క్రెడిబిలిటీ ఉందీ అని చెబుతున్నాను. అందువల్ల ఎఐసిఎఫ్ కానీ డిఐఎఫ్‌డి కాని ఇంకా ఇతర ఏజెన్సీలు మనకు డబ్బులు ఇస్తున్నాయి.

(బెల్)

నేను రెండు, మూడు నిముషాలలో ముగిస్తాను.

అధ్యక్షా, ఈ రోజు వరల్డ్ బ్యాంక్ మన రాష్ట్రాన్ని నమ్మింది కాబట్టి గతంలో కూడా ఆనాడు అణు పరీక్షలకు మన దేశంలో శాంక్షన్ ఉన్నప్పుడుఒక్క ఆంధ్ర రాష్ట్రానికే రు.3300 కోట్ల చిల్లర ఇవ్వడమే కాకుండా రు. 900 కోట్లు గ్రాంట్ కుడా ఇచ్చిన సందర్భం కూడా గుర్తు చేస్తున్నాను. ఈ రోజు వరల్డ్ బ్యాంక్ ఇస్తున్నది అంటే మన రాష్ట్రానికి క్రెడిబిలిటీ ఉంది కాబట్టి. మిగతా అదర్ ఏజెన్సీస్ రాబోయే 10 సంవత్సరాలలో 4300 మిలియన్ డాలర్స్ ఇస్తే వరల్డ్ బ్యాంక్ థౌజెండ్ మిలియన్ డాలర్స్ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం మీద ఉండే నమ్మకం అని మనవి చేస్తున్నాను. దానిని కూడా వేరే విధంగా వీరు ప్రచారం చేసే పరిస్థితి వచ్చింది. ఏది ఏమైనా సరే ఈ ఇస్యూ పొలిటికలైజ్ చేయడానికి, ఈ రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేయడానికి ఎన్ని రకాల కార్యక్రమాలు రూపొందించారో ప్రజలు గమనిస్తున్నారు. మీకు వేరే కార్యక్రమం లేదు. 5 సంవత్సరాల వరకు ఎలక్షన్స్ కూడా లేవు. అయినా కూడా ఇటువంటి అమాయక ప్రజలను రెచ్చగొట్టి కొంతమంది ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చింది. దానికి బాధ్యులు ప్రతిపక్ష పార్టీలే. ప్రజలను తప్పుడు దోవ పట్టిస్తున్నది. దానికి వారే బాధ్యత వహించవలసిన పరిస్థితి వచ్చింది. ప్రజలకు

సమాధానం చెప్పవలసిన పరిస్థితి వస్తున్నది. ఇంకో విషయం మనవి చేస్తున్నాను. దీనిలో ఛలో అసెంబ్లీ అయిన తరువాత ప్రతి రోజు చర్చ జరిగింది.

(అంతరాయం)

చైర్మన్:- ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి:- నేను ఎక్కువ సేపు మాట్లాడ లేదు. నేను బ్రీఫ్‌గా మాట్లాడుతున్నాను. ఒక దురదృష్టకరమైన పరిస్థితి ఏమంటే ఛలో అసెంబ్లీ అయిన తరువాత ప్రతి రోజు కొంతమంది సీనియర్ శాసన సభ్యులు మాట్లాడుతూ ఇద్దరు చనిపోతే, నలుగురు చనిపోయారని, ఇంకో వ్యక్తి గంటకో, అరగంటకో చనిపోబోతున్నారని అన్నారు. ఒక కార్యకర్త వారు పిలిపించిన కార్యకర్త బ్రతకాలని కోరుకోవలసినది పోయి, గంటలో చనిపోతున్నారని చెప్పారు. ఇద్దరు చనిపోతే, నలుగురు చనిపోయారని చెప్పారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. కేవలం రాజకీయం చేయడానికి కొంతమంది ప్రాణాలు, వారిని నమ్ముకున్న అమాయక ప్రజలు, వారిని రెచ్చగొడితూ, వారి ప్రాణాలు పోయినా ఫర్వాలేదు కానీ వారి పొలిటికల్ మోటివేషన్ నెరవేరాలని రాజకీయ దురుద్దేశ్యంతో, ఈ గవర్నమెంటుని అన్‌పాప్యులర్ చేయాలని చేస్తున్నారు. పైగా ఫైనాన్షియల్ ఏజెన్సీస్ డబ్బు ఇవ్వకుండా, ఈ రాష్ట్ర అభివృద్ధి చెందకుండా, ఆ రకంగా రాజకీయ లబ్ధి పొందడం కోసం ఆ ఆలోచనతో ఇవన్నీ చేస్తున్నారు. మీకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు వస్తుంది అని మీ ద్వారా సభ దృష్టికి తెస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.10

శ్రీ ప్రేమ్‌సంగ్ రాథోర్: అధ్యక్షా, *** అని చెప్పడం ఏమీ బాగాలేదు. చంద్రమోహన్ రెడ్డిగారు కమ్యూనిటీ గురించి మాట్లాడడం మంచి పద్ధతి కాదు. ఆ పదాన్ని రికార్డుల నుండి తొలగించవలసిందిగా కోరుతున్నాను. ప్రత్యేకంగా కమ్యూనిటీ గురించి చెప్పడం మంచి పద్ధతి కాదు.

శ్రీ పై. రామకృష్ణుడు: ప్రత్యేకంగా కులం గురించి గాని, ప్రత్యేక వ్యకి గురించి గాని , ప్రత్యేక రిలీజియన్ గురించి గాని ఎవరైనా మాట్లాడితే రికార్డులలోకి పోవడం మంచిది కాదు. దాన్ని తొలగించండి . లైవ్ టెలీకాస్ట్‌లో బయటకు వెళ్లింది ఏమీ చేయలేము.

చైర్మన్: ఆ పదం రికార్డుల నుండి తొలగిస్తున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా,

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, మీరయినా యింపార్షియల్‌గా వుంటారనుకుంటే మీరు కూడా పార్షియల్‌గా వుంటూ అటువైపు వారికి అవకాశం యిస్తున్నారు.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, point of order. While talking to the Chair, he attributed motives to the Chair like partiality etc., These are clear reflections on the Chair. This is my point of order. This becomes a contempt of this House. I request you to suo motu refer it to the Privileges Committee and also to the Ethics Committee, Sir.

శ్రీ ఏ. వివేకానందరెడ్డి: నాకు మైక్ యివ్వండి. అశోకగజపతిరాజు గారు మైకు లేకుండా మాట్లాడినా వదలరా?

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మొన్న వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ గారు యిచ్చిన స్టేట్‌మెంట్ మీద రాష్ట్ర ప్రభుత్వం అగ్రిమెంట్ కాపీస్ మన ముందు పెట్టింది. అగ్రిమెంట్ కాపీస్ మీద చర్చించాలనే దృష్టితో సభముందు పెట్టవలసిందిగా కోరాము. ప్రపంచబ్యాంక్ , ఐయంయఫ్ మిగతా ఇంటర్‌నేషనల్ ఫండింగ్ ఆర్గనైజేషన్స్ ఏవయితే వున్నాయో అవి వాళ్ల యొక్క వెస్టెడ్ యింటరెస్ట్స్‌తో ఈ ప్రపంచంలో వున్నటువంటి అండర్ డెవలప్డ్, డెవలపింగ్ కంట్రీస్‌ను ఏవిధంగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తారనేది ఆరోజు చెప్పడం జరిగింది. ఆ రోజు మంత్రిగారు మాట్లాడుతూ లోన్‌లో 30 శాతం కేంద్ర ప్రభుత్వానికి పోతుందని, కేంద్రప్రభుత్వం వారు కూడా పాల్పంచుకుంటున్నారని చెప్పారు.

శ్రీ వై. రామకృష్ణుడు: ఐ స్టాండ్ కరెక్ట్ . ఆ రోజున 70, 30 శాతం వస్తుందని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు అట్లా జరుగుతూ వుండేది. తరువాత వి. పి . సింగ్ గారు వచ్చినప్పటి నుండి సెంట్‌పర్సెంట్ స్టేట్స్‌కు యివ్వడం జరుగుతోంది. వరల్డ్ బ్యాంక్ నుండి వచ్చిన లోన్ నుండి 70 శాతం లోన్ 30 శాతం గ్రాంట్ క్రింద కేంద్రప్రభుత్వం యిస్తుంది. లోన్ మీద పన్నెండున్నర శాతం యింటరెస్టు వసూలు చేస్తారు. వరల్డ్ బ్యాంక్ నుండి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే టోటల్ లోన్ ఆరు శాతానికి వస్తుంది

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, నేను ఇంతకుముందే అడిగాను. ఆరోజు మేము మాట్లాడుతున్నప్పుడు మాకు అడ్డంపడి చెప్పారు. ఇప్పుడు కరెక్షన్ చేసుకున్నందుకు ధన్యవాదాలు. నేను మాట్లాడుతున్నప్పుడు వారు యింటరప్ట్ చేస్తూ సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధం అని అదని, ఇదని వారు కరెక్షన్ చేయడం వల్ల నేనేదో మా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న యింప్రెషన్ కలుగుతోంది.

శ్రీ వై. రామకృష్ణుడు: ఎక్స్‌టర్నల్ ఏజన్సీస్ నుండి వచ్చే బారోయింగ్స్ కేంద్రప్రభుత్వానికే వస్తాయి. రాష్ట్రాలు డైరెక్టుగా బారో చేయడానికి రాజ్యాంగంలో పర్మిషన్ లేదు.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వానికి రెండు రకాల లోన్లు వస్తాయి. ఐడిఎ నుండి గ్రాంట్ రూపంలో వస్తుంది. నాకు తెలిసినంతవరకు ఐడిఎ వారు యిచ్చే గ్రాంట్, లోన్ రెండూ కలిపి ఇంటరెస్టు తగ్గించి యిచ్చేవారనుకుంటాను. 7 లేదా 8 శాతం ఇంటరెస్టు వుండేది. వి. పి . సింగ్ గారు వచ్చిన తరువాత యధాతథంగా పంపుతూ వున్నట్లుంది. ఇంతకుముందు డాలర్ ఫ్లక్చుయేషన్స్‌ను కేంద్రం భరించేది. ఐడిఎ క్రింద వచ్చే గ్రాంట్‌ను 70 శాతం లోన్‌ను కలిపి రాష్ట్ర ప్రభుత్వానికి మిక్స్ చేసి యిచ్చేవారు.

వై. రామకృష్ణుడు: ఇప్పుడు కూడా డాలర్ ఫ్లక్చుయేషన్స్ కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది. అన్ని వివరాలు చెప్పడం జరిగింది. ఇంకా క్లారిఫికేషన్స్ కావాలంటే ఇతర అంశాలమీద మాట్లాడినప్పుడు చెబుతాను.

డాక్టర్ యం . వి . మైసూరారెడ్డి: ఇంతకుముందు తక్కువ యింటరెస్టు వుండేది కదా.

వై. రామకృష్ణుడు: కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే లోన్స్‌కు సంబంధించి అప్పుడు 8 శాతం, ఇప్పుడు 13. 1/2 శాతం ఇంటరెస్టు వుంది. రూపాయి విలువను బట్టి అప్పటికి, యిప్పటికి డిఫరెన్స్ వుంటుంది. అప్పుడు తక్కువ యింటరెస్టు వున్నా యిప్పుడు పెరిగి వుండవచ్చు . రూపీ వేల్యూ బట్టి ఇంటరెస్టు పెరుగుతూ వుంటుంది.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, నేను మొన్న మాట్లాడినప్పుడు చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్‌కు వ్రాసిన లెటర్స్, ఎగ్రిమెంట్స్, పవర్ పర్‌ఛేజ్ ఎగ్రిమెంట్స్, అంటే ఇండియా ఆంధ్రప్రదేశ్ ఎజండా ఫర్ ఎకనమిక్ రిఫార్మ్స్ 1997లో ఏదయితే యిచ్చారో, దానిలో స్పెసిఫిక్‌గా కొన్ని మనం ఎక్స్‌పెక్ట్ చేశాము. హౌస్‌లో మాట్లాడేటప్పుడు, ఇతరత్రా కూడా మేము కొన్ని చెబుతూ వచ్చాము. వరల్డ్ బ్యాంక్‌కు కొన్ని కమిట్‌మెంట్స్ యిచ్చారు. ఉదాహరణకు ప్రైస్ రైజ్ ఏదయితే వుందో, 50 శాతం కంటే తక్కువ వుండడానికి వీలులేదని, అదే రకంగా జీరో బడ్జెట్ విషయంలో , రియలిస్టిక్ రెవిన్యూ ప్రొవిజన్స్ విషయంలో, ఎగ్రికల్చర్‌కు యిచ్చే పవర్ విషయంలో కిలోవాట్‌కు రు. 0. 50 పైసలు వున్నదాన్ని ఖచ్చితంగా వుంచుతామని గాని, క్రాప్ సబ్సిడీ తగ్గిస్తామని గాని, కెనాల్ యిరిగేషన్‌కు సంబంధించి కాస్ట్ ఆఫ్ ది కెనాల్ యిరిగేషన్, అది కూడా కవర్ చేస్తామని ఇవన్నీ వరల్డ్ బ్యాంక్ ముందు ఒప్పుకున్న కండిషన్స్.ఈయొక్క వరల్డ్ బ్యాంక్ వారికే నెమ్మదినెమ్మదిగా ఆపరేషన్స్, మెయిన్‌టెనెన్స్ అప్పచెబుతామని అనుకుంటున్నారు. అంతే కాకుండా అదే కాకుండా లోకల్ బాడీస్ ప్రైవేట్ ప్రైమరీ స్కూల్స్ మెయిన్‌టెయిన్ చేస్తామని చెప్పారు. మేము అదే చెప్పాము. వరల్డ్ బ్యాంక్ పెట్టే కండిషన్స్‌కు లోబడి మీరు లోన్స్ తెస్తున్నారు. దేశం మొత్తం మీద, మిగతా రాష్ట్రాల్లో అలాగే జరుగుతోందని అంటున్నారు. 1980 నుండి మనం ప్రపంచ బ్యాంక్‌నుండి లోన్స్ తెచ్చుకుంటున్నాము.
మ.12.20

ఆరోజు వున్న కండిషన్స్‌కంటే ఇప్పుడు ఎక్కువ కండిషన్స్ వున్నాయా, లేదా?ఆరోజు ఏ రకమైన కండిషన్స్ లేకుండానే ప్రపంచ బ్యాంక్‌నుండి గాని,ఐయంయఫ్ నుండి గాని మిగతా ఏజన్సీల నుండిగాని అప్పులు తేవడం జరిగేది. ఇప్పుడు ఎన్నో కండిషన్స్ పెడుతున్నప్పటికి పదేపదే అక్కడికి లోన్స్ కొరకు ఎందుకు పోవలసి వస్తున్నది? ఈనాడు కర్నాటక,మహరాష్ట్ర మిగతా రాష్ట్రాలు ఏవయితే వున్నాయో వారు కూడా అప్పులు తెచ్చారు. ఈ రకమైన కండిషన్స్ వారికి లేవనేది మాకున్న సమాచారం . ఎందుకు మనం ఈ రకమైన షరతులకు ఒప్పుకున్నామని అడుగుతున్నాను.అధ్యక్షా, జనరల్‌గా బ్యాంక్స్ దగ్గరకు లోన్స్ కొరకు పోయినప్పుడు వారు పుస్తకం పెట్టుకొని ప్రతి దానిమీద సంతకం తీసుకుంటారు. అప్పు కొరకు, అప్పు రావాలనే ఆశతో బ్యాంకు వారు ఏకండిషన్స్ పెడుతున్నారనే ఆలోచన లేకుండా మనం సంతకాలు చేసి వస్తూ వుంటాము. బ్యాంక్ ఎగ్రిమెంట్ ఫారంలో నేను లోన్ కట్టలేనట్లయితే నా పిల్లలు, వారి పిల్లలు కూడా దీనిక బాధ్యులు అని కండిషన్స్ వుంటాయి . ఆ రకమైన కండిషన్స్‌కు ఒప్పుకొని ఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని ఇంకొకరికి తాకట్టు పెట్టవద్దనేది నా వుద్దేశం . అయితే అప్పులు ఎలా వస్తాయనే ప్రశ్న వస్తుంది. బ్యాంకులనేవి వేరే వారికి అప్పులు యివ్వాలి. అప్పులు యిచ్చి వసూలు చేసుకునే విధానం వుంది. అప్పులు యివ్వకపోతే వారి నిధులు మురిగిపోతాయి . ఈ రకమైన కండిషన్స్ మిగతా దేశాలకు యిచ్చే లోన్స్‌కు సంబంధించి వున్నాయా అంటే లేవనే నేను చెప్పదలచుకున్నాను. మనం మాత్రమే త్వరత్వరగా లోన్స్ రావాలనే వుద్దేశంతో పోవడం సరి అయినది కాదని నా అభిప్రాయం . మనం తీసుకునే అప్పుల మీద వడ్డీ ఎక్కువగా వుందని మనం పదేపదే మాట్లాడుతున్నాము. కొన్ని సార్లు మనం వారినుండి డబ్బు వడ్డీకి తెచ్చినప్పుడు వారి నుండే మెషీన్స్ కొనడం, అట్లాగే వారికే కన్సల్టెన్సీ యివ్వడం, వారే ఎక్స్‌ప్రయిజ్ చేయడం, ఈ రకంగా కొంత డబ్బు బైటికి పోవడం జరుగుతుంది. అలా కాకుండా ఇక్కడి వారికి ఎంప్లాయ్‌మెంట్ జనరేట్ చేయడం సరి అయినది. దీన్నికూడా మనం ప్రాపర్‌గా ప్లాన్ చేయాలనేది నా వుద్దేశం . ఈ కండిషన్స్ గురించి ఇంతకుమునుపు మాట్లాడిన వారు చెప్పారు. కేవలం అగ్రిమెంట్ అయినాము, డబ్బు తెచ్చాము, వెనక్కి పోలేము అనే వుద్దేశంతో కాకుండా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మీరుచెప్పారు, అవసరమైతే వారి దగ్గరకు పోనక్కరలేదు, అప్పు తీసుకురానక్కరలేదు అని రిప్లయ్ యిచ్చారు. దానికి ఇద్దరూ స్పందించవచ్చు . వరల్డ్ బ్యాంక్ ఇవ్వకుండా ఆపు చేయడం, మనం తీసుకోకుండా ఆపు చేయడం ఏదయినా చేయవచ్చు . ఇప్పుడున్న కండిషన్స్ లేకుండా అప్పుతీసుకోవడం కోసం ఈ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా వెంటనే ఆలోచన చేయవలసిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మిత్రులందరూ మాట్లాడారు. వాస్తవాలను సభముందుంచవలసిన అవసరం వుంది. ఈ రోజు సభ్యులు, మంత్రులు అందరూ నిమ్మళంగా వున్నారు. ఈరోజు వున్న పరిస్థితుల్లో విద్యుత్ పునర్వ్యవస్థీకరణ కోసం

తెచ్చే అప్పు సక్రమమే. దీనివల్ల సాంఘిక , ఆర్థిక, రాజకీయ జీవితాలు ఎఫెక్ట్ అవుతున్నాయి. భావి తరాలు ఎఫెక్ట్ అవుతున్నాయి. అందువల్ల ఈ ఎగ్రిమెంట్‌గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. భావి తరాలను దృష్టిలో పెట్టుకొని మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఏవో కాల్పులు జరిగాయని, ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆలోచించవలసిన అవసరం లేదు. ఎడాప్టబుల్ ప్రోగ్రామ్ లోని మొదటి పేజ్‌నుండి ఐదవ పేజ్ వరకు మన ముందు వుంచిన అప్రయిజల్ డాక్యుమెంట్‌ను సభముందుకు తీసుకురావడానికి అనేక రకాలుగా ప్రయాసపడవలసి వచ్చింది. దానిలో విషయాలు గమనిస్తే పేజ్ వన్ రు. 400 కోట్లు . ఇప్పటికే విద్యుత్ భారం మోయలేమని ఎంతో గొడవ జరిగింది. అధికార పార్టీ సభ్యులు రిపీటెడ్‌గా చెప్పిందే చెబుతున్నారు. మాకు ఇదే చదువు చెప్పారు, ఇదే అంటామంటే బాగుండదని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంకా విద్యుత్‌కి ఒప్పుకుంది రు. 4,570 కోట్లు మాత్రమే. ఈ అప్పు తీసుకురావడం కోసం పెట్టిన అన్ని షరతులు ఒప్పుకుంటున్నారు. అలా అవుతేనే ముందు వచ్చే అన్ని ఫేజులకు డబ్బు కేటాయిస్తారు. లేకపోతే యివ్వము అంటున్నారు. ఇది ఆలోచించుకోండి. మేము ఇంతకుముందే చెప్పాము. ఇంటర్‌నెట్ ద్వారా, ఎప్రయిజల్ డాక్యుమెంట్ ద్వారా యితరత్రా సేకరించిన విషయాల ద్వారా చెప్పాము. ప్రతి సంవత్సరం 12 పర్సెంట్ అంటే 15. 1/2 శాతం మేరకు ప్రజలకు పెరుగుతుంది. ఎపియస్ఇబికి రు. 60 కోట్లు యిస్తే అది మనకు సేవలు అందిస్తుంది. అది ఇంకా అంత సిక్ కాలేదు. అప్పు తీసుకోవడం కోసం దీన్ని కారుచౌకగా అమ్మబోతున్నారు. చర్యలు ప్రజా వ్యతిరేకంగా వున్నాయి. సభముందున్న అగ్రిమెంట్‌లో ఆ విషయాలున్నాయి. ఈ విషయాలను గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సబ్సిడీస్ కానివ్వండి, క్రాప్ సబ్సిడీస్ కానివ్వండి డైరెక్టుగా యివ్వడానికి వీలు లేదు. మరి ఏమి చేయాలి? ఇస్తే వినియోగదారులకు యివ్వవలసింగదిగా చెబుతున్నారు. రైతు పరిస్థితి ఏమిటి? రైతుకు యిచ్చే సబ్సిడీ తీసివేస్తే ఎలా? ఇప్పటికే యూనిట్‌కు 50 పైసలు ఛార్జ్ చేయండని ఎగ్రిమెంట్‌లో యింప్లయ్ అయి వుంది. సబ్సిడీలు తీసివేస్తే రు. 2.50 పైసలు అవుతుంది. పరిస్థితి ఏమిటి? ఇప్పటికే అనేక రకాలుగా యిబ్బందుల్లో వున్న రైతాంగం ఆందోళనతో వున్నారు. వీటివల్ల యింకా ఆందోళన పెరిగే పరిస్థితి వుంది. ప్రభుత్వం చేతులారా చేస్తున్నది తప్ప మరొకటి కాదు.

చైర్మన్: ఇవన్నీ మిగతా సభ్యులు కవర్ చేశారు. కవర్ కానివి రెండు పాయింట్స్ చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య: రు. 4,700 తెచ్చే అప్పుతో, అది ప్రాజెక్టుకు సరిపోయేది లేదు. బ్యాంకర్స్ నుండి అప్పు తీసుకునేవిషయంలో కూడా ప్రభుత్వం వారికి నమ్మకం కలిగే విధంగా వ్యవహరించి అప్పు తెమ్మని చెబుతుంది. మీరు చేస్తున్న విధంగానే అందరూ అప్పు చేస్తున్నారని చెబుతున్నారు. ఈ రకంగా విద్యుత్ పునర్వ్యవస్థీకరణ పేరుతో మన రాజకీయ స్వాతంత్ర్యాన్ని కూడా తాకట్టు పెట్టే విధంగా మీరు ప్రపంచబ్యాంకు షరతులకు లోబడుతున్నారు. కానీ కాదని అంటున్నారు.

మ.12.30

కాదంటున్నారు. ఎట్లా కాదంటారు? ఈ రోజు చర్చ ఉద్దేశం వరల్డు బ్యాంకు మేనేజరు చేసిన వ్యాఖ్యానాల గురించి. ఆయన చెప్పాడు, మనం కుదుర్చుకున్న అగ్రిమెంటు ప్రకారం లేదు మీరు ప్రవర్తిస్తున్న తీరు అని. మనకు కనీస రాజకీయ స్వేచ్ఛ కూడా లేకుండా పోతోంది. ఇది వాస్తవం కూడా. ఇది గమనించండి. ప్రతి విషయం రాజకీయమని చెప్పడం సరైనది కాదు. ఇప్పుడున్న పరిస్థితులలో వినియోగదారులకిస్తున్న సబ్సిడీ ఎత్తివేయాలని, 2004 వరకూ సబ్సిడీ ఎత్తివేయాలని ఈ అగ్రిమెంటులో ఉందా లేదా? ఉంది. అందువల్ల వచ్చే పరిణామాలను ప్రభుత్వం ఎదుర్కొంటుందా? ఇప్పుడు కాల్చిన విధంగా, తలలు పగలగొట్టిన

విధంగా అణిచివేసే శక్తిసామర్థ్యాలతో చేయగలదా? చేయలేరు. రాజకీయ స్వాతంత్ర్యం కూడా మనకు లేకుండా పోతోంది. సామాజికంగా వెనుకబడినతనం వస్తుంది. ఈ రోజు ఉన్న పరిస్థితులలో ప్రభుత్వం ఎటువైపు చూసినా ఇబ్బందులకు గురికాక తప్పదు. ఈ విషయం గమనించకుండా మేము అప్పు తెస్తున్నాము అంటున్నారు. సూటిగా అడుగుతున్నాను. మీరు తెచ్చే అప్పుడు ఇప్పుడు పనిచేస్తున్న బోర్డు కోసమే. ఆ అప్పు లేకుండా మేము చేస్తామని ముందుకు వచ్చారు విద్యుత్ బోర్డు సాంకేతిక సిబ్బంది. వాళ్లకు ఇవ్వలేదు. పైగా మీరంటున్నారు, మీరొప్పుకున్న అగ్రిమెంటు ప్రకారమే 2004 వరకు ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పాలని ఉంది. ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడం కోసం ఎందుకింత 'వృషణాయాసం'?

( ట్రెజరీ బెంచీల నుంచి గట్టిగా అభ్యంతరాలు)

ప్రజల తలలు పగలగొట్టడం ఎందుకు? ప్రజలను చంపడం ఎందుకు? ప్రైవేటుపరం చేయకుండా మీరుంటారా? ఆ పరిస్థితులలో మీరు లేరు. ఆ అగ్రిమెంటు సారాంశం ఒకటే. ఇంతకంటే తక్కువ అప్పు ఎవరిస్తారని అడుగుతున్నారు మీరు. బాండ్సు రూపంలో ఇంతకు ముందు సేకరించారు. బాండ్సు రూపంలో రూ.5,900 కోట్లు ప్రజల నుంచి వచ్చాయి. దానికి మనం ఇస్తున్న వడ్డీ 12 శాతం మాత్రమే. మీరు చెప్పారు, కారు చౌకగా తెస్తున్నామని. మొదట 5 శాతం అన్నారు, తర్వాత 12 శాతం అన్నారు. తీరా చూస్తే, ఆ వడ్డీ 13.5 శాతానికి వచ్చింది. అప్రయిజల్ డాక్యుమెంటు రెండవ పేజీలో ఉంది. అధ్యక్షా, ఈ రకంగా వీళ్లు ఇంత దయనీయమైన పరిస్థితిలో ఉండటం వల్ల ..

(అంతరాయం )

అధ్యక్షా, మిత్రులు సహనం కోల్పోతున్నారు. ఇప్పుడు సమయం 12 న్నరయ్యింది. ప్రజలలో ఉన్న ఆందోళన గురించి మీరు చెప్పకపోయినా, మీలో కూడా ఇంప్లయిడ్‌గా ఆందోళన ఉంది. అందుకని ఒకసారి ఆలోచిస్తే, రాజకీయంగా, సామాజికంగా మన స్వాతంత్ర్యాన్ని తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. ఈస్టిండియా కంపెనీ వారు వ్యాపారం కోసం వచ్చి, మన స్వాతంత్ర్యాన్ని కబళించారు. ఆ విధంగా ప్రపంచబ్యాంకు మనకు ఇచ్చే అప్పు ద్వారా మన స్వాతంత్ర్యాన్ని కబళిస్తోంది. శాసిస్తోంది. ఇది చాలా దయనీయమైన పరిస్థితి. ఈ పరిస్థితులు ఉత్పన్నమవుతాయని మీకు తెలుసు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు అగ్రిమెంటు ప్రకారం పేజీ నెం .2లో ఉంది. " Andhra Pradesh shall relently proceed of the loan to APTRANSCO and APGENCO under subsidiary loan agreement to be entered between the Government of Andhra Pradesh and APTRANSCO, APGENCO under terms and conditions satisfactory to the bank which shall be included that APTRANSCO and APGENCO shall pay interest on the principal amount so relent from time to time at a rate not less than 13.5% per annum and repay the principal amount so relent over a period of fifteen years including therein a period of grace of three years and that the foreign exchange risks shall be borne by the borrower. "

ఛైర్మన్ ః– దీని మీద కామెంట్ చెప్పి ముగించండి.

శ్రీ ఎన్. నరసింహయ్య ః– ఈ విధంగా పరిస్థితులుండి, ఇంత జరిగినప్పటికీ, ప్రభుత్వం ఇచ్చిన రిప్లయిలో చెప్పింది – మేము ఏమీ చేయలేకపోతున్నాం , ఏదైనా వస్తే మేము ఆలోచిస్తాము అని. రెగ్యులేటరీ కమిషను ఈ రోజు చెబుతున్న విషయం ఆలోచిస్తే, మన ఆంధ్రప్రదేశ్ నుంచి మన సభ నుంచి తయారు చేసిన చట్టాన్ని కనీసం మనం ఎమెండు చేయడానికి కూడా సిద్ధంగా లేమంటే, మన వెనకాల వరల్డుబ్యాంకు ఫోర్సు ఉంది. చట్ట సభను కూడా వరల్డుబ్యాంకు ఇన్ఫ్లుయెన్సు కింద కుదువబెట్టవద్దని కోరుతున్నాను. ఒక్క విషయం . ఏదైనా సరే, మీరు చెప్పినట్లు ఎంతో ఆందోళన ఉంది. మీరడిగిన అప్పు ఇప్పుడు డ్రాప్ చేసినప్పటికీ ఆంధ్రదేశంలో ఆ పర్సంటేజీకి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. మొబిలైజు చేయడానికి పబ్లిక్ బాండ్సు

ద్వారా చేసే వీలుంది.  కాని ప్రజలకు వ్యతిరేకంగా, ప్రజాకంటకంగా తలలు పగల గొట్టి, చరిత్రహీనులుగా మిగలవద్దని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :– అధ్యక్షా, గతంలో నేను సింగపూరు వెళ్లాను.  షాంగైలో  చైనా గవర్నమెంటు ఒక బుక్ పబ్లిష్ చేసింది.   ఆ బుక్ ప్రస్తుతం నావద్ద లేదు.  డెప్యూటీ స్పీకరు గారు తీసుకున్నారు.  తిరిగి ఇస్తామన్నారు గానీ ఇవ్వలేదు. బుక్కు తెప్పించుకుని చదివితే తెలుస్తుంది, చైనా –– షాంగై సిటీ కోసం, పెర్‌క్యాపిటా ఇన్‌కం కోసం, డొమెస్టిక్ ప్రోడక్ట్సు కోసం, ఫారెను ఇన్‌వెస్టుమెంటు తీసుకుంటోంది, వరల్డుబ్యాంకు కండిషన్సుతో.  వరల్డుబ్యాంకు కండిషన్సుతో షాంగై సిటీ డెవలప్‌మెంటు కోసం తీసుకుంది.  It is a book which has been published by the China Government and not by other agencies. It is a Government published book. అందరూ తీసుకున్నట్టే మనం కూడా తీసుకుంటే తప్పేమిటండీ? అభ్యంతరమేమిటండీ?

ఛైర్మన్ :– నేను అడుగుతున్నాను, ఆ బుక్ ఎక్కడ దొరుకుతుంది?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :– సార్, ట్రాన్సుపోర్టు మినిస్టరుగా ఉన్నపుడు డెప్యూటీ స్పీకరు  చంద్రశేఖరు గారికిచ్చానండి.  అనేకసార్లడిగేను.  ఇవ్వలేదు.

శ్రీ ఎన్. నర్సింహయ్య  :– ప్రయత్నం చేసి మీరు తెప్పించండి.  బుక్‌లో ఏముందో దానిని యాక్సెప్ట్ చేయమని చెప్పండి.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి :– అధ్యక్షా, తమర్ని 'అధ్యక్షా' , అనో లేక 'సార్ 'అనో పిలవాలి గానీ, ' అండీ ' అంటూ సంబోధించడం తప్పు .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– గవర్నమెంటు  ఆ బుక్‌ను యాక్సెప్ట్ చేస్తోందా?  చెప్పమనండి.

శ్రీ కె. సుబ్బారాయుడు :– అధ్యక్షా, అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నటువంటి ఈ 304 మీద గౌరవ సభ్యులు వారికున్న అవగాహన మేరకు వారి యొక్క అభిప్రాయాలను చెప్పడం జరిగింది.
మ . 12 .40

వారియొక్క ఆలోచనలు మాకు చెప్పడం జరిగింది  ముఖ్యంగా ఈ సందర్భంగా  మీ అందరికీ మనవిచేసేది ఏమిటంటే, మనకున్న పరిస్థితుల దృష్ట్యా ఈ పవర్ సెక్టారును ఈ విధంగా ముందుకు తీసుకొని వెళ్లగలుగుతున్నాము .  మిగిలిన విషయాలలో మనకు వస్తువులు దొరకకపోతే  ఇబ్బందిలేని పరిస్థితి మిగిలిన సెక్టార్లకు వుంటే మీరింత ఆలోచన చేయాలి . పవర్  కనుక  ఒక్క నిముషం కట్ అయితే సమస్తం స్థంభించిపోయే పరిస్థితి మీకు తెలుసు .  ఈనాడు ఒక అభివృద్ధి జరగాలంటే పరిశ్రమలు రాష్ట్రంలో రావాలంటే,  పవర్‌సర్వీసు వుండాలి  మన రాష్ట్రంలో  నదీ పరివాహక ప్రదేశాలు తక్కువగా ఉండి అప్‌ల్యాండ్ ఎక్కువగా ఉండడం వలన  రైతాంగం వ్యవసాయం చేసుకోవాలంటే, ప్రధానంగా కావలసినది కరంటు అనే విషయం  మీరంతా గమనించాల్సిన అవసరం ఉంది .  డొమెస్టిక్ గానీ మిగిలిన ఇతర సర్వీసులు గానీ పవర్ లేనిదే రాష్ట్రం అభివృద్ధి చెందడానికి అవకాశం లేదు .  భారతదేశం మొత్తం మీద ఏ రాష్ట్రంలో పవర్‌సప్లయి బాగావుంటే అదే అభివృద్ధి చెందుతుందని  తెలియజేస్తున్నాను  ఈనాడు మనకున్న పరిస్థితులు గమనించినపుడు తప్పనిసరిగా ఎక్కడో ఒకచోట అప్పుతీసుకుంటే తప్ప  ఈ రంగాన్ని ముందుకు తీసుకొని వెళ్లలేని పరిస్థితి వుందని మీకు తెలుసు .

ఈ విషయంలో గౌరవసభ్యులందరూ చాలా అనుభవం ఉన్నవారు, విషయం పట్ల బాగా అవగాహన ఉన్నవారు కనుక తెలియజేస్తున్నాను . ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి అప్పు తీసుకున్నట్లయితే కొద్దిలో కొద్దయినా తక్కువ రేటుకు తీసుకోగలుగుతామనే ఆలోచన చేసి ఈ ప్రయత్నం చేసి వరల్డ్ బ్యాంకు దగ్గర ప్రభుత్వపరంగా అప్పు తీసుగోగలిగామని తెలియజేస్తున్నాను . వారు లోను ఇవ్వాలంటే కండిషన్స్ పెట్టినంత మాత్రాన లోన్ ఇచ్చిన పరిస్థితులను కూడా గమనించాలి మన పరిస్థితులు, మన రాష్ట్ర పరిస్థితులు ఏవిధంగా రీపేమెంట్ వుంటుంది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉంది, రాష్ట్ర నాయకత్వం ఏవిధంగా ఉంది సమర్థవంతంగా ఉందా లేదా, వచ్చిన వనరులను సద్వినియోగం చేసుకోగలుగుతుందా లేదా అని అన్ని కోణాలలో ఆలోచన చేసి వరల్డ్ బ్యాంకువారు అప్పు ఇస్తారనే పరిస్థితిని మీరంతా గమనించాలని కోరుతున్నాను . వరల్డ్ బ్యాంకులో అప్పు తీసుకొనే నాటికి మన పరిస్థితి ఏవిధంగా ఉందో పవర్ సెక్టారు వస్తున్న లోన్లు అన్నీ ఆగిన పరిస్థతిలో మనకున్న ఆర్థికపరమైన ఇబ్బందులతో, రుణం మొత్తం రు 2600 కోట్లకు పెరిగింది అప్పుడు అప్పు ఇస్తున్న సంస్థ ఎన్‌టిపిసి, నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆర్‌ఇసి, ఎల్ ఐసి, నేషనల్ పవర్ కార్పొరేషన్ వంటి సంస్థలకు రమారమి రు 900 కోట్లు బాకీ పడడం వలన వారు డబ్బు రిలీజ్ చేయకపోవడం వలన మనం చేసిన పనులు నిలిపివేసే పరిస్థితిలో ఆలోచనచేసి ముందుకు వెళ్లాలనే ఆలోచనలో వరల్డ్ బ్యాంకు దగ్గరకు అప్పుకు వెళ్లిన సంగతి మీ అందరికీ తెలుసు .

ఇక రిఫాంస్ గురించి ఒక విషయం చెప్పాలి . ఎందుకంటే రిఫాంస్ వరల్డ్ బ్యాంకు వలన వచ్చాయనే అభిప్రాయం కొంతమంది సభ్యులలో వున్నది . మనం 1999 లో వరల్డ్ బ్యాంకు దగ్గర అప్పు తీసుకొన్న విషయం మీకందరికీ తెలుసు . రిఫాంస్ ఎప్పుడు తెచ్చాము, ఏవిధంగా ప్రారంభించామనే విషయం కూడా సభదృష్టికి తెస్తున్నాను . 1995 లో హితేన్‌భాయి కమిటీ ఏర్పాటయింది . ఈ కమిటీ ఏర్పాటు చేసిన రోజుననే ఈ సంస్కరణలకు నాంది పలికామని తెలియజేస్తున్నాను . కామన్ మినిమం కార్యక్రమం క్రింద కేంద్రప్రభుత్వం ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటుచేసి పవర్‌సెక్టారు దేశవ్యాప్తంగా చాలా అధ్వాన్న పరిస్థితిలో వుంది, ఇది రక్షించబడాలంటే, కామన్ మినిమం కార్యక్రమం పెట్టాలని నిర్ణయించడం జరిగింది. మన రాష్ట్రంలో 1995 లోనే మనం ఈ రిఫాంస్ విషయమ్మై బిల్ పాస్ చేసుకొన్న విషయం మనకు తెలుసు . ఏపిఇఆర్‌స కూడా ఏర్పాటు చేశాము ఆ విధంగా మన చేసిన రిఫాంస్‌ను దృష్టిలో పెట్టుకొని మన ప్రభుత్వ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట వరల్డ్‌బ్యాంకు వారు మనకు లోన్ ఇచ్చిన పరిస్థితిని మీరంతా గమనించాలని కోరుతున్నాను .

**డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి** : అధ్యక్షా, మైక్‌ను సౌండ్ తగ్గించే ఏర్పాటు చేయండి ఉన్నట్లుండి తక్కువ సౌండ్‌తో మాట్లాడి, మళ్లీ ఉన్నట్లుండి సౌండ్ పెంచుతున్నారు . మా చెవులకు ఇది చాలా ఇబ్బందిగా వుంది మరి మధ్యలో వోల్టేజి ఫ్లక్చుయేషనేమో నాకు అర్థం కావడంలేదు . ఉన్నట్లుండి పెరుగుతోంది, ఉన్నట్లుండి తగ్గుతోంది . యూనిఫాంగా ఉంటే మా చెవులకు కన్వీనియంట్‌గా వుంటుంది.

**శ్రీ కె . సుబ్బారాయుడు** : అధ్యక్షా, వాయిస్ ఉన్నట్లుండి పెరుగుతోంది, మళ్లీ తగ్గుతోంది అని అంటున్నారు . వారికి వినపడే విధంగానే మాట్లాడుతున్నాను .
మ.12.50

ముఖ్యంగా మనమందరమూ ఈ వరల్డ్ బ్యాంకు లోన్ విషయంలో ఒకసారి ఆలోచించాలి. ఈనాడు పరిస్థితులు ఏ విధంగా వున్నాయి? ఏ విధంగా ఏ సంస్థలు మనం అప్పు కావాలంటే ఎటువంటి నిబంధనలు వుంటున్నాయనే విషయాన్ని మనం ఆలోచించాలి. మన దేశేతర సంస్థలు కూడా అప్పులు ఇచ్చే కార్యక్రమాన్ని ఏ విధంగా చేపడుతున్నారనే

విషయం ఆలోచించాలి. ఈనాడు మనం తీసుకున్న రుణం 15 సంవత్సరాలలో తీర్చాలి. అందులో 3 సంవత్సరాలు మారటోరియం కూడా వుంటుంది. మనం దీనికి 12.5 శాతం వడ్డీ చెల్లిస్తున్నాము. అదే విధంగా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో మనం తీసుకున్న రుణాన్ని కేవలం 10 సంవత్సరాలలోనే తీర్చాలి. దానికి 15 శాతం వడ్డీని చెల్లిస్తున్న విషయాన్ని మీరు గమనించాలి. వీరు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీని తీసుకుంటున్నారు. అదే విధంగా 'యస్‌క్రో ' అకౌంట్ కూడా అడుగున్న విషయాన్ని మీరందరూ గమనించాలి.

అదే విధంగా రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ కూడా మనకు 14 శాతం వడ్డీకి ఇస్తుంది. వారికి 7 నుంచి 14 సంవత్సరాలలోపల రుణాన్ని తీర్చాలనే షరతులున్నాయి. ఐ.డి .బి.ఐ.లోకూడా మనం 14 శాతానికి రుణం తీసుకుంటున్నాము. అక్కడ 5 నుంచి 7 సంవత్సరాలలోపల రుణాన్ని చెల్లించాలి. అదే విధంగా ఒ.ఇ.సి.ఎఫ్. రుణం కూడా 7 నుంచి 15 సంవత్సరాలలోపల 16 శాతం వడ్డీతో తీర్చాలి. డి.ఎఫ్.ఐ.డి. 13.55 శాతం వడ్డీకి రుణం ఇస్తుంది. కేవలం 3 నుంచి 6 సంవత్సరాలలోపల తీర్చాలి. ఈ విధంగా భారత దేశంలో కాని, ఇతర దేశాలలో కాని వున్న సంస్థలు ఇస్తున్న రుణాల వడ్డీ శాతం కన్నా వరల్డ్ బ్యాంకు దగ్గర తక్కువ వడ్డీకి ఎక్కువ కాలానికి తీసుకునేలా అవకాశం వున్న విషయాన్ని మీరందరూ గమనించాలి.

మీకందరికీ తెలుసు, 11వ ఆర్థిక సంఘం సిఫార్సులలో కూడా రెగ్యులేటరీ కమిషన్ గురించి మెన్షన్ చేయడం జరిగింది. ఈనాడు పవర్ సెక్టార్‌లో కాని, ఆర్.టి.సి.లో కాని, రైల్వేస్‌లో కాని, ఎక్కడా కూడా రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేసుకోవాలని, ఆ విధంగా ముందుకు వెళ్లాలని 11వ ఆర్థిక సంఘం సిఫార్స్ చేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ గుర్తు చేస్తున్నాను. ఈ విధంగా మనం జాగ్రత్తగా, ఎక్కడా తొందరపాటు లేకుండా, మన ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికీ, కన్‌జూమర్స్‌కి నష్టం కలిగే విధంగా కాకుండా, వున్న అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు వెళుతున్నాము.

ఎ.పి.ఎల్-1 క్రింద, వరల్డ్ బ్యాంకు దగ్గర మనం తీసుకున్న రుణం రు.4,300.00 కోట్లను మనం ఒకే ఒక లోన్ క్రింద తీసుకోవడంలేదు. దానిని వారు 5 లోన్స్ క్రింద ఇస్తున్నారు. మొదట ఇచ్చే లోన్ రు.900.00 కోట్లు 1999 నుంచి 2003 వరకు వినియోగించుకునే అవకాశం మనకు వుంది. ఎ.పి.ఎల్.- 2 లో రు.430.00 కోట్లు మనకు ఇస్తారు, దానిని 2000 మార్చి నుంచి మనం తీసుకోవచ్చు. అది అప్పుడే తీసుకోవడానికి మనకు అవకాశం వుంది. కాని మనం ఇంకా అది తీసుకోలేదు. దానిని కూడా మనం 2000 నుంచి 2003 వరకు తీసుకోవడానికి అవకాశం వుంది.

ఎ.పి.ఎల్.- 3 క్రింద రు.1075.00 కోట్ల రుణం వచ్చే అవకాశం వుంది. దానిని 2001 నుంచి 2005 వరకు వినియోగించుకునే అవకాశం వుంది. అదే విధంగా ఎ.పి.ఎల్.- 4 రుణాన్ని 2003 నుంచి 2007 వరకు తీసుకోవడానికి అవకాశం వుంది. ఎ.పి.ఎల్. 3 రుణం, రు.820.00 కోట్లు 2005 నుంచి 2008 వరకు కూడా ఉపయోగించుకోవచ్చు. ఈ విధంగా మనం టోటల్‌గా రు.4300.00 కోట్ల వరల్డ్ బ్యాంకు ఇచ్చే రుణం మొత్తాన్ని ఒకే విధంగా తీసుకోలేదు.

ఈనాడు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపంచ బ్యాంకు నిధులు రావాలంటే అది డైరక్ట్‌గా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే అవకాశాం లేదనే విషయం గౌరవ సభ్యులందరికీ పూర్తిగా అవగాహన వుండే వుంటుంది. ఆ విధంగా భారత ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు ఒక అగ్రిమెంట్‌కు వచ్చి వారు అక్కడ వరల్డ్ బ్యాంకు లోన్ తీసుకోవడం జరుగుతోంది. అదే విధంగా, వరల్డ్ బ్యాంకు, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఒక అగ్రిమెంట్‌కు వస్తున్నాము. జన్‌కో, ట్రాన్స్‌కో, వరల్డ్ బ్యాంకుతో అగ్రిమెంట్ చేసుకుంటున్నాము.

ఎక్కువగా ఒకటికి మూడు, నాలుగు సార్లు మీరందరూ తిరగేసిన 'అప్రైజల్ రిపోర్ట్' వరల్డ్ బ్యాంకుది. అది పూర్తిగా వరల్డ్ బ్యాంకు వారు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకుంటే మంచిదనే ఉద్దేశ్యంతో వారికి వారుగా తయారు చేసింది తప్ప, భారత ప్రభుత్వం తరపున కాని, ఆంధ్ర రాష్ట్రం తరపున కాని అధికారుల సంతకాలేవీ దానిమీద లేవనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ సభ్యులదరికి తెలియజేస్తున్నాను. కాబట్టి ఈ సందర్భంగా మీరందరూ ఒక ఆలోచన చేయాలి.

సెక్షన్ 204 ప్రకారం, రుణంలో 1 శాతం ఫీజ్ కేంద్ర ప్రభుత్వం వరల్డ్ బ్యాంకుకు చెల్లిస్తుంది. కాని మన గౌరవ సభ్యులు చాలా మంది ఆ ఫీజ్ జన్‌కో కాని, ట్రాన్స్కో కాని, లేక రాష్ట్ర ప్రభుత్వం కాని చెల్లిస్తాయనే ఆలోచలో వున్నారు. అది సరి కాదు. అది కేవలం కేంద్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది తప్ప మనకు ఎటువంటి సంబంధమూ లేదు. ఆ విధంగా మనం అతి జాగ్రత్తగా ముందుకు వెళుతున్నాము. ఇప్పుడు కేవలం మొదటి లోన్‌లో రు.300.00 కోట్లను మనం డ్రా చేయడం జరిగింది. భారత ప్రభుత్వము, వరల్డ్ బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వమూ, వరల్డ్ బ్యాంకు, జన్‌కో-ట్రాన్స్కో, వరల్డ్ బ్యాంకు చేసుకున్న ఈ ఒప్పందాలు కేవలం మొదటిసారిగా తీసుకున్న ఎ.పి.ఎల్.- 1 రుణానికే పరిమితం కాని మిగిలిన వాటికీ, ఈ అగ్రిమెంట్‌కూ సంబంధం లేదు.

ఎప్పటికప్పుడు మనం ఆలోచించుకుంటూ వున్న పరిస్థితులను జాగ్రత్తగా గమనంలోకి తీసుకుంటూ, ఎక్కడా ఆంధ్ర రాష్ట్ర సార్వభౌమాధికారానికి భంగం కలుగని విధంగా, ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి ఎక్కడా నష్టం రాని విధంగా అన్ని రకాలైన జాగ్రత్త చర్యలను తీసుకుంటూ మనం ముందుకు వెళుతున్నాము. మన రాష్ట్రానికి కాని, మన కన్‌జూమర్లకు కాని, మన దేశానికి కాని నష్టం వాటిల్లే పని ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోనూ చేయదని మీకు మనవి చేస్తున్నాను.

మీకు అన్ని విషయాలనూ ఇంచుమించు చెప్పడం జరిగింది. ఎక్కడో వరల్డ్ బ్యాంకు ఛైర్మన్‌గారు ఒక పత్రికా ప్రకటనలో ఆయన చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మీరు కోరిన వెంటనే 304 నిబంధన క్రింద చర్చించి రిప్లయ్‌లో చెప్పడం జరిగింది. తదనంతరం, వరల్డ్ బ్యాంకు డాక్యుమెంట్స్ సభలో పెట్టమని సభ్యులందరూ కోరారు. అప్పుడు కూడా మేము ఎటువంటి దాపరికం లేకుండా, ఎట్టి ఆలోచనా చేయకుండా ఆ విధంగా కూడా మీముందు పెట్టడం జరిగింది. ఇంకా పవర్ డిమాండ్ వుంది, బిల్ వుంది. ఈ రెండూ వున్నప్పటికీ కూడా, మాకు 304 కావాలని గౌరవ సభ్యులందరూ కోరిన మీదట వెంటనే వారి డౌట్స్ క్లారిఫై చేయాలని, ఈ సభద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి అందరికీ కూడా దీని గురించి వివరణ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వెనుకకు పోకుండా తక్షణమే మీ ముందర అన్నీ వుంచి, 304 కు రిప్లయ్ చెప్పడం జరిగింది.
మ. 1.00

ఆచితూచి ఈ ప్రభుత్వము అతి జాగ్రత్తగా ముందుకు పోతోంది. ప్రతి సంవత్సరము రేట్లు పెరుగుతాయని ఎక్కువగా ప్రచారము చేస్తున్నారు. 'ట్రాన్స్ కో మరియు జన్ కో ' లను బాగా సమర్థవంతముగా ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నము చేస్తున్నాము. భారతదేశములో పి.ఎల్.ఎఫ్. లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానములో ఉంది. ' ట్రాన్స్ కో ' లో ఏ విధమైన మార్పులు చేస్తే వయబిలిటీ వస్తుందో చూసి, ఆ విధంగా ముందుకు వెళుతున్నాము. విద్యుత్ కోత లేకుండా చేయాలన్న ఉద్ధేశ్యముతో ప్రభుత్వం ముందుకు పోతోంది. పవర్ సెక్టారు విషయంలో మీకున్న అనుమానాలు ఈ 304 ద్వారా తీరుతున్నాయని అనుకొంటున్నాను. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ట్యారిఫ్‌ని హైక్ చేయడంవల్ల నాలుగు వందల శాతం కంటే ఎక్కువగా రేట్లు పెరగడానికి అవకాశం ఉందని అన్నారు. మనం ఆచితూచి ముందుకుపోతున్నాము. ఎఫెక్టీవ్‌గా పనిచేస్తే, థెఫ్ట్ లేకుండా, లైన్ లాసెస్ లేకుండా మిగిలిన చర్యలన్నిటినీ తీసుకొని, కొంత వరకు సొమ్ము సమకూర్చుకొనే విధంగా

చేస్తున్నాము. దీని వల్ల ట్రాన్స్‌కోకి వెసలుబాటు లభిస్తుందని తెలియజేస్తున్నాను. మైసూరారెడ్డి గారు ఎ.పి.ఆర్.పి. గురించి ఎక్కువగా మాట్లాడి, వరల్డ్ బ్యాంక్ డాక్యుమెంట్ల గురించి చాలా తక్కువగా మాట్లాడారు. ఆయన వరల్డ్ బ్యాంకు డాక్యుమెంట్లను ఎట్టి పరిస్థితుల్లో నైనా సభలో పెట్టి తీరాలని డిమాండ్ చేసి, ఈనాడు ఎవరి వద్ద లేని ఒక బుద్ధుడి యొక్క స్టేట్‌మెంట్ సభలో చదివి, మమ్మల్ని సమాధానం చెప్పమని కోరడం, ఏ విధంగా న్యాయమని అడుగుతున్నాను. వరల్డ్ బ్యాంకు నివేదిక సభలో పెట్టిన తరువాత మీరు మంచి సూచనలు ఇస్తారని అనుకొంటే, దానిని ప్రక్కన పెట్టి, బుద్ధుడు, బుద్ధుడు, బుద్ధుడు అంటూ భోధ చేసిన విషయం మీరే ఆలోచించాలి. ఒక పద్ధతి ప్రకారం, ఎట్టి పరిస్థితుల్లో నూ కరెంటు కోత లేకుండా, క్వాలిటీగా కరెంటు సప్లయి చేయాలని, రైతులకు9 గంటల సేపు ఖచ్చితంగా పవర్ సప్లయి చేయాలని , అలాగే డొమెస్టిక్ రంగంలో, ఇండస్ట్రీస్‌కి క్వాలిటీ కరెంటు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాము. ఆ విధంగా మేము ముందుకు పోతున్నాము. ఇప్పుడు మిగిలిన రాష్ట్రాలతో కంపేర్ చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పవర్ సప్లయి విషయంలో చాలా బాగుందని తెలియ జేస్తున్నాను. ఇతర రాష్ట్రాలలో 30, 40 శాతం పవర్ కట్ ఉంది. పవర్ సెక్టారు విషయంలో మీకున్న అనుమానాలు ఈ 304 ద్వారా తీరాయని అనుకొంటున్నాను.

CHAIRMAN: Two Members from each Party can seek clarifications.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, ప్రపంచ బ్యాంకుకి మీరు దాసోహమయితే మాకు అభ్యంతరం లేదు. మన రాష్ట్ర ప్రజలను దాసోహం చేసే అధికారాలు వారికి లేవు. ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తెస్తున్నది అభివృద్ధికోసమని అంటున్నారు. మరి ఛార్జీలు ఎందుకు పెంచుతున్నారు. వరల్డ్ బ్యాంకు ఎంబ్లమ్, మానవ హారంతో పెట్టుకొన్న ఎంబ్లమ్, జన్మభూమి ఎంబ్లమ్ ఒకటి గానే ఉన్నాయి. చివరకి వరల్డ్ బ్యాంక్ వారు మా ఎంబ్లమ్ మీతో ఉంచుకొంటేనే అప్పిస్తామనే కండీషన్ని వారు పెట్టినందువల్ల, మీరు ఆ ఎంబ్లమ్‌ని ఉపయోగిస్తున్నారు. రాష్ట్ర ప్రజలపై రుద్దుతున్నారు. ఇంతకంటే వేరే ఎవిడెన్సే అక్కర లేదు. అవి మీకు పంపిస్తాను. ఇది తప్పని వెరిఫై చేసి చెపితే నేను కరెక్ట్ చేసుకోడానికి సిద్ధంగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలను ఈ విధంగా మోసం చేస్తు, వారి ( వరల్డ్ బ్యాంక్ ) మొకాళ్లదగ్గర వేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Let him talk about World Bank. I am more worried about World Bank. What is this?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మలేషియాలో భూమిపుత్ర, కొరియాలో సాయిఒటలు అండాగ్, ఇథోపియాలో జమేతా, బాంగ్లాదేష్‌లో సామ్‌లివార్, మెక్సికోలో సాలిడారిటీ ఈ విధంగా వారు ( వరల్డ్ బ్యాంక్ ) అప్పు ఎక్కడెక్కడైతే ఇచ్చారో, వారు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ రోజు ఈ డాక్యుమెంట్‌లొ ప్రస్తావించిన అంశాలు ఏవైతే ఉన్నాయో, వారికి మీరు దాసోహమై దేహీ అని ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి ముమ్మాటికీ చేశారు. విద్యుత్ ఛార్జీల విషయమై ఇకనైనా ఆందోళన ఆపమని అన్నారు. ఆందోళన ఆపే ప్రశ్నే లేదు. నీడ నీ వెంటాడుతూ ఉంటుంది.

అధ్యక్షా, ఒక్క విషయం. మంత్రి గారు మొన్న బార్బర్ షాప్‌కి వెళ్లి, అక్కడున్న బోర్డు పై 30 రూపాయల రేటు చూసి, కటింగ్‌కి ఇంత రేటెందుకు, కారణమేమని అడిగారు. విద్యుత్ ఛార్జీలు పెరిగినందువల్ల రేట్లు పెంచడం జరిగిందని చెప్పారు. ఆయన ( శ్రీ కె.సుబ్బరాయుడు) రిటర్న్ వచ్చారు. మీరు ఆయన్ని (మంత్రి) చూడండి . హౌజ్‌లో ఉన్న మెంబర్స్‌ని చూడండి. ఆయన చివరకు బార్బర్‌షాపులో కటింగ్‌కి కూడా నోచుకోలేకపోయాడు. ఇతనే బాధితుడు. ఈ రాష్ట్ర పరిస్థితి ఎట్లా ఉందో ఆలోచించండి.

మ.1.10

డా. ఎమ్.వి.మైసురా రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు ఎలక్ట్రిసిటీ రిఫార్మ్స్‌కు సంబంధించిన వరల్డ్ బ్యాంకు డాక్యుమెంట్ గురించి మాట్లాడలేదు అన్నారు. పాపం వారు దానిని చూసుకుంటున్నారో లేదో నాకు తెలియదు. ఇప్పుడు యిక్కడ పెట్టిన డాక్యుమెంట్ నేనే నా దగ్గర వుందని ఈ సభలో చూపించాను. చూపించి, మీరు రేపు ఉదయం లోపు దానిని ఇక్కడ పెడతారా లేదా, లేనట్లయితే నేనే సభ్యులందరికీ యిస్తాను అని అన్నాను. ఆ తరువాతనే వారు యిప్పుడు ఈ డాక్యుమెంటును యిక్కడ పెట్టారు. పాపం రికార్డులు చూస్తే తెలుస్తుంది. అప్రైజల్ డాక్యుమెంటులో వున్న ప్రశ్న లన్నీ నేను ఆ రోజునే అడిగాను. కానీ ఆయనే చూసుకోలేదు. ఆయన నాకు సమాధానం చెప్పలేదు. దానికి నాది బాధ్యత కాదు. నేనేమీ గౌతమ బుద్ధుడి గురించి చెప్పలేదు. ఐ.ఎమ్.ఎఫ్. ప్రపంచ బ్యాంకు పని చేసినా, తప్పులు జరిగాయి, అన్యాయం, అక్రమాలు చేశాము. ప్రపంచ బ్యాంకు వారు, ఐ.ఎమ్.ఎఫ్. వాళ్లు చెప్పినట్లు చేశాము. వాళ్లు చెప్పినట్లు ఫాలో అయ్యాం అన్నారు. వారు చెప్పిన విధంగా ఫాలో అయినట్లయితే కూడా రాష్ట్రం అధోగతి పాలు అవుతుంది. ఎ.పి. ఎల్.-2 ఇంకా మనం తీసుకొనడానికి వుంది, మనం డబ్బులు తీసుకోలేదు అన్నారు. సరే బాగానే వుంది. ఎ.పి. ఎల్ -2లో A.P. Reforms Act has been notified and made effective. Regulatory Commission is functional, the Commission Members have been appointed and necessary supported staff has been engaged. ఎ.పి జన్‌కో ట్రాన్స్‌పోర్ట్ డివిజను ఏర్పాటు కావాలి , డిస్ట్రిబ్యూషన్ సిస్టం కూడా ఏర్పాటు కావాలి. ఎ.పి. ఎల్. కు కావలసిన కండిషన్స్ అన్నీ ఫుల్‌ఫిల్ చేశామనీ, అప్రైజల్ రిపోర్టులో వున్న కండిషన్స్ అన్నీ గవర్నమెంట్ ఫుల్‌ఫిల్ చేసిందనీ అన్నారు. ఎ.పి. ఎల్-2 ప్రకారం చేస్తే యిది రిలీజ్ చేస్తామన్నారు. ఏమిటంటే, అధ్యక్షా, 12 శాతం రేట్స్ పెంచారు. టారిఫ్ 12 శాతం పెంచారు. 1996లో మొదట 37 శాతం అగ్రికల్చర్‌కు పెంచారు. 1999 జనవరిలో 10 శాతం నాన్ అగ్రికల్చరుకు టారిఫ్ పెంచి ఎల్ - 1 ను శాటిస్ఫై చేశారు. బిల్లు పెట్టారు. ఎల్ -2 కండిషన్స్‌ను ఫుల్‌ఫిల్ చేశారు. తరువాత 12 శాతం టారిఫ్ పెంచారు. నేను అడిగితే By 2001, Regulatory Commission will decide further power tariff requirement for the year 2001. అంటే పెరిగిన ఛార్జీలు 2001 వరకు అమలులో వుంటాయి. తరువాత సంవత్సరానికి ఎంత పెరుగుతుందో తమకే తెలుసు. కాబట్టి పెంచిన 15 శాతం చార్జీలను రోల్ బ్యాక్ చేస్తారా? మంత్రి గారు ఇప్పుడు దీనిని గురించి చెప్పి నేను అడగలేదు, నాకు తెలియదనుకుంటున్నారు. డాక్యుమెంటు అంతా నేను కంఠస్తం చేశాను. పత్రికల వాళ్లకు కూడా కోట్ చేసి యిచ్చాను.

(INTERRUPTIONS)

ఆయనకు ఆ డాక్యుమెంట్ అర్థం అవుతున్నట్లు లేదు. ఆయన దగ్గర డాక్యుమెంటు పుట్టక ముందే నా దగ్గర ఆ డాక్యుమెంట్ వుంది. నేను అందరికీ దానిని యిచ్చాను. ఇది ఎలా వుందంటే ' గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించి ' నట్లు వుంది. The Bank has approved the loan for two million dollars for project preparation and $ 3.5 millions for technical assistance under phse-I. ఇది వాస్తవమా కాదా? తరువాత నోట్‌లో ఇ.కె.జి.ఎఫ్.ఐ.డి. అని అన్నారు. మీరు ఈ విషయం వాస్తవమా కాదా అన్న దానిని వివరించాలి. ఎన్ని కోట్ల రూపాయలు వెచ్చించిందీ , ఎంత ఖర్చు పెట్టిందీ చెప్పాలి. లీగల్ అసిస్టెన్స్‌కు ఎంత? టెక్నికల్ అసిస్టెన్స్‌కు ఎంత? తరువాత unallocated needs అని అన్నారు . దేనికి ఖర్చు పెడుతున్నారు? ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారో చెప్పాలి. దాదాపు రూ. 100 కోట్లు వుంది. అందులో దేనికి ఎంత ఖర్చు పెడతారు? రాబోయే 4 సంవత్సరాలలో టారిఫ్ కమిషన్ 12 శాతం నుంచి 40 శాతం పెంచుతామని అన్నారు. అది పెంచబోమని హామీ యిస్తారా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, 1980-84 నుంచి మనం లోన్స్ తీసుకు వస్తున్నాము. అగ్రిమెంటులో కూడా కండిషన్స్ వున్నాయా? అంటే దానికి సమాధానం చెప్పలేదు. అదే విధంగా మిగతా రాష్ట్రాలలో ఈ విధమైన కండిషన్స్ లేవన్న మాట వాస్తవామా? ఒకవేళ అలా కండిషన్స్ లేకపోతే మార్చుకొనడానికి ప్రయత్నం చేస్తారా? అదే విధంగా అసలు ప్రపంచ

బ్యాంకు యిచ్చిన షరతులకు లోబడి ఈ విధంగా రేట్లు పెంచడం జరిగిందన్న సందర్భంలో ఈ ఇష్యూ వచ్చింది. అంటే, అది యిచ్చిన షరతులకు లోబడి మనం ఈ రేట్స్ అన్నీ పెంచామన్న విషయమై అడిగిన ఆర్గ్యూమెంటుకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు. దాని పరిమితులను, పరిధిని ఇప్పటికైనా చెప్పి , ఈ యాక్టును, ప్రజల మీద వున్న భారాన్ని తగ్గించడానికి మీరు ప్రయత్నం చేస్తారా?

SRI ASADUDDIN OWAISI: Mr. Chairman, Sir, my first question is that will the Hon'ble Minister for Power, give an assurane that next year there will not be any hike in power tariff when the APERC sit again in January, 2001? The Government is not at all interested in the repercussions of the World Bank condititions in sanctioning the loan. My second question is that will the Hon'ble Minister for Power, give an assurance that the subsidy on power will not be withdrawn after 2003? The Minister is thinking that he is going by the World Bank. But, in our opinion, the World Bank is dictating terms to the State Government and my last question is that will the government place the annual financial statement of the APTRANSCO and APGENCO which are still owned by the government, the reason being that the Government has posted the IAS officers to manage the affairs of these two corporations?

(Interruptions)

Mr. Chairman, Sir, our concern is that the World Bank is directly intervening in the governance of the state. It is very clearly mentioned in the agreement documents and you kindly see the statement given by the Chief of the World Bank, recently, in Washington. The Government has given an assurance to the employees of the APTRANSCO and APGENCO that these two corporations will, under any circumstances, be a joint venture and they will not be privatised. But, according to these reports, they are going to be privatised and if they are privatised, what will be the fate of these thousands of employees?

CHAIRMAN: Mr. Owaisi, please conclude.

SRI ASADUDDIN OWAISI: O.K. Sir, I am concluding. Let the Minister concerned give a specific reply to the questions raise by me. The poor people are going to be burdened with the abnormal increase in power tariff. Additional burden of Rs. 5167 crores is going to be imposed on the people in the next four years. Instead of giving a proper reply, he is talking about somethingelse. What is this?
మ.1.20

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ అవసరం అయితే మేము భారం వేయకుండా నడుపుతామని చెప్పారు. మాకు ఉన్నటువంటి assumptions,presumptions మరియు మా సిద్ధాంతాలతో మాట్లాడటంలేదు, మీరిచ్చిన అగ్రిమెంట్ మరియు ఎప్రైజల్ డాక్యుమెంట్ ప్రకారం మాట్లాడుతున్నాము. ఎ.పి.ఎల్.-1 నుండి

ఎ.పి.ఎల్.-5 వరకు తీసుకునే అప్పుల ద్వారా ప్రజలపైన భారంపడుతుంది. మొట్టమొదటి దానివల్ల పడ్డ భారానికే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మీరు దీన్ని ప్రైవేటైజ్ చేస్తున్నారా, లేదా? దీంట్లో 2004 నాటికల్లా ప్రైవేటైజ్ చేయటానికి ఒప్పుకున్నట్లుగా ఉంది. ఉందా, లేదా? ఒప్పుకున్నారా, లేదా? రూ.4 లక్షల డాలర్లు వరల్డ్ బ్యాంక్ టెక్నికల్ అడ్వైజ్ కోసం తీసుకుంటుంది. సుమారు రూ.184 కోట్లు వారిచ్చే అడ్వైజ్ కోసం తీసుకుంటుంది. "దంచినదానికి బుక్కింది కూలి" అన్నట్లు ఉంది. ప్రపంచబ్యాంక్ మనకు మొత్తం అప్పు కూడా ఇవ్వటంలేదు. కాని ఇంత డబ్బు మాత్రం టెక్నికల్ అడ్వైజ్ క్రింద తీసుకుంటుంది. ఇది నిజమా, కాదా? 2004 సంవత్సరంనాటికి ప్రజలపై తీవ్ర భారంపడుతుంది. రూ.5000 కోట్లు పైచిలుకు ప్రభుత్వం విద్యుత్ సంస్థకు ఇచ్చి ప్రైవేటువారికి అప్పుగా దీనిని అప్పచెప్పాలనే కండిషన్ దీంట్లో ఉంది. జీరోనుండి స్టార్ట్ అయ్యామని చెబుతున్నారు. విద్యుత్‌బోర్డ్ జీరోనుండి స్టార్ట్ కాలేదు. రూ.60,000 కోట్ల ఆస్తి ఉంది. కొద్దో, గొప్పో ఇబ్బందులు ఉంటూనే ఉంటాయి. ఎవరూ అప్పులు ఇవ్వటంలేదన్నారు. ప్రజలనుండి బాండ్స్ తీసుకున్నారు. బయటవారు కూడా అప్పు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడు ఆర్థిక, సామాజిక, రాజకీయ స్వేచ్ఛ లేకుండా మన ఆత్మగౌరవాన్ని, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కుదువపెట్టేట్లు ఉన్నది. అలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు, రాజకీయంగా వెసులుబాటు లేనప్పుడు దీనిని ఆపేసుకోవటాని వీలుంది. కనుక దీన్ని వెంటనే ఆపివేసి విద్యుత్ బోర్డుకు మరొకచోటునుండి అప్పులు తీసుకురావటానికి సిద్ధంగా ఉన్నారా? ముఖ్యంగా తెలంగాణా ప్రాంత ప్రజలపై చాలా భారంపడుతుంది. రైతాంగం వ్యవసాయం చేసుకోలేరు. ఈ విషయంలో సిద్ధాంతాలు, రాజకీయలబ్ధి అంటే అది పాపమే అవుతుంది. మీరింత అజ్ఞానంలో ఉంటారని భావించలేదు.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి: అధ్యక్షా, వరల్డ్ బ్యాంక్‌గురించి ఇప్పటివరకు చాలా చర్చ జరిగింది. వరల్డ్‌బ్యాంక్ అనేది అమెరికా ప్రభుత్వ సొంత సంస్థా లేక వివిధ దేశాలు కలిసి ఉమ్మడిగా ఏర్పరచుకున్న వ్యవస్థా? ఇందులో భారతదేశానికి మెంబర్‌షిప్‌గాని లేక మన దేశ పెట్టుబడులుగాని ఉన్నాయా? ఈ విషయాలపై మీద్వారా క్లారిఫికేషన్ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ ముఖ్యంగా వరల్డ్‌బ్యాంక్ మిగిలిన రాష్ట్రాలకు కండిషన్స్ పెట్టలేదని ఆరోపించటం జరిగింది. ఇది అవాస్తవం. మనం వెళుతున్నది జాయింట్ వెంచర్ ప్రైవేటైజేషన్‌కు తప్ప పూర్తి ప్రైవేటైజేషన్‌కు కాదు. ఎ.పి.ఎల్.-2 క్రింద చాలా కండిషన్స్ ఉన్నాయని, విద్యుత్ రేటు పెంచాల్సి వస్తుందని అనేక విషయాలు సభ్యులు చెప్పారు. మేము ఈ విషయం చాలా క్లియర్‌గా చెబుతున్నాము. ఈనాడు మనం మనకు ఉన్నటువంటి సిస్టమ్‌ను బాగా మెరుగుపరచుకోవటం కోసం ప్రయత్నిస్తున్నాము. ఆవిధంగా ప్రయత్నించి ఆదాయం సమకూర్చుకోవాలని, అదేవిధంగా తెఫ్ట్ కంట్రోల్ చేసుకోవటం ద్వారాకూడా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రయత్నిస్తున్నాము. ఈవిధంగా ఆలోచిస్తున్నప్పుడు మనం ఎవరివద్దనుండి డబ్బు తెచ్చుకున్నా ఒకటే. ఏ సంస్థనుండి డబ్బు తెచ్చుకున్నప్పటికీ ఆ సంస్థలకు రీపేమెంట్ అనేదే ప్రధానం. మనం కంట్రోల్ పెంచి డబ్బులు కట్టుకుంటాము, లేకపోతే వేరేరకంగా ఆలోచించి డబ్బులు కట్టుకుంటాము. అదీకాకపోతే ప్రభుత్వపరంగా సబ్సిడీ ఇచ్చి అయినా సరే డబ్బులు కట్టుకుంటాము.

SRI ASADUDDING OWAISI: We want to know whether the Government has accepted the conditions put-forth by the World Bank?

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, వరల్డ్ బ్యాంక్‌లో ఎక్కడా కూడా ఖచ్చితంగా ప్రతి సంవత్సరం టారిఫ్ హైక్ చేసి రీపేమెంట్ చేయాలనే కండిషన్ లేదు. డబ్బుల రీపేమెంటే వారికి ప్రధానం. మనం ఎఫిషియెన్సీ పెంచుకుని డబ్బులు కట్టవచ్చు, మనకు వస్తున్న లాసెస్ తగ్గించుకుని డబ్బులు కట్టవచ్చు, ప్రభుత్వపరంగా డబ్బు ఇచ్చి అయినాసరే ఆవిధంగా చేయవచ్చు. అంతేగాని టారిఫ్ హైక్, టారిఫ్ హైక్ అని ప్రతిసారీ అనే విధానం సరైనది కాదు.

SRI ASADUDDIN OWAISI: We will prove it. Otherwise, let the Minister prove it and resign, otherwise, I will resign, If I cannot prove it.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ కె. సుబ్బారాయుడు: ఓవైసీగారూ, మీరు పూర్తిగా, క్లియర్‌గా డాక్యుమెంట్ చూడండి. నేను చాలా క్లియర్‌గా చెప్పాను. మేము ఈరోజు కేవలం ఎ.పి.ఎల్.-1 లోను మాత్రమే తీసుకున్నాము. దానివరకే అగ్రిమెంట్‌లో ఉన్నాము తప్ప 2007, 2008, 2016కు సంబంధించిన అగ్రిమెంట్స్‌లో లేము. మీలో అనుమానాలు ఉండకూడదు, మీకు పూర్తి క్లారిటీ ఉండాలనే ఉద్దేశ్యంతోనే మేము చేసే ఈ ప్రయత్నాలకు మీరు ఆవిధంగా అడ్డురావటం సరికాదు. ఎ.పి. ట్రాన్స్‌కో, ఎ.పి. జెన్‌కో వార్షిక నివేదకలు సభలో పెట్టలేదు, అది సరైన విధానం కాదన్నారు. ఎ.పి. ట్రాన్స్‌కో, ఎ.పి. జెన్‌కోలు కంపెనీ యాక్ట్‌లో ఉన్నాయి. కనుక వాటిని సభలో ఖచ్చితంగా పెట్టాలనే నిబంధన ఎక్కడా లేదనే విషయాన్ని తమరిద్వారా ఓవైసీగారికి తెలియపరుస్తున్నాను.

SRI ASADUDDIN OWAISY: What about Singareni Colleries, Republi Forge?

శ్రీ కె. సుబ్బారాయుడు: రఘువీరారెడ్డిగారు కూడా వరల్డ్ బ్యాంక్ గురించి మాట్లాడారు. మీకు అవగాహన ఉంది. ఎంత డబ్బు అవసరం ఉందో మీకు తెలుసు. ఎందుకంటే మీరు అనంతపురం జిల్లానుండి వచ్చారు కాబట్టి మీకు పూర్తి అవగాహన ఉంటుంది. ఈరోజు ఉన్నటువంటి సిస్టమ్ యాధాతథంగా ఉంటే మనకు సరిపోదని మీకు తెలుసు. మీరు కూడా వరల్డ్‌బ్యాంక్ విషయంలో ఈవిధంగా మాట్లాడటం కరెక్ట్ కాదు. నా మీద మీకు ఉన్నటువంటి ప్రేమతో నా జుట్టు గురించి మీరు మాట్లాడటం జరిగింది. నేనేమీ బాధపడటం లేదు. నేను ఇంత జుట్టు పెంచుకోవటానికి అవకాశం ఉంది, మీకు అవకాశం లేదు. నరసింహయ్యగారు మాట్లాడారు. నేను వెస్ట్‌బెంగాల్‌గురించి మాట్లాడకూడదని అనేక రకాలుగా అనుకున్నాను. వెస్ట్‌బెంగాల్‌లో ఏవిధంగా జరుగుతుందో, ఇక్కడ ఏవిధంగా జరుగుతుందో ఇప్పటికి పదిసార్లపైన చెప్పాను. వెస్ట్‌బెంగాల్‌లో పి.ఎల్.ఎఫ్. పర్సంటేజ్ ఎక్కువ, సుమారు 35% వరకు ఉంది. అగ్రికల్చర్ రేట్స్ మరియు మిగిలిన రేట్స్ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే ఎక్కువగా ఉన్నాయి. ఆ విషయం మీరు గమనించాలి. మేము ఎవరికీ దాసోహం అవ్వాల్సిన పనిలేదు. మేము ఖచ్చితంగా అన్ని కార్యక్రమాలు చేస్తున్నాము. గౌరవసభ్యులు వరల్డ్‌బ్యాంక్ గురించి కొన్ని వివరాలు అడిగారు. నేను వరల్డ్‌బ్యాంక్ విషయంలో ఖచ్చితంగా చెప్పాను. వరల్డ్‌బ్యాంక్ ఏదో సంస్థ కాదు, అదేదో బూచి కాదు. వరల్డ్‌బ్యాంక్‌లో భారతదేశానికి షేర్ ఉన్న విషయాన్ని నేను క్లియర్‌గా చెప్పాను. ఎన్నో ప్రపంచదేశాలకు వరల్డ్‌బ్యాంక్‌లో భాగస్వామ్యం ఉంది. ఆ దేశాల్లో భారతదేశం కూ ఒకటి. మన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కూడా ఒకరు అక్కడ ఉన్నారు. ఆ విషయంలో మీరు ఆందోళన చెందవలసిన అవసరంలేదు. ఆవిధంగా నేను అన్ని రకాల క్లారిఫికేషన్స్ ఇవ్వటం జరిగింది. మంచి హృదయంతో మేము చేస్తున్న ఈ ప్రయత్నానికి మీరం దరూ సహకరించమని గౌరవసభ్యులను కోరుతున్నాను. వరల్డ్‌బ్యాంక్ అగ్రిమెంట్ విషయం చెప్పారు. ఎవరైనా, ఎక్కడైనా తక్కువ వడ్డీకి ఇస్తే మేము తీసుకుంటాము. ఎవరైనా ఇంతకంటే తక్కువ వడ్డీకి ఇస్తారంటే, కండిషన్స్ లేకుండా ఇస్తామంటే లేక వరల్డ్‌బ్యాంక్ వారు పెట్టినటువంటి కండిషన్స్ పెట్టినా సరే ఎ.పి.ఎల్.-1తో దీనిని ఆపి మీరు చెప్పిన చోట తీసుకోవటానికి సిద్ధంగా ఉన్నామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మ.1.30

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మంత్రిగారు మాట్లాడుతూ మేము రేట్లు పెంచుతామని ఎక్కడా అగ్రిమెంట్ కాలేదని అన్నారు. ప్రాజెక్ట్ అగ్రిమెంట్ పేజ్ నంబర్.8లో 404, 405 సెక్షన్లు ఉన్నాయి. వారిని చదువుకోమని చెప్పండి. Appraisal Document in conjuncton with Project Agreement ను చదువుకోమని చెప్పండి. వీరు అంగీకరించిన Appraisal Document అది. రెండు కలిపి చదివితే అర్థమవుతుంది. పేజ్ నంబర్ 23లో under the Heading Financial Projections, it is as follows:

Detailed description of future financial performance of the entities and the assumptions underlying the projections is provided in the Financial Appraisal Report and a summary of financial projections is attached at Annex 5. The aggregate financial projections of the successor entities are driven by : (i) an annual average tariff increase of 12 percent, in the next four years (15 per cent each in the years 2001 and 2002) after which marginal increases would suffice for the companies to meet their financial objectives; (ii) gradual reduction in cross subsidies, to avoid tariff shock ; (iii) state Government support during the transition period (Rs.54 billion in the next four years); (iv) privatization of distribution; (v) efficiency improvements and reduction in T&D losses; and (vi) a comprehensive ten year investment program in transmission and distribution system. రెండూ కలిపి చదివితే ప్రాజెక్ట్ అగ్రిమెంట్‌లోకి ఎంటర్ అయినట్లు ఉంది. 404, 405 సెక్షన్లలో ఉంది. ఎ.పి.ఎల్. -2 ఇంకా తీసుకోలేదని అంటున్నారు. ఆవిధంగా తీసుకోనప్పుడు మీరెందుకు రోల్‌బ్యాక్ చేయలేదని అడుగుతున్నాను. అటువంటప్పుడు భవిష్యత్తులో కూడా పెంచాల్సిన అవసరం లేదు.

శ్రీ కె. సుబ్బారాయుడు: ఆంధ్ర రాష్ట్రంలో మా ప్రభుత్వం ఇప్పటికి 13 సంవత్సరాలు మాత్రమే పాలన చేసింది. 1989 నుండి 1994 వరకు మరియు 1983కు ముందు ఉన్న రోజులకు మరియు మేము పరిపాలన చేసిన రోజులకు కంపేర్ చేసుకోవలసినదిగా గౌరవ మైసూరారెడ్డిగారిని కోరుతున్నాను. మీరు కూడా మంత్రిగా పనిచేశారు, ఎమ్.ఎల్.ఎ.గా ఉన్నారు. మేము అధికారంలో ఉన్న 13 సంవత్సరాల్లో ఏడుసార్లు పెంచితే, మీరు ఆరుసార్లు పెంచారు. ఆనాడు మీకు అన్నీ 50:50 నిష్పత్తిలో ఉన్నాయి. ఇండస్ట్రియల్ కన్‌జంప్షన్ మీకు ఆనాడు 50% ఉంటే డొమెస్టిక్ కన్‌జంప్షన్ 40% ఉంది. ఆవిధంగా రేట్లు ఉండి క్రాస్ సబ్సిడీ అవసరం ఉన్నప్పటికీ ఆనాడు మీరు పెంచారు. వరల్డ్‌బ్యాంక్, ఎ.పి.ఆర్.సి.లు పెంచటం కాదు, ఆనాడు మీరే పెంచారు. మేము సంవత్సరానికి రెండుసార్లు ఎన్నడూ మేము పెంచలేదు. మేము ఈనాడు అతి జాగ్రత్తగా చూసుకుంటూ చిత్తశుద్ధితో పోతున్నాము. కనుక వరల్డ్‌బ్యాంక్ లోన్ గురించి మీరు మాట్లాడటం సరికాదు. మీరు అధికారంలో ఉన్న కాలంలో ఎందుకు పెంచారు? ఆవిధంగా మేము వెళ్లటంలేదు. ఒక మంచి ఉద్దేశ్యంతో వెళుతున్నాము. ఆవిధంగా సమీక్షించుకోవాలని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam, one clarification.

MADAM SPEAKER: Clarifications are over.

Dr. Y.S. RAJASEKHARA REDDY: We want to register our protest. ఎనిమిది కోట్లమంది ఆంధ్రులు చూస్తున్నారు. ప్రజలందరూ పూర్తిగా గమనిస్తున్నారు. ప్రపంచబ్యాంక్‌కు ఏవిధంగా అమ్ముడుపోయారో, ప్రపంచబ్యాంక్ కండిషనాలిటీస్ ఏవిధంగా ఒప్పుకున్నారో, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని వాషింగ్టన్‌లో ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు ఉల్ఫెన్‌సన్‌ముందు ఏవిధంగా తాకట్టుపెట్టారో పూర్తిగా గమనించారు. మీరేది చెప్పినా మరో నాలుగు సంవత్సరాలపాటు తప్పనిసరిగా ప్రపంచబ్యాంక్ తో కుదుర్చుకున్న అగ్రిమెంట్ ప్రకారం రేట్లు పెంచాల్సి వస్తుందనే విషయాన్ని ప్రజలందరూ గమనించారు. ఈవిధంగా ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టినందుకు, ప్రజల నడ్డివిరగ్గొట్టే కార్యక్రమాలు చేస్తున్నందుకు కాంగ్రెస్‌పార్టీ తరపున ఈ రాష్ట్ర ప్రభుత్వ చర్యలను పూర్తిగా నిరసిస్తూ కూర్చుంటున్నాము.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I initiated the debate. I have raised specific questions and I have also mentioned page numbers, paragraphs and sections wherein the Government have meekly surrendered to the World Bank. It is an abject surrender to the World Bank. We would like to know as to what are the conditions? I posed specific questions as to whether next year, there is

going to be hike in power tariff and whether the Government by the year 2003 is going to take off subsidies or not which they have agreed in the Appraisal Document. Madam Speaker, in the Project Agreement they have agreed for 10% returns on equity. The Document shows that A.P.TRANSCO should show 16% returns. Similarly, A.P.GENCO and Distribution Companies should show results. We cannot help to educate the Minister but we can help to increase ignorance, if this is the way the Minister replies. It is very wrong. Madam Speaker, by the year 2007, Rs.47,000 crores burden will be imposed on the people of Andhra Pradesh for taking a loan of Rs.4,500 crores. Because of the non-answering to our specific questions raised, our Party stages a walk out.

(Members of MIM Party Staged a walk out)

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా, గతంలో Appraisal Document మరియు Agreementలు సభముందుకు రాలేదు. సభముందుకు డాక్యుమెంట్స్ వచ్చిన తరువాత వారు ఎన్ని వివరణలు ఇచ్చినప్పటికీ అవి సంతృప్తిపరచలేకపోయాయి. మొత్తం మీరు తెచ్చే ప్రపంచబ్యాంక్ అప్పు, విద్యుత్‌బోర్డ్ పరిస్థితి ప్రజలు చూస్తూనే ఉన్నారు. బోర్డును ప్రైవేట్‌వారికి ఇవ్వబోతున్నారు. ప్రైవేట్‌వారికి ఎందుకు ఇస్తున్నారంటే చెప్పటంలేదు. దీని ప్రకారం వచ్చే సంవత్సరాల్లో ఎలక్ట్రిసిటీ రేట్లు పెంచాలి. పెంచమని అంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. వెస్ట్‌బెంగాల్ విషయం చెబుతున్నారు. మంత్రిగారు చెప్పే విషయాలు, మంత్రిగారి సమాధానం ఒక్కసారి పరిశీలిస్తే వారు సభముందు పెట్టిన Appraisal Document మరియు Agreementల గురించి విశ్లేషించకుండా వేరే విషయాలు మాట్లాడుతూ మొత్తం సభనే తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ చర్యలను మేము నిరసిస్తున్నాము.

మ.1.40

MADAM SPEAKER: Remaining two matters posted under Rule 304 and Rule 74 are postponed. Now the House is adjourned to meet again at 4.30 p.m. today.

(Then the House adjourned at 1.41 p.m. to meet again at 4.30 p.m)

***

[The House reassembled at 4.30 p.m. with the Hon'ble Speaker in the Chair]

## చట్టబద్ధ తీర్మానము
## 2000, భారత విద్యుచ్ఛక్తి (ఆంధ్రప్రదేశ్ సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

SRI K.R. SURESH REDDY: Madam, I beg to move:

"That this House disapproves the Indian Electricity (Andhra Pradesh Amendment) Ordinance, 2000 (A.P.Ordinance No.8 of 2000) promulgated by the Governor on 31st July,2000."

MADAM SPEAKER: Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లులు
## 1. 2000, భారత విద్యుచ్ఛక్తి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు
## (ఎల్.ఎ. బిల్లు 32/2000)

SRI K. SUBBARAYUDU: Madam, I beg to move:

"That the Indian Electricity (Andhra Pradesh Amendment) Bill,2000 be taken into consideration."

MADAM SPEAKER: Motion moved. Discussion.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః ఇంకా నా పేరు చెప్పకముందే మైకు వచ్చేసింది. రెండు ప్రక్కల నుంచి అలాగే ఉంది.

మేడమ్ స్పీకర్ః ఎప్పుడూ అంతే కదా.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః ఎప్పుడూ అలా ఉండాలని కోరుకుంటున్నాము. అధ్యక్షా, ఈ రోజు ఎలక్ట్రిసిటీ మంత్రిగారు ఈ బిల్లు ఎందుకు తీసుకువచ్చారో, మాకైతే అర్థం కావడం లేదు. అధ్యక్షా, ఈ బిల్లును తీసుకొచ్చేముందు డ్రాఫ్ట్ బిల్ అని పెట్టి, అన్ని జిల్లాలకు కూడా అక్కడ ఉన్న కన్స్యూమర్స్‌తో, ప్రజలతో వారి సూచనలు, సలహాలు తీసుకోవడానికి సమావేశం ఏర్పాటు చేయమని డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్‌కు చెప్పడం జరిగింది. అన్ని జిల్లాలలో జిల్లా అధికారులు, ఈ డ్రాఫ్ట్ బిల్ మీద డిస్కషన్‌కు, వారి సలహాలు తీసుకోవడానికి చాలా కష్టపడ్డారు. కాని జరిగిందేమిటంటే, ఏ జిల్లాలో కూడా వినియోగదారులు కాని, ప్రజలు కాని దానిలో భాగస్వాములు కాలేదు. వాళ్లు ఇన్‌టోటో దీనిని వ్యతిరేకిస్తూ, డ్రాఫ్ట్ బిల్‌ను బాయ్‌కాట్ చేయడం జరిగింది. ఎప్పుడు అయితే వీళ్లు ప్రజల అభిప్రాయ సేకరణ కోసమై, వారి సలహాల కోసమై పంపారో, అన్ని జిల్లాలలో బాయ్‌కాట్ చేసినప్పుడు, ఈ

బిల్ అవసరం లేదు, అన్నప్పుడు, ఈ ప్రభుత్వం ప్రజలయొక్క నాడిని బట్టి, ఈ బిల్‌ను ఖచ్చితంగా ఉపసంహరించుకుంటారని అనుకున్నాను. కాని దానికి విరుద్ధముగా ఈ బిల్ తెచ్చారు. ఒకటి క్లారిఫై చేయదలచుకున్నాను. కాంగ్రెస్ పార్టీ తరపున మా అభిప్రాయం ఏమంటే, ఈ రోజు పిల్‌ఫరేజ్ ఏదైతే జరుగుతుందో, దానిని పూర్తిగా అరికట్టాలి. దానిని అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని రెండవ ఆర్గ్యుమెంటుకు తావు లేకుండా దీనిని పూర్తిగా ఏకీభవిస్తున్నాము. అలా అని నల్ల చట్టాలను తీసుకువస్తే దానిని మేము అంగీకరించడానికి తయారుగా లేము.

(అంతరాయం)

మీకు తెలుపు కనపడదు, నలుపుకనపడదు, మీకు పచ్చదే కనపడుతుంది. అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్‌ను తీసుకువస్తూ ఉద్దేశ్యాలు, కారణాలు చెప్పారు. ఎంత నిస్సహాయతతో ఉందో ఈ ప్రభుత్వం . విద్యుత్ చౌర్యం మూలంగా ఆంధ్రప్రదేశ్ రాజ్య విద్యుచ్ఛక్తి బోర్డు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో యొక్క ఆర్థిక పరిస్థితి గణనీయంగా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. చాలాకాలంగా పట్టణ ప్రాంతాలలోను, గ్రామీణ ప్రాంతాలలోను విద్యుత్ చౌర్యం విచ్చలవిడిగా జరుగుతోంది. ఈ బెడదను రూపుమాపడానికి ఎంత ప్రయత్నించినా పెద్దగా ఫలితం కనిపించుటలేదు. అందువల్ల విద్యుత్ చౌర్యపు బెడదను అరికట్టడానికి ప్రస్తుతమున్న భారత విద్యుచ్ఛక్తి చట్టం 1910ని తగువిధంగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పిల్‌ఫరేజ్ ఎక్కడైనా జరిగితే దాని మీద చర్యలు తీసుకోవడానికి ఆల్‌రెడీ మీ దగ్గర ఆయుధాలు ఉన్నాయి. వీటిని పూర్తిగా ఉపయోగించారా? మీ దగ్గర ఉన్న అవకాశాలన్నిటిని ఎగ్జాస్ట్ చేశారా? వారు చెబుతారు, వీరు తెచ్చిన మార్పులలో వెయ్యి రూపాయలకు తక్కువ కాకుండా జరిమానా ఉంటే,గతంలో దానిని ఐదువేలకు పెంచారు. ఇప్పుడు దానిని ఐదు వేల నుంచి యాభైవేలకు తెస్తున్నారు. గతంలో మూడు మాసాలకు తక్కువ కాకుండా పనిష్‌మెంట్ ఉంటే ఇప్పుడు దానిని ఐదు సంవత్సరాల వరకు తెచ్చారు. ఒకవేళ ఎక్కడైనా పిల్‌ఫరేజ్ జరిగితే రెండు సంవత్సరాల కాలం వరకు మరల సర్వీసు ఇవ్వడం నిషేధించబడుతుందన్నారు. ఇదంతా ప్రజల మేలుకోసమేనని అంటున్నారు. దీనిని ఆమోదించమని మా ముందు పెట్టారు. ప్రత్యేక ట్రిబ్యునల్ అని వీరంటున్నారు. ట్రిబ్యునల్ ఎక్కడ పెడుతున్నారు? ఏ స్థాయిలో పెడుతున్నారని అనేది ఎక్కడా నిర్దేశించ లేదు. ఇట్ ఈజ్ వెరీ యాంబిగ్యువస్. ఏదైతే రాజ్య ప్రభుత్వం ఆయా చోట్ల విహదపరచినట్టు మార్గదర్శక సూత్రాలను అనుసరించి వర్తించి టారిఫ్ రేటును మూడు రెట్లు ప్రాతిపదికగా 12 మాసాలుగా నిర్ధారించి సమానమైన పరిమాణం కంటే తక్కువ ఉండరాదని, పన్నెండు నెలల కంటే తక్కువ ఉండవద్దు. రెండు నెలలు క్రింద సర్వీసు తీసుకున్నా, పన్నెండు నెలలు, మూడు రెట్లు వసూలు చేస్తున్నారు. ఇది ఎంతవరకు న్యాయమో అర్థం కావడం లేదు. ఈ ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయండి. దానిలో డిస్క్రిషన్ పెట్టుకున్నారు. సిటింగ్ జడ్జ్ కావచ్చు లేక రిటైర్ అయిన వారు కావచ్చు. రెండు రకాల నిర్దేశాలుగా ఉండడం ఎందుకు? ఏదో ఒకటి పెట్టండి. రిటైర్ అయిన వారు కూడా ఎందుకు మీకు? పూర్తిగా మీరే కన్విన్స్ కాలేదు. ఈ చట్టం తెచ్చేటప్పుడు ఇక్కడ నష్ట పరిహారం మందు నిర్ణయించినప్పుడు సహ న్యాయసూత్రాలకు అసంగతం కాకుండా ఉండిపోయే ఈ చట్టపు ఇతర నిబంధనలకు లోబడి తనదైన స్వంత ప్రక్రియను అనుసరించవచ్చు. అలాంటి పరిస్థితులలో ఈ చట్టం ఎందుకు? జడ్జిలకు సంబందించి పారామీటర్సు లేవా? మీకు కావలసిన ఎక్స్ జడ్జిని పెట్టుకొని మీరు సొంత నిర్ణయాలు ఇవ్వవచ్చు. ప్రజలు పంపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించ వద్దని చెబుతున్నాను. ఎవడినో పెట్టుకొని..........

సా. 4.40

మేడమ్ స్పీకర్‌: మీరు చెప్పేటప్పుడు ఎవరో అనండి, ఎవడో అనడం మంచిది కాదు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః భారతదేశంలో ఏదైనా న్యాయస్థానం తన సమక్షంలో ఏదైనా పిర్యాదు దృష్ట్యా కారణాలు చెప్పబడనపుడు నిస్సారం అయింది,అందువల్ల ఇక్కడ విశదీకరించడం జరిగిందని అన్నారు. కానీ, ఈ విషయంలో ప్రభుత్వం ప్రజలను సంప్రదించకుండానే పారామీటర్స్ ఫిక్స్ చేశారు. మీకు కావలసిన వారిని తీసుకోదలచుకుంటే ఇవన్నీ ఎందుకు? ఇదెందుకు పెట్టుకున్నారు? మాకర్థం కావడం లేదు. ఇంకొకటి, భారత అత్యున్నత న్యాయస్థాన నిర్ణయం అంతిమమై ఉండవలెను. లేదంటే ఎవరైనా ఒప్పుకుంటారా? నో అప్పీల్ అన్నారు. ఇలాంటి పరిస్థితులలో జ్యుడీషియరీలో హైకోర్టు ఎందుకు? సుప్రీంకోర్టు ఎందుకు? ఇంతకంటే అన్యాయం ఏమైనా ఉందా?

శ్రీ వై.రామకృష్ణుడుః క్లాజ్ 30 యాక్ట్‌లో ఉంటుంది. ఇది స్పెషల్ కోర్టు పెట్టాలని ఉద్దేశ్యంతో పెట్టాము. స్పెషల్ కోర్టుకు డిస్ట్రిక్ట్ జడ్జికి ఉండే అన్ని అధికారాలు ఇస్తారు. ఆర్టికల్స్ 226 మరియు 32 క్రింద హైకోర్టు, సుప్రీంకోర్టుకు అధికారం ఉంటుంది. దానిని ఎవరూ తీసివేయలేరు. ఇది స్పెషల్ కోర్టు జ్యూరిస్‌డిక్షన్ కాబట్టి ఆర్టికల్ 226 ప్రకారం ఉంటుంది.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అయామ్ వెరీ హ్యాపీ. అప్పీల్ చేసుకోవచ్చు అన్నారు. కాకపోతే ఆ క్లాజ్‌ని తొలగిస్తే వి విల్ బి హ్యాపి. అప్పీల్ చేసుకోవడానికి అవకాశం లేదనే క్లాజ్ మంత్రిగారు చూడలేదేమో? గౌరవ మంత్రి సుబ్బారాయుడుగారు చదివి ఉంటారనుకొంటాను . లేకపోతే అధికారులు తయారు చేసిందా?

శ్రీ వై.రామకృష్ణుడుః సివిల్ కోర్టు జ్యూరిస్‌డిక్షన్ స్పెషల్ కోర్టులో పెట్టాము . కాబట్టి అంతవరకు ఉంటుంది. దానిని ఎవరూ తీసివేయలేరు.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః మరెందుకు వ్రాశారు? అనవసరం అన్నప్పుడు ఇది వ్రాయవలసిన అవసరమేమిటి? ఆఫీసర్స్ వ్రాస్తే పెట్టినట్టు ఉంది. స్వంత బుర్రతో చేసినట్టు లేదు. ఇది నాకనిపిస్తుంది, ఈ ప్రభుత్వం చేతకానితనానికి ఈ బిల్లు ప్రతిబింబమా అని? మీకు చాలా క్లియర్‌గా చెబుతున్నాము. ఒకయూనిట్ కూడా పిల్‌ఫరేజ్ కావడానికి వీలు లేదు. ఖచ్చితంగా వసూలు చేయాలి అనే దాని కోసం చెబుతున్నాము. ఉన్న చటాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోలేనప్పుడు తెచ్చిన సవరణ వల్ల ఫలితం ఉంటుందా? దొంగతనానికి అవకాశం ఇస్తే కదా దొంగతనం చేసేది? నీవు ఎందుకు దొంగతనానికి అవకాశం ఇస్తున్నావని అడుగుతున్నాను. ప్రభుత్వం దగ్గర రెండు లక్షలకు మించి కనెక్షన్ అప్లికేషన్సు పెండింగులో ఉన్నాయి. దాదాపు నాలుగు లక్షల మంది రాయలసీమ ప్రాంతంలో బోర్ వెల్స్ వేశారు. మోటారు ఫిక్స్ చేసుకున్నారు. లక్షరూపాయలు పైన పెట్టుబడి పెట్టారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి రైతులు ఉన్న గంగలవాయిపాలెం అనే గ్రామం ఉంది. రంగడు అనే అతనికి నాలుగు ఎకరాలుంటే రెండెకరాల భూమిని అమ్మి బోర్‌వెల్ వేసుకొని మోటారు ఫిక్స్ చేసుకొని అప్లికేషన్ పెడితే, ఇంతవరకు ఏమి లేదు. మీరు కనెక్షన్ ఇవ్వలేదు. మూడు సంవత్సరాలు అయింది. క్విక్ అండ్ క్వాలిటీ సర్వీసెస్ అని మీరు ఎందుకు అంటున్నారు? మీరు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ చట్టం వినియోగదారునికి ఏమి వెసులుబాటు ఇచ్చిందో తెలియటం లేదు. ఈ రోజు మనందరికి ఇంక్లూడింగ్ స్పీకర్‌గారికి గ్రౌండ్ రియాలిటీస్ తెలుసు.
సా.4.50

ఈరోజు ఏ విధంగా ఈ తెఫ్ట్ జరుగుతోంది అనేది చూస్తే, ఎవరూ కూడా ధైర్యంగా డిపార్ట్‌మెంట్‌కు తెలియకుండా, ఏ ఒక్క సర్వీసు కూడా లాక్కునే పరిస్థితి, ఏ ఒక్క వైర్ కూడా కన్స్యూమర్ తీసుకునే పరిస్థితి లేదు. అక్కడ గల లైన్‌మెన్, ఇంజనీర్ లేదా ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులు, వెయ్యి రూపాయలో, రెండు వేలో, అయిదు వేలో లంచంగా తీసుకుని, కనెక్షన్ తీసుకుంటారు. దాని

వల్ల ప్రభుత్వానికి రాబడి రావడం లేదు కానీ వినియోగదారులు మాత్రం ఏ మాత్రం తక్కువ లేకుండా లంచాల రూపంగా ఇస్తున్నారు. దానిని ప్రోత్సహిస్తున్నది ప్రభుత్వం కాదా? దానిని ఈ చట్టంలో ఎందుకు తీసుకురాలేదు? ఎవరైతే దీనికి సహకరిస్తున్నారో, ఎవరయితే అధికారులు ఇన్‌వాల్వ్ అయినారో, వారి మీద ఏం చర్య తీసుకోవాలని అనుకున్నారు? ఇంత వరకూ ఎంత మంది మీద చర్యలు తీసుకున్నారు? ఈ చట్టం లేకపోతే చర్యలు తీసుకోడానికి అవకాశం లేదా? ఎంత మంది మీద చర్య తీసుకున్నారు?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః ఉంది, చూడమనండి.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః వారు హోంవర్క్ సరిగ్గా చెయ్యలేదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః చదివాను. థాంక్యూ వెరీమచ్. నేను ఒకటి అడుగుతున్నాను. ఈ రోజు ప్రభుత్వం వద్ద ఒక చట్టం యథాతథంగా ఉంది. చర్యలు తీసుకునే హక్కు దాని ప్రకారం ఉంది. నేను అడుగుతున్నాను. ఈ రోజు 42 శాతం లైన్ లాస్ అనో, తెఫ్ట్ అనో అంటున్నారు. టి.ఎన్డ్.డి లాస్ అంటున్నారు. ఇంత వరకూ ఎన్ని కేసులను బుక్ చేశారు? బుక్ చేసిన కేసులలో ఎంత మొత్తం ఉంది? 42 శాతం లాస్ అంటున్నారే, లీకేజికి సంబంధించి ఎన్ని కేసులు పెట్టారు? చెప్పమనండి. ఎన్ని యూనిట్స్ తెఫ్ట్ అయినాయి? ఎంత శాతం, 40 శాతమా, 50 శాతమా లేక 10 శాతమా, 5 శాతమా? ఫిగర్స్‌తో చెప్పమనండి. కనీసం 5 శాతం కూడా ఉండదు. అంటే కేసులే పెట్టలేదు. ఆ ప్రయత్నమే చెయ్యలేదు. క్రొత్త క్రొత్త చట్టాలు ఎందుకు తేవాలో నాకు అర్థం కావడం లేదు. ఫాల్టీ మీటర్స్ ఉన్నాయి. ఇంతకు ముందు ఒక తెలుగుదేశం సభ్యులు, పేరు గుర్తు లేదు కానీ అన్నారు. ఫాల్టీ మీటర్లు ఉన్నాయని అన్నారు. వారి మీద కూడా ఈ నల్ల చట్టాన్ని ఉపయోగిస్తారా? ముందు ప్రయోగిస్తారు. తరువాత వారు డిపార్ట్‌మెంట్ చుట్టూ తిరగాలి. ఇది ఎంత వరకూ సమంజసం? ఇది ప్రాస్పెక్టివా, రెట్రాస్పెక్టివా తెలీదు. అది కూడా క్లారిఫై చెయ్యాలి. నేను అంటున్నాను, ఈ చట్టం సామాన్య మానవులకేనా? విజయవాడలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు జరిపారు. పత్రికలు అన్నీ గగ్గోలు పెట్టేవరకూ, రాజకీయపార్టీలన్నీ ప్రశ్నించే వరకూ బిల్లు కట్టలేదే? ఎందుకు కట్టలేదు? ఈ రోజు కోట్ల రూపాయల ఆస్థులు చేసుకుంటున్నారు పార్టీకి. చేసుకోమనండి, మాకేం అభ్యంతరం లేదు. న్యాయసమ్మతంగా చేసుకోండి. కానీ మహానాడు మీటింగ్‌కు పెట్టిన దానికి బిల్లు చెల్లించలేదేం? తరువాత వత్తిడి వస్తే కానీ చెల్లించలేదే. అది కూడా పూర్తిగా కట్టలేదే. మరి ఎవరి మీద ఈ చట్టాన్ని రుద్దాలని అనుకుంటున్నారు? చివరకు ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రిగారు నాలుగు, అయిదు సంవత్సరాల నుంచి తనకు గల వ్యవసాయ భూములకు గల విద్యుత్ బిల్లులు చెల్లించలేదే. అంటే ఈ చట్టం పెద్దవారికి కాదు, చిన్న వారికే అనే రకంగా ఉంది. న్యాయం ముందు అంతా సమానమేనని అంటారే. నాకు అర్థం కావడం లేదు. హెరిటేజ్‌కు బిల్లులు చెల్లించలేదు. చివరకు హైదరాబాదు నడిబొడ్డులో గల తెలుగుదేశం పార్టీకి చెందిన ఎం .పి గారి హోటల్‌లో పెద్దమొత్తంలో పిల్‌ఫ్రేజ్ జరిగితే, దానికి మినహాయింపు ఇచ్చారు. వారే సంతకాలు పెట్టారు. అతను పెద్దవాడని, కోటీశ్వరుడని అనే కదా? కోటీశ్వరులు దొంగతనం చెయ్యవచ్చా? ఇదెంత వరకూ న్యాయం అనేది ఆలోచించాలి. తెలుగు దేశం పార్టీకి చెందిన సిట్టింగ్ ఎం .పి దొంగతనం చెయ్యవచ్చు. తప్పు లేదు. చేసిన దొంగతనాన్ని మళ్లీ వెరిఫై అయిన తరువాత అతనికి మినహాయింపు కూడా ఇవ్వవచ్చు. ఇది న్యాయసమ్మతం . ఈ విధమైన చట్టాన్ని తీసుకువస్తే, దీనిని మమ్మల్ని ఆమోదించమంటే ఏ విధంగా ఆమోదించాలి? ఒకటి అడుగుతున్నాను. ఈ సభలో గల నా ఆడపడుచులకు క్షమాపణలతో, ఒక సామెత చెబుతూ ఉంటారు. ★★** అని అంటారు.

** Expunged as ordered by the Chair

(అంతరాయం)

ఇప్పుడున్న చట్టాన్ని ఉపయోగించడానికి గతి లేదు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా శాసన సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఛైర్మన్ః వారు చెప్పిన సామెత రికార్డులోకి పోదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః నేను చెబుతున్నాను. వారి అంతరాత్మను ప్రశ్నించుకోమనండి. నేను ఇండివిడ్యువల్స్‌ను అనడం లేదు. చట్టంలో ఉందా, లేదా? వెయ్యి రూపాయల వరకూ జరిమానా వెయ్యవచ్చు. ఎంత మంది మీద వేశారు చెప్పండి. ఎవరూ దీనికి అడ్డం రాలేదే?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్ః వారు చెప్పిన సామెత డిలీట్ చేశాను. ప్లీజ్ కూర్చోండి. రఘువీరారెడ్డిగారూ అటువంటి పదాలు వాడకుండా చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః నేను కరెక్ట్ చేసుకుంటాను. మా ఆసక్తి ప్రజలను ఏ విధంగా ప్రొటెక్ట్ చెయ్యాలనేదే. ఈ నల్ల చట్టం కబంధ హస్తాల నుండి తప్పించాలనేదే. ఆ తపనే తప్ప అంతకంటే ఏమీ లేదు.

ఛైర్మన్ః ఎలక్ట్రిసిటీ గురించి వారం రోజులుగా మాట్లాడుతున్నాము. సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ కండి. పెనాల్టీ విషయం మాట్లాడండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః దానికే వస్తున్నాను. 1000 రూపాయలు పెనాల్టీ వెయ్యవచ్చు. మనకు ముందే ఉంది. ఎక్కడయినా దొంగతనంగా వాడుతుంటే, వెయ్యవచ్చని గత చట్టంలోనే ఉంది. ఎంత మంది మీద జరిమానా వేశారు? మంత్రిగారు వినాలి. ఎంత మంది మీద కేసులు పెట్టారు? మూడు నెలల కారాగార శిక్ష వెయ్యవచ్చును. ఇది కూడా ఆల్‌రెడీ ఉంది. ఎంత మంది మీద ఆ ప్రకారం శిక్షలు విధించారు? చెప్పమనండి.

సా.5.00

మీ ఆనెస్టీ, మీ ఇంటెగ్రిటీ, మీరు చేస్తున్న ఎఫెర్ట్స్ ఏమిటో చెప్పండి. మీ ఎఫిషియన్సీ ప్రజానీకానికి తెలియనివ్వండి. నిజంగా మీరు అంటున్నారు 42 శాతం అని. అందులో థెఫ్ట్ మినిమమ్ 25 శాతం ఉంది అంటున్నారు. ఒక శాతం సేవ్ చేయగలిగితే రు.70 కోట్లు ఈ రోజు ఆదా అవుతుంది అంటున్నారు. నిజంగా మీరు ఆ కమిట్‌మెంట్ ఉండి ఉంటే, ఉంటే ఎంత కరక్టుగా చర్యలు తీసుకున్నారు? ఎన్ని కేసులు తీసుకున్నారు.

CHAIRMAN:- On this small Bill, you should not discuss this long.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- వాటిని అమలు చేయని వారు దీనిని ఏమి అమలు చేస్తారు? Where is the guarantee?

ఈ చట్టంలో పిల్ఫరేజ్ జరగలేదు. చట్టంలో ఉన్న లొసుగుల వలక. పిల్ఫరేజ్ పెరగడం లేదు. చట్టంలో ఉన్న లొసుగుల వల్ల దొంగతనం జరగడం లేదు. కేవలం మీ అసమర్థత వల్ల, మీ అవినీతి వల్ల పెరుగుతోంది. దొంగతనం చేసే వారు చేస్తూనే ఉన్నారు. ఈ బిల్లులు కట్టేవారి జేబులు కత్తిరిస్తూనే ఉన్నారు. వారి భారం పెంచుతూనే ఉన్నారు.

చైర్మన్:- ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి. Already you have taken half an hour.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- ఇప్పుడే ఒక లెటరు వచ్చింది. ఐ విల్ రీడ్ ఔట్. " మహారాజశ్రీ, ఎ.పి. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకులు, రాజశేఖర రెడ్డి గారి దివ్య సముఖమునకు – ఒంగోలు పట్టణంలోని 15 వ వార్డుకు సంబంధించిన (కమ్మపాలెం) శ్రీమతి పాలినేని సీతారామమ్మ (తెలుగు దేశం పార్టీ అభిమానురాలు) వ్రాసుకున్న అర్జీ. అయ్యా నేను చాలా బీదరాలను. గతంలో మాకు కరెంటు ఛార్జీలు చాలా తక్కువగా వచ్చేవి. కానీ ప్రస్తుతం రు.2771 లు వచ్చినవి. ఈ పరిస్థితులలో ఏమి చేయాలో తెలియక సంబంధించిన శాఖ వారికి ఒక అర్జీ, తమరికి ఒక అర్జీ పెట్టుకొనుచున్నాను. కావున దయచేసి ఈ బీదరాలకు సహకరించవలసినదిగా నా ప్రార్థన. ఆ లెటరు, బిల్స్ అన్నీ మీకు పంపిస్తాను. మా లీడర్ గారికి వస్తే అవి గవర్నమెంట్‌కు పంపించాలి కదా: నెల క్రితం 84 యూనిట్స్ వస్తే ఆ మీటర్‌కు ఏమి పూనకం వచ్చిందో మాకు తెలియదు కానీ ఇప్పుడు 774 యూనిట్లు వచ్చింది. గత రెండు, మూడు సంవత్సరాలుగా అంతే వచ్చింది. ఒక్క సారిగా ఇది పదింతలు స్పీడ్ అయిపోయింది. ఈ చట్టానికి, ఈ ప్రభుత్వానికి ఎంత స్పీడ్ ఉందోఈ హైటెక్ ప్రభుత్వంలో ఇంత స్పీడుగా నడుస్తున్నది. ఈ స్మార్ట్ గవర్నమెంట్‌లో దయచేసి చూడండి.

ఫైనల్‌గా నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. మేము స్టాట్యూటరీ రిజల్యూషన్ మూవ్ చేశాము. ఇప్పటికైనా విశాలమైన హృదయంతో ఆలోచన చేయండి. మా రిజల్యూషన్ సురేష్ రెడ్డి గారు ఏదైతే మూవ్ చేశారో దానిని అంగీకరించండి. మేము మీకు ఎంత సహకరించాలో అంతా సహకరిస్తాము. మీరు చేయండి. అందువల్ల ఇప్పుడు మీరు పెట్టిన చట్టాన్ని దయచేసి ఉపసంహరించుకోండి. మీరు ఎందుకు కక్ష కట్టారో నాకు అర్థం కావడం లేదు. ప్రజలంటే వీరికి ఎలర్జీ వచ్చింది. ప్రజలకు ఎన్ని వాతలు పెట్టాలో అన్ని పెడుతున్నారు. నెత్తినుంచి బొటనవేలు వరకు వాతలు పెట్టడమే వీరి పనిగా పెట్టుకున్నారు. ఈ నల్ల చట్టాన్ని ఈ పనికి మాలిన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. హరిబాబు:- అధ్యక్షా, ఈ రోజున విద్యుత్ చౌర్యాన్ని, అక్రమ వాడకాన్ని అరికట్టడం కోసం, అందులో పట్టుబడ్డ నిందుతులను శిక్షించడం కోసం, ప్రత్యేక న్యాయస్థానాలను, ప్రత్యేక ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేసేందుకు సభ ముందుకు తెచ్చిన బిల్లు పైన చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు విద్యుత్ చౌర్యాన్ని గురించి కాని, దాని వల్ల కలుగుతున్న నష్టాల గురించి కానీ మనం పదే పదే మరలా పునరావృతం చేసుకోవలసిన అవసరం లేదని భావించినప్పుడు ఒకటి రెండు విషయాలు సభ దృష్టికి తీసుకు రావలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్‌లో బిల్లులో చెప్పారు. చౌర్యం అన్నది ప్రమాదకరమైన అంశంగా మారింది. దీనిని అరికట్టడంలో ఎ.పి ట్రాన్స్‌కో విఫలం అవుతోంది. మేము అరికట్టలేకపోతున్నాము అనే విషయాన్ని స్టేట్‌మెంట్ అండ్ ఆబ్జెక్ట్స్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. ఇది ఎందుకు అరికట్టలేకపోతున్నారు? అరికట్టలేకపోవడం అన్నది ఇలాంటి న్యాయస్థానాలు లేకపోవడం మూలాన అరికట్టలేకపోతున్నామా, ట్రిబ్యునల్స్ లేకపోవడం మూలాన అరికట్టలేకపోతున్నామా, లేకపోతే 5 సంవత్సరాల జైలు పడుతుంది అనే భయం లేక అరికట్టలేక పోతున్నామా? రు.50 వేలు పెనాల్టీ పడుతుంది, మీ జేబుల్లో నుంచి కట్టవలసి వస్తుంది అనే భయం లేకపోవడం మూలాన చౌర్యాన్ని అరికట్టలేక పోతున్నామా? ఈ విషయాలన్నీ కొంతమటుకు ఆలోచించ వలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. చౌర్యానికి గల కారణాలు ఏమిటి? ఆ కారణాలను మనం ఏ విధంగా చర్యలు తీసుకుంటే అరికట్టగలమో ఆలోచించి , చేయవలసిన అవసరం ఉంది. కాని చట్టాన్ని తేవడానికి అయితే నేను వ్యతిరేకిని కాను కానీ ఈ చట్టం తేవడం

మూలాన అరికట్టగలుగుతాము అంటే చాలా తప్పు అని నేను మనవి చేస్తున్నాను. మీరు భయపెట్టినా కాని, పెనాల్టీ పెంచినా కానీ లేకపోతే మరొక విధంగా కానీ మోరల్‌గా దానిలో పని చేసి మేము అరికట్టగలము అని ఆలోచిస్తున్నారు కానీ దీనికి ప్రధానమైన సమస్య ప్రభుత్వం సరిగా అవగాహనతో ఆలోచన చేయడం లేదు అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ చట్టంలో చౌర్యాన్ని గురించి మాట్లాడారు కానీ ఎ.పి ట్రాన్స్‌కో కానీ, విద్యుత్ డాక్యుమెంట్స్‌లో కానీ ఎక్కడా కూడా చౌర్యాన్ని గురించి ఒక్క మాట చూడలేదు. 39 శాతం ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ జరుగుతున్నాయి, కమర్షియల్ లాసెస్ జరుగుతున్నాయి అని ఇప్పటి వరకు చెప్పారు తప్ప ఈ 39 శాతంలో విద్యుత్ చౌర్యం ఉంది అనే మాట ప్రభుత్వం దగ్గర నుంచి ఈ బిల్లులో తెచ్చేవరకు నేను వినలేదు. మారు పేరు కాదు. వాణిజ్య నష్టానికి ముద్దు పేరు విద్యుత్ చౌర్యం అని నేను మనవి చేస్తున్నాను. అయితే ప్రప్రథమంగా ఈ ప్రభుత్వం విద్యుత్ చౌర్యం జరుగుతున్నది. మేము అరికట్టలేకపోతున్నాము, ఈ ట్రిబ్యునల్స్, న్యాయస్థానాలు మరింత తీసుకు రావడం ద్వారా మనం అరికట్టడం ద్వారా ప్రయత్నం చేస్తాము అని ఒప్పుకున్నందుకు ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ఈ విధంగా మేము చర్యలు తీసుకోవాలి మనం విద్యుత్ చౌర్యం అరికట్టలేకపోతే ఈ రోజున ఏదైతే విద్యుత్ ఉత్పాదన ఎంత ఖర్చు అవుతుందో ఆ ఖర్చును మనం వినియోగ దారుల నుంచి రాబట్టలేకపోతున్నాము అందువల్ల ధరలు పెంచవలసిన పరిస్థితి వస్తున్నది అని భావిస్తున్నామో ఆ ధరల పెరుగుదలను తప్పనిసరిగా తగ్గించాలి అంటే, అదుపు చేయాలంటే చౌర్యాన్ని అరికట్టడానికి ఇది ఒక్కటే మార్గం కాదు. ఇతర మార్గాలు ఉన్నాయి. ఇది కూడా ప్రధానమైన మార్గం. ట్రాన్స్మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 17 నుంచి 18 శాతం సరాసరి ఉంటాయని చెబుతున్నప్పటికీ కమర్షియల్ లాసెస్ అదే విద్యుత్ చౌర్యాన్ని కూడా కలుపుకుంటే 39 శాతం అవుతుంది. అది 21 శాతం విద్యుత్ చౌర్యం అవుతుంది అన్న విషయాన్ని స్పష్టంగా ఎక్కడా కూడా అంగీకరించిన విషయం మనం చూడలేదు.

సా.5.10

21 శాతం విద్యుత్ చౌర్యం జరుగుతుందని మనం లెక్కలు తేల్చగలుగుతున్నాము. ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ యావరేజ్‌న 17 నుండి 18 శాతం వరకు వున్నాయంటున్నాము. విద్యుత్ చౌర్యం మూలంగా ఈ లాసెస్ 31 శాతం వున్నాయని క్వాంటిఫై చేయగలుగుతున్నాము . దీనికి మార్గం వుందా? ఇది ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఈ విద్యుత్ చౌర్యానికి కొంతవరకు మన విధానాలు కూడా ఉపకరిస్తున్నాయని మనవి చేస్తున్నాను. ఈరోజు స్పష్టంగా చెబుతున్నాను. లక్షలాదిమంది వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ కోసం దరఖాస్తులు పెట్టుకొని కనెక్షన్స్ కొరకు ఎదురు చూస్తున్నట్లుగా మిత్రులు చెప్పారు. న్యాయబద్ధంగా విద్యుత్ కనెక్షన్‌యివ్వండి . నాకు మోటర్ వుంది . కట్టవలసిన డిపాజిట్‌కడుతున్నాను అంటే కనెక్షన్ యిచ్చే పరిస్థితిలో లేము. వీరికి విద్యుత్ కనెక్షన్ దొరుకుతుందా? దొంగతనంగా కరెంట్ వైర్స్ మీద రాడ్స్ వేసుకొని దొంగతనంగా విద్యుత్ కనెక్షన్ తీసుకొని పని చేసుకుంటే ప్రభుత్వం రెగ్యులరైజేషన్ పేరుతో యిస్తున్నామని చెబుతున్నారు. న్యాయబద్ధంగా కనెక్షన్ కొరకు దరఖాస్తు చేసిన రైతుకు విద్యుత్ కనెక్షన్ యివ్వలేకపోతున్నాము. మనమే రైతును దొంగతనం చేయండని ప్రేరేపిస్తున్నాము. నేను ఈ విషయం ప్రభుత్వ దృష్టికి స్పష్టంగా తీసుకువస్తున్నాను. న్యాయబద్ధంగా కనెక్షన్ కోసం డబ్బు కట్టిన వారికి , దరఖాస్తు చేసిన వారికి యివ్వగలిగిన రోజు రైతు దొంగతనానికి పాల్పడడు. ఆ విషయాలు మరచిపోయి దొంగతనానికి ప్రేరేపించినప్పుడు దొంగతనం చేయకుండా ఎలా వుంటారు? వారి అవసరాలు వారిని ఒకవైపు నెట్టుతూ వుంటే , మోటర్ కోసం డిమాండ్ డ్రాఫ్ట్ కడితే ఏదో ఒక వంకతో కనెక్షన్ యివ్వకపోతే పంట నష్టపోకుండా వుండడం కోసం రైతు అనాథరైజ్డ్‌గా వాడుకోక ఏమి చేస్తాడు? మనం అవలంబించే విధానంలోనే inbuilt promotion of theft of energy వుంది. దీన్ని సవరించవలసిన అవసరం వుంది. ఈరోజు ఫాల్టీ మీటర్స్ అనేది ప్రముఖ బెడద. విద్యుత్‌కు సంబంధించిన 304 మీద మాట్లాడినప్పుడు నేను చెప్పాను. మీటర్స్ ఏవి కూడా సరిగా పని చేయడం లేదు. మా ఇంట్లోని మీటర్‌ను మార్చవలసిందిగా రెండు సంవత్సరాల కాలంలో నాలుగుసార్లు దరఖాస్తు చేసుకున్నాను. రేట్లు తక్కువగా వున్నప్పుడు మా మీటర్ స్లోగా తిరిగింది. రేట్లు పెరిగిన తరువాత మీటర్ ఫాస్ట్‌గా తిరుగుతోంది అధ్యక్షా. ఎందుకు చెబుతున్నానంటే ఈరోజు ఇంట్లో వున్న మీటర్స్ కానివ్వండి, వాణిజ్య సంస్థల్లో వున్న మీటర్లు కానీయండి స్లోగా తిరుగుతున్నాయి, లేదా ఫాస్ట్‌గా

తిరుగుతున్నాయి తప్ప సరిగా తిరగడం లేదు. నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. మీరు చేస్తున్న కరెంట్ సరఫరాకు సంబంధించి సరిగా మీటర్స్ అమర్చరు. మీటర్స్ సరిగా పనిచేస్తున్నాయో లేదో విచారించి సరిచేసే వ్యవస్థ మన దగ్గర ఈరోజు లేదు. ఆ వ్యవస్థను ఏర్పాటు చేసే పరిస్థితిలో ఈరోజు ట్రాన్స్‌కో, డిస్కోస్ వున్నాయా అనేది ఆలోచించవలసిన అవసరం వుంది. ఈరోజు అనేకమంది చెప్పారు. దొంగతనంగా కరెంట్ వాడుతున్న వారు క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకుంటే రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. రెగ్యులరైజ్ చేయండని దరఖాస్తు పెట్టుకున్న వారు మీటర్ అమర్చి వాడుకోకపోతే వాడుకున్న కరెంట్‌కు డబ్బు కట్టమని అడిగే పరిస్థితి లేదు. మీటర్లను సమకూర్చే అవకాశం లేకపోవడం వల్ల , డబ్బు కడతాము రెగ్యులరైజ్ చేయండని అడిగినా , లక్షల కొలది అప్లికేషన్స్ వచ్చినా వారికి ఆరు నెలల వరకు మీటర్లు పెట్టే అవకాశం, డబ్బు వసూలు చేసే వ్యవస్థ మన దగ్గర లేదు. ఇటువంటి పరిస్థితుల్లో , మీటర్లు సరిగా పనిచేయని పరిస్థితుల్లో , వారి తప్పు కాని తప్పుకు చట్టం తీసుకువచ్చి శిక్షించడం వల్ల ఎటువంటి ప్రయోజనాలు వస్తాయో స్పష్టంగా చెప్పవలసిన అవసరం వుంది. ఇంకా కొన్ని విషయాలు వున్నాయి. రూరల్ ఏరియాస్‌లో పెట్టవలసిన మీటర్లు కూడా తీసి అర్బన్ ఏరియాస్‌లో పెట్టి రూరల్ ఏరియాస్‌లో మీటర్లు లేకుండా చేస్తున్నారు. డబ్బు కడతాము, కనెక్షన్స్ కావాలన్న వారికి మీటర్లు అమర్చి తద్వారా డబ్బు వసూలు చేసే వ్యవస్థ మన దగ్గర లేనంతవరకు చట్టం అమలు చేయడం ఎంతవరకు సబబో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మీటర్లను సరిచేయడమే కాకుండా అన్ని మీటర్లను పెట్టండి . మీటర్లు సరిగా పనిచేసే విధంగా చేయండి . తప్పు చేసిన వారిని శిక్షించండి, తప్పకుండా మద్దతు యిస్తాము. మరొక విషయం తమ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. ఈరోజు రాష్ట్రంలో అనేక పరిశ్రమలు వివిధ కారణాల వల్ల మూతపడుతున్నాయి. ఆర్థికపరమైన కారణాల వల్ల , యితర కారణాల వల్ల మూతపడుతున్నాయి. కార్మికులను తొలగిస్తున్నారు. గార్డులను పెట్టి వెయ్యి రూపాయలు జీతంగా యిచ్చి మేనేజ్ చేస్తున్నారు. కానీ కరెంట్ కనెక్షన్‌కు సంబంధించి మినిమం డిమాండ్ పేరుతో నెలకు రు. 50 వేల నుండి లక్ష రూపాయల దాకా మూతపడ్డ పరిశ్రమలు కట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వారు పరిశ్రమలను నడపలేక మూతపెడితే ఎప్పుడో కనెక్షన్ యిచ్చినందున , పరిశ్రమలు మూతపడ్డా లక్షలాది రూపాయలు కట్టాలని అడుగుతే విద్యుత్ బకాయిలు లేకుండా ఎలా వుంటాయని అడుగుతున్నాను. అటువంటి చోట్ల డిస్‌కనెక్ట్ చేయండి. పరిశ్రమ తెరిచినప్పుడు మరలా యివ్వండి . మూతపడిన పరిశ్రమలకు సంబంధించి మినిమం డిమాండ్ పేరుతో లక్షల రూపాయల బిల్లు వేస్తే కట్టగలరా అనేది ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. పరిశ్రమకు కరెంట్ సరఫరా లేదు, కరెంట్ వాడడం లేదు. వాడుకోని కరెంట్‌కు లక్షల రూపాయలు ఎలా కట్టగలరు? ఎలా వసూలు చేయగలరు? ప్రత్యేక న్యాయస్థానాలు, ట్రిబ్యునల్స్ తీసుకువస్తే మాకు అభ్యంతరం లేదు. కానీ వీటి పనితీరు ఎలా మెరుగుపడుతుందో, ఎలా క్రియాత్మకంగా ఉపయోగపడతాయో విపులంగా ఆలోచించి నిరపరాధులైన విద్యుత్ వినియోగదార్ల పైన వేటు వేసే విధంగా కాకుండా అసలైన తప్పు ఎవరు చేస్తే వారిని శిక్షించే విధంగా ఈ చట్టం తేవాలని మనవి చేస్తున్నాను. మరొక విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. వినియోగదార్లు తప్పు చేస్తే శిక్షించడం కోసం చట్టం తెస్తున్నారు. ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ను నిర్ధారణకు మించి అరికట్టలేని వ్యవస్థ మీద ఏవిధమైన శిక్ష విధించబోతున్నారో చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. It is not only the consumers but the establishment is also failing in their responsibility. వారి మీద చర్య లేకుండా వినియోగదార్ల మీద చర్య తీసుకుంటామని భారం వేస్తామని అనడం సరికాదు. వ్యవస్థను మార్చవలసిన అవసరం వుంది. ఇన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికి ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ అధికారుల ద్వారా అరికట్టలేకపోతున్నాము. కారణం ఏమిటి? వాటి వివరాల్లోకి వెళ్లి పరిశీలించండి . చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్స్ ద్వారా ట్రాన్స్‌మిషన్ , డిస్ట్రిబ్యూషన్ లాసెస్ జరుగుతున్నాయి. సరియగు కండక్టర్స్ వేయకపోవడం వల్ల కూడా ఈ లాసెస్ జరుగుతున్నాయి . వీటిని అరికట్టడంలో విఫలమై పోవడంవల్ల ఆ లాసెస్ కూడా 35 నుండి 39 శాతం వరకు వస్తున్నాయి. ఎక్కడో నాలుగైదు యూనిట్స్ వాడుకున్న వారి వల్ల వ్యవస్థ పనిచేయడం లేదు అనుకోవడం సరియగు దృక్పథం కాదు. దొంగలను రక్షించండని నేను అనడం లేదు. విద్యుత్ చౌర్యానికి పాల్పడిన ప్రతి ఒక్కరిని శిక్షించవలసిందే . ఎంత ఫైన్ అయినా వేయండి. జైలు శిక్ష వేయండి, నేను వ్యతిరేకం కాదు. నాఉద్దేశం ఏమంటే మన వ్యవస్థలోనే ప్రధాన లోపాలు వున్నాయి. లోపం వారిది, వీరిది అని నేను చెప్పడం లేదు. ప్రభుత్వం సరియగు విధంగా ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. వ్యవస్థను ప్రక్షాళన చేయవలసిన అవసరం వుంది. లోపాలు ఎక్కడ

జరుగుతున్నాయో కనుక్కొని సరిదిద్దడం కోసం స్పష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఆచర్యలు తీసుకున్న తరువాతనే వినియోగదార్ల మీద ఈ చట్టాన్ని ప్రయోగించండని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా.5.20

**SRI ASADUDDIN OWAISI**: Chairman sir, a Bill has been brought to curb the pilferage of electricity. As a student of law, I want to know from the Hon'ble Minister as to whether the pilferage of power comes under civil offence or under criminal offence.

There are set of offences such as non payment of taxes or a call given by the opposition parties asking the people not to pay electricity bills. Will you treat them as a criminal wrong or as a civil wrong? Non payment of sales tax, income tax, riding the motor cycle with three people, electricity pilferage all will come under " technical offences". Kindly do not intermingle the offences.

**SRI P.ASHOK GAJAPATHI RAJU**: Through you, I want to inform the Hon'ble Member that like defamation which invokes both criminal as well as civil provisions, the pilferage of electricity also attracts the provisions of both criminal as well as civil law.

**SRI ASADUDDIN OWAISI:** A slander has been committed against the people of Andhra Pradesh. The Hon'ble Minister is talking about the defamation. I do not want to say more than that. But as a student of law I am not as well-versed as my good friend Mr.Ashok Gajapathi Raju who has authority on the subject.

**// interruptions //**

O.k., he is not a lawyer.

**SRI G.APPALA SURYANARAYANA**: Mensrea of the individual will be taken into cognizance. If the individual fails to pay the bill then it will come under civil law. If the intention of the individual is very bad then mensrea can be attributed in a particular offence then the provisions of criminal law will be invoked accordingly.

**SRI ASADUDDIN OWAISI:** I will explain it to you. The words such as " actus reas " and " mensrea " are used in a criminal offence. First of all, you have to establish that the individual has not only committed wrong but he has also some mensrea behind such an act. My apprehension is that by introducing this Bill the Government is going to treat a technical offence as a civil wrong or as a criminal wrong. Kindly go through it once again. All of us are against the pilferage of electricity. My question is

that the Government should once again look into the aspects of it. Why do the people commit injustice? Because they have no sufficient motive to seek justice. Why do this Government getting more reports of pilferage of electricity after the increase of tariff? The only reason for this act is that the people cannot bear this burden, they cannot carry this heavy burden on their shoulders. That is the main reason that people resort some times to injustice.

**// interruptions from Dr.S.Aruna//**

I am not able to hear the wise words of the Health Minister. Let her use the mike so that the entire House can know about it.

**SRI K.SRIHARI**: Wisdom is not any body's property.

**SRI ASADUDDIN OWAISI:** Please do not take it in a wrong sense. I stand to be corrected.

The Government has put five years imprisonment provision in this Bill for those who commit this technical offence. I fail to understand such sort of imprisonment which was being added for a technical offence. In addition to this there is also a provision of compounding fee. By adding this compounding fee provision, the individual has also to pay a penalty. Do you think that people will not commit offence with such increase in compounding fee? The people do commit pilferage since there are some perpetuating offenders in our society.

It is the responsibility of the Government to make laws for the welfare of the people, to reform the people. If the Government bring any legislation which is against the interest of the people, I am sure the people will oppose it. The dividing line between the law and unlawful law is going to be eroded.

As a student of law, I find this constitution of special tribunal as a joke of our judicial system. The constitution of special tribunal is going to curtail the power of judiciary. There is one judicial member and four Government nominees. I would like to bring to the notice of the Minister for Power that in this country we follow the democratic system where we have the theory of separation of powers. We have the executive, legislature and the judiciary. By constituting special tribunals the principles of separation of powers theory will be eroded.

Who is going to hear the cases in the specially constituted tribunal? Two retired members of judiciary and two members who hold degree in bachelor of engineering will be there on the tribunal. I say this is a farce. The Government is constituting a judicial tribunal and putting a layman and giving powers of imprisoning a person upto five years. It is a wrong procedure. Kindly control yourself before

coming out with Ordinances, presenting the Bills in this august House. Once again look into the theory of separation of powers.

The Hon'ble Minister for Finance has presented a zero based budget. The expenditure towards one special tribunal will come to Rs.50-00 lakhs per year. For each chairman of the special tribunals the Government has to give salary. I know who is going to become the chairman of this special tribunal. I do not want to mention his name here. Mr.Nagender has rightly said. Already, we have appellate authority of High Court. Kindly control the expenditure on it. The Government is proudly claiming that the non plan expenditure has been brought down from 23% to 18%. But the Government is once again putting burden on the exchequer. Right now, there are so many special courts existing in the city such as Essential Commodities Court, Bomb Blast Cases Court, Communal Offences Court, Special Tribunal for A.P. Protection of Depositors etc. These are all dealt with by the Magistrates or Additional Magistrates of criminal courts. The Metropolitan Magistrate is also there to deal with the offences. The Special Tribunal work is only at the initial stage and after that there will be no work. For example, in the year 1992 there were lot of offences and the TADA Court was formed and was given four years period of time. When such offences are committed then to deal with such offences the special courts will be formed. There are regular courts of both criminal and civil to deal with the ordinary offences perpetrated in our society. The pilferage of electricity is an ordinary offence and ordinary courts headed by Magistrate is sufficient to deal with such offences and there is no need for constituting a special tribunal.

According to Salmond who is considered to be an authority by all the law students, we follow english law in India with little bit variations here and there.

సా.5.30

Examples are 304-A IPC causing death of a person by negligent or rash driving. It is a tiral which is tried by the Magistrate and compensation is given by Special Tribunal under Section 166 of Motor Vehicles Act. That is the Special Tribunal and that is the role of it.

Sir, Judicial Theory is there. cases should be tried by regular cadre judges. I once again reiterate what I had said earlier. It is a mockery against the existing judiciary. It also reflects the malafide on the part of the Executive against Judiciary. It further shows that the Government has no faith over the person of Judiciary. It must be noted that it is only the judiciary which is clean and un-corrupt than any other organ of the Government. You are appointing four Members who have to have Bachelor degree in Electronics. If there is a defect in criminal system , you put in this Bill that there should be a summary trial and this trial should take precedence over other matters. It should be finished within six months. I hope that the Government will correct its mistakes. I request the

Government to kindly look into all these things. Mere passing of laws will not suffice and crimes are not going to be arrested. It is not going to stop the people committing offences. What we require is that the Government of the day, when it promulgates Ordinances, when it issues directions and when it issues its policies, they are for the welfare of the people. There should not be any burden on the people.

I would like to know from the Hon'ble Minister. I had asked for Annual Financial Statement of AP TRANSCO and GENCO to be tabled. He said, 'No. They are registered under the Companies Act. They are privatised. They cannot be tabled.' My point to the Hon'ble Minister is that if it is a private company and when he is accepting that there is no necessity of tabling the Annual Financial Statement, why two IAS officers are heading the AP GENCO and TRANSCO. I want to know whether you are going to submit the Annual Financial Statement or not. I request the Hon'ble Minister to give a specific answer. I strongly oppose the constitution of Special Tribunals. I strongly oppose the imprisonment of five years. I strongly oppose the compounding of fees and apart from that, bringing any legislation to curb pilferage, I welcome it. I request the Government to kindly withdraw these things, because they are all technical offences.

శ్రీ ఎన్. నరసింహయ్య :- అధ్యక్షా, ఇండియన్ ఎలక్ట్రిసిటీ బిల్లుకు సంబంధించి తీసుకువచ్చిన సవరణలని పరిశీలిస్తే ఇప్పుడున్న చట్టాలన్నీ విద్యుత్ చౌర్యాన్ని ఆపడానికి, కంట్రోల్ చేయడానికి సరిపోయేట్టుగా ఉన్నాయి. వాటి కనుగుణంగా ఈ బిల్లు తెచ్చినట్లుగా అభిప్రాయాలు, ఉద్దేశాలున్నాయి. కాని ప్రభుత్వానికి మనవి చేసేది, ఇప్పటివరకూ ఉన్న చట్టాలన్నీ కూడా అమలు చేసినట్లయితే విద్యుత్ చౌర్యాన్ని పూర్తిగా అరికట్టగలిగేవే. అయితే అందులో టోటల్‌గా విఫలమయ్యారు. నామమాత్రంగా స్టాటిస్టిక్సుకోసం సెక్షన్ 379 ఐపిసి క్రింద విద్యుత్ చౌర్యానికి సంబంధించి రిజిస్టరు చేసిన కేసులు కోర్టుల ముందున్నాయి. డిస్‌పోజ్ అయినా కూడా ఉన్నాయి, ఇది వాస్తవమా కాదా? వాస్తవంగా ఉన్నాయి. కాని ఇప్పుడు అదనంగా సెక్షను 49 కి సంబంధించి కాంపౌండింగ్ ఫీజు అంటున్నారు, అంటే అపరాధ రుసుమని అర్థం. అపరాధం అంటేనే తప్పు. It is clearly evident that the particular person is paying something to the Government as penalty. ఇది మరచిపోయి, దీనికి ప్రత్యేకమైన క్లాజు తీసుకురావలసిన అవసరం ఏమిటో అర్థం కావడం లేదు.

మరొక విషయం, ఈ సెక్షను 49కి సంబంధించి కొన్ని స్పెషల్ కోర్టులు అంటున్నారు. దీనికి సంబంధించి, హయ్యెస్టు ఇంటెగ్రిటీ ఉండాలి. ఆ విధంగా అడ్మినిస్ట్రేషను ఉన్నప్పుడు మాత్రమే అవి పరిశీలించబడి సెటిల్ చేయబడతాయి. అప్పుడే దానికి ఒక గుర్తింపు వస్తుంది. నిర్దేశించిన కార్యక్రమాలు చేస్తుంది. అది లేకుండా 5 మందిని ఎపాయింట్ చేస్తామని నిర్దేశించారు. ఇది సక్రమంగా లేదు. అందుకోసం హయ్యెస్టు ఇంటిగ్రేటెడ్ నిపుణులను దీనికి సంబంధించిన కోర్టులలో ఏర్పాటు చేయాలి.

సెక్షను 49(ఐ ) కి సంబంధించి మీటర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీబోర్డు వాళ్లు మీటర్స్ పెడతారు. కన్స్యూమర్ సీల్ ముట్టుకోకుండా ఉన్నప్పటికీ, అతడికి ఏ మాత్రం సంబంధం లేకపోయినప్పటికీ ఏవో కొన్ని ఫేజ్‌లు తిరగడంలేదనో లేక, ఏదో ఒక కారణం చూపించి,పెనాల్టీ వేస్తామని చెప్పే కేసులు కూడా వున్నాయి. ఇది ఎట్లా కరెక్టు? వినియోగదారుడికి సంబంధంలేకుండా అతడు ముట్టుకోకుండా వున్నంతవరకు ఎలక్ట్రిసిటీ మీటరు తప్పులకు అతడిని బాధ్యుడిని చేయడం ఎంతమాత్రం న్యాయం కాదు. ఇది క్లాజు 49(ఐ) లో చేర్చాలి.

మరొక విషయం , బిల్లులకు సంబంధించి తొందరపడుతున్నారు. ఒకవైపు మొయ్యలేని భారం వేసి, వాటిని వేగంగా అమలు చేసే పరిస్థితులలో ఏదో తప్పు జరిగే అవకాశం వుంటుంది. గత మూడు సంవత్సరాలుగా ఈ హౌస్‌లో వున్న ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు, వామపక్షాల సభ్యులు అనేక సార్లు చెప్పారు. పోయిన శాసన సభలో మేము కూడా చెప్పాము. అయ్యా, ఈ రాష్ట్రంలో 2 లక్షల పైచిలుకు విద్యుత్ మోటార్లు మీటర్లు లేకుండా రైతు వాడుకుంటున్నాడు. వేరే ప్రత్యామ్నాయం లేనందువల్ల ఇది జరుగుతోంది. దీనిని రెగ్యులర్ చేయండి అని. మీరు హెచ్.పి. కి వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేశారు. కాని మీటర్లు ఇవ్వలేదు. ఇది మీ చేతకానితనమా కాదా చెప్పండి. డొమెస్టిక్ సర్వీసులకు సంబంధించి, రూ.500 ఒకేసారి చేశారు. సామాన్యుడు గిట్టుబాటు ధర లేక, వెసులుబాటు లేకుండా ఒక పక్క బాధపడుతూ ఉంటే, మీరు మీటరుకు డీ.డీ. రేట్లు పెంచి, కావాలని చేయడం ఎట్లా వుందంటే, 'తెనాలి రామలింగడు కావాలని పిల్లికి వేడిపాలు తాగించి, మళ్లీ తాగకుండా చేసినట్లు ' చేశారు. కాకపోతే, ఇప్పుడు విద్యుత్ భారం వేసి, '' రండి, కొత్త కనెక్షను ఇస్తాం, డొమెస్టిక్ కనెక్షను ఇస్తాం '' అనే సరికొత్త నినాదంతో ప్రజల వద్దకు వెళ్లారు. ఇప్పటికైనా పోల్సుకు వైరు, మెటీరియల్ మీరు రైతుకి ఇస్తున్నారా? ఇంతకు ముందే డబ్బు మాత్రం వసూలు చేశారు. వసూలు చేసిన దానికి మెటీరియల్ ఇవ్వలేదు. ఒకవైపు నిర్లక్ష్యం చేస్తూనే,మరొకవైపు ప్రభుత్వ నిస్సహాయతతో మరి చేతకానితనమో తెలియదు కాని, వినియోగదారుడైన రైతు మాత్రం బాగా నష్టపోయాడు. మీరు ఈ నష్టాన్ని కప్పిపుచ్చుకుని , మీ తప్పులు ప్రక్కన పెట్టి, 'కొండను త్రవ్వి ఎలకను పట్టినట్లు ' ఎంత కాస్ట్ అవుతోందో అర్థం చేసుకోవాలి అంటున్నారు.

సా . 5 . 40

మరొక విషయం అధ్యక్షా, మనం ఎంతసేపు ప్రజలమీద భారం వేయడానికి ప్రజలను దొంగలుగా చూచే కోణంలోనే మాట్లాడుతున్నాము . దొంగతనం జరగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులమీద ఉంది . సౌకర్యాలు ఇవ్వాల్సింది పాలకులే కదా మీ నెగ్లిజెన్స్ వలన విద్యుత్ సరఫరా కాకపోతే మధ్యలో పంట ఎండిపోతుంది . వందలాది, వేలాది ఎకరాలలో పంట నష్టపోయి రైతు ఇబ్బందులకు గురి అవుతున్నారు . ఫ్యాక్టరీకి ఈరోజు ఇవ్వకపోతే ఆరోజు ప్రొడక్షన్ మాత్రమే దెబ్బతింటుంది . కానీ రైతుకు ఒక్కరోజు ఇవ్వకపోతే ఆరునెలలు చేసిన శ్రమతోపాటు పెట్టుబడి కూడా పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి వుంది . ఇందుకోసం మీరు రెస్పాన్సిబిలిటి ఎందుకు ఫిక్స్ చేయడంలేదు ? మీరు ఇవ్వాల్సిన విద్యుత్, అధికారుల నిర్లక్ష్యం వలన, లైన్లు తెగిపోవడం వలన అనేకరకాలుగా ప్రాణనష్టం ఆస్థినష్టం జరుగుతున్నది . ఇచ్చిపుచ్చుకోవడం అనేది రెండు వైపులా వుండాలి . హక్కులు బాధ్యతలు రాజ్యాంగం నిర్దేశించింది . మేము హక్కులు చూడముగానీ బాధ్యతలు మాత్రం మీమీద రుద్దుతాము ఎంతొ కొంత రాబడతాము అంటే ప్రజలు మనలను క్షమించరు . అన్నిరకాలుగా ప్రజలకు జవాబుదారీ కావలసిన అవసరం ఉంది . విద్యుత్‌ఘాతంవలన ఎంతమంది నష్టపోయారు ? పశువు చస్తే రు 500/- ఇచ్చేదానికి చెప్పులు అరిగేలా త్రిప్పుతారు . ఈ పరిస్థితి దయనీయంగా వుంటే, ఈ బిల్లు ద్వారా విద్యుత్‌చౌర్యాన్ని ఆపే ప్రయత్నం, ఆడరాక గజ్జెలు మ్రోగడంలేదు అని చెప్పడం తప్ప ఇంకొకటి కాదు ఉన్నచట్టాలను చిత్తశుద్ధితో అమలు చేసి ప్రజలకు కనీసహక్కులు ఇస్తే సరిపోతుంది . మేము చేసేదే చేస్తాము . మమ్ములను ఎవరు ఏమి అడిగినా పెంచుతాము నువ్వు కట్టే బిల్లు కడతావా లేదా అంటే Is it the Administration నెలరోజులలో 15 రోజులు కూడా కూలి దొరకడంలేదు . రైతుకు గిట్టుబాటు ధరలేదు . పేదవాడికి కనీస ఆదాయం దొరకడంలేదు . నేను పెంచుతాను అంటే మనం ఎంత గట్టిగా చట్టం చేయాలని ప్రయత్నించినా అంతకంటే ఎక్కువ లొసుగులతో దొంగతనం జరుగుతుంది . అది సవరించిన తరువాత నిర్దాక్షిణ్యంగా చౌర్యాన్ని అణచివేసే అవకాశాం ఉందా ? దయచేసి గమనించాల్సిన అవసరం ఉంది . ఇప్పుడున్న పరిస్థితిలో హైదరాబాదుకు సంబంధించి అక్షయ ఎన్‌క్లేవ్, శోభన కాలనీకి సంబంధించి 500 మంది చిన్నతరహా పరిశ్రమలకు పెట్టుకొని ఎక్కడా ఉద్యోగాలు దొరకక వారి ఆస్థులు అమ్ముకొని జీవనోపాధికి పరిశ్రమలు పెట్టుకుని 500 మంది కాక మరో 5000 మంది

కార్మికులతో పనిచేస్తున్నారు . వారు మేము బ్రతకలేము, ఇటువంటి విద్యుత్‌భారం మోయలేము అంటున్నారు . విద్యుత్‌చౌర్యం వలన బోర్డు నష్టపోతుందనే ఉద్దేశ్యంతో ఈ బిల్లు తేవడం జరిగింది . ఈ బిల్లు లేకున్నా వారిని నిష్కర్షగా, కఠినంగా అణచివేయడానికి అవకాశం ఉంది . కాని కావాలని కాలపరిమితిని పెంచాము, ఐదు వేల నుండి యాభయి వేలవరకు పెనాల్టీ వేశాము అంటున్నారు ఎవరు వేయవద్దన్నారు ? గ్రామాలలో మీ లైన్‌మెన్ వున్నారా ? ఎంతమంది హెల్పర్లు ఉన్నారు ? ఒకసారి జిల్లావారీ లెక్కచూస్తే మీ మ్యాప్ అంతా పిక్చరంతా బయటకు వస్తుంది . గ్రామాలలో ట్రాన్స్‌ఫార్మర్ల మెయన్‌టెనెన్స్ కోసం మీ విద్యుత్ ఉద్యోగులు వసున్నారా ? కనీసం దానిని మెయన్‌టెయన్ చేస్తున్నారా ? రైతులు తయారు చేసుకోవలసి వస్తున్నది . మీరు పరోక్షంగా , ప్రైవేటుగా రైతుకు అప్పగించారు . మీ బాధ్యతలకు నీళ్లు వదులుతాము, ప్రజలను అంకుశంతో పొడుస్తాము అంటే ప్రజలు సిద్ధంగా లేరు . ప్రజలు తగిన సమయంలో – మీరు చెబుతున్నారు, మేము చెబుతున్నాము ప్రజలు అని . ఈ బిల్లుకు సంబధించినంతవరకు అవసరం లేని బిల్లు . మనం ఈ బిల్లులో వినియోగదారునికి ఎటువంటి అవకాశం కల్పించకుండా, మనకు రావలసిన దానిని గురించి చేర్చడం జరిగింది . ఇది ప్రజా వ్యతిరేక బిల్లు . దయచేసి ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపడం వలన మరొకసారి దీనిమీద చర్చ చేయడంవలన మాత్రమే న్యాయం జరుగుతుంది . అప్పుడు మాత్రమే సత్ఫలితం వస్తుంది తప్ప మరొకటి కానే కాదు . ఈ విషయం గమనించాలని కోరుతూ, చివరగా ఒక విషయం చెబుతున్నాను . కోట్లాది రూపాయలు హైకోర్టును అడ్డం పెట్టుకొని మన ఎంఎల్ఏలు కట్టకుండా ఉన్న ఇండస్ట్రీలు ఎన్ని ? ఉదాహరణకు కర్నూలు ఎంఎల్ఏ విద్యుత్తుకు సంబంధించి కేసు పెతే దానికిగాను మనం ఏ మేరకు వారికి ఖచ్చితంగా పేమెంట్ రావడానికి, పెనాల్టీ వేయడానికి దోహదపడుతున్నాము అనేది గమనించాలి . తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ శ్రీ ఎం, విజయపాల్ రెడ్డిగారు రు 22 లక్షలు కట్టవలసి వుంటే విజిలెన్స్ వారు పట్టుకొని రెయిడ్ చేస్తే నోటీసు ఇచ్చారని తెలిసి దానిని ఆపించడానికి ప్రయత్నం చేస్తున్నది . ఈ రకమైన వాటిని ఆపడం వలన మన విధానాలకు సంబంధించి బిల్లుకు లాభం కలుగుతుందా ? మీరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎ . బాబూ రావు : అధ్యక్షా, ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ, ఇందులో ప్రభుత్వం కరంటు చౌర్యాని అరికడుతూ, సక్రమంగా వాడుకునే వినియోగదారులకు కొంత వెసులుబాటు కలిగించడం కోసం చటాన్ని తేవడం జరిగింది . ఇది పూర్తిగా కొత్తచట్టం అనడానికి వీలులేదు . అయినా దీనికి కొన్ని మోడిఫికేషన్స్ చేస్తూ, ఆర్డినెన్స్‌ను చట్టరూపంలోకి తెస్తున్నాము . దీనిలో వున్న ఫీచర్స్‌కు సంబంధించి ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు వివరించుతూ, చట్టానికి ఇదివరకు ఉన్న పెనాల్టీకాలం మూడు నెలల నుండి మూడు సంవత్సరాలు గాను, పెనాల్టీ రేటు రు 5 వేల నుండి 50 వేలకు చేయడం అదేవిధంగా దీనికోసం స్పెషల్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేయడం వలన దీనికి సంబంధించిన కేసులు త్వరగా పరిష్కారం కావడానికి, కోర్టును ఏర్పాటుచేయడం వలన సభ్యులను అపాయింట్ చేసే విషయం ప్రస్తావించబడింది . ఈ చట్టం నాకు తెలిసినంత వరకు పూర్వం నుండి ఉంది గాని ఇందులో క్రిమినల్ కేసులు తీసుకునే విషయం లేదు . రాను రాను ధరలు పెరిగిన దానిమీద, ఎలక్ట్రిసిటీ వాడకం పెరిగిన దానిమీద విద్యుత్‌చౌర్యం వల్ల వచ్చే నష్టాలు భరించలేనివిధంగా మారిన పరిస్థితిలో దీనిపైన ఖచ్చితమైన చర్య తీసుకోకపోతే దీనిని అమలుచేయలేని పద్ధతిలో ఈ చట్టం అవసరం అయింది . అందుకోసం నేను దీనిని సమర్థిస్తున్నాను . ముఖ్యంగా చౌర్యానికి సంబంధించి కేసు సివిలా, లేక క్రిమినలా అనే విషయం ఉత్పన్నం అయింది . చౌర్యం విషయం తీసుకున్నప్పుడు సాధారణంగా రెండు మూడు విధాలుగా జరుగుతుంది . ఒకటి లైన్ల నుండి నేరుగా కరంటు తీసి వాడుకోవడం, రెండవది మీటర్‌ను ట్యాంపర్ చేసి కరంటు వాడుకోవడం, మూడవది ఈ మీటర్లు చాలాకాలం వరకు మార్చకపోతే కూడా జరగవచ్చు . ఇందులో ఇంటెన్షనల్‌గా లైన్లనుండి నేరుగా తీసుకున్నపుడు, మీటర్లను బైపాస్ చేసనపుడు ఎనర్జీ స్టీల్ చేసినట్లు అవుతుంది . అది ఖచ్చితంగా నేరమే . దీనికి క్రిమినల్ ప్రొసీడింగ్స్ తీసుకోవాలి .
సా.5.50

అదేమాదిరిగా ట్రాన్స్కోకు వచ్చే లాసెస్ భర్తీ చేయడానికి వారినుంచి కంపెన్సేషన్ కూడా వసూలు చేయవలసిన అవసరం వుంది. ఇందుకోసం ట్రిబ్యునల్ను ఒక డిస్ట్రిక్ట్ జడ్జ్తో ఏర్పాటు చేస్తూ, అట్లాగే స్పెషల్ కోర్టులను ఒక హైకోర్ట్ జడ్జ్ ర్యాంక్ , ఇద్దరు జిల్లా జడ్జ్లు, ఇద్దరు ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్ లెవెల్కు తక్కువ కాకుండా పనిచేసే వారితో కాని, లేక పనిచేసిన వారితో కాని ఏర్పాటు చేసారు. ఎందుకంటె ఇది టెక్నికల్ సబ్జెక్ట్ కాబట్టి టెక్నికల్గా అక్కడి పరిస్థితులను బట్టి ఎనర్జీ నిజంగా దొంగతనం జరిగిందా, ఎక్విప్మెంట్ డెఫెక్ట్ వల్ల జరిగిందా అనేది చూడవలసిన అవసరం వుంది కాబట్టి అనుభవం కలిగిన ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ను పెట్టడం చాలా సముచితమైన నిర్ణయం .

ముఖ్యంగా ఈ రోజు మనం చూస్తున్నాము, ధరలు పెరిగినప్పటినుండి ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులను తెలియజేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ ప్రైసెస్ను పెంచడం అంత సంతోషదాయకమైనది కానప్పటికీ కూడా ఎలక్ట్రిసిటీ సస్టెయినబిలిటీ – అంటే ఎలక్ట్రిసిటీ వుంటుందా? ఎలక్ట్రిసిటీని సరిగా ఇవ్వగలమా లేదా అనే ప్రశ్న ఉత్పన్నం అయినపుడు సరియైన క్వాలిటీతో, సరియైన ఓల్టేజ్తో ఎలక్ట్రిసిటీ సప్లయ్ చేయాలంటే ఇది అవసరం . ఈ పరిస్థితులలో ఎక్కడైతే లాసెస్ వున్నాయో, అక్కడ లాసెస్ తగ్గించుకోవాలి. లాసెస్ తగ్గించుకోవాలంటే ఇది కొంతవరకు ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఈ రోజున మన డిపార్ట్మెంట్లో రిఫార్మ్స్ తీసుకొచ్చిన తరువాత, ట్రాన్స్కోను ఏర్పాటు చేసిన తరువాత లాసెస్ను ఒక పద్ధతిలో ఎనర్జీ ఆడిట్ పద్ధతి ద్వారా మనం ఎస్టిమేట్ చేయడం జరిగింది.

టోటల్గా మనం సప్లయ్ చేసే పవర్లో కేవలం 41 శాతం మాత్రమే బిల్ అవుతోంది, 59 శాతం బిల్ కావడంలేదు. దీంట్లో మనం ఇచ్చే అగ్రికల్చర్ కనెక్షన్లు కాని, టెక్నికల్ లైన్ లాసెస్ కాని, కమర్షియల్ లాసెస్ కాని, దొంగతనం కాని, డిపార్ట్మెంట్ ఎక్విప్మెంట్ లోపం వల్ల కాని చేరి వున్నాయి. ఇప్పుడు వున్న పద్ధతి ప్రకారం రు.6500.00 కోట్లు పర్చేజ్ బిల్ అవుతోంది. మనం ఒక పర్సెంట్ లాస్ కనుక సేవ్ చేస్తే దాదాపుగా రు.65.00 కోట్లు సేవ్ చేసే పరిస్థితి వుంది. అట్లాగే వన్ పర్సెంట్ టెక్నికల్ లాసెస్ కనుక రెడ్యూస్ చేయాలంటే, ఈ అంచనాల ప్రకారం సుమారు రు.890.00 కోట్లు ఖర్చవుతోంది కాబట్టి రు.890.00 కోట్లు ఖర్చు పెట్టి రు.65.00 కోట్లు సేవ్ చేయడం అంటే, ..... అది కూడా అవసరమే. దానివల్ల సిస్టమ్ ఇంప్రూవ్ అయితే, సప్లయ్ కండిషన్స్ మెరుగవుతాయి. ఆ యాక్షన్ తీసుకోవాలి. అయితే దానికి అవసరమైన డబ్బు, అవసరమైన మెటీరియల్, సమకూర్చుకోడానికి కొంత టైమ్ పడుతుంది.

కాబట్టి దానికంటె క్విక్ రిజల్ట్స్ వచ్చేది తెఫ్ట్స్లో. తెఫ్ట్స్లో పోయే ఎనర్జీ సేవ్ చేస్తే, దీనిని అరికట్టగలిగితే, తక్కువ ఖర్చుతో త్వరగా కొంత ఎనర్జీని సేవ్ చేసుకోవడానికి అవకాశాలు కలుగుతాయి. అందుకోసం ఎనర్జీ తెఫ్ట్ ని గురించి కొన్ని కఠినమైన చర్యలు తీసుకోవడం ముఖ్యం . డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ కాని, వర్కర్స్ కాని, ఏ జురిస్డిక్షన్లో జరుగుతుంటే, ఆ వర్కర్ యొక్క ప్రమేయం లేకుండా జరగడం చాలా కష్టసాధ్యమైన విషయం . నేను ప్రభుత్వానికి సూచించేది, వర్కర్స్కు కొన్ని స్టాండర్డ్స్ పెట్టాలి. వారు ఖచ్చితంగా రీడింగ్స్ తియ్యాలి. అలా తీసినపుడు వారి అబ్జర్వేషన్లో ఏ మీటర్ దగ్గర రీడింగ్ ఎబ్నార్మల్గా 'లో' కనుక వస్తే, వారు వెంటనే గ్రహించడానికి వీలవుతుంది. అట్లాగే మీటర్ రీడింగ్స్కు, వారు వాడే పవర్కు, వారి ఎక్విప్మెంట్కు కంపేర్ చేసి స్టడీ చేస్తే, వారు గ్రహించగలుగుతారు.

నా అభిప్రాయం, దొంగతనం చేసే కస్టమర్లకు వారి సహకారం ఖచ్చితంగా వుంటుంది. దీనికి అధికారులు కాని, వర్కర్లు కాని ఎవరైతే బాధ్యులో, వారిని కూడా శిక్షించే పద్ధతులు ఈ ంబిల్లులో ప్రవేశపెట్టడం జరిగింది. అట్లాగే స్లగిష్గా

వుండే మీటర్లను కూడా బాగా స్టడీ చేసి, ఎక్కడైతే దొంగతనం పట్టుబడిందో, ఆ జూరిస్‌డిక్షన్‌కు సంబంధించిన అధికారులపైన డిపార్ట్‌మెంటల్‌గా డిసిప్లయినరీ యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుంది. ఇంత కఠినంగా ఎందుకు తీసుకోవాలి అంటే, ప్రజలలో కొంత భయం కలిగించవలసిన అవసరం వుంది. ఎంతో కష్టపడి, ఖర్చుకు ఓర్చి, బోర్‌వెల్స్ వేసుకుంటే, వారికి ఎలక్ట్రిసిటీ సప్లయ్ చేయకుండా వుండడంవల్ల దొంగతనం చేస్తున్నారు, వారి తప్పేమిటి అని ప్రశ్నిస్తున్నారు. అయినా దొంగతనం తప్పే.

ప్రభుత్వం కూడా ఎలక్ట్రిసిటీ అందరికీ ఇవ్వడానికి అనేక చర్యలను తీసుకుంటోంది. గత 4, 5 సంవత్సరాలుగా ఎక్కడా కూడా ఒక్క ఎకరం వరిపంట పాడవకుండా చూస్తున్నాము. రైతాంగం అందరూ కూడా సహకరించాలి. పైర్లు మార్చాలి. తక్కువ కరెంట్ అయ్యే డ్రై క్రాప్స్ వేసుకోవాలి. వాటిలో సరిగా ఆదాయాలు వచ్చే అవకాశాలు వున్నాయి. వర్షాకాలంలో కొంత వర్షం కూడా తోడ్పడుతుంది కాబట్టి ఆ కాలంలో వరిపైర్లు వేసుకుని, మిగతా కాలంలో మెట్ట పైర్లు వేసుకోవాలి. ఆ రకంగా రైతాంగం అందరూ కోపరేట్ చేయాలి. రైతులు నష్టపోతారు, వ్యవసాయం నష్టపోతుందనే ఉద్దేశ్యంతో దానిని మనం సానుభూతితో పరిశీలిస్తుంటే, అది దొంగతనాన్ని ఎంకరేజ్ చేసినవుడు ఆ విషయాన్ని గట్టిగా ఆలోచించాలి.

ఎక్కడైతే దొంగతనం జరిగిందో, ఆ ప్లేస్‌లో వారికి రెండు సంవత్సరాలు సప్లయ్ ఇవ్వకూడదని ఒక కండిషన్ పెట్టారు. నా సబ్మిషన్ ఏమిటంటే, ఇండివిడ్యువల్ లైన్స్ విషయంలో ఇబ్బంది లేదు కాని, లార్జ్ స్కేల్ ఇండస్ట్రీ వుంటే, వారికి కనెక్షన్ ఇవ్వకపోతే, దాంట్లో వర్క్ చేసే వర్కర్స్, ఇండస్ట్రీకు ఫైనాన్స్ చేసిన ఫైనాన్షియల్ ఏజన్సీస్ నష్టపోతాయి కాబట్టి వారికి పనిష్మెంట్ వేరే విధంగా వుంటే బాగుంటుంది.

ప్రభుత్వం జనరేషన్‌ను ఇన్‌క్రీజ్ చేయడానికి, ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఇంప్రూవ్ చేయడానికి, ఓల్టేజ్ డవలప్ చేయడానికి, మంచి సప్లయ్ అందరికీ ఇవ్వడానికి రిఫార్మ్స్ తెచ్చి, ఫండ్స్ కూడా ప్రొవైడ్ చేస్తోంది. కాబట్టి ఈ ప్రభుత్వం ఈ బిల్లును తీసుకురావడం చాలా సముచితం . క్రమశిక్షణతో బిల్లు కట్టే కన్‌జూమర్లు అడిగేది ఒకటే ప్రశ్న. ఎవరో దొంగతనం చేసి నష్టపరుస్తుంటే, మేము ఆ నష్టం ఎందుకు భరించాలని అడుగుతున్నారు. రేట్లు పెరగడం గురించి వారు అడగడంలేదు. అన్ని రేట్లు పెరుగుతున్నాయి కాబట్టి రేట్లు పెరగడం మేము భరించగలం, ఎవరో చేసేదానికి మమ్మల్ని నష్టపరచవద్దని వారు అడుగుతున్నారు. కాబట్టి ఈ పరిస్థితులలో ప్రజల యొక్క మనోభావాలకు అనుగుణంగా ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని నేను భావిస్తూ, ఈ చట్టాన్ని సమర్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

డా. జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, ఈనాడు శాసన సభలో, భారత దేశానికి స్వాతంత్ర్యం రావడం కంటె ముందే, ఆనాడు వుండే బ్రిటిష్‌వారు చేసి పోయిన చట్టానికి, సవరణ చేస్తూ ఇంకొక చట్టం తీసుకురావాలని ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. దానిని 'భారత విద్యుచ్ఛక్తి చట్టము, (ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టం, 2000) అని అంటున్నారు. ఈ బిల్లు యొక్క ముఖ్యోద్దేశ్యాలను గురించి మంత్రిగారు తెలియజేస్తూ, ఆంధ్ర రాష్ట్రంలో విద్యుత్ చౌర్యం పెరిగింది, ఈ విద్యుత్ చౌర్యాన్ని అరికట్టడానికి మేము చట్టం తీసుకువస్తున్నాము, ఎవరైతే విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారో, అటువంటి వారికి 3 మాసాలకు తక్కువ కాకుండా 5 సంవత్సరాల దాకా వుండు కాలం, కారాగారవాసంతోపాటుగా రు.5000.00 లకు తక్కువ కాకుండా రు.50,000.00 వరకు జరిమానా వేస్తామని అంటున్నారు.

నేను మనవి చేసేది, విద్యుత్ చౌర్యం ఎందుకు పెరిగిందని అడుగుతున్నాను. మీకు 1995-96 సంవత్సరానికి ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 18 శాతం మాత్రమే.

సా. 6.00

1995వ సంవత్సరంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారు. మరుసటి సంవత్సరానికి ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 18 శాతం నుంచి ఒకేసారి 33%నికి పెరిగాయి. ఒక్కసంవత్సరంలో 14 శాతంకి పైగా పెరిగాయి. దీనికి కారణమేమిటి ? ఒక వ్యక్తి చౌర్యానికి పాల్పడుతున్నాడంటే, తను అనుకొన్నది అందుబాటులోకి లేకపోతే చౌర్యం చేస్తారు. విద్యుత్ చౌర్యం విషయంలో విద్యుత్ కనెక్షన్‌లు ఇంటికి, వ్యవసాయానికి సరిగా ఇవ్వడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలౌతోంది. ఈ 5 సంవత్సరాలలో ఎన్ని కొత్త కనెక్షన్స్ ఇచ్చారు. ఎన్ని రెగ్యులరైజ్ చేశారో తెలియజేయండి. 50 వేల కనెక్షన్స్‌ని ఇస్తామని ప్రతి ఎన్నికల సమయంలోనూ చెప్పడమే తప్ప వాటిని ఇవ్వలేదు. ప్రభుత్వం విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వకపోతే, బావులు త్రవ్వుకోవడంకానీ, బోర్స్ వేసుకోవడం కానీ ఆపేసే పరిస్థితుల్లో రైతులు లేరు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయాన్ని ఎలాగైనా చేయాలన్న ఉద్ధేశ్యముతో రైతులు బావులు, బోర్స్ త్రవ్వుకొంటున్నారు. విద్యుత్ అధికారికంగా రాకపోయినా, విద్యుత్ కనెక్షన్స్ తీసుకొన్న పద్ధతి రాష్ట్రములో ఉంది. మండలాలలో ఉన్న ఎ.ఇ. లు, లైన్‌మెన్‌లు గ్రామాలలో ఉండే పేద రైతుల దగ్గర నుండి హార్స్ పవర్‌కి మీరింత కట్టాలని రైతుల వద్దనుంచి డబ్బులు కట్టించుకొని , ఎలక్ట్రిసిటీ బోర్డుకి కట్టని అధికారులు ఎంతోమంది ఉన్నారు. ఈనాడు కాన్‌స్టిట్యుయెన్సీ హెడ్ క్వార్టర్‌కి వెళితే, ఆ పట్టణంలో మంచి ఇల్లు ఉందంటే అది విద్యుచ్ఛక్తి అధికారిదే ఉంటుంది తప్ప, వేరే వారిది కాదని తెలియజేస్తున్నాను. విద్యుచ్ఛక్తి అధికారులు ఈ అవినీతికి పాల్పడి చదువురాని రైతుల నుంచి విద్యుత్ బోర్డుకి కనెక్షన్స్ నిమిత్తం డి.డి. కడతామని వేలాది రూపాయలు కాజేసి, వారికి అనఫీషియల్‌గా కొన్ని చోట్ల చాలీచాలని మెటీరియల్ ఇచ్చి, ప్రతినెలా బిల్స్ వసూలు చేస్తున్నారు. ఇటువంటి ఉద్యోగస్థులు ఈ శాఖలో ఉన్నారు. ఇటువంటి వారి విషయమై మీరు మాట్లాడకుండా, కేవలం విద్యుత్ వాడుకొంటున్న రైతుని గానీ, ఇండ్ల వినియోగానికి వాడుతున్న వారిని గానీ, మూడు మాసముల జైలు శిక్ష 5 సంవత్సరాలకు మించకుండా జరిమానా 50 వేల రూపాయలు విధిస్తామని చెప్పడం న్యాయమా అని అడుగుతున్నాను. వినియోగదారులను మాత్రమే బాధ్యులను చేయకండి. విద్యుత్ శాఖలో ఉన్న అధికారులను కూడా మీరు ఈ చట్ట పరిధిలోకి తీసుకువచ్చి, ఈ చట్టాన్ని అమలుచేయాలని కోరుతున్నాను. అప్పుడే విద్యుత్ చౌర్యాన్ని అరికట్టినవారమౌతాము. కేవలం పేద రైతులను, బీద వారిని మాత్రమే పీనలైజ్ చేసి ఆలోచన ప్రభుత్వం చేస□్తున్నదనే భావని దీని వల్ల కలుగుతోంది. ఇళ్లకు కావాల్సిన మీటర్లను డబ్బు కట్టినప్పటికీ ఇచ్చే పరిస్థితులో విద్యుత్ బోర్డు లేదు. అఫీషియల్‌గా మీటర్లను ఇవ్వడకపోవడం వల్ల విద్యుత్ చౌర్యం జరుగుతోందని తెలియజేస్తున్నాను. 1994వ సంవత్సరములో 87 కోట్ల రూపాయల లాభంతో ఉన్న విద్యుత్ బోర్డు, కేవలం ఆరు సంవత్సరాలలో 3,700కోట్ల నష్టాల్లోకి ఎందుకు వెళ్లింది. దీనికి బాధ్యులెవరు ? ప్రభుత్వంలో ఉన్న అవినీతి, ఇనెఫీషియన్సీ అని తెలియజేస్తున్నాను. మీరు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకుండా, వారిని పూర్తిగా , విచ్చలవిడిగా వదిలేసి, కేవలం కష్టపడి, రాత్రింబవళ్లు శ్రమించే పేద రైతులపైన, బీదవారిపైనా పడి కరెంటు ఛార్జీలు కట్టకపోతే, అక్రమంగా కరెటు వినియోగించుకొంటే, ఫైన్ వేస్తామని, జైలులో పెడతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడడం విచారకర మని తెలియజేస్తున్నాను. ఈ బిల్లుకి మరికొంత సవరణ చేయాల్సిన అవసరం ఉంది. కేవలం వినియోగదారుడే కాకుండా , విద్యుత్‌శాఖ అధికారులపై కుడా సమానమైన బాధ్యత పెట్టి చస్తేనే మేము ఈబిల్లుని సమర్ధిస్తాము. లేకపోతే సమర్ధించమని తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రేమ్ సింగ్ రాథోర్ :- హింది.

సా.6.10

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తును అధ్యయనం చేస్తూ ఈ రోజు ఇండియన్ ఎలక్ట్రిసిటి యాక్ట్, 1910ను ఆంధ్రప్రదేశ్‌కు వర్తింపచేయటంలో మార్పుచేస్తూ తెచ్చిన 32వ చట్టాన్ని నేను ఆహ్వానిస్తున్నాను. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రంగానికి సంబంధించి సమూలమైన మార్పులను తెచ్చేవిధంగా మరియు నిజాయితీ కలిగిన విద్యుత్ వినియోగదారులు నష్టపోకుండా, అక్రమ వాడకందార్ల ఆటలు కట్టించేవిధంగా ఈ బిల్లును నేడు తీసుకువస్తున్నాము. చట్టాలు ఎన్ని చేసినప్పటికీ అమలుచేసేప్పుడు లోపాలు లేకుండా చూడవలసిన అవసరం ఉన్నది. ఈరోజు ప్రతి మానవునికి విద్యుచ్ఛక్తి

అత్యవసరంగా మారింది. పారిశ్రామికరంగానికిగాని, వ్యవసాయరంగానికిగాని, గృహవినియోగానికి అదేవిధంగా పూర్తి రాష్ట్ర స్థాయి ప్రగతికి విద్యుచ్ఛక్తి అత్యవసరం అయినది. దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఈ రంగంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మన రాష్ట్రంలో కూడా మనం ఆవిధమైన మార్పులతో ముందుకువెళుతున్నాము. స్థిరమైన, లోఓల్టేజ్ లేని ఎస్యూర్డ్ అండ్ క్వాలిటీ పవర్ అందించాలనే ఆలోచనతో ముందుకువెళుతున్నాము. మిత్రులు మాట్లాడుతూ సాంకేతిక నష్టాలు, ప్రణాళికా నష్టాలు సుమారు 35% ఉన్నాయన్నారు. బిల్లింగ్ కూడా 48% మాత్రమే అవుతున్నది. ఈవిధంగా విద్యుచ్ఛక్తి రంగం పూర్తిగా నిర్వీర్యం అయిపోతునందని భావించి దానిని బాగుపరచాలనుకున్నప్పుడు కొంత కఠినంగా వ్యవహరించాలి. ఏ పార్టీ అయినా, ఎవరైనా రాజకీయ అవసరాలకోసంగాని, మరి దేనికోసంగాని కొన్ని కార్యక్రమాలు గతంలో ప్రకటించాయి. పర్యవసానంగా ఎలక్ట్రిసిటీ బోర్డ్‌పై భారంపడి దాదాపు దివాళాతీసే పరిస్థితులు వచ్చాయి. ఈ రోజు రాష్ట్రంలో అనేకచోట్ల హుక్స్‌వేసి డైరెక్ట్‌గా పవర్ తీసుకుంటున్నారు. వ్యవసాయరంగంలోగాని, మరే ఇతర రంగంలోగాని ఈవిధంగా చేయటంవల్ల లైన్స్‌పై లోడ్‌పడి లైన్స్ తెగిపోతున్నాయి, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. ఫలితంగా మిగిలిన వారందరికీ నష్టం జరుగుతోంది. నిజాయితీతో బిల్లులు చెల్లించే వినియోగదారులు, రైతులు ఈవిధంగా నష్టపోతున్నారు కాబట్టి ఎవరైతే దుర్మార్గంగా వ్యవహరిస్తారో, ఎవరైతే రెగ్యులరైజ్ చేయించుకోకుండా విద్యుత్ వినియోగించుకుంటున్నారో వారి మీద కఠిన చర్యలు తీసుకుని ఆపేవిధంగాచేయటానికే ఈ బిల్లు తెచ్చారు.

మిత్రులు కొంతమంది మాట్లాడుతూ ఈ బిల్లు అవసరం లేదని, కఠ్ర పెత్తనం చేయమని చెబుతున్నారు. చట్టపూర్వకంగా వారిపై నేర నిర్ధారణ చేసి సరైన చర్యలు తీసుకోకుంటే దీనిని అరికట్టటం అసాధ్యం కాబట్టి, కొంతవరకు కఠిన చర్యలు దీనిలో పొందుపరుస్తేగాని అక్రమ విద్యుత్ వాడకందార్లను ఆపగలము. ముఖ్యంగా విద్యుత్‌చ్ఛక్తి రంగంలో ఉన్న అధికారులను, ఉద్యోగులను బాధ్యులను చేశారు. ఇది ఆహ్వానించదగిన పరిణామం. '39-ఎ 'లో ''విద్యుచ్ఛక్తి వాడకపు సంస్థయొక్క అధికారి లేక ఉద్యోగితో సహా'' అనే పదాలుచేర్చి వారిపై బాధ్యత పెట్టారు కాబట్టి, వారిపై కూడా చర్య తీసుకోవటానికి అవకాశం కల్పించారు కాబట్టి వారు కొల్యూడ్ అవ్వటానికి అవకాశం లేదు. 49 బి నుండి ఐ వరకు సెక్షన్స్ తెచ్చారు. ఎవరైనా పొరపాటున తప్పు చేస్తే దానిని సరిదిద్దుకోవటానికి అవకాశం కల్పించారు. ఆవిధంగా పారిశ్రామిక సంస్థలకు రూ.20,000, వాణిజ్య సర్వీసులకు రూ.10,000, వ్యవసాయక సర్వీసులకు రూ.2,000, ఇతర కేటగిరీలకు రూ.4,000 చొప్పున పెనాల్టీ విధించి, ఆ పెనాల్టీ చెల్లించిన తరువాతనే రెగ్యులరైజ్ చేసేట్లు ఇచ్చారు. ఎవరైనా సరే అపరాధంచేసి శిక్ష పడితే వారికి రెండు సంవత్సరాలపాటు విద్యుత్ సరఫరాలేకుండా చేశారు. దీనివల్ల ఇకముందు ఎవరైనా విద్యుత్ దొంగతనం చేస్తే భవిష్యత్తులో కరెంట్ రాదనే అభిప్రాయంతో ఉంటారు కాబట్టి ఆవిధంగా చేయటానికి జంకుతారు. ఇది మంచి పరిణామం. ఇదే సందర్భంలో ఎలక్ట్రిసిటీ బోర్డ్‌కు సంబంధించి కూడా కొన్ని కార్యక్రమాలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. నిధులు లేకుండా ప్రస్తుతం బాధపడుతున్న ఈ సంస్థ ప్రస్తుత ఈ నిర్ణయాల ద్వారా వచ్చే డబ్బును సక్రమంగా ఖర్చుచేసుకుని నిధులను ప్రోగుచేసుకోవాలి. సాంకేతిక నష్టాలు 22% ఉన్నాయని ఈరోజు చెబుతున్నారు. నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ దానిని 10% శాతానికి తగ్గించాలని చెబుతూ ఆవిధంగా తగ్గించే ప్రతి ఒక్క శాతానికి సుమారు రూ.80 కోట్లు ఆదాయం వస్తుందని చెప్పారు. ఆవిధంగా 10% సాంకేతిక నష్టాలను తగ్గించటం ద్వారా రూ.800 కోట్లు రాబట్టుకుని నిర్వీర్యమైన బోర్డుకు జవసత్వాలు కల్పించాలని స్పష్టంగా చెప్పారు. రూ.9,550 కోట్లు ఖర్చుచేస్తేగాని సాంకేతిక నష్టాలు తగ్గవు. కండక్టర్స్, డిస్ట్రిబ్యూషన్ లైన్స్, సబ్‌స్టేషన్స్ నిర్మాణం మొదలైనవన్నీ చేయాలి. నిధులు లేనిదే ఏమీచేయలేము. నిధులు కావాలంటే దొంగతనాలను అరికట్టాలి. విద్యుత్ నేరాలను విచారించటానికి ప్రత్యేకమైన ట్రిబ్యునల్స్‌గాని, న్యాయస్థానాలుగాని ఏర్పాటుచేయాలి. ఈ రోజు ఈ బిల్లును మనం ఆహ్వానిస్తున్నాము. కాని ఈరోజు బాధ్యతగా ఉండవలసినవారు చెబుతున్నది ఏమిటి? బిల్లులు చెల్లించవద్దు, రెగ్యులరైజ్ చేపించుకోవద్దని చెబుతున్నారు. రెగ్యులరైజ్ చేపించుకోవటానికి ఎవరైతే ఆఫీసులవద్దకు వస్తున్నారో వారిని ఉద్యమాల పేరుతో తరిమితరిమి కొడుతున్నారు. సుమారు 20 లక్షల మంది పాత కనక్షన్‌లను రెగ్యులరైజ్ చేసుకోవటానికి క్రొత్తగా కనక్షన్‌ల కొరకు అప్లికేషన్ పెట్టుకున్నారు. సుమారు 11 లక్షల మందికి వేగంగా కనక్షన్లు ఇవ్వగలిగారు.

సా.6 20 .

ఇది చిన్న విషయం కాదు. తెల్లవారేసరికి మ్యాజిక్ చేస్తే అయ్యేది కాదు. 15 లక్షల మంచి మీటర్లను తెచ్చి 5 పర్సెంటు లాసెస్‌ను అరికట్టాలంటె చిన్న విషయం కాదు. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల మంచిఫలితాలు వల్ల కొంత విద్యుచ్ఛక్తి సరఫరా సరిచేయగాలిగారు. బయటనుంచి తెచ్చి కుడా స్థిరమైన విద్యుచ్ఛక్తిని సరఫరా చేశారు. కాంగ్రెసు ప్రభుత్వ కాలంలో మోటార్లు కాలిపోయేవి. తెలుగుదేశం ప్రభుత్వం దేశం ప్రభుత్వంలో కాలిపోవడం లేదు. వారిని కూడా టేకప్‌చేయడం జరుగుతా వుంది. పంపుసెట్లు వాడకం – మంచి పైపులు వాడాలని చెప్పడం జరిగింది. కొత్త ట్రాన్సుఫార్మర్స్‌ను ఇచ్చే కార్యక్రమం మనం తీసుకుంటున్నాము. చట్టాన్ని కూడా చేస్తున్నాము. ఎపి. ట్రాన్సుకో కుడా స్వయంగా ఈ కార్య క్రమాన్ని తీసకున్నారు. ఎవరో చేసిన తప్పుకు మేము మూల్యం చెల్లించాలా అనే భావన కలుగుతున్నది. కాబట్టి కఠిన చర్యలు తీసుకోవాలి. వారికి పనిష్‌మెంటు వుండాలి. భయం వుండాలి. పెనాల్టి పడుతుందనే భయం వుండాలి. అపుడు దొంగతనాన్ని అరికట్టవచ్చు. మిత్రులు హరిబాబుగారు చెప్పారు. ప్రజలకు సంబంధించిది ఏది అయినా కూడా ఒక పరిశ్రమ పడిపోయిన తరువాత వినియోగించుకొనని సమయానికి ఫిక్సుడ్ ఛార్జెస్ హెవిగా వున్నాయి. శ్రీ రాజశేఖరరెడ్డిగారి కార్బయిడ్స్ విషయంలో చిర్చించినప్పుడు ఇది వచ్చింది. ఆరోజున ఫ్యాక్టరీ మూతపడిపోయిన తరువాత కొంత బకాయలు వున్నప్పుడు వినియోగించని దానికి కోర్టుకు వెళ్లడం జరిగింది. దీనికి సంబంధించి కొంత మార్పులు తేవాలి. ఏ పరిశ్రమ అయితే పూర్తిగా మూసివేయబడిందో మళ్లీ కొత్తగా ప్రారంభించేంతవరకు ఆ మధ్యకాలంలో వున్న సమయానికి వేయకూడదు. మూలిగేనక్క మీద తాటికాయ పడ్డట్లు గా ఆ పారిశ్రామిక వేత్త దానిని రివైజ్ చేయకుండా పోతుంది. దానిని కూడా పరిశీలించాలని కోరుచున్నాను. కండక్టర్సు పడిపోతున్నాయి. హైటెక్ సందర్బంగా మంచి కండక్టర్సు వేయండి? అలాగే అండర్ గ్రౌండు సిస్టమ్‌ను వేయాలని కోరుతూ, ఈ అవకాశాన్ని కలుగచేసినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి:- తమురు నాకు ఎమెండు బిలుపై మాట్లాడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈరోజు ఎట్లా వుందంటె, దొంగలుపడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు గా వుంద. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటె, అధ్యక్షా, మొట్టమొదట విద్యుత్ చౌర్యంపై ఈ బిల్లు ఇంట్రడ్యూస్ చేయకముందు, ఛార్జీలు పెంచకముందు ఈ చౌర్యం తగ్గించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుండింది. చౌర్యాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకున్న తరువాత ఎంతవరకు ఛార్జీలను పెంచగలుగుతామనే విషయం ఆలోచన చేసిన తరువాత ఛార్జిలు పెంచి వుంటె బాగుండే. అప్పుడు ఈ బిల్లు తెస్తే బాగుండేది ఈ సవరణ విద్యుచ్ఛక్తి చట్టంలో వుంది. దానిని ఇంప్లిమెంటు చేయలేదు. ఈరోజు 3 వేల కోట్ల రూపాయలు నష్టం జరిగిన తరువాత, అప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఈ ప్రభుత్వానికి ఎక్కడ చిత్తశుద్ధి వుంది? దీనికి ప్రభుత్వమే కాకుండా ఎలక్ట్రిసిటి ఉద్యోగులు బాధ్యత వహించవలసి వుంది. ఈరోజు గ్రామ ప్రాంతాలలో చూస్తే, బోర్సు కొట్టుకుంటె, కరెంటులేదు. బావులు తవ్వుకుంటె కరెంటులేదు. కరెంటు లేకుంటె, పంటలు ఏవిధంగా పండుతాయి. దొంగకరెంటు పెట్టుకుంటె, దొంగలు అంటున్నారు. ఇటువంటి పరిస్థితి రావడం జరిగింది. దీనికి అంతా ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన అవసరం వుంది. గతంలో పబ్లిక్ అండర్ టేకింగు కమిటి సెప్టెంబరులో అన్ని రాష్ట్రాలలో పర్యటించడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో లైల్ లాసెస్ వగైరా మొత్తం 18 పర్సెంటు వుంది. 1994న గత ప్రభుత్వం దీనిని మీకు అప్పగించినప్పుడు రు 84 కోట్లు లాభం వుంది. 5 సంవత్సరాల తరువాత ఇన్ని వేల కోట్లరూపాయల నష్టం అని చెప్పుతున్నారు. దానికి బాధ్యత ఎవరిదని అడుగుతున్నాను. ఫిల్‌ఫరేజ్ వేరే రాష్ట్రాలలో చూస్తే చాలా తక్కువగా వుంది. నేను ఒక అడ్వకేటుగా చెపుతున్నాను. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటె, simultaneously, they should also make the officers liable.

ఒకవేళ ఎక్కడ అయినా కన్స్యూమర్ దొంగతనంగా కరెంటు వాడితే, ఆ ఆఫీసర్ జురిస్‌డిక్షన్‌లో వస్తే ఆయనను కూడా ఈక్వల్‌గా పనిష్‌మెంటు ఇవ్వాలి. లేకపోతే మిస్‌యూజ్ అవుతుంది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు. పైగా అధికారులకు రక్షణ ఇస్తున్నది. ప్రభుత్వం యొక్క చేతగాని పరిస్థితి వుంది. There is no mens rea , because I am an advocate. I am a practising advocate. But my friend is not a practising advocate. ఆరోజు సలహాలు ఇచ్చారు. పిల్‌ఫరేజ్ కంట్రోలు చేయడం లేదు. ఇదీ సంవత్సరంలో 22 లక్షల పిల్‌ఫరేజ్ చేశారని, కేసు చేస్తే, వారిని రక్షించారు. అటువంటి పెద్దమనుష్యులకు ఈరోజు మీరు చట్టం తెచ్చినా కూడా మిస్‌యూజ్ చేస్తున్నారు -- వారిని బచాయిస్తున్నారు. గరీబువాళ్లు దొరికితే పనిష్‌మెంటు ఇస్తారు. చిన్నవారిని పట్టుకుని పనిష్‌చేస్తున్నారు. Madam Speaker, through you I request the Government to withdraw this Bill. ఇటువంటి ఏక్టును విత్‌డ్రా చేయాలని కోరుచున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :- ఈ ఎనాక్టుమెంటు చేయడం చాలా సంతోషం. It is not contrary to the interests of the people or it is not contrary to the principles of natural justice. ఇది తప్పు అనడం సరైంది కాదు .డె ఫినిషన్‌లో కూడా, it is not contrary to the principles of natural justice అని ఇన్‌క్లూడ్‌చేసి ఇంప్లిమెంటు చేయాలి. The offence including an officer or an employee shall be included అని పెట్టడం చాలా సంతోషంగా వుంది. అఫిషియల్స్‌కు కూడా రెస్పాన్సిబిలిటి వుంటుంది కాబట్టి, కొల్యూషన్ లేకుండా ఈ తెఫ్టు జరగదు. కాబట్టి, అటువంటి వారు రెస్పాన్సిబిలిటి వహించాల్సిన అవసరం వుండడం చాలా సంతోషం. చాలామంది ఎడ్యుకేటెడ్ కారు. అటువంటి పరిస్థితుల్లో కోర్టులో ఎక్స్‌క్యూజ్ చేయరు. Ignorance of law is no excuse. మొట్టమొదటిసారిగా జరిగిన తప్పును కాంపౌండు పెనాలిటి పెట్టకుండా, విడిచిపెట్టడం సరైన విషయం. రిపీట్ చేసేటప్పుడు , హాబిచ్యుయల్ offender అయితే తగువిధంగా పనిష్‌చేయాలి. మాండేటరిగా వుండాలి. మాసాలు ఎడిషనల్‌గా ఇవ్వాలి. పనిష్‌మెంటు ఎప్పుడు అయినా సొసైటీలో ఒక స్టిగ్మాగా వుంటుంది. మాండేటరిగా మూడు మాసాలు శిక్ష ఇవ్వడం సరైన చర్యగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదే సందర్భంగా ఇంతవరకు రెగ్యులేషన్ కమిషన్ వచ్చేవరకు ఇయర్‌మార్కు చేయలేకపోయారు. 4 పర్సెంటు తీసుకున్నాము. ఇప్పుడు దీన్ని గురించి తెఫ్టు కంట్రోలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఎగ్రికల్చరు కనెక్షన్స్ తెఫ్టు వల్ల 4 పర్సెంటు అని చెప్పడం తెలిసిందే.

సా.6.30

అదే సందర్భంలో 4% తెఫ్ట్ ఉందని చెప్పారు. ఒక్క శాతం తెఫ్ట్ కంట్రోల్ చేసుకోగలిగితే రూ.62 కోట్లు ఆదా చేసుకోవటానకి అవకాశం ఉంది కాబట్టి ఈ తెఫ్ట్‌పై రిగరస్‌గా యాక్ట్‌చేసి కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది. నాకు ఉదయం నుండి మాట్లాడటానికి మూడుసార్లు అవకాశం ఇచ్చారు. అందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: అధ్యక్షా, ఏ చట్టాలు అమలుకావాలన్నా పీనల్ ప్రొవిజన్స్ ఉండాలి. అమలుచేయటంలో చిత్తశుద్ధి ఉండాలనే మాట ప్రక్కనుంచితే ఇప్పుడున్న యాక్ట్‌లో పీనల్ ప్రొవిజన్స్ ఉన్నాయి. గతంలో ఉన్న చట్టాలను అమలుచేయటంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. గత 30, 40 సంవత్సరాలనుండి పర్సంటేజ్ ఆఫ్ లిటిగెంట్స్, కన్విక్షన్స్ చూస్తే ఒక్క శాతం కూడా లేదు. అప్పటినుండి లేనిది ఈరోజు క్రొత్తగా రూ.50,000 వరకు జరిమానాపెట్టటమేకాకుండా సుమారు 5 సంవత్సరాలవరకు కారాగారవాసం పెట్టడంవల్ల రైతులు ఎఫెక్ట్ అవుతారు. లక్షలాది రూపాయల పిలిఫరేజ్‌కు పాల్పడేవారు పెద్దపెద్ద ఇండస్ట్రీస్ వారు. వారిని ఒకవేళ పట్టుకున్నా మేనేజర్‌నో లేక క్రింది స్థాయి క్లర్క్‌నో పంపించటానికి అవకాశం ఉంది. ప్రభుత్వ టార్గెట్ ఏమంటే రేట్లు

పెంచటం, ఆవిధంగానే పెంచటం జరిగింది. పెంచిన రేట్లను సమర్థించుకోవటం అనేది తప్పుడు పద్ధతి. మేము రిఫామ్స్‌కు వ్యతిరేకం కాదు. కన్‌జ్యూమర్స్ నడ్డివిరిగేట్లు చేయటం రిఫామ్స్ కాదు. రిఫామ్స్ అంటే ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ రెడ్యూస్ చేయాలి. ఓ అండ్ ఎమ్ తగ్గించుకోవాలని చెబుతున్నాము. ఓ అండ్ ఎమ్ అంటే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు బదులు ఓమిషన్ అండ్ మిస్టేక్స్ అని కూడా ఉంది. డిపైన్ లాసెస్, కమర్షియల్ లాసెస్ మొదలైనవి తగ్గించుకోవాలి. 18%గా ఉన్న లాసెస్‌ను 42%కు పెంచారు కాబట్టే ధరలు పెంచారు తప్ప మరొకటి కాదు. కాబట్టే బయట ఉద్యమాలు వస్తున్నాయి. “దొంగలుపడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్లు”గా ప్రభుత్వం చేస్తున్న పనులన్నీ ఉంటున్నాయి. "hastily do the things and leisurely rectify the same" అనే విషయం ఇక్కడ వర్తిస్తుంది. ప్రభుత్వంలో ఉన్న వారు అపార్థంచేసుకోనంటే ఒక్క విషయం చెప్పదలచాను. సెక్రటేరియట్‌వద్ద ఒక ఓవర్‌బ్రిడ్జ్ కడుతున్నారు. ఆ బ్రిడ్జ్ సగంవరకు చాలా తొందరగా కట్టారు. మిగిలినది పూర్తిచేయకుండా సగంలో ఆపేశారు. అక్కడనుండి తీసుకుపోయి రాష్ట్ర ప్రజలను హుస్సేన్‌సాగర్‌లో ముంచుతారో ఏమో తెలియదు. ఆ బ్రిడ్జ్ ఎక్కడకు పోతుందో నాకు తెలియటంలేదు.

రిఫామ్స్ అంటే సిస్టమ్ ఎఫిషియన్సీ పెంచాలి, అడ్మినిస్ట్రేటివ్ ఎఫిషియెన్సీ పెంచాలి, లాసెస్ రెడ్యూస్ చేయాలి. రిఫామ్స్ అంటే అడ్మినిస్ట్రేటివ్ డిఫెక్ట్స్ రెడ్యూస్‌చేసుకోవాలి, పేద ప్రజల మీద భారం పెట్టకూడదు. పెద్ద ఇండస్ట్రీస్ వారిని వదిలి సన్న, చిన్నకారు రైతులపై భారంవేయటం తగదు. కరీంనగర్‌లో దాదాపు సగం అనాథరైజ్డ్ కనక్షన్స్ ఉన్నాయని 9వ జన్మభూమిలో ప్రభుత్వంద్వారా ఎనలైజ్‌చేశారు. డిపార్ట్‌మెంటల్ సర్వేచేసి ఈ లెక్కలు తీసుకున్నారు. కాని వారిని రెగ్యులరైజ్ చేయటంలేదు. వారికి మీటర్స్ తెచ్చి వేయాలని చెబుతున్నారుగాని చేయటంలేదు. ఈ యాక్ట్ ప్రకారం వారందరూ దొంగలు అవుతారు. మీరు కనక్షన్ ఇవ్వరు, వారిని వాడుకోనివ్వరు. మన రాష్ట్రంలో ఉన్న రైతులు కనక్షన్స్ లేకనే ఆవిధంగా చేస్తున్నారు. వారు హేబిట్యువల్ దొంగలు కారు, వారు తప్పక వాడుకుంటున్నారు. “ అవ్వ పెట్టదు, అడుక్కుతిననీయదు” అన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. గత ఆరు సంవత్సరాలనుండి రెగ్యులరైజ్ చేసిన కనక్షన్స్ ఎన్ని అనేది దయచేసి ప్రభుత్వం చెప్పాలి. ఆల్టర్‌నేటివ్‌గా వేరే దారి లేనప్పుడు ప్రభుత్వం ప్రజల ఎటన్షన్‌ను డైవర్ట్ చేయటానికి, వారిని ఫూల్స్ చేయటానికి చేస్తున్న కార్యక్రమాలే ఇవని మనవిచేస్తున్నాను. కావాలంటే గత 20, 30 సంవత్సరాలనుండి ఇప్పటివరకు కన్విక్షన్స్ ఎన్ని ఉన్నాయో స్టాటిస్టిక్స్ మంత్రిగారిని సభముందు పెట్టమనండి.

ఈ మధ్య కాలంలో ఎలక్ట్రిసిటీ బోర్డ్ స్థానంలో ట్రాన్స్‌కో, డ్యాన్స్‌కో, జెన్‌కో మొదలగు పేర్లు పెట్టారు. డ్యాన్స్‌కో అంటే ప్రజలను డ్యాన్స్, డిస్కో డ్యాన్స్ చేపిస్తున్నారన్న మాట. ఈ మధ్య కాలంలో ఇద్దరు honest ఆఫీసర్స్‌ను, దుర్గాప్రసాద్, బన్వర్‌లాల్ అనే ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్స్‌ను వేశామంటున్నారు. అంటే ఇంతకుముందు ఎలక్ట్రిసిటీ బోర్డ్ dishonest, inefficient officersతో నడుస్తుందా? మరి ఈ సంస్థలో గతంలో ఉన్న dishonest and inefficient officersను ఏమిచేశారు? వీరిద్దరూ వచ్చి ఇపుడు ఉద్ధరించేది ఏమిటి? మాకు తెలుసు పర్సనల్‌గా కుట్టిగారు, ప్రభాకరరావుగారు, గోపాలరావుగారు honest officers. ప్రభుత్వం తప్పులు చేస్తోంది. వీరు కొంతవరకు కాపాడుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు వీరిద్దరు honest officers వచ్చి ఏమిచేస్తారు? నేను వారి honest ని deny చేయటంలేదు. వీరిద్దరూ వచ్చి మూడు నెలలు అయినది. ఈ honest officersకు కూర్చోవటానికి కుర్చీగాని, టెలిఫోన్‌గాని, కారుగాని లేదు. ఇద్దరు honest officersతోనే రాష్ట్రం మొత్తం నడుస్తుందా? గ్రామాల్లో ఎ.ఇ., ఎ.డి.ఇ., లైన్‌మెన్, లైన్ ఇన్స్‌పెక్టర్లు మొదలైన వారు చేస్తున్నది ఏమిటి? దయచేసి ఈ విషయాలు కూడా ఆలోచించాలని చెబుతున్నాను. ఈ బిల్లు ఉపసంహరించుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. నరసయ్య: అధ్యక్షా, ఈ శాసనసభలో మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఎలక్ట్రిసిటీ చౌర్యం మీద చాలామంది మాట్లాడారు. దొంగతనం అంటే ఏమిటో అర్థంకావటంలేదు. ఏదైనా వస్తువు దొంగిలించినప్పుడు

ఇన్వెస్టిగేట్ చేసి దొంగిలించాడని తేలితే అది దొంగతనం అవుతుంది. విద్యుత్‌యొక్క అవసరం ప్రజలకు ఉంది కాబట్టి ఎప్పుడైనా లైన్స్‌పైనుండి కరెంట్‌ను డైరెక్ట్‌గా తీసుకుని వాడుకుంటున్నారు. చౌర్యం చేయటంలేదు. చట్టాలను పకడ్బందీగా చేయటం అవసరం. పేద ప్రజలకు చట్టాలు ఏమిచేశాయి? ఈ విషయాలు ప్రజలకు తెలియటంలేదు. మనం ఎంత గొప్పగా చట్టాలు చేసినప్పటికీ అధికారులకు లాభం అవుతుంది తప్ప మరొకరికి లాభం కావటంలేదు. పేదవాడు మీటర్ కావాలని కరెంట్‌ఆఫీసుకు వెళితే ఇప్పుడు మీటర్స్ లేవని, లైన్ పైనుండి తీసుకుని వాడుకోమని చెబుతున్నారు. రూ.200 కరెంట్ ఖర్చయితే ఈ చట్టాలను చూపించి బెదిరించి వారివద్దనుండి ఉద్యోగస్తులు రూ.100 తీసుకుంటున్నారు. పేదవాడు కూడా రూ.100 లాభం అవుతుంది కదా అని అనుకుంటున్నాడు. అదేవిధంగా ఉద్యోగస్తునికి కూడా రూ.100 లాభం అవుతుంది. కేవలం మనం చేస్తున్న చట్టాలను ఆధారంగా చేసుకుని అధికారులు డబ్బులు దండుకుంటున్నారు. అంతేగాని దొంగతనం జరగటంలేదు. ప్రభుత్వానికి పైసలు రావటంలేదుగాని అధికారులకు పైసలు వస్తున్నాయి. దొంగతనం అసలు జరగటంలేదు. కనుక నేను కోరేదేమంటే చట్టాన్ని పకడ్బందీగా చేస్తున్నాము తప్ప అమలుచేయటంలో నిక్కచ్చిగా ఉండటంలేదు. ఈ చట్టాలను ఎవరి చేతుల్లో పెడుతున్నాము? చట్టసభలో చట్టములు చేస్తున్న వారెవరూ కూడా ఈ చట్టాలను గూర్చి తరువాత వాకబుచేయటం లేదు. అధికారులు పకడ్బందీగా వీటిని అమలుచేస్తున్నారా లేకుంటే వారి అవసరాలు తీర్చుకోవటానికి ఉపయోగించుకుంటున్నారా అనేది చూడటంలేదు. కాబట్టి అమలులో పకడ్బందీగా ఉండాలి. రూ.5,000 తగ్గకుండా ఫైన్, 5 సంవత్సరాల వరకు కారాగారం అంటే ప్రజలు భయపడిపోయే అవకాశం ఉంది. ప్రజలకు ఈ విషయాలు ఏవీ తెలియవు. అంతేకాకుండా అధికారులు పేదవాడికి వద్దకు వెళ్లి నిన్ను నేను జైళులోకి పంపించే పరిస్థితి వస్తుంది, ఇన్ని పైసలు ఇస్తావా లేక జైళుకు వెళతావా అంటే ఆ పేదవాడు మరలా భయపడిపోయి డబ్బులు కడతాడు.

సా.6.40

ఈ చట్టాలను చేసినంత మాత్రాన ప్రయోజనం లేదు. ఈ చట్టాలను అమలు చేసే అధికారులకు త్రిశుద్ధి కావాలి. అది లేకుండా మనం ఏమి చేసినా లాభం లేదు. గత 20 సంవత్సరాల క్రితం నుంచే ఈ విద్యుత్ చౌర్యం జరుగుతోంది, కాని ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం సరిగా చట్టాలను అమలు చేయడం లేదని అంటున్నారు. ఇంతకుముందు అవసరమైన వారికి మీటర్లు ఇవ్వకుండా వున్నందు వల్లే ప్రజలు దొంగ కరెంటును వాడుకున్నారు. అయితే ఈ ప్రభుత్వం ఏవిధంగా దీన్ని సరిచేయాలి, ఏవిధంగా చేస్తే కరెంటును ఆదా చేయగలం, ఏవిధంగా మనం ప్రజలకు మెరుగైన సేవలందించగలమనే దిశలో ఆలోచిస్తూ ముందుకు పోతుంటే ప్రభుత్వం ఏమీ చేయడం లేదని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం శోచనీయం .

ఈసందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, మనం చేసే చట్టాలను అమలుచేసే అధికారులను ముందు సరిచేయాలి, వారిని కూడా బాధ్యులను చేయాలి. ఉద్యోగులకు ఉన్నంత భద్రత మరెవ్వరికీ లేదు . మనం చట్టాలు చేస్తే అవి ప్రజలకు ఉపయోగపడే విధంగా వుండాలి, ప్రజలకు అనుకూలంగా ఉండాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొస్తున్నందుకు సంతోషిస్తున్నాను. శాసనసభ్యులు చెప్పినట్లుగా చట్టాలు ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి, చిన్న తప్పులకు పెద్ద శిక్షలు వేసి, వారికి నష్టం వచ్చే విధంగా ఉండకూడదని గౌరవ మంత్రివర్యులకు తెలియజేసుకుంటూ, నాకు ఈ *అవకాశం* ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు:- అధ్యక్షా, ఈనాడు పవర్ సెక్టారులో వున్నటువంటి ప్రొవిజన్స్‌కు పరిపూర్ణత తీసుకరావడానికి, 1910 లో తయారు చేసిన మన ఇండియన్ ఎలక్ట్రిసిటీ చట్టంలో కొన్ని సవరణలు తీసుకొస్తూ మీముందుకు రావడం జరిగింది . ఈరోజు అందరికీ తెలుసు, మన రాష్ట్రంలో వున్నవారిని ఎవరిని కదిపినా ప్రత్యేకంగా ఈ పవర్ థెఫ్ట్‌ను కంట్రోల్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఈ పవర్ సెక్టారులో థెఫ్ట్ అన్నది లేకుండా చేయాలని బయట ప్రజానీకంతోబాటు ఈ శాసనసభలో వున్నటువంటి అన్ని పక్షాల సభ్యులు, నాయకులు కూడా స్పష్టం చేస్తున్నారు . ఈవిషయంలో ఒక గంట ఆలస్యం

చేసినా దాని ప్రభావం తీవ్రంగా వుంటుందని, పది నిముషాల ముందు చేయగలిగితే అది రాష్ట్రానికి ప్రయోజనకరంగా వుంటుందనే ఆలోచనతో అందరూ చెబుతున్నారు.

ముఖ్యంగా ఈనాడు ఉన్నటువంటి చట్టంలో సెక్షన్-39లో కొన్ని మార్పులు, సవరణలు తీసుకరావడం జరిగింది . ఇంతవరకు వెయ్యి రూపాయలు జరిమానా లేకపోతే మూడు సంవత్సరాలు మించకుండా జైళు శిక్ష లేకపోతే రెండూ కలిపి అమలుచేసే విధానం గురించి గౌరవ సభ్యులందరికీ తెలుసు. అయితే ఈనాడు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మనం ఏదో రకంగా దీన్ని బలోపేతం చేసి నూటికి నూరు శాతం ఉపయోగపడే విధంగా చట్టంలో కొన్ని మౌళిక మార్పులు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సెక్షన్-39లోనే మనం వెయ్యి రూపాయలున్న జరిమానాను మినిమమ్ రూ.5వేలు నుంచి మ్యాగ్జిమమ్ రూ. 50వేల వరకు వేయడానికి మనం అవకాశాలు కల్పిస్తున్నాము . అదేవిధంగా జైళు శిక్ష కాలాన్ని మూడు నెలలకు తగ్గకుండా, ఐదు సంవత్సరాల వరకు(మూడు సంవత్సరాల నుంచి) పెంచడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇకపోతే సెక్షన్ 39-ఎ కూడా ఇంతకుముందు చట్టంలో వుంది, అయితే ఇపుడు ఇందులో కొన్ని మార్పులు చేశాం, విద్యుత్ సంస్థ అధికారులు, ఉద్యోగులు కూడా బాధ్యులను చేయాలని చెప్పి దీన్ని పెట్టడం జరిగింది . అదేవిధంగా మొదటిసారి గనుక తప్పు చేసినట్లయితే సెక్షన్ 49-బి(2) ప్రకారం వారికి కాంపౌండింగ్ చేసి శిక్ష లేకుండా వదలిపెట్టే అవకాశాన్ని మనం ఇందులో కలుగజేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కొంతమంది గౌరవ సభ్యులు అభిప్రాయపడినట్లుగా ఎక్కడా కూడా తొందరపడి చట్టంలో మార్పులు తీసుకరాలేదు. మన రాష్ట్రంలో ఎవరైతే అన్‌ఆథరైజ్డ్‌గా, అక్రమంగా విద్యుత్‌ను వాడుకుంటున్నారో వాళ్లందరికీ చర్యలు తీసుకోవడానికి చాలా ముందు వారి వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేసుకోవడానికి అవకాశాలు కలుగజేసిన విషయం మీకందరికీ తెలుసు . ప్రతి గ్రామంలో కూడా గ్రామ సభలు పెట్టి, రెగ్యులరైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాం. తర్వాత కూడా రెవెన్యూ ఆఫీసుల్లోనూ తమకు సంబంధించిన సర్వీసులను రెగ్యులరైజ్ చేసుకోవడానికి విద్యుత్ వినియోగదారులకు అవకాశం కల్పించిన విషయం మీకందరికీ తెలుసు. రమారమి 19 లక్షలకు పైగా డొమెస్టిక్ కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేసిన విషయాన్ని మీదృష్టికి తీసుకవస్తున్నాను. అగ్రికల్చర్ సెక్టారులో తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేసుకోవడానికి పేర్లు నమోదు చేసుకున్న వారు 2.46 లక్షలకు వరకు వున్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎలాంటి హడావుడి లేకుండా, ముందుగా ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ఏదో చర్యలు తీసుకోవాలనే విధానం లేకుండా, ప్రజలందరికీ కూడా ఒకసారి అవకాశం ఇచ్చిన తర్వాత ఉన్నటువంటి చట్టాన్ని బలోపేతం చేస్తున్నామని గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. అదేవిధంగా కేసులను వీలైనంత త్వరగా డిస్పోజ్ చేయడానికి స్పెషల్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం . ప్రతి జిల్లాలో కూడా ఈ స్పెషల్ ట్రిబ్యునల్స్‌ను మనం ఏర్పాటు చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సా.6.50

అదే విధంగా హైదరాబాదులో ఒక ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేశాము. వీటిని దృష్టిలో పెట్టుకొని ఏ విధంగా చేయాలని ఎప్పటికప్పుడు చూస్తున్నాము. 49-సి1 ప్రకారం స్పెషల్ ట్రిబ్యునల్స్‌ని ఏర్పాటు చేసుకుంటూ రు.5లక్షలకు లోబడి విద్యుత్ నేరాలు చేసిన వారిని ఈ కోర్టు క్రిందకు వచ్చే విధంగా చేయడమైనది. 49-సి2, 49-6 ప్రకారం ఎవరైనా జడ్జిమెంట్ ఐన తరువాత 60 రోజుల లోపల వేరే కోర్టుకు అప్పీల్ చేసుకోవటానికి అవకాశాలు కల్పించాము. అదేవిధంగా వీలైనంత వరకు ఆరు మాసాలలో కేసులు పూర్తి చేయాలని కోరడం జరిగింది. 49-డి1 ప్రకారం ఈ స్పెషల్ కోర్టు ఏర్పాటు చేసుకున్నాము. దీనికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నటువంటి వారు కాని, రిటైర్డ్ అయిన వారిని కాని నియమించవచ్చు.

(అంతరాయం)

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డిః ఈ రిటైర్డ్ అన్న మాటను తీసివేసి సిటింగ్ అన్నమాటను చెప్పండి.

శ్రీ కె.సుబ్బారాయుడుః సిటింగ్ వారికి అవకాశం ఉంది. ఈ విషయం ఇందులో ఉందని గౌరవసభ్యులు తెలుసుకోవాలని కోరుతున్నాను. జిల్లా జడ్జిలను ఉంచడానికి అవకాశం ఉంది. సిటింగ్ జడ్జిలను వేయడానికి అవకాశం ఉంది. టెక్నికల్‌గా ఇద్దరు సభ్యులను ఏర్పాటు చేయాలని ఛీఫ్ ఇంజనీర్ స్థాయి సభ్యులను మన ట్రాన్స్‌కోలోని టెక్నికల్ ఇంజనీర్‌ను, ఛీఫ్ ఇంజనీర్‌ను కాని మనం అందులో వేసుకోవడానికి అవకాశం కల్పించాము. అదే విధంగా ఉన్నటువంటి ఐదుగురు సభ్యులలో రెండు బెంచ్‌లు ఉంటాయి. అందులో ఛైర్మన్‌గారు ఒక బెంచ్‌లో ఉంటే, ఒక జ్యుడిషియల్ మెంబర్, ఒక టెక్నికల్ మెంబర్ వేరే కోర్టులో ఉంటారు. వేరే కోర్టులో ఒక జ్యుడిషియల్ మెంబర్ ఉంటారని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీఎన్.రఘువీరా రెడ్డిః సర్, మేము డిస్టర్బ్ చేయడం కాదు. కాని మంత్రిగారు ఏమి చెబుతున్నారో, అవన్నీ ప్రింట్ చేశారు. అవన్నీ బాగా చదువుకున్నాము. ఇది సరైంది కాదని లేవనెత్తాము. ఎ టు జెడ్ చదివితే మమ్ముల్ని ఏమి చేయమంటారు? మేము చెప్పిన వాటికి స్పందించామని చెప్పండి.

ఛైర్మన్ః క్లారిఫికేషన్స్ ఉంటే అడగండి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః మంత్రిగారు పుస్తకాన్ని మరల రిపీట్ చేస్తున్నారు.

శ్రీ కె.సుబ్బారాయుడుః అధ్యక్షా, సభలో ఉన్న గౌరవ సభ్యుల గురించే కాకుండా, ఆంధ్రరాష్ట్ర ప్రజానీకం గురించి అని మనవి చేస్తున్నాను. జిల్లా జడ్జిని నియమించడం జరుగుతుంది. అందుకని ఈ రోజు ఉన్న కేసులను సత్వరం పరిష్కారం చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము. రు.5లక్షలకు లోబడి ఉన్న కేసులు జిల్లా ట్రిబ్యునల్స్‌లో ఉంటాయి. రు.5లక్షలకు పైబడి ఉన్న కేసులు హైదరాబాద్ కోర్టులో ఉంటాయని చెబుతున్నాను. ఈ విధంగా మనం చేసిన మార్పుల వల్ల కేసులు త్వరితగతిన పరిష్కారం కావడానికి అవకాశం ఉంది. తద్వారా యాక్షన్ ఇమ్మీడియట్‌గా ఇంప్లిమెంట్ చేసే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఈ రకమైన మార్పులు తీసుకురావడం జరిగిందని తెలియచేస్తున్నాను. ముందుగా పెద్దలందరూ మాట్లాడుతూ ఈ లాసెస్ బాగా పెరిగాయని, ప్రభుత్వం ఏదో చెబుతుంది, అన్న విధానంలో కొందరు గౌరవసభ్యులు చెప్పడం సరైన విధానం కాదు. లాసెస్ విషయంలో మనం అన్ని రకాలుగా ఖచ్చితమైన చర్యలు తీసుకున్న విషయం మీ అందరికీ తెలుసు. మన వాళ్లందరూ లాసెస్ గురించి గౌరవ సభ్యులు చాలా మంది ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ టి అండ్ డి లాసెస్ అంటే టిడిపి లాసెస్ అని, కమర్షియల్ లాసెస్ అంటే కాంగ్రెస్ లాసెస్ అనటం అనేది సరైన విధానం కాదు. ఉన్న దానిని మీముందు పెడుతున్నాము. ఫ్యాబ్రికేషన్ లేకుండా ఉన్న పరిస్థితులను పూర్తిగా సభ ముందు ఉంచుతున్నాము. ఈ పరిస్థితులలో ఇంకా తెలుసుకోవడానికి ప్రయత్నం చేయాలి. మీకున్న పరిజ్ఞానంతో ఎపిజెన్‌కో పవర్ సెక్టార్ ముందుకు వెళ్లడానికి, మీ యొక్క మంచి సలహాలను ఇవ్వాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఈ లాసెస్ గురించి ఒకసారి ఆలోచన చేసినట్లయితే రెగ్యులేటరీ కమీషన్ లేని సమయంలో ప్రతి రాష్ట్రం కూడా ఈ లాసెస్ గురించి, ఎవరు కూడా భయపడ్డ పరిస్థితి లేదు. అంటే మీ చిన్నారెడ్డిగారు , ఇంకొందరు గౌరవ సభ్యులు 94 తరువాత లాసెస్ పెరిగాయని అనడం సరైన విషయం కాదు. ఎనర్జీ యాక్ట్

తీసుకొచ్చాము. రెగ్యులేటరీ కమీషన్ తీసుకువచ్చాము. ఆంధ్రరాష్ట్రం ఒకటే కాదు, భారతదేశంలో అనేక రాష్ట్రాలు రెగ్యులేటరీ కమీషన్‌ను ఏర్పాటు చేశాయి. రెగ్యులేటరీ కమీషన్ ముందు, తరువాత చేసిన లాసెస్ గురించి ఒకసారి తెలియపరుస్తున్నాను. మహారాష్ట్రలో రెగ్యులేటరీ కమీషన్ ముందు 15% ఉంటే తరువాత 31% అనౌన్సు చేయడం జరిగింది. కర్నాటకలో 17.40శాతం అనౌన్సు చేస్తే తరువాత42 శాతం అనౌన్సు చేయడం జరిగింది. అదే విధంగా నర్సింహయ్యగారు మిత్రులు, వెస్ట్ బెంగాల్‌లో రెగ్యులేటరీ లాసెస్ లేవు అన్నారు. అక్కడ కూడా 18 శాతం అనౌన్సు చేస్తే తరువాత 40 శాతం చేయడం జరిగింది.

SRI N.NARASIMHAIAH: Sir, point of clarification.

CHAIRMAN: Clarificatrions after the reply. You quote the point.

SRI N.NARASIMHAIAH: Sir, it is restricted to the subject. We are discussing the Electricity Bill. The Hon'ble Minister is going to West Bengal. I am repeating here that he is the Minister of Andhra Pradesh. What is the necessity for him to go to West Bengal? I previously stated and again I am stating now that he can go to West Bengal and study the situation. Why is he going there? I request him not to take the example of West Bengal. They are doing their level best. Here we are representing Andhra Pradesh. He must know that.

రా.7.00

శ్రీ కె . సుబ్బారాయుడు :- నేను వరల్డు బ్యాంకును కంపేర్ చేయలేదు . ఏమి ఆధారం లేకుండా మాట్లాడడం లేదు .

(అంతరాయం )

గడచిన 10 సంవత్సరాలలో తెప్పు కేసులను పట్టుకోలేదు . తెప్పు విషయంలో బాగా చర్యలు తీసుకుంటున్నాము . 4 వేల పై చిలుకు కేసుల్లో శిక్ష వేశాము . దాని గురించి శ్రీ రఘువీరారెడ్డిగారు .........

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- ఎన్ని కేసులు పెట్టారు ...

శ్రీ కె . సుబ్బారాయుడు :- ఈరోజు శాసనసభ వచ్చేవరకు ఆర్డినెన్సును తీసుకురావడం జరిగింది . ఆవిధంగా తీసుకురావడం వల్ల కేవలం 9వ తారీఖు, 10 వ తారీకుల్లో రెండు రోజుల్లోనే మొత్తం 4,700 టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది . ఒక్కొక్క టీమ్‌లో 8 మందిని పెట్టి, ఇద్దరు ఇంజనీర్లను, ఇద్దరు ఎన్ఎంఆర్‌లను , నలుగురు పోలీసులను పెట్టి ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 34,900 సర్వీసులను వెరిఫైచేయడం జరిగింది . ఇందులో 7,707 కేసులను పట్టుకున్నాము . పూర్తిగా 1434 కేసుల్లో పనిష్మెంటు ఇచ్చాము . ఈ విధంగా పెనాల్టీస్ కూడా ఎక్కువగా పెట్టి ఈ లైన్ లాసెస్‌ను తగ్గించడానికి అన్నిరకాలుగా చేస్తున్నామని మీద్వారా గౌరవసభ్యులకు

మనవి చేస్తున్నాను. సంబంధిత అధికారుల మీద ఏక్షన్ తీసుకోవడం లేదనే ది సరైంది కాదని మనవిచేస్తున్నాను. రెండు రోజుల్లోనే 3 .35 కోట్ల రూపాయలు ఎసెస్‌మెంటు చేయడం జరిగింది. ఈ విధంగా ఎసెస్‌ంటును మెరుగుపరుస్తూ భవిష్యత్తులో తప్పు లేకుడా చేయాలనే ఉద్దేశ్యంతో, ఏరకంగా చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంటె, ఆరకంగా చర్యలు తీసుకుంటున్నామని మీ అందరికి తెలియచేస్తున్నాను. ట్రన్సుమిషన్ లాసెస్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ విషయంలో గతంలో ప్రభుత్వం సరైన విధానం లేక, సరిగా డబ్బులు పెట్టలేక నిర్లక్ష్యం చేయడం వల్ల ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో నష్టాలు పెరిగిపోయాయి అనడం సరైంది కాదు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈనాడు రమారమి 13 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం 756 కోట్లు పెట్టిన విషయం మనవిచేస్తున్నాను. కాంగ్రెసు పార్టీ ఈ రాష్ట్రంలో 3౦ సంవత్సరాలు పరిపాలన చేస్తే ప్రతిసంవత్సరానదికి కేవలం రు 16౦ కోట్లు వెచ్చించిని విషయం తెలియచేస్తున్నాను. ఈవిధంగా మనం వున్న వనరులను ఎక్కువగా పెట్టి ఈ లైన్ లాసెస్‌ను తగ్గించడానికి అన్నిరకాలుగా ప్రయత్నం చేస్తున్నాము. ఇంతవరకు ఎపి ట్రాన్సుకో 12 మంది ఎంప్లాయిస్ మీద ఏక్షన్ తీసుకోవడం జరిగింది. వివిధ డిపార్టుమెంట్లకు సంబధించిన అధికారులని , ఎంప్లాయిస్ 9 మంది మీద ఏక్షన్ తీసుకున్నాము. కేవలం ఆర్డినెన్సును తీసుకువచ్చిన తరువాత 11 రోజుల్లో 170 మంది, వారే వచ్చి రూ. 25 . 71 లక్షలు ఎసెస్‌మెంటు డబ్బులు కట్టారు. రూ. 18 .20 లక్షల కాంపౌండు పెనాల్టి కూడా ఇమ్మిడియేట్‌గా చెల్లించారు. ఈవిధంగా మనం తెచ్చిన బిల్లులో మార్పులు మూలంగా మేలు జరుగుతుంది. బిల్లు సత్వరమే ఉపయోగపడుతుంది. 4౦ శాతం విద్యుత్‌ను పెంచుకోగలిగాము. ఈ 5 సంవత్సరాల కాలంలోనే 1800 మెగావాట్లు ఎడిషనల్‌గా పవర్ జనరేషన్ చేసిన విషయం మనవిచేస్తున్నాను. అన్నిరకాల చర్యలు తీసుకుంటూ, ఎక్కడ కుడా లాసెస్‌లేకుండా అన్ని విధాలుగా చేసుకుంటూ ఈ పవర్‌సెక్టారును ముందుకు తేసుకెళ్లాలని ప్రభుత్వ పరంగా చేసిన ప్రయత్నాలు చాలా చక్కగా ఫ లితాలను ఇస్తున్నాయి. మీరందరు కూడా సహకరించాలని మనవిచేస్తున్నాను. గౌరవసభ్యులు ఓవైసిగారు ఎన్యువల్ స్టేటుమెంటు గురించి అడిగారు. తప్పనిసరిగా సభముందు పెడతాము. సబ్‌స్టేషన్స్ కూడా ఒకసారి చూస్తే, ట్రాన్సుమిషన్ లాసెస్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ ......

(అంతరాయం)

రా.7.10

SRI N.NARASIMHAIAH: I am on a point of order.

My humble submission to the chair is that I want to quote from page 343, para four of Kaul and Shakdhar's third edition. I believe it is the authority of my learned friend Mr.Ashok Gajapathi Raju also.

It is clearly mentioned that "any Member from the ruling party criticising every time". Here it is very clear. "Where allegations are made in the House against a particular political party, the leader of the party or group in the House is permitted to make statement in regard thereto."

It is very clear because every time my learned friends are very much criticising the policies adopted in West Bengal and Kerala. Since I am representing my party in Andhra Pradesh Legislative Assembly, I totally object to this type of criticisms. Every time they are quoting West Bengal and Kerala which is very bad.

శ్రీ వై. రామకృష్ణుడు:- ఒకరి మీద ఎలిగేషన్స్ చేటప్పుడు నోటీసు ఇవ్వండి. 281 కింద అలిగేషన్ కాదు. కంపేరిటివ్ స్టడీ చేసి చెబితే అలిగేషన్స్ అనడం బాగా లేదు ....

శ్రీ ఎన్ . నర్సింహయ్య :- అధ్యక్షా - హాఫ్ మినిట్ ....

ఛైర్మన్ :- దేర్ ఈజ్ నొ పాయింటు ఆఫ్ ఆర్డర్ - మినిష్టరుగారు క్లారిఫైచేశారు . ఇంకా ఎందుకు?

శ్రీ ఎన్ . నర్సింహయ్య :- గౌరవ మంత్రిగారు కొన్ని స్పిసిఫిక్‌గా చెప్పుతున్నారు . తమరు ఈ హౌసులో చూస్తున్నారు . అందరూ, చూస్తున్నారు . ఏదో రూపంగా ఇన్‌సల్టు చేసే పద్ధతిలో చేస్తున్నారు . I want an opportunity for seeking clarification. అందుకని దయచేసి, ఆరకంగా చేయకుండా వుండాల్సిందని తమరిద్వారా కోరుచున్నాను .

డా .ఎంవి . మై సూరారెడ్డి :- పాయింటు ఆఫ్ సబ్‌మిషన్ - సార్, మంత్రిగారు కమ్యునిస్టు పార్టీ మీదనేకాకుండా, కాంగ్రెసు పార్టీ మీద కూడా బురద చల్లే అవకాశం వుంది . To substantiate their argument కంపేరిటివ్‌గా ఫిగర్స్ ఇస్తే - ఆయన .... day in and day out they are making some allegations. వారి ఎక్స్‌ప్రెషన్ ఎట్లా వుందంటె, ఎక్కడో కర్నాటకలో, రాజస్తాన్‌లో, మధ్యప్రదేశ్‌లో , బెంగాల్‌లో వుండవచ్చు వారి మీద సమ్ ఏలిగేషన్స్ చేస్తున్నారు . The argument of the Minister does not hold good. అది చెపుతున్నాను .

ఛైర్మన్ :- ఓ .కె .

శ్రీ కె . సుబ్బారాయుడు:- మేము ఉద్దేశ్యపూర్వకంగా చేయడం కాదు . కొద్దిగా వివరణ ఇచ్చే పద్ధతిలో చెప్పాల్సి వచ్చింది .

డా . ఎం .వి . మైసూరారెడ్డి :- చాలు ఇక - అర్థం అయింది . .....ముగించండి?....

ఛైర్మన్:- మినిష్టరుగారూ ... బిల్లు అంతా అర్థం అయిందంట - దీనిని ముగించమంటున్నారు - నొ క్లారిఫికేషన్స్ .... అక్కరలేదంటున్నారు .

శ్రీ కె . సుబ్బారాయుడు :- గౌరవసభ్యులు ఈ బిల్లుయొక్క ప్రాధాన్యతను గుర్తించి , నేను మంచి ఉద్దేశ్యంతో తీసుకువచ్చానని గుర్తించి, వారు మంచి మనస్సుతో దీనిని పాసు చేయాలని మనవిచేస్తున్నాను . ఇది తప్పనిసరిగా ఆంధ్రరాష్ట్రానికి ఉపయోగపడుతుందని, దీని ద్వారా రాష్ట్రంలో పవర్ కూడా కంట్రోలు చేయడానికి అవకాశాలున్నాయి కనుక, మీరందరూ ఏకగ్రీవంగా సపోర్టు చేయాలని కోరుతున్నాను . ఇది చాలా మంచి పరిణామము . ఒకరిద్దరు కట్‌మోషన్స్ ఇచ్చారు . వాటిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను . శ్రీ నర్సింహయ్య, శ్రీ రాజయ్యగారు ఇచ్చారు . వాటిని కూడా విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను . ఇది మంచి బిల్లు కనుక సభ అంతా ఏకగ్రీవంగా ఆమోధించాలని కోరుచున్నాను .

CHAIRMAN: Now, the question is :

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- అధ్యక్షా ....

ఛైర్మన్ :- గౌరవసభ్యులు క్లియర్‌గా అర్థం అయిందన్నారు -- ఇంకా డౌట్సు వుండకూడదు .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- మంత్రిగారు మాట్లాడితే నిజంగా మాకు ఏమీ అర్థం కాలేదు . అందువల్ల చాలు అని అన్నాము . అందుకు సజెస్టు చేసాము . ఈ విధమైన లోపాలున్నాయి . బిల్లు గురించి కన్విన్సుచేయడానికి ప్రయత్నం చేస్తే అభ్యంతరం లేదు . అది ఏమీ లేదు . అధికారులు ఇచ్చినదానిని చదవడం ధ్యేయంగా పెట్టుకున్నారు . మంత్రిగారు ఉపసంహరించుకోండి అన్నారు . నాకు అయితే అర్థం కావడం లేదు . ఏమి ఉపసంహరించుకోమంటున్నరో, ఏమి సహకరించుకోమన్నారో . మేము కోరేది -- స్టాట్యుటరి రెజల్యూషన్ ఏది అయితే మూవ్‌చేశామో, దయచేసి సహకరించండి, ప్రజలను రక్షించండి అని అడిగాము . మాకు అర్థ కావడం లేదు . ఈ చట్టానికి ఏమి పేరు పెడుతున్నారు . ఇప్పుడు వచ్చేసి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన తరువాత జన్‌కో – అని ఏపిఎస్ఇబిని – ట్రాన్సుకో అని పెట్టారు . ఈ చట్టానికి ' దండుకో ' అని ఏమైనా పేరు పెడుతున్నారా? ఇది చాలా బాగున్నట్లు వుంది .

శ్రీ వై . రామకృష్ణుడు :- శ్రీ రఘువీరారెడ్డిగారు చాలా బాగా బిల్లును చదివారు అనుకున్నాము . చివరకు, మాట్లాడుతుంటె, చదువుకోకుండా మట్లాడుతున్నారు . ఏమైన అనుమానం వుంటె చెప్పండి? ఇండియన్ ఎలక్ట్రిసిటి ఏక్టు అని వుంది . ఆ ఏక్టును ఎమెండు చేస్తున్నాము . This is a serious matter. Kindly cooperate with the Government to pass the Bill.

SRI N.RAGHUVEERA REDDY: He has taken my name.

ఛైర్మన్ : – ఏమని తీసుకున్నారు .... మీరందరు కలిసి క్లియర్ పిక్చరు వచ్చింది – మా మైండులో ఏమీ లేదు అన్న తరువాత మినిష్టరుగారిని కూర్చోమని అన్నారు . కనుక there will not be further clarifications. Kindly be seated.

రా.7.20

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మీరు చాలా తొందరలో వున్నారు . బేసిక్‌గా we are with the Government as far as prevention of thieving is concerned. మా బాధల్లా ఇంతకు ముందున్న చట్టాన్ని మీరు ఏమాత్రం వాడుకోలేదు. కనీసం 25 శాతం కమర్షియల్ లాస్ కానివ్వండి, దొంగతనం కానివ్వండి వుందన్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఒక్క శాతం లాస్ అంటే రు. 70 కోట్లు. 25 శాతం అంటే కనీసం రు. 1750 కోట్ల దొంగతనం వుంది. ఇది ఈ ఒక్క సంవత్సరంగా మాత్రమే జరగడం లేదు, ఫ్యూ యియర్స్‌గా జరుగుతోంది. అటువంటి పరిస్థితుల్లో వున్న చట్టాన్ని ఏమాత్రం వాడుకున్నారా అంటే వాడుకున్న దాఖలాలు ఏమాత్రం కనబడడం లేదు. ఫ్రాక్షన్ ఆఫ్ వన్ పర్సెంట్ కేసులు కూడా ఎక్కడా బుక్ చేయలేదు. డబ్బు రికవరీ ప్రయత్నాలు చేయలేదు. మీకు మోరల్ వేల్యూ ఎక్కడుందని అడుగుతున్నాను. చట్టంలో లోపాలు లేవు. కానీ మీ అవినీతి, మీ అసమర్థత వల్ల మీరు ఈ చట్టాన్ని సరిగా వాడుకోలేకపోయారనేది నిర్వివాదాంశం . ముఖ్యమంత్రిగారి స్వంత భూములకు కరెంట్ ఛార్జెస్ కట్టలేదు. ఆయన స్వంత భార్య మేనేజర్‌గా వున్న హెరిటేజ్ ఫుడ్స్‌కు ఏకొంచెం కూడా కట్టకుండా, గత నాలుగైదు సంవత్సరాలుగా ఎగ్రికల్చర్ కనెక్షన్‌ను ఇండస్ట్రీకి వాడుతున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడికి చెందిన సెంట్రల్ కోర్ట్ హోటల్‌కు రు. 50 లక్షల జరిమానా పడితే దాన్ని వెయివ్ చేసే కార్యక్రమం చేపడుతున్నారు. నారాయణఖేడ్ ఎక్స్ ఎంఎల్ఏకి చెందిన ఫ్యాక్టరీకి రు. 22 లక్షల పెనాల్టీ పడితే దాన్ని వెయివ్ చేసే పరిస్థితిలో వున్నారు. ఇప్పుడున్న చట్టాన్ని మీరు సక్రమంగా వాడుకోలేకపోతే ఇంతకంటే ఎక్కువ పీనల్ క్లాజెస్ తెచ్చి ప్రయోజనం వుండదు.

**ప్రవరాఖ్యుడి చేతిలో రంభ వున్నట్లుగా కాదా అని అడుగుతున్నాను.** ఈ యాజిటేషన్‌ను దెబ్బతీయడం కోసం ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యమకారులను నైతికంగా దెబ్బతీయడం కోసం ఇది డ్రాకోనియన్‌గా చూపుతున్నారు. ఈ డ్రాకోనియన్ లా వల్ల లాభం జరగదు. ప్రజలను భయపెట్టడానికి తెస్తున్నారు కాబట్టి మేము పూర్తిగా వ్యతిరేకం అధ్యక్షా. But in principle we are against thieving of electricity. మీరు చేస్తున్న చర్యల వల్ల, ఉన్న చట్టాన్ని సరిగా వినియోగించుకోలేకపోవడంవల్ల ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాము. ఇప్పుడున్న చట్టాన్ని సమర్థవంతంగా నిర్వహించండి. అప్పుడు ఏ కొత్త చట్టం అవసరం లేదు . కాబట్టి మేము ఈ చట్టాన్ని నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ, వ్యతిరేకిస్తూ , కాంగ్రెస్ పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ సభలో విచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. గౌరవసభ్యులు స్టాట్యుటరీ బిల్ తెచ్చారు. దీనిపై ఇంకా వోటింగ్ జరుగలేదు. దీన్ని ప్రెస్ చేయవలసిన అవసరం వుంది. మేము ఎలాగు అపోజ్ చేస్తాము కానీ అది అయ్యాక వేరే యాక్షన్‌కు రిసార్ట్ అవుతే బాగుంటుంది. వారు మూవ్ చేసిన స్టాట్యుటరీ రిజొల్యూషన్ మీద ఓటింగ్ పెట్టి వాకౌట్ చేయడం చాలా హాశ్యాస్పదం .

SRI ASADUDDIN OWAISI: Chairman sir, Mr.Ashok Gajapathi Raju knows very well that the Ethics Committee decided that if any party stages a walk out then it is unethical for the ruling party or any Member of the House to comment on them. It is there in the rules. Through you, I want to bring it to the notice of the Government.

We are not against the intention of this Bill. The intention behind this Bill is to stop the pilferage of electricity. If this Bill is enacted in this august House then it will become a joke of our judicial system. It will be curtailing the rights of our judiciary.

The Bill suggests five years imprisonment for those who commit pilferage of electricity which is a technical offence. Any lawyer can vouch for this fact. Legally, it is wrong.

Secondly, having two members to be nominated from the Government side to sit on a special tribunal is once again a mockery of our judicial system. We are against the levy of very heavy compounding fee. Enacting a Bill with this type of clauses will make mockery of our judicial system. Since the Government is not agreeing to our suggestions our party is staging walk out.

**{Members of M.I.M. Party staged a walk out}**

శ్రీ యన్. జనార్దనరెడ్డి: రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారి పొలాలకు కరెంట్ కట్టకుండా వాడుకున్నారనడం వాస్తవం కాదు. వారి రైతులు రు. 100, రు. 200 కట్టి వుండకపోవచ్చు. ముఖ్యమంత్రి కట్టడం లేదని ప్రతిసారి చెబుతున్నారు. ప్రతిదాన్ని రాజకీయం చేయడం, నిందలు మోపడం సరియగు విధానం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను ఇంతకుముందే చెప్పాను. ఈబిల్లుకు సంబంధించి చట్టం తేవడం వల్ల ప్రజలకు ఉపయోగం జరగలేదు. ప్రభుత్వానికి కూడా ఉపయోగం జరగలేదు. ప్రజలకు ఉపయోగం జరిగే చట్టం వుండాలని చెప్పాను. దానికోసం నేను నాలుగు ప్రతిపాదనలు కూడా చేశాను. దాన్ని గౌరవమంత్రిగారు విత్‌డ్రా చేసుకోమని అంటున్నారు, దాని అర్థం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. నేను కేటగారికల్‌గా చెప్పాను. ప్రపోజల్ ఓటింగ్ కోసం అంటే చెబుతున్నాను. మంచి వుంటే ఓటింగ్ కావాలి, మెజారిటీ కావాలి . మాకున్న బ్రూట్ మెజారిటీతో పాస్ చేసుకుంటామంటే ఏరకంగా యాక్సెప్టబుల్?

For clause 4 sub section (3) we have given one amendment. In sub section (3) of Section 49-B of Clause 4 for "amount to an acquittal within the meaning of Section 300 of the Code of Criminal Procedure, 1973" substitute the following:-

" to have completed the conviction liable to be imposed under the Act "

Another amendment is -- add the following as second proviso to Section 49-D of Clause 4:

" Provided further that the technical members shall have no adverse record during their earlier service period."

Add the following as proviso to Section 49-I of Clause 4 :-

" Provided, it shall be the responsibility of electricity utility service to ensure the correctness of the metre calibration as long as the seal put by it is not tampered with by the power consumer."

It is the constitutional right of the public. సీలింగ్ వేసింది వేసినట్లు వుంటే , కంజూమర్‌కు సంబంధం లేకుండా పెనాల్టీ వేసే విధానం వుందన్నారు. రైతులకు నష్టం జరుగుతే కాంపెన్‌జేషన్ కొరకు చెప్పాము. ఇవన్నీ సహృదయంతో ప్రభుత్వ పరిశీలన చేయవలసిందిగా చెప్పాము. ప్రజల కొరకు, ప్రజల వల్ల, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం వారి కొరకు వుంది. ఇది ప్రజల కాన్‌స్టిట్యూషనల్ రైట్, అందువల్ల ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.
రా.7.30

ఓటింగ్ పెట్టాలని ప్రొసీజరల్‌గా మాట్లాడితే ప్రజలు అర్థం చేసుకుంటారు. మీరు చేస్తున్న చట్టం నల్ల చట్టం కాకపోయినా ప్రజా వ్యతిరేక చట్టంగా వుంది కాబట్టే సెలెక్ట్ కమిటీకి పంపండి. అక్కడ థరోగా డిస్కషన్ చేద్దాము. అందులో వుండే మెరిట్స్, డిమెరిట్స్ చూద్దామని చెప్పాను. అయినా ప్రభుత్వం అందుకు సిద్ధపడకపోవడం అంటే " ఏదయినా సరే నేను చేస్తాను. ప్రజలు అనుభవించాల్సిందే " అని చెప్పడం అవుతుంది. ఇంతకంటే ప్రజా వ్యతిరేక చర్యలు లేవు. అందుకని ఈ విధానానికి, ఈ బిల్లుకు వ్యతిరేకంగా , ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా మేము వాకౌట్ చేస్తున్నాము.

**( సిపిఐ (యం) సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )**

CHAIRMAN: Now the question is:-

"That this House disapproves the Indian Electricity (Andhra Pradesh Amendment) Ordinance, 2000 (A.P.Ordinance No.8 of 2000) promulgated by the Governor on 31st July, 2000."

(PAUSE)

The Motion was negatived and the Resolution was lost.

CHAIRMAN: The question is:

"That the Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 2000 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CHAIRMAN: Amendments not moved as the Members are not present. I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 5, Clause 1 Enacting Formula and Long Title and they are before the House.

The Question is:

"That Clauses 2 to 5, Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN: I shall now request the Minister for Energy to move the Motion for passing the Bill.

SRI K. SUBBARAYUDU: Sir, I beg to move:

"That the Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 2000 be passed."

CHAIRMAN: Motion moved.

The question is:

"That the Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 2000 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

CHAIRMAN: Now discussion on Science and Technology and Minor Irrigation group of Demands.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, there is another Bill with regard to Municipalities.

.
.

## 2. 2000, పురపాలక చట్టాల (ముడవ సవరణ) బిల్లు

(ఎల్.ఎ. బిల్లు 33/2000)

CHAIRMAN: The Minister for Municipal Administration and Urban Development will now move the motion.

SRI N.Md. FAROOQ: Sir, I beg to move:

Dr. M.V. MYSOORA REDDY: I am on Point of Order.

CHAIRMAN: What is your point of order?

Dr. M.V.MYSOORA REDDY: Sir, 213(2) says, 'An Ordinance under this Article shall have the same force and effect as an Act of Legislature of the State assented to by the Governor and every such Ordinance laid before the Legislative Assembly of the State shall cease to operate at the expiration of six weeks from the re-assembly of the Legislature.' This Ordinance was passed on 5-2-2000 amending the AP Municipalities Act, 1965 and AP. Municipalities Act, 1994. ఇది పాస్ చేసిన తరువాత ఫస్ట్ సెషన్ మార్చ్ నుండి ఏప్రిల్ 3 వరకు జరిగింది. ఆ సెషన్‌లో పెట్టలేదు కాబట్టి యిమీడియేట్‌గా సిక్స్ వీక్స్‌లో ఈ ఆర్డినెన్స్ సీజ్ కావాలి యాజ్ పర్ రూల్ 213(2) . ఆర్డినెన్స్ ల్యాప్స్ అయ్యాక బిల్ యింట్రడ్యూస్ చేయడమే తప్పు, అన్ కాన్‌స్టిట్యూషనల్ . ఎట్లా కన్సిడరేషన్‌లోకి తీసుకుంటారనేదానికి రూలింగ్ యివ్వండి సర్.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, a Legislation is introduced in this House. When it comes to an Ordinance what he said is correct. Within six months, it should be brought before the House in the First Session when the House sits. Life of the Ordinance will be six weeks. There is no dispute about it. When the Bill comes before the House, if they have anything, they can bring a Statutory Resolution. I don't know whether they moved a Statutory Resolution or not in this individual case. But introduction and withdrawal of Bills are done without the consent of the House. When the House has consented for introduction and it has been introduced, where is the question of opposing. If they want to oppose it, they should have brought a Statutory Resolution. Nobody would have stopped them.

Dr. M.V.MYSOORA REDDY: Not necessary. As per Durgadas Commentary on 'Ordinance making power of a Governor - conditions for exercise of the power', Governor shall have these powers only in both Houses of the State. That does not apply. It is not a discretionery power but that must be exercised with the aid and advice of the Ministers. That does not apply. The Ordinance must be laid before the State Legislature when it re-assembles and shall automatically cease to have its effect at the expiry of six weeks from the date of re-assembly unless dis-approved earlier by the Legislature. మీరు రిజొల్యూషన్ మూవ్ చేసుకోవాలి. క్లియర్‌గా వుంది సర్. చట్టసభల మీద, చట్టసభల పవిత్రత మీద ఈ ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం లేదు. ఆర్డినెన్స్ రిపీల్ చేస్తామని అన్నారు. అధ్యక్షా, బిల్లులోనే వ్రాశారు 'That's why we are repealing this Ordinance' it is said.

CHAIRMAN: You have quoted some commentary. What is the point in that?

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: పోయిన మార్చ్, ఏప్రిల్‌లో సెషన్ జరిగింది. ఫిబ్రవరి 5, 2000 నాడు ఆర్డినెన్స్ పాస్ చేశారు. ఆర్డినెన్స్ పాస్ చేశారు కాబట్టి యిమీడియేట్‌గా ఫస్ట్ సెషన్‌లో తేవాలి. ఫస్ట్ అసెంబ్లీ సెషన్ మార్చ్ టు ఏప్రిల్ 3 వరకు జరిగింది. ఆ శాసనసభలో ఆర్డినెన్స్ ప్రవేశపెట్టి పాస్ చేసుకుంటే, రిపీల్ చేసుకుని బిల్ పెడితే అభ్యంతరం లేదు. ఇప్పుడు కాన్‌స్టిట్యూషనల్ వేలిడిటీ లేదు యింట్రడ్యూస్ చేయడానికి. ఎందుకంటే సిక్స్ వీక్స్‌లో ఆర్డినెన్స్ సీజ్ అయింది. స్పెషల్ ఆఫీసర్స్‌ను కంటిన్యూ చేయడానికి వీలులేదు. ఇందులో యింకొక లకూనా కూడా వుంది. కాన్‌స్టిట్యూషనల్ బ్రేక్‌డౌన్ మాత్రమే కాకుండా మరొక లకూనా కూడా వుంది. దీనికి ఒకటిన్నర సంవత్సరాలు యిచ్చారు. సెప్టెంబర్ 27, 1998లో స్పెషల్ ఆఫీసర్స్‌కు టైమ్ అయిపోతుంది. అయిపోయినప్పుడు వారు ఒకటిన్నర సంవత్సరాల కోసం ఆర్డినెన్స్ పాస్ చేశారు. 27. 3. 2000 నాటికి ఆ ఒకటిన్నర సంవత్సరాల టైమ్ కూడా అయిపోయింది. ఆరు మాసాలుగా ఏ చట్టం లేకుండా స్పెషల్ ఆఫీసర్స్ కంటిన్యూ అవుతున్నారు. దీన్ని బట్టి చట్టసభల పవిత్రత పట్ల వారికుండే గౌరవం ఏపాటిదో అర్థం అవుతోంది. ఆర్డినెన్స్ రిపీల్ చేయకుండా

బిల్ యింట్రడ్యూస్ చేయలేము. బిల్ రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో పెట్టుకోండి. ఆరు నెలలు ఆఫీసర్స్ పనిచేసినందుకు ఏమి చేస్తారో గవర్నమెంట్ చెప్పాలి. ఆర్డినెన్స్ సీజ్అయింది, లేదు .

రా.7.40

శ్రీ జె.సి . దివాకరరెడ్డి: అధ్యక్షా,

చైర్మన్: వారిని జవాబు చెప్పనీయండి. Do you want to add one more point to what Dr. Mysoora Reddy said?

శ్రీ జె. సి. దివాకర రెడ్డి: నేను డిటెయిల్స్‌లోకి పోవడం లేదు. చైర్‌కు ఒక సలహా.ఇందులో కాన్స్టిట్యూషనల్ బ్రేక్‌డౌన్ స్పష్టంగా వుంది. బిల్‌ను తీసుకోవాలా, వద్దా అనే దానికి అడ్వకేట్ జనరల్‌ను సభకు పిలిపించి క్లారిఫై చేశాక బిల్ తీసుకోండి. ఆఫ్టరాల్ ఒక్క రోజు తీసుకోకపోతే కొంప మునగదు. ఇప్పటికే కాన్స్టిట్యూషనల్ బ్రేక్ వచ్చింది. రేపు అడ్వకేట్ జనరల్‌ను యిన్వయిట్ చేయండి. Let us hear his arguments. Then we can pass the Bill. అధ్యక్షా, ఈబిల్ పాస్ చేయడానికే మేము వున్నాము. మాకు ప్రజాస్వామ్యం పైన నమ్మకం వుంది. ఎలక్షన్స్ జరగాలనేది మా కోరిక. మేము బిల్‌ను వ్యతిరేకించడం లేదు. కాన్స్టిట్యూషనల్ బ్రేక్ వచ్చింది కనుక అడ్వకేట్ జనరల్‌ను పిలిపించి క్లారిఫై చేయించండి. ఎలక్షన్స్ పెట్టాలనే కోరుతున్నాము.

(మైక్ తొలగించడం జరిగింది)

ఏమండీ, మీరు చెయిర్‌లో వున్నా మైక్ పరిస్థితి అలాగే వుంది .

(మైక్ ఇవ్వడం జరిగింది )

మా పార్టీకి ప్రజాస్వామ్యం పైన నమ్మకం వుంది. రాజ్యాంగబద్ధంగా ఎలక్షన్స్ జరిపి పరిపాలన సాగించాలి ప్రభుత్వం . గత ఆరు మాసాలుగా కాన్స్టిట్యూషనల్ బ్రేక్ అయింది. స్పెషల్ ఆఫీసర్స్ వుండడానికి వీలులేని పరిస్థితులు వున్నాయి. అందుకని సభకు క్లారిఫై చేయడం కోసం అడ్వకేట్ జనరల్‌ను ఉదయం పిలిపించి క్లారిఫై చేయించండి . అట్లా కాకుండా హడావిడిగా మాకు బలం వుంది కాబట్టి పాస్ చేసుకుంటాము అంటే ఆ దేవుడే కాపాడాలి తప్ప మరెవరూ కాపాడలేరు.

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, దేవుడి విషయం ఒక్క నిముషం అట్లా వుంచుకుందాము. అధ్యక్షా, ఒక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అంతకు ముందు ఆర్డినెన్స్ కూడా యివ్వడం జరిగింది, సేమ్ సబ్జెక్ట్ మ్యాటర్. ఆర్డినెన్స్‌కు ఆరు నెలల్లో చట్టసభ ద్వారా బిల్ రూపం రావాలి. చట్టసభ కూర్చుంటే ఆరువారాల్లో కన్వర్షన్ బిల్ పాస్ కావాలి. అది జరగలేదు. That Ordinance is lapsed. That is over. That part is over. మునిసిపల్ బిల్ మంత్రివర్యులు ప్రవేశపెట్టాలి. చట్టరీత్యా దీన్ని అపోజ్ చేయాలంటే ఎలా అపోజ్ చేయాలి? స్టాట్యుటరీ రిజొల్యూషన్ యివ్వాలి, ఆర్డినెన్స్ రిప్లేస్ చేసేటప్పుడు. ప్రజాస్వామ్యం పైన, పార్లమెంటరీ డెమోక్రసీ పైన నమ్మకం వుంటే యివ్వాలి అధ్యక్షా . అదేమీ లేదు.

**(ఇంటరప్షన్స్)**

**మేము చెప్పిందే వేదం .** లేకపోతే స్పీకర్ పోడియం దగ్గరకు పోతాము. రోజూ గొడవ చేస్తాము. ప్రజాస్వామ్యాన్ని హాశ్యాస్పదం చేస్తూ వుంటే నాకయితే చాలా బాధగా వుంది అధ్యక్షా. They can oppose at the stage of introduction. ఆ స్టేజ్‌లో కూడా ఏ అపోజిషన్ లేదు. ఈ రోజు ఒకటే . " మేము దీర్ఘ నిద్రలో వున్నాము. ఇప్పుడు చటుక్కున లేచాము. మీరు అప్రజాస్వామ్య వాదులు, మేము ప్రజాస్వామ్య వాదులం " అంటే ఎలా?

Dr. M.V.MYSOORA REDDY: The Minister is highly irresponsible.

చైర్మన్: మీరు చెప్పే దానిలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ వుంటే ఎలా చేస్తాను . లేనట్లయితే మంత్రిగారు చెప్పాక మిమ్మల్ని ఎలా చేస్తాను.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: ఏమిటి వారు మాట్లాడేది?

చైర్మన్ : వారిని పూర్తి చేయనీయండి .

(ఇంటరప్షన్స్ )

SRI P. ASHOK GAJAPATHI RAJU: Even there is a method of seeking dis-approval for an Ordinance.

(అంతరాయం)

చైర్మన్: పూర్తిగా వినకుండా మాట్లాడుతే ఎలా?

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: పాయింట్స్ చెప్పమనండి, మాకు అభ్యంతరం లేదు. He should not comment. Let him say point. I don't mind. I am keeping quiet, but he is alleging something. He is unable to explain.

SRI P. ASHOK GAJAPATHI RAJU: My intention is not to raise any allegation. Nobody is to raise allegations on anybody. There is a procedure by which we follow, by which Parliamentary Democracy functions. This has been my submission. Now, there is a method of opposing. Any Member is free to oppose anything they like. But there are methods. He can oppose an Ordinance if he wants.

SRI ASADUDDIN OWAISI: He is absolutely wrong.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Now, when an Ordinance is lapsed what is it they are opposing.

SRI ASADUDDIN OWAISI: It lapsed in February itself.

SRI P. ASHOK GAJAPATHI RAJU: OK. It lapsed in February. Fine. Does it preclude this Assembly from discussing the Bill?

SRI ASADUDDIN OWAISI: He is trying to legalise the issue.

Dr. G. CHINNA REDDY: Their Ordinance is lapsed. The Special Officers are still continuing.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Now only, they are raising all these questions at the stage of discussion on the Bill. The Bill has already been introduced. The Minister has to take it into consideration. My good Friend Sri Owaisi might like it or not. We are free citizens. We are Representatives of the pople. You are free to form your opinion. But there are methods through which we have to raise.

డాక్టర్ యం . వి . మైసూరారెడ్డి: స్పీకర్ సర్, నేను మిమ్మల్ని పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద రూలింగ్ అడిగాను. పేజ్ ఫైవ్ ఆఫ్ ది బిల్ చూడండి . It says, 'The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision'. If it is a Bill it is all-right. But he is repealing the Ordinance and putting the Bill. Before consideration itself, I raised my Point of Order. The introduction of the Bill is over. This Ordinance itself is lapsed. They want to repeal the Ordinance already lapsed. It is highly unconstitutional to repeal the Ordinance which is already lapsed.

రా. 7.50

Sir, they want to replace the ordinance which lapsed. It is an unconstitutional thing to replace the lapsed ordinance. I raised the Constiututional validity of this Bill which was introduced in place of a lapsed ordinance. అన్‌కానిస్టిట్యూషనల్ విషయాన్ని తెచ్చి మమ్మల్ని పాస్ చేయమని, కన్సిడర్ చేయమని అడగటం భావ్యం కాదు. అంతటితో ఊరుకోకుండా అప్రజాస్వామికమని, ఎప్పుడూ లేచి పోడియం దగ్గరకు వెడతారని అంటారేమిటి? దానికి దీనికీ సంబంధం ఏమిటి? పెద్దల నమాజుకీ పిల్లల పండక్కీ అన్నట్టు. రూల్ ఉంటే, ధైర్యం ఉంటే చెప్పండి. Why is he unnecessarily mentioning about the Podium? Since we are not given mike we are going to the Podium. బిల్లు ఇంట్రడ్యూస్ చేసేటప్పుడు -- న్యాయ శాఖ వాళ్ల అధీనంలో ఉంది, లెజిస్లేషను మంత్రిగా చేశారాయన, సీనియర్ సభ్యుడు, రూల్సు తెలుసంటాడు. అన్‌కానిస్టిట్యూషనల్‌ని తెచ్చి పాస్ చేయమని చట్ట సభని ఏ మాదిరి అడుగుతారు? పాస్ చేయాల్సింది ఈ చట్ట సభ. తెలుగుదేశం అని, కాంగ్రెసు అని కాదు. అందరు సభ్యులు చర్చిస్తారు. మెజారిటీ ఉంది కాబట్టి వాళ్లు పాస్ చేసుకుంటారు. నేనేమీ అనడం లేదు. కాని రూల్సుకి విరుద్ధంగా, చట్టానికి విరుద్ధంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా కన్సిడర్ చేయమని అడిగితే నేను అబ్జక్షను రెయిజ్ చేశాను. మాకు రూలింగు ఇవ్వండి. మీ రూలింగును వదలిపెట్టి వారు వేరే ఏం చెబుతారు? ఒకసారి ఆర్డినెన్సును సభలో ప్రవేశపెట్టకపోతే, సీజ్ అయిపోయింది. లాప్స్ అయిపోయింది. లాప్సు అయిపోయినదానిని రిపీల్ చేసి, చట్టం తెమ్మని ఈ సభలో మూవ్ చేస్తారా? పొరబాటుగా మూవ్ చేశారు. వాళ్లు నిద్రపోయారు గాని మేము నిద్రపోలేదు. మూవ్ చేసే ముందు స్టాఫ్ ఉన్నారు. న్యాయశాఖ కోవిదులున్నారు. ఇవన్నీ చూసుకోకుండా లాప్సు అయిన ఆర్డినెన్సును ఏ విధంగా చట్టసభలో ప్రవేశపెట్టారని అడుగుతున్నాను. బాధ్యత వాళ్లది. చట్టాన్ని పరిరక్షించవలసిన బాధ్యత వాళ్లది. ప్రతిపక్షంలో ఉన్న వాళ్లం మమ్మల్ని అడుగుతారా? Then we noticed this lapse and raised it before the Speaker. I am requesting you to give a ruling on this.

SRI ASADUDDIN OWAISI: Sir, the Constitution is very clear. This Bill is being brought to replace the Ordinance. On 5th February,2000 this Ordinance was issued. Can the Minister tell us when the Assembly was in session? It was in session at that time. Once the Ordinance is issued and the session starts, that Ordinance lapses. Constitutionally you cannot introduce the same Ordinance again. That is the point which is raised by the Hon'ble Members here. On the premise of it you are starting the unconstitutional thing. You cannot legalise a thing which was unconstitutional. That is why we are oppossing the introduction of the Bill. Do you mean to say that for the particular Ordinance

which was issued on 5th February,2000 and which lapsed, the Constitution has given you right to once again intrroduce the same Ordinance? My good friend knows that it is infructuous. You cannot legalise a thing which is unconstitutional. This is my submission.

{INTERRUPTIONS}

ఛైర్మన్ ః– వారిని పూర్తిగా చెప్పనివ్వండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, my submission is that the Ordinance has been issued. Nobody can deny that fact. It is a fact that the Ordinance has lapsed.

SRI ASADUDDIN OWAISI: When?

SRI P.ASHOK GAJAPATHI RAJU: Let me complete.. It is a fact that the Ordinance has lapsed. Now that is one angle of it. Speaker Sir, now a Bill has been introduced.

[INTERRUPTIONS]

ఛైర్మన్ ః– చిన్నారెడ్డి గారూ వారు కంప్లీట్ చేశాక మీ అబ్జెక్షన్సు ఉంటే చెప్పండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, a Bill has been introduced. What is the problem here?

ఛైర్మన్ ః– గోవర్ధనరెడ్డి గారూ మీరు సీనియర్ మెంబర్. దయచేసి వారిని చెప్పనివ్వండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, a Bill has been introduced. Some Hon'ble Members feel that it is replalcing an Ordinance. Though they feel strongly that it is replacing an Ordinance, they have not taken recourse to the rules and the provisions that are given to them under rules 127, 128 etc., to give a notice. They have not done that. Keeping all those steps aside, what is that now coming up is a retrospective effect of a legislation.

SRI ASADUDDIN OWAISI: That which was not in effect and which lapsed.

SRI P.ASHOK GAJAPATHI RAJU: This is the understanding as all you say. There are rulings also given by the Supreme Court if India on retrospective legislation. It is not only this Assembly that knows. This is what they call very functional democracy.

[INTERRUPTIONS]

వారు నిద్రపోతున్నారని మేమంటే వారు ఆగ్రహిస్తారు. మేము నిద్రపోతున్నామని వారంటే మేము ఊరుకోవాలి. అధ్యక్షా, Now a Bill has been introduced. It has not come up for consideratiaon. When a Bill comes up for consideration stage you are opposing it. Under what motion are you opposing?

SRI ASADUDDIN OWAISI: Under the articles of the Constitution.

SRI P.ASHOK GAJAPATHI RAJU: O.K., which article of the Constitution?

Dr.M.V.MYSOORA REDDY: Under artle 213.

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు:- మేము కానిస్టిట్యూషనల్‌గా అపోజ్ చేస్తున్నాము అని వారన్నారు, బాగానే ఉంది, నా ఆలోచనే భారతదేశ రాజ్యాంగం అంటే this demonstrates the thinking of a minority, Sir. Let us know which article of the Constitution and which rule has been violated. Kaul and Shakdher is very clear. You are free to ooppose it if you have given a resolution.

SRI N.RAGHUVEERA REDDY: Why should we give for your lapses?

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, they do not play democracy in the right manner and in civilised debate manner. Then God alone can save them.

SRI.K.VIJAYA RAMA RAO: Sir, the Constitutionality of the introduction of the Bill is what is being debated by our Hon'ble Members. The legislative power of the State clearly is governed by article 245 and the subsequent articlels of the Constitution which I can read out and the Ordinance making power of the Governor is contained in article 213{a}. Art.213{2}{a} reads thus: "shall be laid before the Legislative Assembly of the State or where there is a Lelgislative Council in the State, before both the Houses and shall cease to operate at the expiration of six weeks from the re-assembly of the Legislative Assembly."

Sir, according to this, the Ordinance has lapsed. It ceases to have operation. Now the Hon'ble Minister has introduced the Bill in which he has stated the objectives that certain extraordinary situation has arisen in respect of 3 or 4 Municipalities because of certain judgment of the Supreme Court, where elections could not be held and elections were held in most of the other Municipalities. Now, an extraordinary situation arose where the Special Officers had to be continued. There was a legal problem. So, to overcome that extraordinary situation, the Minister has stated which are the Municipalities in which elections were not held and why elecltions could not be held there. When there is no possibility of holding an election there because of certain difficulties, which the Minister will explain, what else is left to the Government to cover and to come out of that difficulty.....

(INTERRUPTIONS)

